
www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి

శనివారం | 10-3-2018 | పేజీలు: 18 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 58 సంచిక: 324 | శ్రీహేవళంబినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, ఫాల్గుణమాసం, బహుళపక్షం; తిథి: నవమి పూర్తి; నక్షత్రం: మూల తె. 6.28 తదుపరి పూర్వాషాఢ; వర్జ్యం: మ. 12.27 నుంచి 2.15 వరకు, సా. 4.40-6.28; దుర్ముహూర్తం: ఉ. 6.31-7.19; అమృతఘడియలు: రా. 11.16-1.04; రాహుకాలం: ఉ. 9.00-10.30; సూర్యోదయం: 6.32; సూర్యాస్తమయం: 6.31 | విజయవాడ సిటీ

Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad | Bangalore and Chennai

ఏమిటీ ఎదురుదాడి?

ఇవ్వాల్సింది ఇవ్వకుండా చేసేదిలాగా?



- బడ్జెట్‌లో ఏపీ పేరే ఎత్తలేదు.. హోదా సెంటిమెంట్ కాదు.. అది రాష్ట్ర ప్రజల హక్కు
- హోదా ఇవ్వలేం ప్యాకేజీ అన్నారు.. ఏడాదిన్నరగా ఈఏపీలకు అతీగతీ లేదు
- హుద్‌హుద్ సాయంగా వెయ్యి కోట్లన్నారు.. రూ.650 కోట్లతోనే సరిపెట్టారు
- వెనుకబడిన జిల్లాల నిధులు 350 కోట్లు ఇచ్చినట్లే ఇచ్చి వెనక్కి లాగారు
- రాజధానికి వాళ్లిచ్చింది 2500 కోట్లు.. రైతులిచ్చిన భూముల విలువ 40 వేల కోట్లు
- వారి త్యాగాన్నైనా గుర్తించరా?.. కేంద్రం తీరుపై చంద్రబాబు ఫైర్

ప్రత్యేక హోదా ఉనికిలో లేదు

- కేంద్రం పాత పాట
- ఉభయసభల్లో టీడీపీ నిరసనల హోరు
- వెల్‌లోకి అశోక్ గజపతి
- రాజీనామాలకు ఆమోదం


16,17

"రాష్ట్రానికి చేయాల్సిన సహాయం చేయలేదు. పైగా... ఎదురుదాడికి దిగేలా మాట్లాడుతున్నారు. హోదా ఇవ్వలేమన్నారు. ప్యాకేజీ ఇస్తామన్నారు. దానికిందా నిధులు ఇవ్వలేదు. హోదా... ప్రజల హక్కు.. కేంద్రం వినిపించుకోనందుకే ప్రజాగ్రహం పెల్లుబుకుతోంది"

- ముఖ్యమంత్రి చంద్రబాబు

వారెవ్వా... వైసీపీ!

- మోదీయే హోదా ఇస్తారట!
- ఆయనపై అపార నమ్మకం
- ఆయన సర్కారుపై మాత్రం అవిశ్వాసం
- కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని వ్యాఖ్య
- జాతీయ చానల్ చర్చలో సాయిరెడ్డి ఉద్ఘాటన



16


జీవచ్ఛవాలకు మరణించే హక్కుంది

- కారుణ్య మరణంపై సుప్రీం సంచలన తీర్పు.. మరణేచ్ఛపై ముందే వీలునామా రాయొచ్చు
- కోలుకోలేని వ్యాధికి చికిత్స నిలిపివేత కోరచ్చు.. అదీ జీవించే హక్కులో భాగమే
- ప్రాణాధార పరికరాల తొలగింపుతో చంపొచ్చు.. డాక్టర్ల పర్యవేక్షణలోనే జరగాలి: సుప్రీం



5

మొదటి ఏడాది నుంచీ
ఆంక్షల గోడలే!
ఎక్కడైనా తొక్కొచ్చు..
అలర్ట్‌గా ఉందాం!
కేంద్రం దెబ్బకు తొలి సర్దుబాటు
- ప్రత్యేక కథనాలు 16,17లో..



భోజుడి ‘చివరి’ కోరిక



పరంజ్యోతి

భోజరాజుకు ఒకసారి విచిత్రమైన కోరిక పుట్టింది. “నేను గతిస్తే కాళిదాసు నా గురించి చివరి పద్యం అల్లుతాడు కదా అదెలా ఉంటుందో” అనిపించింది. వెంటనే కాళిదాసును రప్పించి అదే అడిగాడు. దానికి కాళిదాసు.. ‘నేను రాయడమా? రాజా నేనొక గొర్రెల కాపరిని అంతే. ఏదో ఆ తల్లి కటాక్షమున నాలుగు ముక్కలు వచ్చినవి. కానీ నా నోటితో ఏది చెప్పినా అది జరుగుతుంది కదా. కాబట్టి ఈ కోరిక వదిలివేయుము’ అన్నాడు. భోజరాజు ఒప్పుకోలేదు. మాట వినకపోతే భ్రష్టుడివవుతావని హెచ్చరించాడు. అప్పుడు కాళిదాసు.. ‘మీరు క్షేమంగా ఉంటే అదే చాలు. నేను రాజ్యం వీడి వెళ్లిపోతా’నంటూ దేశం వదిలి వెళ్లిపోయాడు. కొన్నాళ్లకు భోజరాజు మారువేషంలో కాళిదాసును వెతకడానికి బయల్దేరాడు. ఇద్దరూ ఒకచోట కలిశారు. మాటల మధ్యలో.. ‘మీదే ఊరు’ అని అడిగాడు కాళిదాసు. ‘ధారా నగరం’ అన్నాడు భోజుడు. ‘మీ రాజు క్షేమమే కదా’ అని కాళిదాసు అడగ్గా.. ఆయన మరణించి ఆరు రోజులైందన్నాడు భోజుడు. కాళిదాసు అప్రయత్నంగా.. ‘అద్యధారా నిరాధారా నిరాలంబా సరస్వతీ, పండితాః ఖండితా స్సర్వే భోజరాజే దివంగతే ’ అన్నాడు. వెంటనే భోజరాజు నేలకూలాడు. వచ్చింది భోజరాజేనని కాళిదాసుకు అర్థమైంది. ఆ మహాకవి దుఃఖం చూసి... సరస్వతీదేవి ప్రత్యక్షమై.. “నీవు చదివిన శ్లోకాన్ని వేరే అర్థం వచ్చేలా చదువు. భోజుడికి మూడు ముప్పాతిక ఘడియల ప్రాణమిస్తాను” అని వరమిచ్చింది. దీంతో కాళిదాసు.. “అద్యధారా సదాధారా సదాలంబా సరస్వతీ, పండితా మండితా స్సర్వే భోజరాజే భువంగతే” అని చదివాడు. వెంటనే భోజుడు కన్నులు తెరిచాడు. కాళిదాసు ఆయనకు జరిగింది చెప్పాడు. భోజుడు.. తనకు మిగిలిన సమయంలో రామకథ సృష్టిస్తానన్నాడు. ఇద్దరూ కలిసి కవనం చేశారు. అలా ఆవిర్భవించినదే భోజ చంపువు (చంపూ రామాయణం). భోజుడి పుణ్యం కొద్దీ మరణ సమయం తెలిసి, అంతిమక్షణాల్లో రామచరిత రాసి చరితార్థుడయ్యాడు. సామాన్యులకు మరణం ఎప్పుడో తెలియదు కనుక సదా దైవప్రార్థన చేస్తుండాలి.

– చంద్రశేఖరేంద్ర సరస్వతీ శంకరాచార్య స్వామి ('జగద్గురు బోధలు' నుంచి)

‘ఫేక్’బుక్ వల!

▸ అమ్మాయిలే టార్గెట్.. ప.గో.జిల్లాలో ఏడుగురు అరెస్ట్

ఏలూరు క్రైం, మార్చి 9:ఫేస్‌బుక్‌ను అడ్డం పెట్టుకుని అమ్మాయిలను మోసం చేస్తున్న ముఠా పశ్చిమగోదారి జిల్లా పోలీసులకు చిక్కింది. వీరి మోడెస్ ఆఫ్ ఆపరెండీ చూసి పోలీసులే అవాక్కయ్యారు. ఫేస్‌బుక్‌లో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి అమ్మాయిలతో పరిచయాలు పెంచుకోవడం..ఖరీదైన హోటల్స్ వద్ద దిగిన ఫొటోలు, సినీనటులతో దిగిన ఫొటోలు ప్రొఫైల్ పిక్స్‌గా అప్‌లోడ్ చేసి ఆకర్షించడంలో ఈ ముఠా ఆరితేరిపోయింది. ఆన్‌లైన్ బిజినెస్ చేస్తున్నామంటూ విమానాల్లో ప్రయాణిస్తున్న ఫొటోలు, జనసేనలో ముఖ్య నాయకులమంటూ ర్యాలీలు, సమావేశాల్లో దిగిన ఫొటోలు పెట్టి మోసగించడం ఈ కేసులో మరోకోణం. కేవలం సంపన్నుల కుమార్తెలను టార్గెట్ చేసుకుని ఫేస్‌బుక్, వాట్సప్‌లో చాటింగ్ చేస్తారు. ఆపై ప్రేమ పేరుతో వలలో వేసుకుంటారు. చాటింగ్ మొత్తం స్క్రీన్ షాట్ ద్వారా భద్రపరుస్తారు. ఆ యువతలతో సన్నిహితంగా దిగిన ఫొటోలను భద్రపరుస్తారు. పూర్తిగా నమ్ముతున్నారని భావించిన తర్వాత తమలోని మృగాడిని బయటపెట్టి బెదిరిస్తారు. అడిగినంత బంగారం, డబ్బు ఇవ్వకపోతే అన్నీ ఆన్‌లైన్‌లో పెడతామంటారు. ఇలా ఈ ముఠా ఆగడాలు ఇటీవల ఎక్కువ అవడంతో ఒక బాధితురాలి ఫిర్యాదు మేరకు పశ్చిమగోదావరి జిల్లా పోలీసులు ఏడుగురిని శుక్రవారం అరెస్టు చేశారు. ఈ ముఠా నుంచి కోటి 23 లక్షల 50వేల రూపాయల విలువైన సొత్తు స్వాధీనం చేసుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఏలూరుకు చెందిన దత్తి బాలాజీ, సింహాద్రి బాలచందర్ అలియాస్ బాలు, పిల్లా సాయిదేవేందర్ నాయుడు ఒక బృందంగా ఏర్పడి జనసేనలో తిరుగుతూ వివిధ హీరోలతో ఫొటోలు దిగి వాటిని ఫేస్‌బుక్‌లో అప్‌లోడ్ చేసేవారు. ఈ ముగ్గురూ ఉన్నత చదువులను మధ్యలో ఆపేసిన వారే. ఏలూరుకు చెందిన ఒక బంగారం వ్యాపారి కుమార్తెను బాలాజీ ఫేస్‌బుక్ ద్వారా పరిచయం చేసుకుని ముఠా సాయంతో పైన చెప్పిన విధంగా మోసం చేశారు. ఏకంగా మూడున్నర కేజీల బంగారాన్ని తీసుకుని ఏలూరులోని వివిధ ప్రైవేటు వడ్డీ వ్యాపార సంస్థలలో వారి స్నేహితుల ద్వారా తాకట్టు పెట్టారు. ఈ ముఠాకు ఏలూరుకే చెందిన విప్పర్తి ఫ్రాన్సిస్, కొండి రాజేష్, గుజ్జల రాజేష్, తుమ్మలపల్లి అశోక్‌కుమార్ కూడా సహకరించినట్లు ఎస్పీ రవిప్రకాష్ చెప్పారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ కేసు నమోదు చేయగా, ఏడుగురు సభ్యుల ముఠాను అరెస్టు చేశారు. వారి నుంచి మూడు కేజీల 424 గ్రాముల బంగారం, చవర్‌లెట్ కారు, ఒక కేటీఎం డ్యూక్ బైక్, ఒక కవ్వాసాకి నింజా బైక్, వివిధ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

ఎండలు బాబోయ్ ఎండలు

▸ మార్చిలోనే మాడు పగులుతోంది

▸ రానున్న రోజుల్లో ఇంకా భగభగలు

▸ 30-40 రోజులు కోస్తాలో హీట్ వేవ్

▸ మూడు నెలలుగా జాడలేని వర్షాలు

విశాఖపట్నం, కుంచనపల్లి(తాడేపల్లి), మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజుల్లో ఎండలు ఇంకా ఠారెత్తిస్తాయా? అవుననే అంటున్నారు వాతావరణ అధికారులు. 30-40 రోజులు తీవ్రమైన వడగాడ్పులు వీస్తాయని హెచ్చరిస్తున్నారు. గత ఏడాది కన్నా ఈ ఏడాది వడగాడ్పుల ప్రభావం ఎక్కువగా ఉంటుందట. అంటే గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరుకుంటాయని చెబుతున్నారు. అలాంటి వేడిలో వీచే వడగాడ్పులు తీవ్ర ప్రభావం చూపుతాయని ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐఎండీ డైరెక్టర్ వైకే రెడ్డి, రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ కమిషనర్ శేషగిరిబాబు సూచిస్తున్నారు. రాయలసీమలో వేడిగాలుల ప్రభావం తక్కువగా ఉన్నా..నెల్లూరు, ఉభయగోదావరి, కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలో ఎండలు అత్యధికస్థాయిలో ప్రభావం చూపుతాయని చెబుతున్నారు. ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలపై గుంటూరు జిల్లా కుంచనపల్లిలో శుక్రవారం పోస్టర్లు ఆవిష్కరించారు.

మార్చిలో రికార్డు ఉష్ణోగ్రతలు

ప్రతి వేసవిలో ఎండలు సాధారణమే. మార్చి నెలలో కూడా అసాధారణ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని పాత రికార్డులు చెబుతున్నాయి. విశాఖ విమానాశ్రయంలో 2004 మార్చి 16న 40 డిగ్రీలు, అనంతపురంలో 2016 మార్చి 20న 42.7, 2016 మార్చి 23న కర్నూలులో 42.6, నంద్యాలలో 43, అదే ఏడాది మార్చి 22న నందిగామలో 42 డిగ్రీలు నమోదయ్యాయి.



పోస్టర్లు ఆవిష్కరిస్తున్న అధికారులు

ఎండిపోతున్న వాగులు, గెడ్డలు

ఈ వారం, పది రోజుల్లోనే వాతావరణంలో అనూహ్య మార్పులు చోటుచేసుకున్నాయి. మార్చి తొలి వారంలోనే ఉష్ణోగ్రతలు అనేకచోట్ల 35 డిగ్రీలకు పైబడి...కొన్నిచోట్ల 39 డిగ్రీల వరకూ నమోదవుతున్నాయి. కోర్ హీట్‌వేవ్ జోన్‌లో వున్న కోస్తా, తెలంగాణలో ఈ వేసవిలో వడగాడ్పులు వీస్తాయని భారత వాతావరణ శాఖ ఇప్పటికే ప్రకటించింది. దీనికి అనుగుణంగానే దేశంలోనూ, తెలుగు రాష్ట్రాల్లోనూ ఎండ తీవ్రత కొనసాగుతుంది. ఈ వారం (మార్చి 8-14 వరకు)లో మధ్య భారతంలో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే నాలుగు నుంచి ఆరు డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని వారాంతపు బులెటిన్‌లో తెలిపింది. అనేకచోట్ల ఇప్పటికీ రాత్రి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే మూడు నుంచి నాలుగు డిగ్రీలు తక్కువగా నమోదవుతున్నాయి. గడచిన మూడు నెలల నుంచి ఒకటి, రెండుచోట్ల తప్ప కోస్తా, రాయలసీమ, తెలంగాణల్లో వర్షాల జాడలేదు. ఈశాన్య రుతుపవనాలు విఫలం కావడంతో సీజన్‌లో లోటు వర్షపాతం నమోదైంది. తూర్పుగాలుల ప్రభావం కూడా అంత బలంగా లేదు. వీటన్నింటి ప్రభావంతో నేల పొడిగా మారి తేమ శాతం తగ్గిపోయింది. చెరువులు, వాగులు, గెడ్డలు ఎండిపోయాయి. ఇదే సమయంలో ఎండలు పెరిగి నేల వేడెక్కుతోంది. మధ్యాహ్న సమయానికి వేడిగాలులు కొనసాగడం, ఎక్కడా చల్లదనం లేకపోవడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు.

మనపై ఐరోపా ప్రభావం!

గత ఏడాది చివరి నుంచి జనవరి వరకూ ఐరోపాలో రికార్డు స్థాయిలో మంచు కురిసింది. సాధారణంగా ఐరోపా దేశాల నుంచి వీచే గాలులు చల్లగా ఉంటాయి. భారీగా కురిసిన మంచుతో గాలుల్లో తేమ అక్కడే నిలిచిపోయింది. ప్రస్తుతం అటు నుంచి పొడిగాలులు వీస్తున్నాయి. అదే సమయంలో ఇక్కడ కూడా నేల పొడిబారడంతో గాలులు వేడిగా ఉంటున్నాయి.

కోస్తాలో ఉష్ణ విలోమం

కోస్తాలో రాత్రిపూట చలి, పగలు వేడి వాతావరణం నెలకొనడంతో తెల్లవారుజామున కొన్ని ప్రాంతాల్లో మంచు కురుస్తోంది. దీనినే ఉష్ణ విలోమంగా పిలుస్తారని విశాఖ తుఫాన్ హెచ్చరిక కేంద్రం డైరెక్టర్ కె.రామచంద్రరావు పేర్కొన్నారు. అనేక ప్రాంతాల్లో ఆకాశం నిర్మలంగా ఉండడంతో ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అయితే భూమి ఇంకా వేడెక్కడానికి, సముద్రం నుంచి తేమగాలులు వచ్చి వాతావరణ అనిశ్చితి నెలకొనేందుకు మరికొద్ది రోజులు సమయం పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంటే ఎండతీవ్రతకు మేఘాలు ఏర్పడి ఉరుములతో అక్కడక్కడా వర్షాలు కురుస్తాయి. మధ్య, తూర్పుభారతంలో ఉరుములతో వర్షాలు ప్రారంభమయ్యాయని, అవి కోస్తా, సీమ, తెలంగాణ వరకు విస్తరిస్తే అప్పుడప్పుడు కొంత ఉపశమనం లభిస్తుందని ఏయూ వాతావరణ విభాగం నిపుణుడొకరు తెలిపారు.

రూపాయి కూడా అక్రమంగా సంపాదించలేదు

▸ సత్యప్రమాణం చేయడం ఆత్మస్థయిర్యాన్నిచ్చింది

▸ కాణిపాకం ఆలయంలో మాజీమంత్రి కామినేని



కాణిపాకం పుష్కరిణిలో నీళ్లు చల్లుకుంటున్న కామినేని

ఐరాల(కాణిపాకం), మార్చి 9(ఆంధ్రజ్యోతి): మంత్రి హోదాలో ఒక్క రూపాయి కూడా అక్రమంగా, అనైతికంగా సంపాదించలేదని మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ స్పష్టం చేశారు. తాను ఏ తప్పూ చేయలేదని చిత్తూరు జిల్లా కాణిపాక వినాయక స్వామి ఆలయం వద్ద శుక్రవారం ఆయన ప్రమాణం చేశారు. వెలుగుతున్న కర్పూరాన్ని ఆర్పి ప్రమాణం చేశారు. కొంతమంది అవినీతి ముసుగులో నిజాయితీపరులుగా నటిస్తారని, కొంతమంది మాత్రం నిజాయితీపరులుగానే ఉంటారన్నారు. అలా ఉండటం వల్ల ఆత్మసంతృప్తితో పాటు ఆత్మస్థయిర్యం కూడా కలుగుతుందని చెప్పారు. పనిలేని వారు తప్పుడు ఆరోపణలు చేస్తుంటారని, మరికొంతమంది బురదచల్లడమే పనిగా పెట్టుకుని ఉంటారని అలాంటి వారికి సమాధానం చెప్పాల్సిన అవసరం లేదన్నారు. తాను నిర్వర్తించిన శాఖలో అవినీతికి అవకాశం ఉందన్న ఆయన... తాను అవినీతికి పాల్పడితే ఆ ముసుగులో సంపాదించుకోవచ్చని అనుకున్నవారికి గిట్టకుండా పోయానేమోనని వ్యాఖ్యానించారు. తనపై చిన్నచిన్న ఆరోపణలు వచ్చినా వాటిలో పస లేదన్నారు. కాణిపాకంలో ప్రమాణం చేయడం ఎంతో సంతృప్తిని ఇచ్చిందన్నారు. ఆయనతో పాటు బీజేపీ నాయకులు భానుప్రకాశ్‌రెడ్డి, కోలా ఆనంద్ తదితరులు ఉన్నారు. కాగా, ఇంతవరకు రాజకీయంగా ఎంతోమంది నాయకులు సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నా కాణిపాకంలో ఎవరూ ప్రమాణం చేయలేదు. కామినేని మాత్రమే తొలిసారిగా ఇక్కడ సత్యప్రమాణం చేశారు.



‘హాయిగా సా‘గాలి’ మన కాపురం!

రిక్షా తొక్కుతున్నాడు కదాని ఈ వ్యక్తిని చిన్నచూపు చూడకండి! ఎందుకంటారా?? అవును మరి.. అతడేమీ సాదాసీదా వ్యక్తి కాదు... మహా‘ఘను’డు.. పేరు గాలి జనార్ధనరెడ్డి.. ఆ.. ఇక చాలు.. అర్థమయ్యిందంటారా!.. విషయానికి వస్తే.. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం బెంగళూరులోని తన నివాసం పారిజాత అపార్ట్‌మెంట్ వద్ద గాలి జనార్దనరెడ్డి దంపతులు సందడి చేశారు. పూలతో అలంకరించిన సైకిల్ రిక్షాపై తన సతీమణి గాలి అరుణ ను కూర్చోబెట్టుకొని కాసేపు అటూ ఇటూ తిప్పడం విశేషం. - బళ్లారి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా.. ఇంకొంతకాలం హరిబాబే!

▸ సరైన సమయంలో కాపులకు నాయకత్వం?

▸ పురందేశ్వరికి ప్రచార కమిటీ బాధ్యత?

న్యూఢిల్లీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర కేబినెట్ నుంచి టీడీపీ మంత్రులు వైదొలగిన నేపథ్యంలో ఏపీలో తమ పార్టీ పటిష్ఠానికి కార్యాచరణ రూపొందించేందుకు బీజేపీ జాతీయ నాయకత్వం సమాయత్తమైంది. ఇందులో భాగం గా పార్టీ రాష్ట్ర శాఖకు కొత్తఅధ్యక్షుడి నియామకంపై దృష్టి సారించింది. అయితే అధ్యక్షుడిగా కంభంపాటి హరిబాబును మరికొంత కాలం కొనసాగించాలని.. సరైన సమయంలో కాపులకు రాష్ట్ర నాయకత్వ పగ్గాలు అప్పగించాలని యోచిస్తున్నట్లు బీజేపీ నాయకుడొకరు వెల్లడించారు. మాజీ మంత్రి మాణిక్యాల రావు, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యే ఆకుల సత్యనారాయణ, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణతో పాటు పలువురి పేర్లు పరిశీలనలో ఉన్నాయని ఆయన తెలిపారు. కేంద్ర మాజీమంత్రి పురందేశ్వరికి రాష్ట్రంలో ప్రచార కమిటీ బాధ్యతలు అప్పగించడమా.. జాతీయ స్థాయి పార్టీ పదవుల్లో అవకాశం కల్పించడమా అన్న విషయమై యోచిస్తోంది. జాతీయ స్థాయిలో ఆంగ్ల, హిందీ భాషల్లో తెలుగుదేశం ప్రచారాన్ని తిప్పిగొట్టే స్థాయి నాయకుడు లేకపోవడం, రామ్‌మాధవ్ సంఘ్ పనులు, ఇతర కార్యక్రమాల్లో బిజీగా ఉండడంతో ఆ బాధ్యతలు పురందేశ్వరికి అప్పగించే అవకాశాలున్నాయని తెలుస్తోంది. అసెంబ్లీ సమావేశాలు ముగిసిన వెంటనే పార్టీ కార్యకర్తల సమ్మేళనం నిర్వహించాలని బీజేపీ భావిస్తోంది.

జనసేన సమన్వయకర్తగా మాదాసు గంగాధరం



అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్.. తన పార్టీ సమన్వయకర్త కాంగ్రెస్ సీనియర్ నేత మాదాసు గంగాధరాన్ని నియమించారు. ఈ విషయాన్ని ఆ పార్టీ శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నెల 14న జనసేన ఆవిర్భావ దినోత్సవం విజయవంతమయ్యేలా మాదాసు సమన్వయ బాధ్యతలు చేపడతాని తెలిపింది. పార్టీ ఆవిర్భవించి నాలుగేళ్లయిన సందర్భంగా గుంటూరు జిల్లా నాగార్జున విశ్వవిద్యాలయం సమీపంలోని మైదానంలో బహిరంగ సభ నిర్వహించాలని పవన్ ఇదివరకే నిర్ణయించారు. ఇందుకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. 2019 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేయడం ద్వారా ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆయన నిర్ణయించిన నేపథ్యంలో.. ఈ బహిరంగ సభ ద్వారా తన భవిష్యత్ కార్యాచరణను వెల్లడిస్తారని పార్టీ వర్గాలు అంటున్నాయి.

రేపు టీడీపీ రాజ్యసభ అభ్యర్థుల ఖరారు

అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థులు ఆదివారం ఖరారు కానున్నారు. అదే రోజు పార్టీ పొలిట్‌బ్యూరో సమావేశం ఏర్పాటు చేశారు. అందులో అభ్యర్థులను ఖరారు చేస్తారు. అభ్యర్థుల ఎంపికపై పార్టీ అధినేత ఇంతవరకు ఏ సంకేతాలూ ఇవ్వకపోవడంతో పార్టీ నేతల్లో ఉత్కంఠ పెరుగుతోంది. దీంతో ఆశావహులు కూడా పెరుగుతున్నారు. విజయవాడ మాజీ మేయర్ పంచుమర్తి అనూరాధ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, పార్టీ అధికారి ప్రతినిధి లంకా దినకర్‌బాబు, చిత్తూరుజిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే హేమలత, కర్నూలు జిల్లాకు చెందిన మాజీ మంత్రి ఏరాసు ప్రతాపరెడ్డి, మాజీ ఎంపీ గంగుల ప్రతాపరెడ్డి తదితరులు ఆశావహుల జాబితాలో ఉన్నారు.

లోకం తీరు



ఉష్ణోగ్రతలు

కేంద్రం	గరిష్ఠం	కనిష్ఠం
కడప	39.0	18.0
అనంతపురం	37.4	16.0
హైదరాబాద్	36.3	20.7
గుంటూరు	35.1	19.1
చిత్తూరు	34.7	20.2
విజయవాడ	34.6	23.0
నెల్లూరు	34.2	23.0
విశాఖపట్నం	32.0	22.8

కోస్తాలో అక్కడక్కడా మేఘాలు

విశాఖపట్నం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తూర్పుగాలులతో కోస్తాలో తేమ నెలకొంది. దీంతో ఉదయం పూట అక్కడక్కడా మంచు కురవడంతో పాటు మేఘాలు ఆవరించాయి. అయితే వర్షం పడే అవకాశం లేదని, వచ్చే ఇరవై నాలుగు గంటల్లో ఇదే మాదిరి వాతావరణం కొనసాగుతుందని వాతావరణ శాఖ తెలిపింది. మంచు ప్రభావంతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం లేదా ఒకటి, రెండు డిగ్రీలు తక్కువగా నమోదయ్యాయి. కాగా రాయలసీమలో ఎండ జోరు కొనసాగింది. ఉదయం నుంచి ఎండ తీవ్రతకు ప్రజలు అవస్థలు పడ్డారు. శుక్రవారం అనంతపురం, కడప, కర్నూలులో 38 డిగ్రీలు నమోదైంది.



మోదీ, షా ఎన్నిసార్లు వచ్చినా..


కర్ణాటక ఎన్నికల ప్రచారానికి ప్రధాని మోదీ 100 సార్లు, అమిత్‌షా 200 సార్లు వచ్చినా కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరు. ప్రజలెవరూ బీజేపీ నేతల మాటలు నమ్మరు. కాంగ్రెస్ గెలుపు సునాయాసం.

- కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య




బీజేపీ వ్యతిరేక శక్తులు ఏకం కావాలి

బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ఎవరో ఒకరు ధైర్యం చేయాలి. ఇందుకోసం అన్ని పార్టీలు ఏకం కావాల్సిన అవసరం ఉంది. వచ్చే ఏడాది జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు అన్ని పార్టీలను ఏకం చేసేందుకు ప్రయత్నిస్తా. - మమతా బెనర్జీ



గాలి కాలుష్యంతో మేధోవైకల్యం

లండన్, మార్చి 9: గాలికాలుష్యం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నివసించే గర్భిణులకు పుట్టబోయే పిల్లల్లో మెదడు మందగించి, జ్ఞాపకశక్తి కోల్పోతారని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఆ గాలిని పీల్చినపుడు ధూళికణాలు గర్భంలోకి చేరి పిండంపై చెడు ప్రభావం చూపుతాయని, మెదడు ఎదుగుదలకు అవరోధంగా మారుతాయని స్పెయిన్‌లోని బార్సెలోనా ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ పరిశోధకులు తెలిపారు. అది మానసిక సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందన్నారు.



మెనోపాజ్ చికిత్సతో గుండెకు మేలు

లండన్, మార్చి 9: మహిళల్లో మెనోపాజ్ దశ త్వరగా రాకుండా ఈస్ట్రోజెన్, ప్రొజెస్టెరాన్ హార్మోన్ల స్థాయుల్ని పెంచేదే మెనోపాజ్ హార్మోన్ చికిత్స. ఈ చికిత్స చేయించుకుంటే రుతువిరతి ఆలస్యమవడమే కాకుండా హృదయ సంబంధ వ్యాధులు దరిచేరవని క్వీన్‌మేరీ యూనివర్సిటీ ఆఫ్ లండన్‌కు చెందిన భారత సంతతి శాస్త్రవేత్త మిహిర్ సంఘ్వీ తెలిపారు.

ద్రవం.. ఉపద్రవం!



బాధితులను పరామర్శిస్తున్న నన్నపనేని రాజకుమారి

గుంటూరులో విజృంభిస్తున్న అతిసారం

- శుక్రవారమే జీజీహెచ్‌కు 188 కేసులు
- డిప్యుటేషన్‌పై 20 మంది డాక్టర్లు
- తగ్గినట్టే తగ్గి మళ్లీ అలజడి
- నగరంలో.. ఏం జరుగుతోంది?
- తలలు పట్టుకుంటున్న అధికారులు

గుంటూరు, మార్చి 9: ఆరు రోజుల క్రితం గుంటూరు నగరంలో వెలుగు చూసిన ఎక్యూట్ డయేరియల్ డిసీజ్ ఉపద్రవంగా మారింది. వ్యాధి విజృంభణతో బాధితుల సంఖ్య విపరీతంగా పెరుగుతోంది. శుక్రవారం ఒక్కరోజే నగరంలోని పలు ప్రాంతాల నుంచి వాంతులు, విరేచనాలతో 188 మంది జీజీహెచ్‌లో చేరారు. దీంతో ఆసుపత్రి అతిసారం (డయేరియా) బాధితులతో కిక్కిరిసిపోయింది. గురువారం నాడు ఒక్క అతిసారం మరణం కూడా నమోదవకపోవడంతో జిల్లా అధికార యంత్రాంగం ఊపిరిపీల్చుకుంది. దీంతో డయేరియా బాధితులు తగ్గినట్టే అని అంతా భావించారు. కానీ.. ఉన్నట్టుండి శుక్రవారం తెల్లవారుజాము నుంచి సాయంత్రం వరకు పెద్ద సంఖ్యలో కేసులు జీజీహెచ్‌కు రావడంతో అధికారులు తలలు పట్టుకుంటున్నారు. రద్దీని తట్టుకొనేందుకు.. పారాప్లీజియా వార్డులో రోగులను వేరే ప్రాంతాలకు తరలించి ఆ వార్డును కూడా డయేరియా పేషెంట్లకు కేటాయించారు. దీంతో జీజీహెచ్‌లో డయేరియా రోగుల కోసం ఏర్పాటు చేసిన వార్డుల సంఖ్య ఆరుకు చేరింది. ఇప్పటికే క్యాజువాల్టీ, స్కిన్, సైకియాట్రి, గ్యాస్ట్రోఎంటిరాలజీ, సర్జరీ వార్డులను డయేరియా వార్డులుగా మార్చారు. ఈ ఆరు వార్డుల్లో మొత్తం 200 పడకలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఈ పడకలన్నీ రోగులతో నిండిపోయాయి. శుక్రవారం 102 మంది రోగులకు ఓపీ చికిత్సలు చేసి పంపగా, మరో 64 మందిని ఇన్‌పేషెంట్‌లుగా చేర్చుకున్నారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న రోగులను ప్రైవేటు వైద్యశాలల్లోని ఐసీయూ విభాగాలకు తరలిస్తున్నారు.

అత్యవసర నియామకం..

అతిసారం రోగుల తాకిడి ఒక్కసారిగా పెరగడంతో వైద్యసిబ్బంది సేవలను పెంచారు. గుంటూరు వైద్య కళాశాల నుంచి పారా క్లినికల్ విభాగాలైన ఫిజియాలజీ, సోషల్ అండ్ ప్రివెంటివ్ మెడిసిన్, ఫార్మకాలజీ నుంచి 20 మంది డాక్టర్లను డిప్యుటేషన్‌పై డయేరియా వార్డుల్లో నియమించారు. ఏపీ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల నుంచి కూడా మరికొంత మంది వైద్యులను జీజీహెచ్‌కు తాత్కాలికంగా పంపారు. అయినప్పటికీ రోగుల సంఖ్య అధికంగా ఉండటంతో చలపతి ఫార్మసీ కళాశాల నుంచి 30 మంది విద్యార్థుల సేవలను కూడా వినియోగించుకుంటున్నారు. షిఫ్టుకు పది మంది చొప్పున వీరు రోగులకు సేవలు చేస్తున్నారు. ఇక ప్రభుత్వాస్పత్రి నర్సింగ్ పాఠశాల, కళాశాలకు చెందిన 200 మంది విద్యార్థులను కూడా ఇక్కడే విధులు నిర్వర్తిస్తున్నారు.

నగరమంతా.. కలుషిత నీరు?

కలుషిత నీటి కారణంగా అతిసారం ప్రబలిన ఘటనపై ఇప్పటికే గుంటూరు నగర పాలక సంస్థకు చెందిన ఎనిమిది మంది అధికారులు, ఉద్యోగులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. కలుషిత నీరు ఉన్న పలు డివిజన్లలో నీటి సరఫరా నిలిపివేసి పైపు లైన్లు మరమ్మతులు చేపట్టారు. దీంతో పరిస్థితి అదుపులోకి వస్తుందని అధికారులు భావించారు. కానీ.. శుక్రవారం భారీ స్థాయిలో కేసులు వెలుగు చూడడం అధికారులకు సవాల్‌గా మారింది. గుంటూరులో నెల రోజుల నుంచి మంచినీటి సరఫరాకు కొత్త పైపులు బిగించే కార్యక్రమం జరుగుతుంది. వీటిని గృహాలకు అనుసంధానం చేసే ఇంటర్ కనెక్షన్ ప్రక్రియ పనులు ఇటీవల ప్రారంభించారు. ఈ క్రమంలో పాత పైపు లైన్లు పూర్తిగా ఖాళీ చేయించగా, వాటిలో వ్యాక్యూమ్ ఏర్పడి లీకుల ద్వారా భారీగా మురుగు నీరు చేరి ఉంటుందని సమాచారం. దీనివల్ల గృహాల్లో మోటారు వేసిన వెంటనే మంచినీటికి బదులు భారీగా మురుగు నీరు వస్తున్నట్లు తెలుస్తోంది. మోటార్లు వినియోగించే ఇళ్లల్లోనే అతిసారం బాధితుల సంఖ్య అధికంగా నమోదైనట్లు చెబుతున్నారు. ఈ లెక్కన నగరమంతటా పైపు లైన్ల పనులు జరుగుతున్న దృష్ట్యా అతిసారం ఇతర ప్రాంతాలకూ విస్తరించే ప్రమాదం పొంచి ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జనాలకు మంచినీరు సరఫరా చేయండి

- నన్నపనేని రాజకుమారి విజ్ఞప్తి

ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న అతిసారం బాధితులను రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి శుక్రవారం పరామర్శించారు. బాధితులకు అందుతున్న వైద్యసేవలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడుతూ కలుషిత నీరు ప్రబలిన ప్రాంతాల్లో నీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్టు చెప్పారు. జిల్లా అధికార యంత్రాగం తక్షణం స్పందించి ట్యాంకర్లతో మంచినీటిని సరఫరా చేయాలని కోరారు.

టీటీడీ ఉగాది శుభాకాంక్షలు



తిరుమల, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని దాతలకు, శ్రీవారి సేవకుల బృందాల లీడర్లకు శుభాకాంక్షలు చెబుతూ పత్రికలను పంపనున్నట్టు టీటీడీ ఓ ప్రకటనలో తెలిపింది. టీటీడీ ఆధ్వర్యంలో 9 ట్రస్టులు, రెండు స్కీములు నడుస్తున్న విషయం తెలిసిందే. వీటిలో దేనికైనా రూ.లక్షకు పైగా విరాళం ఇచ్చిన దాతలకు 2012 సంవత్సరం నుంచి టీటీడీ ఉగాది శుభాకాంక్షలు తెలుపుతూ గ్రీటింగ్స్ పంపుతోంది. దాదాపు 56 వేలకు పైగా ఉన్న దాతలకు ఇలా గ్రీటింగ్స్ కార్డులను పంపిస్తున్నారు. తొలిసారిగా తెలుగు రాష్ట్రాలలో ఉన్న 8 వేల మంది శ్రీవారి సేవకుల టీం లీడర్లకు కూడా గ్రీటింగ్ కార్డులు పంపుతున్నారు.

నేడు హిమాలయాలకు రజనీ

చెన్నై, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): సూపర్‌స్టార్ రజనీకాంత్ శనివారం హిమాలయాలకు బయలుదేరి వెళ్తున్నారు. రాజకీయ పార్టీ ప్రారంభించబోతున్న నేపథ్యంలో బాబా ఆశీస్సుల కోసమే ఆయన అకస్మాత్తుగా అక్కడకు పయనమైనట్లు తెలుస్తోంది. తన జీవితంలో ఏ కొత్త నిర్ణయం తీసుకున్నా బాబా ఆశీస్సులు పొందడం రజనీకి అలవాటు. ఇప్పుడు కూడా బాబాజీ ఆశ్రమానికి వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. చెన్నై నుంచి సిమ్లా వరకు విమానంలో వెళ్లి, రిషికేష్‌ని సందర్శిస్తారు.

విషాహారం తిని ఇద్దరు యువకులు మృతి

హిందూపురం, మార్చి 9: విషాహారం తిని ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన అనంతపురం జిల్లా హిందూపురంలో జరిగింది. ప్రదీప్, శివానందాచారి, బాలాజీ ముగ్గురూ స్నేహితులు. వీరు శుక్రవారం హోటల్ నుంచి తీసుకువచ్చిన అల్పాహారం, కూల్ డ్రింక్ తీసుకున్నారు. కొద్దిసేపటికే ప్రదీప్, శివానంద అస్వస్థతకు గురయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందిస్తుండగా ప్రదీప్ మృతి చెందారు. శివానందచారిని అనంతపురం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. బాలాజీ కూడా అస్వస్థతకు గురై చికిత్సపొందుతున్నాడు.

మంగంపేటలో రాజుల బాట?



- వారి సొరంగమార్గమిదే
- తవ్వకాల్లో బయటపడిన చరిత్ర
- స్థానికులలో ఊహాగానాలు
- సరి కాదంటున్న అధికారులు
- ఆగమేఘాల మీద పూడ్చివేత

రాజంపేట, మార్చి 9 : కడపజిల్లా మంగంపేట బెరైటీస్ గనుల్లో జరుపుతున్న తవ్వకాల్లో గురువారం ఓ సొరంగమార్గం బయటపడింది. ఆ మార్గం ఏమిటనేది సాంతం తెలియకముందే, అధికారులు దానిని హడావుడిగా పూడ్చివేయడం చర్చనీయాంశంగా మారింది. ఈ మార్గాన్ని గతంలో రాజులు కోటలోంచి బయటపడటానికి వాడేవారని స్థానికులు చెబుతున్నారు. అయితే, వీరి వాదనను అధికారులు తోసిపుచ్చుతున్నారు. బెరైటీస్ ఖనిజం కోసం బ్లాస్టింగు చేసినప్పుడు, పెద్దపెద్ద బండరాళ్లు అటూ ఇటూ కదిలి, వాటి మధ్య ఏర్పడే వెడల్పాటి దారులు సొరంగాన్ని తలపిస్తుంటాయని చెబుతున్నారు. ఈ ప్రాంతంలో రాజ మార్గాలేవీ తవ్వకాల్లో బయటపడలేదని వారు చెబుతున్నా, స్థానికులు మాత్రం అధికారులు పూడ్చివేసింది రాజుల కోటకు సంబంధించిన సొరంగమార్గమనే అంటున్నారు. మంగంపేట ప్రాంతాన్ని గతంలో రాజులు పాలించారని, ఇప్పుడు తవ్వకాలు జరుపుతున్న ప్రాంతానికి సమీపంలో నాడు రాజులు నిర్మించిన కోట ఉందని, దీని నుంచి బయటకు సొరంగ మార్గం నెలకొల్పుకున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ రహస్య మార్గం విషయంలో కొన్ని తరాలుగా అనేక కథనాలు వినిపిస్తున్నాయని కూడా వివరిస్తున్నారు. వీరి వాదనతో కొందరు చరిత్రకారులు కూడా ఏకీభవిస్తుండటం గమనార్హం. దీనిపై ఏపీఎండీసీ గనుల మేనేజర్ కేదార్‌నాథ్ రెడ్డిని 'ఆంధ్రజ్యోతి' సంప్రదించగా.. "మేం తవ్వకాలు జరుపుతున్న చోట రాజులు వాడిన సొరంగమార్గం బయటపడిందనేది సరికాదు. బ్లాస్టింగు వల్ల ఏర్పడిన చిన్న చిన్న దారులవి. ఈ మార్గంపై వినిపిస్తున్నవి కేవలం కథనాలు, ఊహాగానాలు మాత్రమే. మా సిబ్బంది అన్నివిధాలా పరిశీలన జరిపిన తరువాతే ఆయా దారులను పూడ్చివేశారు" అని వివరించారు.

కల్తీ టీపొడి ముఠా గుట్టురట్టు

- ముగ్గురి అరెస్టు.. 606 కిలోల టీపొడి స్వాధీనం

పర్చూరు, మార్చి 9 : కల్తీ టీ పొడి ముఠా గుట్టును ప్రకాశం పోలీసులు రట్టు చేశారు. ముగ్గురిని అదుపులోకి తీసుకోవడంతోపాటు వారి వద్ద నుంచి 606 కిలోల కల్తీ టీపొడిని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చీరాల డీఎస్పీ ప్రేమ్‌కాజల్ ఈ కేసు వివరాలు వెల్లడించారు. పర్చూరుకు చెందిన షేక్ కరిముల్లా అనే వ్యక్తి నకిలీ టీపొడి విక్రయిస్తుండగా ఈ నెల 8న ఎస్‌ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. అతడిని విచారించగా.. తనకు గుంటూరు జిల్లా పిడుగురాళ్లకు చెందిన కె. శ్రీను టీ పొడి సరఫరా చేస్తుంటాడని తేలింది. దీంతో పోలీసులు పిడుగురాళ్లలో శ్రీను ఇంటిపై దాడి చేసి 175 కిలోల కల్తీ టీ పొడిని స్వాధీనం చేసుకున్నారు. శ్రీనును విచారించగా.. తనకు రాజమండ్రికి చెందిన వెంకట ప్రసాద్ సరఫరా చేస్తుంటాడని చెప్పాడు. దీంతో పోలీసుల రాజమండ్రి వెళ్లి ప్రసాద్ షాపుపై దాడి చేయగా 400 కిలోల నకిలీ టీ పొడి ప్యాకెట్లు, దాని తయారీకి వినియోగిస్తున్న రసాయనాలు, రంగులు, ఇతర విషపూరిత పదార్థాలు లభించాయి. ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న కరిముల్లా, శ్రీను, వెంకట ప్రసాద్‌ను అరెస్టు చేసినట్లు డీఎస్పీ చెప్పారు. ఈ కల్తీ టీ పొడి రాకెట్‌ను ఛేదించిన సిబ్బందిని అభినందించారు.

భార్యను గొంతుకోసి చంపేశాడు

- మద్యం మత్తులో దారుణం



నాగమణి, వెంగళయ్య

పెద్దారవీడు, మార్చి 9 :మద్యం మత్తులో భార్య కొంతుకోసి ఉసురుతీశాడు ఓ వ్యక్తి. ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం బద్వీడులో శుక్రవారం వెలుగుచూసిన సంఘటన వివరాలు... మండలంలోని ప్రగళ్లపాడుకు చెందిన వెంగళయ్యకు బద్వీడుకు చెందిన గుండ్లా నాగమణి (25)తో ఆరేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మద్యానికి బానిసైన వెంగళయ్య నిత్యం భార్యను వేధించేవాడు. కొన్ని రోజుల క్రితం ఉపాధి పనుల నిమిత్తం భార్యాభర్తలు గుంటూరు వెళ్లగా అక్కడ కూడా నాగమణిని వెంగళయ్య హింసించడం కొనసాగించాడు. దీంతో ఆమెను తల్లి లక్ష్మీదేవి పుట్టింటికి తీసుకువచ్చింది. వెంగళయ్య కూడా బద్వీడు వచ్చి అత్తవారింటికి సమీపంలో ఓ ఇల్లు అద్దెకు తీసుకుని భార్యతో కలిసి ఉంటున్నప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు రాలేదు. గురువారం రాత్రి మద్యం మత్తులో ఉన్మాదిగా మారిన వెంగళయ్య భార్య గొంతు కోసి చంపి పరారయ్యాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

చైనాకు ఎర్రచందనం అక్రమ రవాణా

- విశాఖలో 4 కోట్ల విలువైన సరుకు స్వాధీనం

విశాఖపట్నం, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): విలువైన ఎర్ర చందనాన్ని చైనాకు రెండు కంటెయినర్లలో అక్రమంగా రవాణా చేస్తుండగా డైరెక్టరేట్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ అధికారులు (డీఆర్ఐ) పట్టుకున్నారు. విశ్వసనీయంగా అందిన సమాచారం మేరకు డీఆర్ఐ అధికారులు విశాఖపట్నం కంటెయినర్ టెర్మినల్‌లో బుధవారం తనిఖీలు నిర్వహించారు. రెండింటిలో రూ.4 కోట్ల విలువైన 10.1 టన్నుల ఎర్రచందనం బయటపడింది. చైనాకు పంపించేందుకు వీటిని చెన్నై నుంచి కంటెయినర్లలో తీసుకువచ్చినట్టు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తున్నందుకు రెండు కంటెయినర్లను సీజ్ చేశారు. వీటిపై మరింత లోతుగా విచారణ చేస్తామని డీఆర్ఐ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఎంకే సింగ్ తెలిపారు.

'సుప్రీం' కారుణ్యం

అత్యంత వివాదాస్పదమైన, సంక్లిష్టమైన 'కారుణ్య మరణం' విషయంలో సుప్రీంకోర్టు శుక్రవారం వెలువరించిన తీర్పు ప్రశంసనీయమైనది. గౌరవంతో మరణించే హక్కు అందరికీ ఉన్నదని చెబుతూ, సాధ్యమైనన్ని నియమనిబంధనలతో సుప్రీంకోర్టు ఇందుకు అనుమతించింది. ప్రాణాంతక వ్యాధులతో తీవ్రమైన హింస అనుభవిస్తూ, మరణం కోసం అచేతనస్థితిలో ఎదురుచూస్తున్నవారికి విముక్తినిచ్చే నిర్ణయమిది. కృత్రిమ వ్యవస్థలను ఉపసంహరించడం ద్వారా వారికి మరణాన్ని ప్రసాదించే పాసివ్ యుథనేసియా విధానాన్ని సుప్రీంకోర్టు ఈ తీర్పులో సమర్థించింది. దుర్వినియోగానికి సంబంధించిన అనుమానాలు, వాదనలు అటుంచితే, కారుణ్య మరణానికి వీలు కల్పించే రెండు దారుల్లో అక్రమాలకు తక్కువ అవకాశాలున్న విధానాన్నే సుప్రీంకోర్టు సమర్థించిన మాట వాస్తవం.

రోగి పరిస్థితి సంక్లిష్టంగా, విషమంగా ఉన్నదనీ, అది నయం కాని వ్యాధి అని చట్టబద్ధమైన మెడికల్ బోర్డు నిర్ధారించిన తరువాత, లైఫ్ సపోర్టింగ్ వ్యవస్థలను తొలగించడం ద్వారా సదరు రోగి మరణించేందుకు పాసివ్ యుథనేసియా విధానం వీలుకల్పిస్తుంది. జీవించే హక్కును మరింత విస్తృతపరచి దానికి స్వేచ్ఛను, గౌరవాన్ని అందించిన న్యాయస్థానం ఇప్పుడు ఆ హక్కుకు పరిపూర్ణత సిద్ధించాలంటే మరణం కూడా అంతే గౌరవంగా జరిగిపోవాలన్న భావనతో ఈ తీర్పు ప్రకటించింది. దేశాన్ని కుదిపేసిన అరుణాశాన్‌బాగ్ వ్యవహారంలో సుప్రీంకోర్టు 2011లోనే పాసివ్ యుథనేసియాకు అనుకూలంగా స్పందించిన విషయం తెలిసిందే. ముంబై కింగ్ ఎడ్వర్డ్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న ఆమెపై 1973లో వార్డు బాయ్ దాడిచేశాడు. ఆమె మెడచుట్టూ ఇనుపచైన్ బిగించడంతో పెనుగులాటలో మెదడుకు ఆక్సిజన్ సరఫరా చేసే వ్యవస్థ దెబ్బతిని ఆమె అచేతనస్థితిలోకి జారిపోయింది. 2015లో 66వ ఏట మరణించేంత వరకూ నాలుగు దశాబ్దాలకు పైగా ఆమె అదే ఆసుపత్రిలో జీవచ్ఛవంలాగా మిగిలిపోయింది. ఆమెపై పుస్తకం రాసిన పింకి విరానీ 2009లో సుప్రీంకోర్టును అరుణకు కారుణ్యమరణాన్ని ప్రసాదించమని అభ్యర్థించారు. సుప్రీంకోర్టు ఈ పిటిషన్‌ను స్వీకరించి, రోగిస్థితిని నిగ్గుతేల్చేందుకు ఒక వైద్య బృందాన్ని ఏర్పాటు చేసింది. ఆమె మెదడు పనిచేస్తున్నదనీ, ఆమె స్పందిస్తున్నదనీ అందువల్ల కారుణ్యమరణం తగదని ఆ బృందం నివేదించింది. అరుణకు సేవలు అందిస్తున్న నర్సులు కూడా విరానీ పిటిషన్‌కు వ్యతిరేకంగా కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. అరుణ విషయంలో కారుణ్యమరణం సాధ్యపడకపోయినా, ఆమె కేసు దేశాన్ని ఈ దిశగా కదలించింది. ఆచరణ, అమలుకు సంబంధించిన విధివిధానాల విషయంలో అప్పుడు పడని అడుగు ఇప్పుడు పడింది.

ప్రాణాంతక వ్యాధులతో జీవచ్ఛవాలుగా మారిన రోగులకు కారుణ్యమరణాన్ని ప్రసాదించాలన్న వాదన సుదీర్ఘకాలంగా జరుగుతున్నదే. సుప్రీంకోర్టు 'పాసివ్ యుథనేసియా'తో పాటు 'లివింగ్ విల్' అవకాశాన్ని కూడా ఈ తీర్పులో ఇచ్చింది. చికిత్సకు వీలు కాని రోగంతో తీసుకుంటున్న వారు ఆరోగ్యం క్షీణిస్తున్న దశలోనే తమ మరణం విషయంలో అభీష్టాన్ని వ్యక్తంచేసేందుకు ఈ విల్లు ఉపకరిస్తుంది. తాము అచేతనస్థితిలోకి జారిపోయిన వెంటిలేటర్లపై నిలబెట్టి ప్రాణం పోయే వరకూ నిరీక్షించనవసరం లేదని ముందుగానే రాసివ్వడం వల్ల, సదరు రోగి ఆ స్థితికి జారుకున్న తరువాత, కుటుంబీకులు ఈ విల్లును సంబంధిత అధికారులకు సమర్పించవచ్చు. కుటుంబీకులు, బంధువులు, వైద్యుల సమక్షంలో ఈ విల్లు తయారీ జరగాలంటూ సుప్రీంకోర్టు కఠినమైన నిబంధనలనే ప్రకటించింది. లివింగ్ విల్ రాయని సందర్భాల్లో సదరు రోగి లేదా అతడి బంధువులు హైకోర్టును ఆశ్రయించవచ్చునని కూడా న్యాయస్థానం అంటున్నది. జీవించి ఉండగానూ, మరణానంతరమూ శరీరభాగాలను దానం చేసే హక్కు భారతదేశంలో ఇప్పటికే ఉన్నది. అయితే, వ్యక్తికి తన శరీరంపై ఉన్న సంపూర్ణాధికారాన్ని గుర్తించే విషయంలో ఇప్పటికీ న్యాయపరమైన స్పష్టత లేకుండానే పోయింది. ఈ కారణంగా కృత్రిమ వ్యవస్థల మద్దతుతో అచేతనస్థితిలో కొనసాగుతున్న వారి సంఖ్య అధికంగానే ఉన్నది. ఈ తీర్పుతో సుప్రీంకోర్టు ఒకవిధంగా వ్యక్తులకు తమ శరీరాలపై ఉన్న సంపూర్ణ హక్కును దఖలుపరిచినట్టయింది. కారుణ్యమరణాలు, లివింగ్ విల్ విషయంలో కేంద్ర ప్రభుత్వం నిబంధనలు రూపొందించేవరకూ సుప్రీంకోర్టు ప్రకటించిన విధివిధానాలు అమలులో ఉంటాయి. ఈ రెండు అంశాలకూ సంబంధించి కేంద్రప్రభుత్వం ఇప్పటికే ముసాయిదా రూపకల్పనలో ఉన్నది. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో దుర్వినియోగానికి సంబంధించిన వాదనలు కూడా బలంగానే వినిపిస్తున్నాయి. దాదాపు ప్రతి నియమం, నిబంధన, చట్టం ఎంతో కొంత దుర్వినియోగం అవుతూనే ఉన్నది. ఆ అవకాశం లేకుండా వాటిని కఠినంగా రూపొందించుకోవాలే తప్ప భయంతోనో, అనుమానంతోనో చట్టాలు చేయడం మానివేయడం సముచితం కాదు. సుప్రీంకోర్టు అన్నట్టుగా గౌరవంతో జీవించడం అంటే ముగింపు కూడా అదేవిధంగా ఉండటమే.

ఆచరణాత్మక అభ్యుదయ బడ్జెట్



నవ్యాంధ్ర ప్రస్థానం రూ.16,200 కోట్ల రెవెన్యూ లోటుతో ప్రారంభమైంది. విభజన చట్టంలో ఇచ్చిన హామీలు కాగితాలకే పరిమితం కావడంతో రాష్ట్ర ఆర్థిక రంగంపై పెనుభారం పడింది. కేంద్రం సాయం అందించకపోవడంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి బాట పట్టించడానికి రాష్ట్ర ప్రభుత్వం అష్టకష్టాలు పడాల్సి వస్తుంది. విభజన చట్టంలో చెప్పిన విధంగా హామీల అమలు జరిగి ఉంటే రాష్ట్ర ముఖచిత్రమే ఇంకా గుణాత్మకంగా మారి ఉండేది. ఒకవైపు రాష్ట్రాభివృద్ధికి బలమైన పునాదులు వేస్తూ, మరోవైపు వర్తమానాన్ని నడిపిస్తూ, ఇంకోవైపు భవిష్యత్తుపై భరోసా కల్పిస్తూ ముక్కోణపు వ్యూహంతో ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ను అగ్రభాగాన నిలిపేందుకు శక్తివంచన లేకుండా కృషిచేసిందని చెప్పవచ్చు. బాధ్యత లేకుండా స్వార్థ పాలకులు కుప్పకూల్చిన రాష్ట్రాన్ని తిరిగి నిలబెట్టడానికి నాలుగేళ్లుగా చంద్రబాబు ఒక సైన్యంలా యుద్ధం చేస్తున్నారు. విభజనానంతరం ఎదురైన ఆర్థిక ఇబ్బందులు, ప్రతిపక్షాల అడ్డంకులు, కేంద్ర సహాయ నిరాకరణ వంటి అంశాలను మొక్కవోని దీక్షతో ఎదుర్కొంటూ సమర్థతని, సంకల్పాన్ని పెట్టుబడిగా మార్చి సవాళ్లను అధిగమించి రాష్ట్రాన్ని దారీతెన్నూ తెలియని స్థితి నుంచి దేశానికే దారి చూపే స్థితికి తీసుకొచ్చారు. 2029 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో మొదటిస్థానంలో నిలబెట్టాలన్నది చంద్రబాబు ప్రధాన లక్ష్యం. ఆ దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రయాణం మొదలైందని చెప్పవచ్చు.

రాష్ట్ర విభజన జరిగి నాలుగేళ్ళు పూర్తి కావొస్తుంది. రాజధానిని లాగేసుకొని పుట్టెడు కష్టాలతో ఐదు కోట్ల ప్రజలను, ఆంధ్రప్రదేశ్‌ను అగాధంలోకి నెట్టారు. ఈ విపత్కర పరిస్థితుల్లో 2014 జూన్ 8న ముఖ్యమంత్రిగా సవాళ్ళ మధ్య సారథ్య బాధ్యతలు చేపట్టిన చంద్రబాబు రాజధానిగా అమరావతిని ప్రకటించారు. కానీ కూర్చోడానికి కుర్చీ లేదు, సమావేశాలకు వేదికలు లేవు. బస్సులో పడుకొని రాష్ట్ర పరిపాలనకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు నాలుగేళ్ల కాలం ముగిసే లోపే ఆంధ్రప్రదేశ్‌ను అద్భుత ప్రగతి వైపు మళ్లించారు. సవాళ్లను అవకాశాలుగా మలిచే దార్శనిక వ్యూహ నిర్మాణం తోనే నవ్యాంధ్ర అభివృద్ధి బాట పట్టింది.

సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లోనూ భారమైనా భారీ బడ్జెటు ప్రవేశపెట్టి ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తుకు భరోసా నింపి, నవ్యాంధ్ర ప్రజల బతుకు మార్చే బడ్జెట్‌ను రూపొందించారు ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు. ఆర్థికమంత్రిగా యనమల 10వ సారి అసెంబ్లీలో బడ్జెట్ ప్రవేశపెట్టడం అభినందనీయం. పదేళ్ళు ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవంతో సవాళ్ల మధ్యన రాష్ట్ర పురోగమనానికి తిరుగు లేదని తన బడ్జెటు ద్వారా రామకృష్ణుడు రుజువు చేశారు. ప్రజల, మేధావుల సలహాలు, సూచనలు సేకరించి ఆ సలహాల మేరకు బడ్జెటును రూపొందించే నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు మూడేళ్లుగా. ఎన్నికల హామీల అమలు, అభివృద్ధి, సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తి, రాజధానిలో మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక ఒత్తిళ్ళ మధ్య కూడా భారీ కసరత్తు చేసి అద్భుత బడ్జెటు రూపొందించారు. వచ్చే ఆదాయంలో అన్ని వర్గాల, అన్ని రంగాల అభివృద్ధికి పెద్దపీట వేసి ప్రజల అవసరాలకు ఆకాంక్షలకు అద్దం పట్టినట్లు వాస్తవాలను ప్రజల ముందుంచారు. అంకెలతో కాకుండా ఆచరణాత్మకంగా బడ్జెట్‌ను రూపొందించారు. సంక్షేమంతో ఆంధ్రప్రదేశ్‌లో శ్రేయోరాజ్యం స్ఫూర్తిని చాటడం ద్వారా రాజ్యాంగ నిర్మాతల ఆశయాలను నెరవేర్చేందుకు కృషి చేస్తున్నట్లు తన బడ్జెట్ ద్వారా రుజువు చేశారు. వేలకోట్ల ఆర్థిక లోటులో కూడా ప్రతి ఏటా రూ.65,000 వేలకోట్ల రూపాయలు సంక్షేమంపై ఖర్చు చేయడం నిజంగా సాహసోపేతమే. ఆంధ్రప్రదేశ్‌ను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది అని చెప్పడానికి యనమల బడ్జెట్ నిదర్శనం.

మొత్తం రాష్ట్ర బడ్జెటు ప్రతిపాదన రూ.1,91,063 కోట్లు కాగా రెవెన్యూ వ్యయం రూ.1,50,271 కోట్లు. క్యాపిటల్ వ్యయం రూ.28,678 కోట్లు. రెవెన్యూ మిగులు రూ.5,235కోట్లు, ఆర్థిక లోటు రూ.24,205కోట్లుగా చూపారు ఆర్థిక మంత్రి. 2017–18 బడ్జెట్ కంటే ఈ బడ్జెటు అంచనా 21.3శాతం పెరిగిందన్నారు. రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది అనటానికి ఈ పెరుగుదలే నిదర్శనం అన్నారు. అట్లాగే మొదటి ఏడాది బడ్జెటు రూ.1,11,823 కోట్లు కాగా, రెండో ఏడాది పూర్తిస్థాయి బడ్జెటు రూ. 1,13,049కోట్లకు పెరిగింది. అంటే కేవలం 1.1శాతం పెరిగింది. మూడో ఏడాది బడ్జెట్ పద్దు రూ.1,35,590కోట్లకు పెరిగింది. అంటే 20.13శాతం పెరిగింది. నాలుగో బడ్జెటు పద్దు రూ.1,56,999 కోట్లకు పెరిగింది. గత ఏడాది బడ్జెట్‌లో 15.70శాతం పెరిగింది. 2017–18 బడ్జెటు రూ.1,56,999 కోట్లతో ప్రవేశపెట్టారు ఆర్థిక మంత్రి. 2018–19 బడ్జెట్‌ను రూ1,91,063 కోట్లతో ప్రవేశపెట్టారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి మొదటి ఏడాది 8.51 శాతం కాగా, రెండో ఏడాది 10.60 శాతానికి, మూడో ఏడాది ఏకంగా 11.1 శాతానికి, నాలుగో ఏడాది 10.96శాతంతో వృద్ధిరేటు నమోదవుతూ గత మూడేళ్లుగా రెండంకెల వృద్ధిరేటుకు చేరింది. వ్యవసాయ రంగంలో జాతీయ సగటు వృద్ధిరేటు 4.4శాతం కాగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ అనుబంధ రంగాల వృద్ధిరేటు 17.79శాతం సాధించింది. అట్లాగే జాతీయ స్థాయిలో వృద్దిరేటు జిఎస్‌డిపి 6.8శాతం ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 10.96 శాతంతో వృద్ధిరేటు అబ్బురపరుస్తుంది. మూడేళ్లుగా రెండంకెల ప్రగతితో సమగ్రాభివృద్ధి సాకారం దిశగా సాగుతుంది నవ్యాంధ్ర.

> కూర్చోడానికి కుర్చీ లేదు, సమావేశాలకు వేదికలు లేవు. బస్సులో పడుకొని రాష్ట్ర పరిపాలనకు శ్రీకారం చుట్టిన చంద్రబాబు నాలుగేళ్ల కాలం ముగిసే లోపే ఆంధ్రప్రదేశ్‌ను అద్భుత ప్రగతి ప్రస్థానం వైపు మళ్లించారు. ఆర్థిక మంత్రిగా పనిచేసిన అనుభవంతో సవాళ్ల మధ్యన రాష్ట్ర పురోగమనానికి తిరుగులేదని తన బడ్జెటు ద్వారా యనమల రామకృష్ణుడు ఋజువు చేశారు.

అంతేగాకుండా ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతూ కూడా ప్రతిష్ఠాత్మక వ్యవస్థలు నిర్మించాల్సి వున్నా ప్రజలపై పన్నుల భారం మోపకుండానే ఇతర మార్గాల ద్వారా ఆదాయం పెంచుకుంటామని 2014 బడ్జెటు ప్రసంగంలో చెప్పిన దానికి కట్టుబడి దానినే నేడు కొనసాగించారు తప్పా ఎక్కడా ఎవరిపై పన్ను భారం మోపలేదు. ఏ వర్గాన్ని అసంతృప్తి పరచకుండా దీర్ఘకాలంలో చేకూరే ప్రయోజనాలు, ప్రస్తుతం చేకూరే ప్రయోజనాలు, హామీలు, భరోసాలు బాగానే కల్పించారు. ప్రతికూల పరిస్థితిలోను రాష్ట్రం మెరుగైన వృద్ధిరేటు నమోదును సగర్వంగా ప్రకటించి ప్రజల అవసరాలకు, ఆకాంక్షలకు అద్దం పట్టారు. విభజనతో ఆదాయం పడిపోయిన ఆంధ్రప్రదేశ్‌కు నిధులు ఇచ్చి ఆదుకోవాల్సిన కేంద్రం ఇతర రాష్ట్రాలతో ఆంధ్రప్రదేశ్‌ను సరిపోల్చి వదిలేయడం వల్ల మరింత ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఏ రాష్ట్రమైనా తమ సొంత వనరులు మాత్రమే కాకుండా కేంద్రం నుండి వచ్చే పన్నుల వాటాలు, గ్రాంట్లపైనా ఆధారపడుతూ బడ్జెట్‌ను రూపొందించుకొంటుంది. కానీ కేంద్రం నుండి అటువంటి పన్నుల వాటా, గ్రాంట్లు, కేంద్ర బడ్జెట్‌లో చూపలేదు. అందువల్ల అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూర్చుకోవడం అతి పెద్ద ప్రధాన సమస్యగా పరిణమించింది. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రాష్ట్రాన్ని ఆదుకుంటామన్న వాగ్దానాలు శుష్క వాగ్దానాలుగా మిగిలిపోయాయి. కేంద్రం సహకారం లేక ఆర్థిక ఇబ్బందులతో అల్లాడుతున్న రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. ఆర్థిక లోటు పూడ్చండి అంటూ సిఎం చంద్రబాబు కేంద్రానికి ఎన్నిసార్లు మొర పెట్టుకున్నా చెవిటివాడి చెవిలో శంఖం ఊదిన చందంగా వుంది కేంద్రం వ్యవహారం. విభజనతో అతలాకుతలమైన ఆంధ్రప్రదేశ్ ఆర్థికంగా నిలదొక్కుకునేంతవరకు ఆదుకుంటామన్న కేంద్ర ప్రభుత్వం మొండిచేయి చూపడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా గడ్డు పరిస్థితి ఎదుర్కొంటుంది.

ఏది ఏమైనా అత్యంత సంక్లిష్ట పరిస్థితుల్లోనూ కొత్త రాష్ట్రం ముందుకు వెళుతుందన్న భావన కల్పించడంలో ప్రభుత్వం సఫలమైంది. రాష్ట్రం విడిపోతే జీత భత్యాలు కూడా ఇవ్వలేని దుస్థితి ఏర్పడుతుందన్న భయం నుండి నేడు సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల కంటే ప్రభుత్వ ఉద్యోగులకు అధిక వేతనాలు ఇచ్చే స్థాయికి చేరింది.

■ నీరుకొండ ప్రసాద్
సీనియర్ జర్నలిస్ట్

మోదీపై అపనిందలు సబబేనా?

దేశంలో బ్యాంకుల పరిస్థితి సున్నితంగా మారింది. రుణ మోసగాళ్ళు, ఎగవేతదారులు ఎక్కువైపోయారు. కంపెనీల బ్యాలెన్స్ షీట్లను వాస్తవ వ్యాపారంతో సంబంధం లేకుండా ఇబ్బడి ముబ్బడిగా పెంచి చూపించి బ్యాంకు, ఇతర శాఖల అధికారుల సహకారంతో పనికిరాని ఆస్తులను షూరిటీగా పెట్టి వేల కోట్ల రూపాయల లోన్లు పొంది వాటిని తిరిగి కట్టకుండా ఎగవేస్తున్న వారి బాగోతాలు ఒక్కొక్కటీ బయటపడుతున్నాయి. ఈ వైట్ కాలర్ నేరస్థులు ఇలా బయటపడుతున్నందుకు మనం సంతోషించాలి. అవినీతిపరుల భరతం పడుతున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించాలి. కానీ అలా జరగడం లేదు. తాజాగా బయటపడ్డ నీరవ్, మెహర్ చోక్సీ, రోటోమాక్ కొఠారీ కుంభకోణాలకు సంబంధించి జరుగుతున్న ప్రచారాన్ని చూస్తే విస్మయం కలుగక మానదు. ఒకింత విడ్డూరమూ అనిపించక తప్పదు.

వ్యవస్థలోని అవలక్షణాలను, తప్పుడు పోకడలను సరిచేసేందుకు వ్యక్తులను మార్చితే సరిపోదు. పాలసీలలో ఉన్న లోపాలను అరికట్టగలిగే సంస్కరణలను, నూతన విధానాలను తీసుకొచ్చి వాటిని పటిష్ఠంగా అమలు చేసినపుడు మాత్రమే సదరు వ్యవస్థలలోని లోపాలు బయటపడి మరింత ప్రభావశీలమైన వ్యవస్థలు ఏర్పడతాయి. ఆ పనే ఇప్పుడు నరేంద్ర మోదీ ప్రభుత్వం చేస్తోంది. తరాల బూజును దులిపి వ్యవస్థల మకిలిని, పక్షపాత ధోరణిని అరికట్టే సంస్కరణలను అమలుచేస్తోంది. సువిశాల భారతంలో అన్ని వర్గాలకూ సమన్యాయం, సమానఅవకాశాలు దక్కే పద్ధతులను ప్రవేశపెడుతోంది. కానీ, జరుగుతున్న ప్రచారం మాత్రం ఇందుకు భిన్నంగా ఉంది. ఎప్పుడో యూపీఏ కాలంలో పురుడు పోసుకున్న అక్రమాల పరంపర మోదీ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగా ఇప్పుడు బయటపడుతున్నాయి. మోదీపై దుమ్మెత్తిపోయడానికి కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీలు ఈ అక్రమార్కులనే వాడుకొంటున్నాయి. బీజేపీ కూడా అక్రమాలను ప్రోత్సహించే పార్టీయేనని, యుపీఏ హయాంలోలా ఎన్‌డీఏ హయాంలో కూడా కుంభకోణాలు చోటు చేసుకున్నాయని ప్రజను నమ్మించేందుకు పడరాని పాట్లు పడుతున్నాయి.



> నాలుగు సంవత్సరాలలో ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా పరిపాలిస్తోన్న మోదీ ప్రభుత్వమెక్కడ? కుంభకోణాలలో కూరుకుపోయి అధికారం కోల్పోయిన యూపీఏ ప్రభుత్వమెక్కడ? అబద్ధాల పునాదుల మీద అధికారం అందుకోవడం సాధ్యం కాదు.

యుపీఏ హయాంలో కామన్వెల్త్, 2జి, 3జి, బొగ్గు, అంత్రాస్, హెలికాప్టర్ల కొనుగోలు లాంటి అనేక భారీ కుంభకోణాలు చోటు చేసుకున్నాయి. రకరకాల కుంభకోణాలలో దాదాపు 20 లక్షల కోట్ల ప్రజా ధనం దొంగల పాలయ్యింది. యూపీఏ హయాంలో జరిగిన కుంభకోణాల్లో కాంగ్రెస్ నాయకుల పాత్ర లేదు.. సంకీర్ణ పక్షాలదే ఆ పాపమంతా.. అందుకే రాజాను, కనిమొళిని అరెస్టు చేశాం.. అని సూక్తులు పలికే కాంగ్రెస్ పెద్దలు, అదే కాలంలో సోనియా అల్లుడు రాబర్ట్ వాద్రాపైన వచ్చిన ఆరోపణలకు సంబంధించి మాత్రం నోరు మెదపరు. బ్యాంకులను ముంచితేనే నేరం, అధికార దుర్వినియోగం చేస్తే నేరం కాదనుకోవాలేమో! వాద్రా కుంభకోణం విషయంలో నిజాయితీగా పనిచేసిన అధికారులు వేధింపులకు గురైన విషయం ప్రజలకు తెలుసు.

విజయ్ మాల్యా, నీరవ్, లలిత్ మోదీలాంటి వాళ్ళు పెద్ద ఎత్తున బ్యాంకు రుణాలు పొందింది యూపీఏ హయాంలోనే అన్న విషయం జగమెరిగిన సత్యం. మోదీ హయాంలో చేపట్టిన డిమానిటైజేషన్, జీఎస్‌టీ తదితర పరిణామాలతో బ్యాంకింగ్, ఆర్థిక వ్యవస్థలోని అక్రమాలు ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి. దీంతో అక్రమార్కులు విదేశాలకు పలాయనం చిత్తగిస్తున్నారు. అందుకు ప్రధానిని నిందించడం, కేంద్ర ప్రభుత్వాన్ని తప్పుపట్టడం ఎంత వరకు సబబు?

కొందరు పనిగట్టుకొని ప్రభుత్వమే నిందితులను దేశం దాటించినట్టుగా ప్రచారం చేయడం ఏ రాజనీతి కిందకు వస్తుంది? నీరవ్ మోదీ, చోక్సీలకు రాహుల్ గాంధీతో సంబంధాలున్నాయి. వారి కంపెనీ వ్యాపార ప్రచార కార్యక్రమంలో రాహుల్ పాల్గొన్న తరువాతే వారికి బ్యాంకులు వేల కోట్ల రుణాలిచ్చాయన్న వాస్తవాలను మరచి, 'ఛోటా మోదీ – బడా మోదీ' అని ఎద్దేవా చేయడం ఏం న్యాయం? సాధారణంగా ఒక బ్యాంకులో జరిగే అవకతవకలు సత్వరమే ప్రభుత్వానికి తెలిసే అవకాశముండదు. సదరు బ్యాంకుకు, రిజర్వ్ బ్యాంకుకు తెలిసిన తరువాతే ప్రభుత్వానికి తెలుస్తుంది. పంజాబ్ నేషనల్ బ్యాంకు విషయంలో కూడా అదే జరిగింది. ఈ విషయం తెలిసీ ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకొన్న పెద్ద మనుషులకు ఎవరు సోయి చెప్పాలి? నాలుగు సంవత్సరాలలో ఒక్క అవినీతి ఆరోపణ లేకుండా పరిపాలిస్తోన్న మోదీ ప్రభుత్వమెక్కడ? కుంభకోణాలలో కూరుకుపోయి అధికారం కోల్పోయిన యూపీఏ ప్రభుత్వమెక్కడ?

ఆర్థిక నేరాలు చేసి విదేశాలకు పారిపోయే వాళ్ళను అడ్డుకొనేందుకు మోదీ ప్రభుత్వం కఠిన చట్టాన్ని తీసుకొచ్చింది. చార్టర్డ్ అకౌంటెంట్లు, ఆడిటర్ల ఆగడాలను అడ్డుకొనేందుకు ఒక నియంత్రణ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసే యోచనలో ఉంది. ఇప్పటికైనా బట్ట కాల్చి మీద వేసి రాక్షసానందం పొందేవాళ్ళు మౌనం దాల్చడం మంచిది. అబద్ధాల పునాదుల మీద అధికారం అందుకోవడం సాధ్యం కాదు.

■ రావుల శ్రీధర్ రెడ్డి
బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి

పెన్నా తీరాన త్యాగరాజ ఆరాధన



> ఆంధ్రదేశంలో ఎన్నో సంగీతసభలు జరుగుతుంటాయి. ప్రసిద్ధులు గానం చేస్తుంటారు. కానీ నెల్లూరు భిక్షాటనాపూర్వక త్యాగరాజ సంస్మరణోత్సవాలకు ఇవేవీ సాటిరావు. కారణం ఇవి సభలు కావు. సంగీత పండుగలు. వీటిలో పాల్గొనే సంగీతకారులు తాము త్యాగరాజస్వామి జన్మస్థలంలో జరిగే తిరువాయూర్ సంగీతోత్సవాలలో పాల్గొన్న అనుభూతిని పొందామంటుంటారు.

మాఘ మాసం.. పచ్చని గరిక అంచుల్లో మంచు బిందువులు ముత్యాల్లా మెరుస్తుంటాయి. నులివెచ్చని చలి.. తెలతెలవారుతుంటే నెల్లూరు నగర వీధుల్లో 'నగుమోము గనలేని....' అనే సంకీర్తన చల్లని గాలిలో అలలు అలలుగా తేలి వచ్చేది. కంచుకంఠం శ్రావ్యంగా వినిపించేది. ఇళ్ళ ముంగిట ముగ్గులువేసే ఆడపడుచులు ఆ శ్రావ్యగానం వినగానే దిగ్గునలేచి, ఆ మధుర గాయకునికి నమస్కరించేవారు. ఆయన పేరు శ్రీపతిపండితారాధ్యుల సాంబమూర్తి. నెల్లూరుకి ఆయన త్యాగరాజ భిక్షువు. 2, 3 నెలలపాటు తన శిష్యబృందంతో నెల్లూరు వీధులలో నగర సంకీర్తనం చేస్తూ బిచ్చమెత్తడం ఆయన సంగీత సంస్కారం. బిచ్చం తన కడుపు నింపుకోవడానికి కాదు. నెల్లూరీయులకు వీనులవిందు చేయడానికి. ఇల్లిల్లు, వీధి వీధి తిరిగి సేకరించిన భిక్షతో ఆయన చేసే అనితరసాధ్యమైన కార్యక్రమం త్యాగరాజ ఆరాధనోత్సవాలు.

త్యాగరాజస్వామి జన్మస్థలమైన తిరువాయూర్‌లో ఏటా ఆయన శిష్యగణం, భక్తగణం బిచ్చమెత్తి సంగీతోత్సవాలు జరపడం ఒక సంగీత సంప్రదాయం. అది ఈనాటికీ వైభవోపేతంగా జరుగుతోంది. ఈ ఉత్సవాలలో పాల్గొని కచేరీ చేయడం ఒక మహద్భాగ్యంగా కర్ణాటక సంగీత విద్వాంసులు భావిస్తారు. సాంబమూర్తి ఆ సంప్రదాయాన్ని నెల్లూరుకు తీసుకువచ్చారు. దాదాపు 50ఏళ్ళ కిందట నెల్లూరులో ఆయన ప్రారంభించిన త్యాగరాజ ఆరాధనోత్సవాలు నేటికీ నిరాటంకంగా సాగుతున్నాయి. నెల్లూరుకి ఆ ఉత్సవాలు నిజంగా సంగీత తిరునాళ్ళే. సాంబమూర్తి సుప్రసిద్ధ హరికథకులు, సంగీత విద్వాంసులు. 'మహాకవి కాళిదాసు' తదితర నాటకాలలో తన గాంధర్వవిద్య ప్రదర్శించి ప్రేక్షకావళిని అలరించారు. నెల్లూరులో త్యాగరాజోత్సవాలు జరపాలన్న ఆయన ఆలోచనకు సంగీతాభిమానులైన ఆయన మిత్రులు చేదోడయ్యారు. 1965 డిసెంబరులో భిక్షాటనాపూర్వక త్యాగరాజ సంస్మరణోత్సవ సంఘం ఏర్పడింది. దీనికి సాంబమూర్తి ఆత్మ అయితే, డాక్టర్ ఎనమండ్ర వెంకటేశ్వర శాస్త్రి దేహమయ్యారు. వీరికి తోడు సంగీతాభిమానుల బృందం ఏర్పడింది.

నెల్లూరులో సాంబమూర్తి, ఆయన సంగీత బృందం ఈ ఉత్సవ నిర్వహణకు ఏ దాతను ఆశ్రయించదలచుకోలేదు. వీటిని ప్రజలే జరుపుకోవాలన్నదే వారి అభిమతం. కార్తీక, ఆశ్వయుజ మాసాలలో సాంబమూర్తి సంగీత బృందం నెల్లూరు నగర వీధుల్లో త్యాగరాజకీర్తనలు గానం చేస్తూ బిచ్చమెత్తుతుంది. వారు ఎప్పుడు తమ వీధికొస్తారా అని ప్రజలు ఎదురుచూస్తుండడం ఒకనాటి ముచ్చట కాదు, ప్రతి ఏటా ఆ సుదినం కోసం ప్రజలు ఎదురుచూపులే! హుండీలో డబ్బులువేసే వాళ్ళు వేస్తారు. జోలెలో బియ్యం పోసేవాళ్ళు పోస్తారు. మార్చి, ఏప్రిల్ మాసాలలో నెల్లూరు పురమందిరం ప్రాంగణంలో త్యాగరాజ ఆరాధనోత్సవాలు ప్రారంభమౌతాయి. వారం రోజులు రోజంతా సంగీతవిందులే. ఉదయం ఔత్సాహికుల కచేరీలు. సాయంకాలం సుప్రసిద్ధుల గానసభలు. ఆకాశమంత పందిరి. విశాలమైన ఆవరణం. ఇసుక వేస్తే రాలని సంగీతాభిమానులు. రాత్రి పొద్దుపోయేదాకా కచేరీలు జరుగుతాయని పట్టణ ప్రజలకు తెలుసు కనుక, భోజనాలు పూర్తిచేసుకున్న తరువాత వచ్చి చివరిదాకా శ్రద్ధగా వినేవాళ్ళే ఎక్కువ. ఎందరెందరో మహానుభావులు. వైద్యనాథ భాగవతార్, డికె పట్టమ్మాళ్, బొంబాయి సిస్టర్స్, ఎమ్మెస్ బాలసుబ్రహ్మణ్యం, బాలమురళీకృష్ణ, ఈమని శంకరశాస్త్రి, షేక్ మదీనాసాహెబ్, శ్రీరంగం గోపాలరత్నం, బాలచందర్ ... ఇంకా ఎందరో మహామహులు ఈ ఉత్సవాలలో తమ సంగీతతృష్ణ తీర్చుకున్నారు. సాంబమూర్తి జీవించి ఉన్నంతకాలం ఉత్సవాలు ఉత్సాహంగా జరిగాయి. తరువాత కూడా ఉత్సాహానికి కొదువలేదు. అయితే మునుపటి శోభలేదు. డాక్టర్ వై. వెంకటేశ్వరశాస్త్రి ఈ సంగీత చైతన్యానికి ముగ్ధుడై నెల్లూరులో త్యాగరాజస్వామి ఆలయ నిర్మాణానికి విలువైన స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. 1983లో ఆలయం పూర్తయింది. ఆంధ్రదేశంలో ఎన్నో సంగీతసభలు జరుగుతుంటాయి. ఎందరో ప్రసిద్ధులు గానం చేస్తుంటారు. కానీ నెల్లూరు భిక్షాటనాపూర్వక త్యాగరాజ సంస్మరణోత్సవాలకు ఇవేవీ సాటిరావు. కారణం ఇవి సభలు కావు. సంగీత పండుగలు. ఈ పండుగలలో పాల్గొనే సంగీతకారులు తాము త్యాగరాజస్వామి జన్మస్థలంలో జరిగే తిరువాయూర్ సంగీతోత్సవాలలో పాల్గొన్న అనుభూతిని పొందామంటుంటారు. సాంబమూర్తి ఇప్పుడు లేరు. కానీ ప్రతి ఏటా ఈ ఉత్సవాలు జరిగే 10 రోజులు ఆయన ఆ పందిరిలో సజీవంగా ఉన్నట్టే, మధ్య మధ్యన శ్రోతలను పలకరిస్తున్నట్టే భావిస్తుంటారు ఆయన శిష్యగణం. గానగంధర్వుడు సినీ నేపథ్య గాయకుడు ఎస్.పి. బాలసుబ్రహ్మణ్యం, సినీ గాయనులు శైలజ, వసంత వీరి సంతానమే. సాంబమూర్తి గారు నెలకొల్పిన సంగీత సంప్రదాయం అవిచ్ఛిన్నంగా సాగిస్తూనే ఉన్నారు.

■ ఈతకోట సుబ్బారావు

(నెల్లూరు టౌన్‌హాల్లో మార్చి 12 వరకూ భిక్షాటనాపూర్వక శ్రీత్యాగరాజ స్మరణోత్సవం.)


విగ్రహాలు–మమకారాలు

త్రిపురలో లెనిన్ విగ్రహాన్ని కూల్చివేశారు. విగ్రహాలను పడగొట్టడం వలన ఎవరైనా ఏం సాధిస్తారు ? మొదటగా ఆయా విగ్రహాలలోని వ్యక్తులు ప్రతిపాదించిన సూత్రాలపైన, తత్వం పైన ఒక రిజెక్షన్‌ను సృష్టించే ప్రయత్నం అని చూడవచ్చు. టేంక్ బండ్ మీద తెలంగాణ ఉద్యమకారులు విగ్రహధ్వంసం చేయడం, ప్రభుత్వ ఆఫీసుల్లో ప్రధాన మంత్రి మారిన వెంటనే అన్ని ఆఫీసుల్లో బొమ్మ మారడం లాంటివి. రెండోదిగా ఆయా విగ్రహ వ్యక్తుల సిద్ధాంతాలపై డిస్‌అప్రూవల్ ప్రకటించడం. అంటే రష్యాలో లెనిన్ విగ్రహాన్ని పడగొట్టిన రీతి. మొత్తంగా ప్రజలే రష్యాలో లెనిన్ విగ్రహాలను స్టాలిన్ విగ్రహాలను కూలదోసారు. ఇక మూడోదిగా ఆయా విగ్రహ వ్యక్తులు సూచికంగా నిలబడిన సెంటిమెంట్‌ను టార్గెట్ చేస్తూ, 'ఇది మా అడ్డా. ఇందులో మాకు నచ్చని ఏ విగ్రహం కూడా ఉండడానికి వీలు లేదు' అని ప్రకటించే ప్రయత్నం. మొదటి రెండు కారణాలు కొంత సానుభూతితో అర్థం చేసుకోవచ్చు. కాని మూడో కారణం మాత్రం పచ్చి ఫాసిస్టు స్వభావాన్ని మాత్రమే తెలుపుతుంది గనుక ఖచ్చితంగా అది గర్హనీయం. ఆఫ్ఘానిస్తాన్‌లో బుద్ధుడి విగ్రహాలు కూల్చినా, ఇక్కడ లెనిన్, పెరియార్‌ల విగ్రహాలు కూల్చినా ఈ మూడో కారణం వల్లనే జరుగుతున్నాయి. ఒక విగ్రహం ఉన్నా లేకున్నా, నిజానికి నిజ జీవితంలో మెటీరియలిస్ట్ ప్రపంచంలో పెద్ద తేడా ఏమీ లేదు. వ్యక్తి ఆరాధన, విగ్రహారాధన రెండూ తిరోగమనమైనవే. అయితే ఈ విగ్రహ ధ్వంసం ఉద్దేశ్యాలు పురోగమన ఆలోచన సృష్టించడానికి కాదు. పైగా ఒక ఆధిపత్య ప్రకటన కింద జరుగుతున్న సంఘటనలివి.

పెరియార్ విగ్రహారాధనను తీవ్రంగా నిరసించాడు. అయితే పెరియార్ ఉద్యమకారులు ఆయనను విగ్రహంగా మాత్రమే మలిచి ఆయన సిద్ధాంతాలకు తిలోదకాలివ్వడంతోనే, పెరియార్ విగ్రహానికి అవసరమైన గౌరవం పోయిందిక. అది పడగొట్టడం వలన దాన్ని స్థాపించిన వారికి కొత్తగా గౌరవం పోడానికి కూడా ఏమీ లేదు. కానీ ఆ విగ్రహాన్ని పడగొట్టిన వ్యక్తుల ఉద్దేశ్యం 'పెరియార్ నీడ కూడా మేము సహించము' అనే ఒక శత్రుపూరిత వాతావరణాన్ని రెచ్చగొట్టడం.

రోడ్ల పేర్లు మార్చడం, జెండాలకు మనుష్యులకంటే ఎక్కువ విలువలను ఆపాదించడం, గీతాలకు, స్తోత్రాలకు విలువ పెంచి మనిషికి విలువ తగ్గించడం ఇవన్నీ ఒక మూలాధార కారణాల (Underlying reasons) కోసం జరుగుతున్నాయి. మనం అర్థం చేసుకోవాల్సింది ఈ కారణాలు ఏ ప్రపంచాన్ని సృష్టించడం కోసమని. ఏ సామాజిక విలువలు పటిష్ఠం చేయడం కోసం అని.

సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ విగ్రహం పైన సుమారు మూడు వేల కోట్లు ఖర్చు పెట్టడంలో, ఆ డబ్బు పేదవాళ్ళకు పంచవచ్చుగా అని ప్రశ్నించి విశ్లేషించడం అనవసరమైన తర్కం. లక్షకోట్ల పైన బడ్జెట్లు ఉన్న మన ప్రభుత్వాల్లో మూడు వేల కోట్లు ఎక్కడో ఒక చోట వృథా అవుతుంది. ఆ దృక్పథంలో అది పెద్ద విషయం కాదు. కాని అసలు మనకు గాభరా కలిగించే విషయం ఏంటంటే ఆ వల్లభ్ భాయ్ పటేల్‌పై ఉన్న వల్లమాలిన ప్రేమ ఎందుకు అని ప్రశ్నించుకున్నప్పుడే. గాంధీ ఒక లిబరల్ బ్రాహ్మణీయ పరస్పర సమ్మత పోరాట ధోరణికి ప్రతీక. నెహ్రూ లిబరల్ వ్యాపార వర్గ దృక్పథానికి ప్రతీక. అంబేద్కర్ అణచబడ్డ కులాల పీడిత ప్రజల ఒక మొండి పోరాట పటిమకు ప్రతీక. ఒక విగ్రహం స్థానంలో ఇంకో విగ్రహాన్ని కోరుకుంటున్నాము లేదా ప్రతిపాదిస్తున్నాము అంటే ఈ మూలాధార కారణం వేరు కాబట్టి. అందర్నీ 'దేశం పుట్టించిన గొప్ప వ్యక్తులు' అని ఒకేగాటికి కట్టేసి చూసే రోజులు పోయాయి కాబట్టి.



'మన దేశం కోసం లేదా ప్రపంచ మానవ పురోగతికి కోసం జీవిత కాలాలు వెచ్చించి స్వంతంగా ఏమీ బాపుకోకుండా మరణించిన వ్యక్తులు ఒక ఉన్నతమైన విలువలు కలిగిన వాళ్ళు' అన్నది ఇప్పటి ఆలోచన కాదు. మాకు కావాల్సిన వాళ్ళను మేము ఎన్నుకుంటాము అనే వాతావరణం కొత్తగా వచ్చింది. ఈ విగ్రహపూజకు కోట్లరూపాయల ఖర్చుకు సిద్ధపడిన మోదీ ప్రభుత్వం, విగ్రహాల ధ్వంసాన్ని ఖండించడం హాస్యాస్పదం. ఒక పక్క విగ్రహ పోటీ సృష్టించి అందుమూలముగా సహజమైన వైరపూరిత తిరస్కరణ సృష్టించి, ఇంకో పక్క దాని ప్రతిఫలంగా జరుగుతున్న విగ్రహ ధ్వంసాలను ఖండించడం ఇదో blow hot, blow cold గేమ్‌లా ఉంది తప్ప నిజాయితీగా ప్రజల చింతను పరామర్శించినట్టు లేదు. వాజపేయి బీజేపీకున్న మైనారిటీ వ్యతిరేక ధోరణిని సముదాయించే చిహ్నంగా వాడుకోడానికి కలిగిన తక్కువ నేర ప్రాతిపదిక కలిగినవాడు కాబట్టి చెల్లింది. ఇప్పుడు ఇదే సాదృశ్యంగా మోదీని, అమిత్ షాను సృష్టించదల్చుకుంటే అది విశాల విద్యావంతులైన మన దేశ పరిస్థితుల్లో ఈ రోజుల్లో చెల్లుతుంది అని ఎవరూ నమ్మలేరు. అది నమ్మి బీజేపీ అలా ప్రకటనలిప్పిస్తుందని కూడా అనుకోలేము. ఒక శాంతమూర్తి ఇమేజ్ ఆశించి ఖండన కోసం సిద్ధపడుతుంది.

మనకుండే సామాజిక సమస్యలకు మనం ఎందుకు విగ్రహాలలో సమాధానాలు వెతుకుతున్నాం? విగ్రహాలు ఆయా సిద్ధాంతాలకు సింబాలిక్‌గా ఉంటాయికాని, అవే సమాధానాలు కావు. మాయావతి విగ్రహాలు ప్రభుత్వం పని గట్టుకుని కట్టించి ఆత్మగౌరవ నినాదానికి ప్రతీక అని ప్రకటించింది. అవి ఖచ్చితంగా ప్రతీకలై నిలుస్తాయి గాని ఆత్మగౌరవ సాధన అసంపూర్తిగానే ఉంది అనే వాస్తవాన్ని కూడా ఒప్పుకున్నట్టే అవుతుంది.

మోదీ నమ్మే హిందుత్వం విగ్రహ పూజను అత్యంత బలంగా నమ్మిన తత్వం. ఆ సిద్ధాంతానికి విగ్రహ పూజ ఒక బలమైన ప్రాతిపదిక కూడా. విగ్రహాలను సింబాలిక్‌గా మాత్రమే పరిగణించే స్థాయిలో ఈ దేశ బ్రాహ్మణీయ హిందుత్వ స్వభావం ఎప్పుడూ లేదు. మనకు ఎదురుగా విగ్రహం కనిపించకపోతే తృప్తిగా ఉండదు. అందుకే తెలంగాణకు తల్లి విగ్రహం కావాలి. స్వాతంత్ర్య పోరాటాన్ని ప్రభావితం చేయడానికి విగ్రహం కావాలి. ఈ విగ్రహ పూజ మనుష్యుల మనస్సుల్లో సైద్ధాంతిక ప్రభావాన్ని చొప్పించే పనిముట్టుగా పరిగణింపబడుతుంది. అంబేద్కర్‌ను నమ్మేవాళ్ళు, అంబేద్కర్ బొమ్మను పడగొడితే దానికి సమాధానం గాంధీ బొమ్మను పడగొట్టడమో, లేదా సావర్కర్ బొమ్మ పడగొట్టడమో సమాధానం అనుకోరు. ఎందుకంటే ఆ విగ్రహ ధ్వంసం యుగయుగాల చారిత్రక కారణాలకు సంబంధించింది కాబట్టి.

బ్రాహ్మణీయ సాంస్కృతిక రాజకీయ ఆధిపత్యం వలన ఈ విగ్రహాలకుండే ప్రాముఖ్యత భారతదేశంలో ఎక్కువ. పాశ్చాత్య దేశాలు, క్రీస్తు శకంలోకి అడుగుపెట్టాక, విగ్రహారాధనను ఇంచుమించు త్యజించాయి. వాళ్ళ నాయకుల విగ్రహాలు కేవలం సింబాలిక్‌గా మాత్రమే పరిగణించబడుతున్నాయి. ఇక్కడ మనకు విగ్రహాలే మన ప్రాణం అన్నట్టు ప్రతి రాజకీయ పార్టీ పనిగట్టుకుని ప్రేరేపిస్తున్నది. చివరికి అత్యంత బుద్ధిశాలులుగా పరిగణింపబడే మావోయిస్టులుకూడా అమరవీరుల స్థూపాలు గ్రామాల్లో మొలవకపోతే వెలితిగా భావించే పరిస్థితి. ఈ విగ్రహ ధ్వంసంలో పోటీ సంస్కృతి వచ్చింది. శ్యాం ప్రసాద్ ముఖర్జీ విగ్రహం ధ్వంసం చేసి వెస్ట్ బెంగాల్‌లో ఏ సిద్ధాంతాన్ని అణగదొక్కగలరు? త్రిపుర సాంఘిక, ఆర్థిక వెనుకబాటుతనం గురించి లెనిన్ ఆరాధకుల ప్రభుత్వం ఏం చేసిందో ప్రస్తావించాల్సిన అవసరం లేదు. లెనిన్ విగ్రహం నుంచి లెనిన్ విలువల పరాయీకరణ జరిగి దశాబ్దాలు గడిచిపోయాయి.

ఈ దేశంలో వ్యక్తిగత అస్తిత్వాలు విగ్రహాలతో ముడిపెట్టుకున్న కాలంలోకి నెట్టివేయబడ్డాము. ప్రతి వ్యక్తి ఒక విగ్రహం పట్ల పోలరైజ్ చేయబడ్డ మమకారాన్ని సృష్టించుకున్నాము. మన జీవితంలో మనుష్యులకన్నా, విలువలకన్నా, విగ్రహాలకు విలువెక్కువకల్పించే సంస్కృతి వేళ్ళూనుకుపోయింది. ఈ విగ్రహ మమకారం విగ్రహాలకూ, మనుష్యులకు ఇద్దరికీ హాని చేస్తుంది. ఇంకో మనిషిని అభిమానించడానికి కారణాలు సృష్టించలేని విగ్రహాలు మనకు అనవసరం. రాజకీయాధికారం అదనుగా విగ్రహాలకు మనుష్యులకన్నా ఎక్కువ విలువ ఆపాదించే రాజకీయులు, ఆయా రాజకీయ పార్టీలు కూడా మనకు అనవసరం.

■ పి. విక్టర్ విజయ్ కుమార్

> మన జీవితంలో మనుష్యులకన్నా, విలువలకన్నా, విగ్రహాలకు విలువ ఎక్కువ కల్పించే సంస్కృతి వేళ్లూనుకుపోయింది. ఈ విగ్రహ మమకారం విగ్రహాలకూ, మనుష్యులకు ఇద్దరికీ హాని చేస్తుంది. ఇంకో మనిషిని అభిమానించడానికి కారణాలు సృష్టించలేని విగ్రహాలు మనకు అనవసరం. రాజకీయాధికారం అదనుగా విగ్రహాలకు మనుష్యుల కన్నా ఎక్కువ విలువ ఆపాదించే రాజకీయాలు, ఆయా రాజకీయ పార్టీలు కూడా మనకు అనవసరం.

‘జీవచ్ఛవాలకు’ మరణించే హక్కుంది



▸▸ చావు... పుట్టుకల మధ్య!

పుట్టిన వారికి మరణం తప్పదు. చావు, పుట్టుకలను వేర్వేరుగా చూడలేం! ‘బతుకుపై ఆశ సన్నగిల్లుతోంది. ఉనికిపై మసక చీకటి అలుముకుంటోంది. జీవనయానం కొనసాగించాల్సిన అవసరంపై తనలోనే సంఘర్షణ తలెత్తుతోంది. బలవంతంగా జీవించడం అవసరమా అనే ప్రశ్న ఉదయిస్తోంది! ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న రోగికి సునాయాస, సుఖమైన మరణాన్ని ప్రసాదించవచ్చు.

రాజ్యాంగంలోని 21వ అధికరణ పౌరులందరికీ జీవించే హక్కును కల్పిస్తోంది. సునాయాసంగా, గౌరవప్రదంగా మరణించడం కూడా ‘జీవించే హక్కు’లో భాగమే! మరణించేదాకా గౌరవంగా జీవించ వచ్చునని రాజ్యాంగమే చెబుతోంది.

రోగి బాధను వీలైనంత తగ్గించి... మరణాన్ని త్వరగా చేరువ చేయడం కూడా ‘హుందాగా జీవించడం’ అనే హక్కులో భాగమే. తనకు బలవంతంగా బతకడం ఇష్టంలేదని కోలుకునే అవకాశంలేని వ్యాధితో బాధపడుతున్న వారు ముందుగా రాసుకున్న వీలునామాను అనుమతించకపోవడమంటే... ‘జీవించే హక్కు’ను ఉల్లంఘించినట్లే! జీవితానికి అర్థం, పరమార్థం ఉందన్నది నిజం. అయితే, కోలుకోలేని పరిస్థితుల్లో, చావు - బతుకు మధ్య ఊగిసలాడుతున్నప్పుడు... ఆ రోగి ఇష్టాన్ని గౌరవించడమే సముచితం.

- సుప్రీంకోర్టు

▸▸ **కారుణ్య మరణంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు**

▸▸ **మరణేచ్ఛపై ముందే వీలునామా రాయొచ్చు**

న్యూఢిల్లీ, మార్చి 9: నయంకాని వ్యాధితో మంచాన పడి, శాశ్వతంగా కోలుకోలేని పరిస్థితి వచ్చినా... ‘చచ్చినట్లు’ బతికి తీరాల్సిందేనా? ఆ బాధలు పడాల్సిందేనా? అనే ప్రశ్నకు సుప్రీం కోర్టు ‘అక్కర్లేదు’ అనే సమాధానం ఇచ్చింది. ‘మరణానికి వీలునామా’ రాసుకునే అవకాశాన్ని భారత సర్వోన్నత న్యాయస్థానం కల్పించింది. కొన్ని షరతులు, మార్గదర్శకాలకు లోబడి.. పరోక్ష పద్ధతిలో రోగికి మరణం ద్వారా ఉపశమనం కల్పించవచ్చునని తెలిపింది. “నయంకాని వ్యాధితో బాధపడుతున్న నేను... ఎప్పటికీ కోలుకోలేని పరిస్థితి వచ్చినప్పటికీ అలాగే బతకాలని లేదు. తదుపరి చికిత్స నిలిపివేసి నాకు గౌరవప్రదమైన మరణాన్ని ప్రసాదించండి” అని రోగి స్వయంగా తన ‘మరణేచ్ఛ వీలునామా’ రాసుకోవచ్చునని తెలిపింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం శుక్రవారం సంచలన తీర్పు చెప్పింది. పరోక్ష కారుణ్య మరణం (ప్యాసివ్ యుథనేషియా)పై ధర్మాసనంలోని ఇతర సభ్యులు... జస్టిస్ ఏకే సిక్రీ, జస్టిస్ ఏఎం ఖన్విల్కర్, జస్టిస్ డీవై చంద్రచూడ్, జస్టిస్ అశోక్ భూషణ్ వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేసినప్పటికీ, ‘మరణేచ్ఛ వీలునామా’ పై అందరూ ఒకే మాట చెప్పారు. నిజానికి... అరుణా షాన్‌బాగ్ కేసులో 2011లోనే సుప్రీంకోర్టు పరోక్ష కారుణ్య మరణాన్ని ప్రసాదించవచ్చునని తెలిపింది. ‘జీవించే హక్కులో మరణించే హక్కు భాగమే’ అని 1996లోనే రాజ్యాంగ ధర్మాసనం జ్ఞాన్‌కౌర్ కేసులో సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం నిర్ధారించింది. ఈ విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకుని, మార్గదర్శకాలు జారీ చేయాలంటూ ‘కామన్ కాజ్’ అనే స్వచ్ఛంద సంస్థ ఒక ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది.

ఇవీ మార్గదర్శకాలు...

- నయంకాని వ్యాధుల బారిన పడినవారు, శాశ్వతంగా కోలుకోలేని స్థితిలో ఉన్న వారు (పర్సిస్టెంట్ వెజిటేటివ్ స్టేట్ - పీవీఎస్) ముందుగానే తమ ‘మరణేచ్ఛ’ను తెలియచేయవచ్చు.
- మానసిక ఆరోగ్యంతో రాసిన మరణేచ్ఛ వీలునామాలను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలి.
- ఈ వీలునామాను ఎందుకు రాస్తున్నాను అనే స్పష్టత ఆ రోగికి ఉండి, ఆ విషయాన్ని వ్యక్తపరచగలగాలి.
- ఎప్పుడు,ఎలాంటి పరిస్థితుల్లో తనకు వైద్యం నిలిపివేయాలనేది స్పష్టంగా రాయాలి.
- మరణేచ్ఛ వీలునామాను రోగి ఆకాంక్ష మేరకు అమలు చేయాలి. బలవంతం చేయరాదు.
- వీలునామా రాసినప్పటికీ కీలక సమయానికి రోగి సరైన నిర్ణయం తీసుకోలేని పరిస్థితిలో ఉన్నట్లయితే... ప్రాణాధార వ్యవస్థను నిలిపివేయడంపై నిర్ణయం తెలిపాల్సిన సంరక్షకుడు/సన్నిహిత బంధువు పేరును కూడా రాయాలి.
- ఈ వీలునామా అమలు వల్ల తలెత్తే పరిణామాలపట్ల రోగికి పూర్తి అవగాహన ఉండాలి.
- ఒకటికంటే ఎక్కువ మరణేచ్ఛ వీలునామాలు ఉంటే... తాజాగా రాసిన దానిని పరిగణనలోకి తీసుకోవాలి.
- ఈ వీలునామాపై ఇద్దరు సాక్షుల సమక్షంలో రోగి సంతకం చేయాలి. జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ దీనిపై కౌంటర్ సిగ్నేచర్ చేసి... వీలునామా డిజిటల్ కాపీని తన వద్ద భద్రపరుచుకోవాలి.
- రోగి వీలునామా అమలుపై సంబంధిత ఆస్పత్రి ఒక మెడికల్ బోర్డును ఏర్పాటు చేయాలి. ఇందులో... సంబంధిత వ్యాధికి చెందిన విభాగం అధిపతితోపాటు జనరల్ మెడిసిన్, కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ, సైకియాట్రీ, ఆంకాలజీ విభాగాలకు చెందిన కనీసం ముగ్గురు నిపుణులు ఉండాలి. వీరికి కనీసం 20 ఏళ్ల అనుభవం తప్పనిసరి.
- ‘ఎంత చికిత్స చేసినా కోలుకునే అవకాశం లేదు’ అని సంబంధిత వైద్యుడు ఇచ్చిన సమాచారంలో నిజానిజాలను మేజిస్ట్రేట్ నిర్ధారించుకున్న తర్వాతే వీలునామా అమలుకు అనుమతించాలి.
- ‘మరణేచ్ఛ వీలునామా అమలుకు ఈ రోగి అర్హుడు కాదు’ అని మెడికల్ బోర్డు నిర్ధారిస్తే... దీనిపై రోగి, అతని కుటుంబసభ్యులు, వైద్యుడు, ఆస్పత్రి సిబ్బందిలో ఎవరైనా హైకోర్టును ఆశ్రయించవచ్చు. ప్రధాన న్యాయమూర్తి నియమించే ధర్మాసనం, వీలైనంత త్వరగా దీనిపై విచారణ జరిపి తీర్పు చెప్పాల్సి ఉంటుంది.

దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు...‘మరణేచ్ఛ వీలునామా’ రాసుకున్న వారికి కారుణ్య మరణం ప్రసాదించవచ్చునని తెలిపింది. దీనికి సుప్రీంకోర్టు పలు మార్గదర్శకాలు రూపొందించింది. దీనిపై పార్లమెంటులో చట్టం చేసేదాకా... ఈ మార్గదర్శకాలు అమలులో ఉంటాయని స్పష్టం చేసింది. వీలైనంత త్వరగా దీనిపై సమగ్ర, సవివర చట్టం చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది. దీనిపై జస్టిస్ ఖన్విల్కర్ తరఫున కూడా జస్టిస్ మిశ్రా తీర్పు రాశారు. ఇదే అభిప్రాయంతో ఏకీభవిస్తూ మిగిలిన ముగ్గురూ మరో తీర్పు లిఖించారు. ఈ అంశంపై సుప్రీం ధర్మాసనం మొత్తం 538పేజీల తీర్పును వెలువరించింది. కారుణ్య మరణానికి వ్యతిరేకంగా వ్యక్తమవుతున్న అన్ని ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని, దీనికి సంబంధించిన చట్టాన్ని రూపొందించాల్సి ఉందని ధర్మాసనం పేర్కొంది. పరోక్ష కారుణ్య మరణాన్ని ఎప్పుడు, ఎలా, ఎవరి విషయంలో అమలు చేయాలనే మార్గదర్శనాలను సవివరంగా పొందుపరిచింది.

వీలునామా లేకున్నా...

ఎలాంటి చికిత్స చేసిన కోలుకోలేని పరిస్థితిలో... ఆ రోగి ముందస్తు వీలునామా రాయకపోయినప్పటికీ... కుటుంబసభ్యుల విన్నపం మేరకు పరోక్ష కారుణ్య మరణాన్ని ప్రసాదించవచ్చు. ఇందుకు మార్గదర్శకాలు...

ఆ రోగి పరిస్థితిని సంబంధిత వైద్యుడు ఆస్పత్రి నిర్వాహకులకు తెలియచేయాలి. అప్పుడు... ఆస్పత్రి దీనిపై మెడికల్ బోర్డును నియమిస్తుంది. కారుణ్య మరణానికి రోగి అర్హుడని బోర్డు నిర్ధారిస్తే... ఈ సమాచారాన్ని కలెక్టర్‌కు తెలపాలి. అప్పుడు కలెక్టరు... జిల్లా ప్రధాన వైద్యాధికారి నేతృత్వంలో, ముగ్గురు వైద్య నిపుణులతో మరో బృందాన్ని నియమించాలి. కారుణ్య మరణానికి బోర్డు నిరాకరిస్తే... రోగి కుటుంబ సభ్యులు, చికిత్స చేసిన వైద్యుడు లేదా ఆస్పత్రి వర్గాలు హైకోర్టును ఆశ్రయించవచ్చు.



తన జీవితానికి సంబంధించి స్వీయ నిర్ణయం తీసుకోగలిగిన మానసిక స్థితిలో ఉన్న వ్యక్తి... తనకు తదుపరి చికిత్స నిలిపివేయమని కోరవచ్చు

- జస్టిస్ అశోక్ భూషణ్



వారి కోసమే ఈ తీర్పు

క్రానిక్, మెటబాలిక్ సిండ్రోమ్ వ్యాధులు ఉన్న వారికి సుప్రీంకోర్టు తీర్పు వర్తిస్తుంది. మూత్రపిండాలు, ఊపిరితిత్తుల వ్యాధులతో దీర్ఘకాలంగా బాధపడేవారి సమస్యలకు విరుగుడు ఉండదు. ఈ వ్యాధులు ఒకస్థాయికి వచ్చిన తర్వాత మనిషిని కుంగదీస్తాయి. ఎంత వైద్యం చేయించుకున్నా మంచంపైనే ఉండాల్సి వస్తుంది. ఇలాంటి పరిస్థితుల్లో... ఆర్థిక స్తోమత లేని వారు, నిరాదరణకు గురైన వారు స్వచ్ఛందంగా చనిపోవాలనుకుంటారు. ఇప్పుడున్న నిబంధనలు అందుకు అంగీకరించవు. ఇలాంటి వారికి సుప్రీంకోర్టు తీర్పు వర్తిస్తుంది.

- డాక్టర్ సమరం, విజయవాడ

వెంటిలేటర్ వద్దనే వారున్నారు

దీర్ఘకాలికంగా వ్యాధులతో బాధపడుతున్న వారు చాలా మంది కారుణ్య మరణం కోరుకుంటున్నారు. కొంతమందైతే వెంటిలేటర్ తొలగించమని చెబుతున్నారు. అటువంటి వాళ్ల కోసమే ఈ తీర్పు. దీనికి సంబంధించిన నియమ నిబంధనలపై మరింత స్పష్టత రావాలి!

- డాక్టర్ జగన్మోహన్, గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్, విజయవాడ

ఆరోగ్యంగా ఉన్నా చావును కోరుతూ..

కారుణ్య మరణంపై ఎన్నో అభ్యర్థనలు

కారుణ్య మరణానికి అనుమతిని కోరుతూ గతంలో సుప్రీం కోర్టులో పలు వ్యాజ్యాలు దాఖలయ్యాయి. రాష్ట్రపతి, ప్రధానికి కూడా లేఖరాసిన వారూ ఉన్నారు. అయితే, వీటిలో దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన ముంబై నర్సు షాన్‌బాగ్ కేసు సహా తిరస్కరణకు గురైన కేసులే ఎక్కువ. కారుణ్య మరణంపై మరింత స్పష్టతనిస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెలువరించిన నేపథ్యంలో కొందరిఅభ్యర్థనలను పరిశీలిస్తే..

నారాయణ్-ఐరావతి దంపతుల కేసు



నారాయణ్-ఐరావతి అనే వృద్ధ దంపతులది ముంబై. నారాయణ్ రిటైర్డ్ ఉద్యోగి. ఐరావతి స్కూల్ ప్రిన్సిపల్‌గా పనిచేసేవారు. ఇద్దరికీ ఎలాంటి అనారోగ్య సమస్యలు లేకున్నా.. కారుణ్య మరణానికి అనుమతిని కోరుతూ రాష్ట్రపతికి లేఖ రాశారు. తమను చూసుకునేందుకు ఎవరూ లేరని, అనుకోకుండా అస్వస్థతకు గురైతే ఇబ్బందులు తలెత్తుతాయని.. సమాజానికి కూడా తమ వల్ల ఎలాంటి ఉపయోగం కూడా లేదని లేఖలో పొందుపరిచారు.

అరుణా షాన్‌బాగ్



ఆరవై ఆరేళ్ల ప్రాణాలతో ఉన్నా.. 42 ఏళ్ల అపస్మారక స్థితిలోనే గడిపారీమె! ఆమే.. అరుణా షాన్‌బాగ్. ముంబైలోని కింగ్ ఎడ్వర్డ్ మెమోరియల్ ఆస్పత్రిలో అరుణ నర్సుగా పనిచేసేవారు. 1973లో సోహన్‌లాల్ వాల్మికీ అనే వార్డ్‌బాయ్ ఆమెపై ఘోరంగా అత్యాచారానికి పాల్పడ్డాడు. గొలుసుతో ఆమె మెడను బిగించి హత్యాయత్నం చేశాడు. వెంటనే అరుణ అపస్మారకస్థితిలోకి వెళ్లిపోయింది. 37 ఏళ్ల తర్వాత ఆమె స్నేహితురాలు, జర్నలిస్టు పింకీ విరానీ అరుణ కారుణ్య మరణానికి అనుమతిని కోరుతూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సుప్రీం కోర్టు తిరస్కరిస్తూ వ్యాజ్యాన్ని కొట్టివేసింది. 2015లో అపస్మారక స్థితిలో ఉండగానే న్యుమోనియా వ్యాధితో అరుణ ప్రాణాలు విడిచింది.

అనామికా మిశ్రా



కండరాల బలహీనతతో బాధపడుతున్న తన బిడ్డకు కారుణ్య మరణం కోరుతూ ఓ తల్లి ప్రధాని మోదీకి లేఖ రాసింది. ఆ బాలిక పేరు అనామికా మిశ్రా. అనామిక తీవ్ర కండరాల బలహీనతతో బాధపడుతోందని, ఆమె తండ్రి కూడా ఇదే వ్యాధితో మరణించాడని ఆమె లేఖలో పేర్కొంది. కడు పేదరికంలో ఉన్న తనకు.. కూతురును సాకడం కష్టంగా మారిందని వాపోయింది.



రుణమాఫీ కోసం రైతన్న కవాతు

▸▸ **ముంబైకి చేరుకుంటున్న 25వేల మంది మహారాష్ట్ర రైతులు**

థానే, మార్చి 9: రుణమాఫీ చేయాలన్న మహారాష్ట్ర అన్నదాత రోడెక్కాడు. ఆ రాష్ట్ర అసెంబ్లీని స్తంభింపజేయాలని 180 కిలోమీటర్ల దూరం కవాతు చేసుకుంటూ కదిలారు. గత మంగళవారం నాసిక్‌లో మొదలుపెట్టి.. గురువారం నాటికి ముంబైకి 25 కిలోమీటర్ల దూరంలో థానే శివారుకు చేరుకున్నారు. ఫడణవీస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని ఆరోపిస్తూ ఆలిండియా కిసాన్ సభ ఈ మార్చ్‌ను నిర్వహిస్తోంది. ముంబై చేరుకొని సోమవారం మహారాష్ట్ర అసెంబ్లీ ముందు పూర్తి రుణమాఫీ చేయాలని, స్వామినాథన్ సిఫారసులు అమలు చేయాలని ‘ఘెరావ్’ చేయనున్నారు.

గౌరీ హత్యకేసులో నవీన్ కస్టడీ పొడిగింపు

బెంగళూరు, మార్చి 9(ఆంధ్రజ్యోతి): అక్రమ ఆయుధాల కేసులో పట్టుబడిన నవీన్ అలియాస్ హొట్ట మంజును... సామాజిక ఉద్యమకారిణి, సీనియర్ పాత్రికేయురాలు గౌరీలంకేశ్ హత్య కేసులో విచారించేందుకు సిట్‌కు మరో ఐదు రోజుల గడువు లభించింది. మండ్య జిల్లాకు చెందిన నవీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకుని 18 రోజులు పూర్తికావడంతో కస్టడీ ముగిసింది. దీంతో, సిట్ పోలీసులు శుక్రవారం 3వ ఏసీఎంఎం కోర్టులో హాజరుపర్చారు. నవీన్ రోజుకో విధంగా మాట్లాడుతున్నారని, నిజనిర్ధారణ పరీక్షలు అవసరమని కోర్టుకు తెలిపారు. అంతే కాకుండా మరో 10 రోజుల కస్టడీ అవసరమని కోరారు. అందుకు నవీన్ తరపు న్యాయవాదులు అభ్యంతరం తెలిపారు. ఇప్పటికే 18 రోజులుగా నవీన్‌ను సిట్ పోలీసులు వివిధ కోణాలలో విచారణ పేరిట వేధిస్తున్నారని చెప్పారు. బలవంతంగా నవీన్‌తో నేరం ఒప్పించే కుట్ర జరుగుతోందన్నారు. నిజనిర్ధారణ పరీక్షలు జరిపించాల్సిన అవసరం లేదని వాదించారు. ఈ వాదనలు విన్న జడ్జి... మరో 5 రోజులు కస్టడీ పెంచుతూ తీర్పుఇచ్చారు. అయితే నిజనిర్ధారణ పరీక్షలకు ఎటువంటి అనుమతులూ ఇవ్వలేదు.

శ్రీదేవి మరణంపై ఎలాంటి అనుమానాల్లేవు

▸▸ **కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టీకరణ**

న్యూఢిల్లీ, మార్చి 9: సినీ నటి శ్రీదేవి మరణం వెనుక ఎలాంటి అనుమానాలకు తావులేదని కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. దుబాయ్ ప్రభుత్వం నుంచి విచారణ పత్రాలు తమకు అందాయని ఆ శాఖ అధికార ప్రతినిధి రవీశ్‌కుమార్ శుక్రవారం మీడియాతో అన్నారు. విచారణ అంతా పూర్తయ్యాకే దుబాయ్ నుంచి భారత్‌కు శ్రీదేవి భౌతికకాయాన్ని పంపారని, ఒక వేళ అనుమానాలు ఉంటే ఇప్పటికే బయటపడేదని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. శ్రీదేవి మరణంపై దర్యాప్తుకు ఆదేశించాలంటూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సునీల్‌సింగ్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు తిరస్కరించింది. ఘటనపై అటు దుబాయ్ అధికారులు, ఇటు భారత అధికారులు స్పష్టత ఇచ్చారని.. అలాంటిది మళ్లీ దర్యాప్తు చేయాలనడం సబబుకాదని చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సీ హరి శంకర్‌తో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

చంపడం.. చావనివ్వడం!



రెండింటి మధ్య ఎంతో తేడా

▸▸ **బతికించడానికి ప్రయత్నం చేయకపోవడమే పాసివ్ యూథనేసియా**

▸▸ **చికిత్స నిలిపివేత, వెంటిలేటర్ తొలగింపు ఈ కోవలోకే**

▸▸ **అపస్మారక స్థితిలో యూథనేసియా విల్లుకూ సుప్రీం అనుమతి**

న్యూఢిల్లీ, మార్చి 9: ‘హుందాగా చనిపోవడం కూడా ప్రాథమిక హక్కే’ అని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. కారుణ్య మరణానికి, జీవించి ఉన్నప్పుడే అపస్మారక స్థితిలో ఎలా చనిపోవాలనుకుంటున్నారో విల్లు రాసుకోవడానికి అనుమతి ఇచ్చింది. ఈ నేపథ్యంలోనే కారుణ్య మరణం, లివింగ్ విల్ అంటే ఏమిటనే చర్చ తెరపైకి వచ్చింది. నిజానికి, ఎవరైనా మరణశయ్యపై ఉంటే వారిని బతికించుకోవడానికి కుటుంబ సభ్యులు చివరి నిమిషం వరకూ ప్రయత్నం చేస్తారు. మెరుగైన చికిత్స అందించడం, లైఫ్ సపోర్ట్ పరికరాలు అమర్చడం తదితరాల ద్వారా వారిని రక్షించుకోవడానికి ప్రయత్నిస్తారు. అయితే, తీవ్రంగా జబ్బుపడిన కొంతమంది ఆ బాధను తట్టుకోలేరు. ఉదాహరణకు, కేన్సర్ వంటి రోగాల్లో చివరి దశలో రోగులు అనుభవించే బాధ వర్ణనాతీతం. ఇటువంటి సమయంలోనే చనిపోవాలని కోరుకుంటారు. కారుణ్య మరణం కోసం విజ్ఞప్తి చేస్తారు.



లివింగ్ విల్ అంటే..

ఆస్తులు పంచుతూ విల్లు రాస్తారు. కానీ, అపస్మారక స్థితిలో తన మరణం ఎలా ఉండాలో కోరుకుంటూ రాసే విల్లునే లివింగ్ విల్లు అంటారు. అంటే, తాను తీవ్రంగా జబ్బు పడినప్పుడు, మాట్లాడలేని స్థితికి చేరుకున్నప్పుడు, వైద్య చికిత్స, లైఫ్ సపోర్టు పరికరాల నిలిపివేత తదితరాల గురించి ముందుగానే అందులో నిర్దిష్టంగా పేర్కొనవచ్చు. కదల్లేని, మాట్లాడలేని స్థితికి చేరుకున్నప్పుడు తనను ఎలాగైనా బతికించాలని కోరుకోవచ్చు. లేదా, వైద్యం కొనసాగించవద్దని, లైఫ్ సపోర్టు పరికరాలను తొలగించాలని అందులో కోరవచ్చు. కృత్రిమంగా తన జీవిత కాలాన్ని పొడిగించాలా వద్దా అని కూడా అందులో పేర్కొనవచ్చు. అయితే, అపస్మారక స్థితికి చేరిన రోగిని తిరిగి మామూలు స్థితికి తీసుకొచ్చే అవకాశాల్లేవని మెడికల్ బోర్డు ధ్రువీకరించిన తర్వాతే లివింగ్ విల్‌ను అమలు చేయాలని గతంలో సుప్రీం కోర్టు తెలిపింది.

చనిపోవడమూ హక్కే

రాజ్యాంగం మనకు జీవించే హక్కును కల్పించింది. స్వేచ్ఛ, సమానత్వం, విద్య.. ఇలా రకరకాల ప్రాథమిక హక్కులు ఉన్నాయి. అయితే, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ప్రశాంతంగా చనిపోవడం కూడా ప్రాథమిక హక్కుల్లో భాగమే. చట్టంలో పేర్కొన్న నిబంధనల ప్రకారం తప్ప, ఏ వ్యక్తి జీవితాన్ని, వ్యక్తిగత స్వేచ్ఛను హరించేలా చేయకూడదని ఆ ఆర్టికల్ పేర్కొంది.

ఎక్కడెక్కడ!?

కారుణ్య మరణానికి అనుమతి ప్రపంచంలో చాలా దేశాల్లో అమల్లో ఉంది. స్వచ్ఛంద సంస్థలు, వైద్య సంఘాల పోరాటంతో పలు దేశాలు కారుణ్య మరణాన్ని చట్టబద్ధం చేశాయి. అవి.. నెథర్లాండ్స్, బెల్జియం, కొలంబియా, లక్సెంబర్గ్, కెనడా, దక్షిణ కొరియా, భారత్. ఇక, ప్రాణాంతక మందులు తీసుకోవడం ద్వారా ఆత్మహత్య చేసుకోవడాన్ని స్విట్జర్లాండ్, జర్మనీ, జపాన్, అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు చట్టబద్ధం చేశాయి.


కారుణ్య మరణం.. 2 రకాలు

1 సహజ కారుణ్య మరణం (పాసివ్ యుథనేషియా):

దీర్ఘకాలంగా ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న ఓ రోగికి- చికిత్సను ఉపసంహరించడం ద్వారా క్రమేణా మరణించేట్లు చేయడం. అంటే రోగికి ఇస్తున్న కృత్రిమ శ్వాసను ఆపేయడం, మందులివ్వకుండా నిలిపేయడం, తాగునీరు. ఆహారం ఇవ్వకపోవడం... మొదలైన చర్యల ద్వారా రోగి చావును త్వరితం చెయ్యడాన్ని పాసివ్ యుథనేషియా అంటారు. మరో పద్ధతేంటంటే.. నొప్పి తగ్గించే మార్ఫిన్ పరిమాణాన్ని విపరీతంగా పెంచడం వల్ల రోగికి శ్వాస ఆడని పరిస్థితి ఏర్పడుతుంది... చివరకది మరణానికి దారి తీస్తుంది.. ఇలా కూడా రోగి మరణాన్ని వేగవంతం చేస్తారు.

2 స్వచ్ఛంద కారుణ్య మరణం (ఏక్టివ్ యుథనేషియా)

దీర్ఘకాలంగా ఓ ప్రాణాంతక సమస్యతో బాధపడుతూ- బాధ భరించలేక- రోగి తనంత తానుగా మరణాన్ని కోరుకోవడం ‘ఏక్టివ్ యుథనేషియా’ కిందకు వస్తుంది. రోగి కానీ, ఆతని దగ్గర బంధువులు గానీ ఈ మరణాన్ని కోరవచ్చు. దానికి డాక్టర్ల సర్టిఫికెట్ తప్పనిసరి. దీనికి న్యాయస్థానం అంగీకారం కూడా కొన్ని విషయాల్లో అవసరం. కానీ భారత్‌లో ఇది ఇప్పటిదాకా అమల్లో లేదు. అమెరికాలో 1998లో ఓ కేసు నమోదైంది. రోగికి విషపు ఇంజక్షన్ ఇచ్చి బలవంతంగా చంపేసిన కేసు అది.





‘గుజారిష్’పై గగ్గోలు పెట్టారు

కారుణ్య మరణం తీర్పుపై సంజయ్ లీలా బన్సాలీ

ముంబై, మార్చి 9: కారుణ్య మరణం ఇతివృత్తంతో తాను 2010లో ‘గుజారిష్’ సినిమా తీసినప్పుడు అంతా గగ్గోలు, పెడబొబ్బలు పెట్టారని బాలీవుడ్ దర్శకుడు సంజయ్ లీలా బన్సాలీ అన్నారు. జీవిత చరమాంకంలో ఉన్నవారికి గౌరవప్రదంగా మరణించే హక్కు ఉంటుందంటూ సుప్రీం తీర్పు వెలువరించిన నేపథ్యంలో సంజయ్ పైవిధంగా స్పందించారు. ‘గుజారిష్’లో కథానాయకుడు పక్షవాతంతో బాధపడుతుంటాడు. వ్యాధితో విసిగివేసారి తనువు చాలించాలనే నిర్ణయానికొస్తాడు. అయితే, ఈ కథపై అప్పట్లో తీవ్ర విమర్శలొచ్చాయని సంజయ్ గుర్తుచేశారు.

కారుణ్య మ‘రణం’

2011లోనే సుప్రీం కీలక తీర్పు.. అయినా అభ్యంతరాలు

షాన్‌బాగ్ కేసు నుంచి కీలక పరిణామాలు

న్యూఢిల్లీ, మార్చి 9: “37 ఏళ్లుగా నా స్నేహితురాలు కోమాలో ఉంది. ఆమెను కారుణ్య మరణానికి అనుమతించండి”.. 2009 డిసెంబరులో నర్సు షాన్‌బాగ్ విషయంలో ఆమె స్నేహితురాలు పింకీ వీరాని సుప్రీం మెట్లు ఎక్కడం దేశవ్యాప్తంగా సంచలనమైంది! అది మొదలు కారుణ్య మరణం విషయంలో దేశవ్యాప్తంగా ఎన్నో భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇది తీవ్ర అనైతిక చర్య అంటూ కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. వాస్తవానికి ఈ కేసులో 2011లో సుప్రీం కోర్టు చారిత్రక తీర్పును వెలువరించింది. బ్రెయిన్ డెడ్ అయినవారికి వెంటిలేటర్‌ను తొలగించడం ద్వారా, అపస్మారక స్థితిలో ఉన్నవారికి ఫీడింగ్ ఆపడం ద్వారా, అదే సమయంలో బాధ కలగకుండా ఉపశాంతి కలిగించడం ద్వారా మరణానికి దగ్గర చేయాలని తీర్పులో స్పష్టం చేసింది. అయితే, ఆ తర్వాత కూడా కారుణ్య మరణాల విషయంలో చర్చోపచర్చలు జరిగాయి. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు కూడా పలు వ్యాజ్యాలను విచారించింది. ఆ పరిణామ క్రమం ఇదీ...

- 2005 మే 11: జీవిత చరమాంకంలో ఉన్నవారిని కారుణ్య మరణానికి అనుమతించొద్దంటూ సుప్రీంకోర్టులో ‘కామన్ కాజ్’ అనే సంస్థ పిల్ వేసింది.
- 2006 జనవరి 16: కారుణ్య మరణం విషయంలో జోక్యానికి, సమగ్ర వివరాలను అందజేసేందుకు ఢిల్లీ వైద్య మండలికి సుప్రీం అనుమతించింది.
- 2006 ఏప్రిల్28: కారుణ్య మరణంపై డ్రాఫ్ట్ బిల్లు రూపొందించాలని లా కమిషన్ సూచించింది. ఈ విషయంలో నిపుణుల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని హైకోర్టుల పరిధిలోనే పరిష్కారం కావాలని అభిప్రాయపడింది.
- 2009 డిసెంబరు: 37 ఏళ్లుగా కోమాలో ఉన్న నర్సు అరుణా షాన్‌బాగ్ కేసు ప్రత్యేకంగా సుప్రీం ఎదుటకు వచ్చింది. కారుణ్య మరణానికి అనుమతించాలంటూ ఆమె తరఫున స్నేహితురాలు పింకి విరానీ పిల్ దాఖలు చేశారు.
- 2011 మార్చి 7: ఐచ్ఛిక మరణాల విషయంలో సుప్రీం చారిత్రక తీర్పును వెలువరించింది. దేశంలో కారుణ్య మరణాన్ని చట్టబద్ధత కల్పించింది.
- 2014 ఫిబ్రవరి 11: కారుణ్య మరణాలపై పాలసీ స్టేట్‌మెంట్‌ను ఢిల్లీ వైద్యమండలి.. సుప్రీం కోర్టుకు సమర్పించింది. ఈ విషయంలో సుప్రీం తీర్పును రిజర్వ్ చేసింది.
- 2014 ఫిబ్రవరి 25: షాన్‌బాగ్ కేసు సహాకారుణ్య మరణాల కేసుల తీర్పులు పరస్పర విరుద్ధంగా ఉన్నాయని సుప్రీం కోర్టు అభిప్రాయపడింది. తర్వాత ఈ పిల్‌ను రాజ్యాంగ ధర్మాసనానికి నివేదించింది.
- 2014 జూలై 15: పిల్‌ను ఐదుగురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం విచారించి.. అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు నోటీసులను జారీచేసింది. కోర్టు సలహాదారుగా ఓ సీనియర్ నాయమూర్తిని నియమించింది.
- 2017 అక్టోబరు 11: సీజేజే దీపక్ మిశ్రా సారథ్యంలోని ఐదుగురు జడ్జీలతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం వాదనలను విని తీర్పును రిజర్వ్‌చేసింది.
- 2018 మార్చి 9: కారుణ్య మరణం విషయంలో సుప్రీం కీలక తీర్పును వెలువరించింది. ఐచ్ఛిక మరణం కోసం జీవిత చరమాంకంలో ఉన్న వారికి అనుమతినిచ్చింది. వైద్యసేవలను నిలిపివేయడం ద్వారానే ఇది జరగాలని తీర్పులో పేర్కొంది.



భవిష్యత్తులో ఉద్యోగాల పరిస్థితి ఎలా ఉంటుందనే చర్చ వచ్చినప్పుడల్లా ఆటోమేషన్ ప్రభావం ప్రస్తావనకు వస్తోంది. యంత్రాల వల్ల భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు పెరిగే అవకాశాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నా భయాందోళనలు ఉంటున్నాయి. తాజాగా మరో నివేదిక ఆటోమేషన్ వల్ల దీర్ఘకాలంలో మరిన్ని ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొనడం విశేషం. అయితే ఉద్యోగార్థులు మార్పులకు తగ్గట్టు కొత్త సామర్థ్యాలను పెంపొందించుకోవాల్సి ఉంటుంది. భవిష్యత్‌లో పని చేసే సామర్థ్యం ఉన్న మానవ వనరులు అత్యధికంగా మన దేశంలోనే అందుబాటులో ఉండే అవకాశం ఉంది. వీరికి ఎలాంటి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి, జాబ్ హైరింగ్ ట్రెండ్ ఎలా ఉంది, ఎలాంటి ఉద్యోగాలకు డిమాండ్ ఉంటుంది, తదనుగుణంగా పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలు తదితర అంశాలను 'ఇండియా స్కిల్ రిపోర్ట్ - 2018' చర్చించింది. అనేక ప్రముఖ సంస్థలు కలిసి రూపొందించిన ఈ నివేదికలోని ముఖ్యాంశాలు...

స్కిల్ రిపోర్ట్

యంత్రాలొస్తే..
ఉద్యోగాలూ వస్తాయ్

ఆటోమేషన్ ప్రభావం అనేది ఒకే విధంగా కాకుండా చేస్తున్న ఉద్యోగం, నిర్వహిస్తున్న బాధ్యతలు, చెల్లిస్తున్న వేతనాలు, నైపుణ్యాలు తదితరాల ఆధారంగా విభిన్నంగా ఉండొచ్చు. మెకెన్సీ నివేదిక ప్రకారం దేశంలో ఉద్యోగుల ద్వారా నిర్వహిస్తున్న కార్యకలాపాల్లో 52 శాతం బాధ్యతలను ఆటోమేషన్‌కు అప్‌గ్రేడ్ చేయవచ్చు. అదే సమయంలో చైనాలో 51, జపాన్‌లో 55 శాతంగా ఆటోమేషన్ ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా ఐటీ, ఐటీ ఆధారిత (ఐటీఈఎస్) రంగాల్లో ఆటోమేషన్ ప్రభావం ఎక్కువగా ఉంటుంది. అయితే ఇవి తాత్కాలికమే. దీర్ఘకాలంలో ఆటోమేషన్ వల్ల కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయి. ఈ కామర్స్ రంగమే దీనికి ఉదాహరణ. దేశంలో 2014-17 మధ్య ఈకామర్స్‌ను వినియోగించే వారి సంఖ్య 40 శాతం పెరిగింది. తద్వారా 20 వేల నుంచి లక్ష వరకు కొత్త ఉద్యోగాలు అందుబాటులోకి వచ్చాయి. ఇందులో 50-60 శాతం ఉద్యోగాలు.. ఉద్యోగ కల్పన తక్కువగా ఉండే టైర్-2, టైర్-3 పట్టణాల్లోని లాజిస్టిక్స్, ట్రాన్స్‌పోర్ట్ రంగానికి చెందినవి కావడం గమనార్హం.

వర్క్‌ఫోర్స్ 60 కోట్లకు

ఇటీవలి కాలంలో చేపట్టిన అతిపెద్ద సంస్కరణలు.. నోట్ల రద్దు, జీఎస్‌టీ. ఈ పరిణామాలు దేశంలో ఉద్యోగాల కల్పనను కూడా ప్రభావితం చేశాయి. మౌలిక సదుపాయాలకు కల్పనకు ఉద్దేశించిన అనేక ప్రాజెక్ట్‌లను కూడా ప్రభుత్వం చేపట్టింది. భారత్‌మాల, హైదరాబాద్, కొచ్చిలో మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లు, మరో 12 నగరాల్లో మెట్రో రైల్ ప్రాజెక్ట్ పనులు ఉపాధి కొంతమేరకు పెరగడానికి దోహదపడ్డాయని నివేదిక పేర్కొంది. 2022 నాటికి దేశంలో వర్క్ ఫోర్స్ సంఖ్య దాదాపుగా 60 కోట్లకు చేరుకుంటుంది. ప్రస్తుతం ఇది 47 కోట్లకు దగ్గరగా ఉంది. అంటే దాదాపుగా 27 శాతం మేర ఉపాధి పెరగనుంది. ప్రపంచీకరణ, స్వదేశీ మార్కెట్ల విస్తరణ, మార్పులకనుగుణంగా వస్తున్న టెక్నాలజీని అందిపుచ్చుకోవటం తదితరాలను ఇందుకు కారణాలుగా సర్వే పేర్కొంది.

కొత్త తరహా ఉద్యోగాలు

ఐటీ / బీపీఎం, ఆటోమోటివ్, టెక్స్‌టైల్, బీఎఫ్ఎస్ఐ (బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్), రిటైల్ రంగాల్లో ప్రస్తుతం ఉన్న జాబ్స్ కాకుండా 5 నుంచి 20 శాతం కొత్త తరహా ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. డేటా సైంటిస్ట్, 3డి ప్రింటింగ్, డిజిటల్ మార్కెటింగ్, సైబర్ సెక్యూరిటీ స్పెషలిస్ట్, బ్లాక్ చైయిన్ ఆర్కిటెక్ట్ వంటివి అటువంటి వాటిలో కొన్ని. వరల్డ్ ఎకనమిక్ ఫోరం నివేదిక ప్రకారం టెక్నాలజీతో ముడిపడిన వినియోగదారుల సేవలు, ప్రొఫెషనల్ సర్వీసెస్ రంగాల్లో దేశంలో ఎక్కువ అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. అటువంటి వాటిలో మొబైల్ ఇంటర్నెట్, క్లౌడ్ టెక్నాలజీ, డిజిటల్ పేమెంట్స్, వెరిఫయబుల్ డిజిటల్ ఐడెంటిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, జీనోమిక్స్, రెన్యువబుల్ ఎనర్జీ ప్రధానమైనవి. కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్, టీచర్స్, ట్రైనర్స్, ఫైనాన్షియల్ ఏజెంట్స్, పారా టెక్నీషియన్స్ కూడా టెక్నాలజీ ఆధారితంగా విధులు నిర్వహించాలి. దీనివల్ల కూడా కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయి.

కీలక సామర్థ్యాలు ఇవే...

భవిష్యత్‌లో పని వాతావరణం పూర్తిగా మారిపోతుంది. సంప్రదాయ విధానంలో కాకుండా సాంకేతికత ఆధారంగా పని చేసే సంస్కృతి పెరుగుతుంది. తదనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. 2020 నాటికి ఇంటర్‌పర్సనల్ స్కిల్స్, క్రియేటివిటీ, లాజికల్ రీజనింగ్, ప్రాబ్లమ్ సెన్సిటివిటీ వంటి నైపుణ్యాలు ఉన్న వారికి ఎక్కువ డిమాండ్ ఉంటుంది. దాదాపు 50 శాతం ఉద్యోగాలకు ఇలాంటి నైపుణ్యాలు తప్పనిసరి. ఈ నివేదిక ప్రకారం భవిష్యత్‌కు అవసరమైన టాప్-3 స్కిల్స్‌గా నిలిచినవి... డొమైన్ అండర్‌స్టాండింగ్, అడాప్టబిలిటీ, పాజిటివ్ ఆటిట్యూడ్.

ఏ ఉద్యోగాలు ఎక్కడ?

- **భవిష్యత్ ఉద్యోగాలు:** అనలిటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజైన్ (సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, తదితరాలు), రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, రోబోటిక్స్.
- **అత్యధికంగా ఉపాధి కల్పిస్తున్న రాష్ట్రాలు:** కర్నాటక, గుజరాత్, హర్యానా, తమిళనాడు, రాజస్థాన్, ఆంధ్రప్రదేశ్, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్.
- **గ్రాడ్యుయేట్స్‌కు డిమాండ్ ఉన్న రంగాలు:** ఇన్సూరెన్స్, మాన్యుఫాక్చరింగ్, ఫార్మా, హెల్త్‌కేర్
- **ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు డిమాండ్ ఉన్న రంగాలు:** ఐటీ, ఐటీ అనుబంధ రంగాలు, ఆటోమొబైల్
- **మేనేజ్‌మెంట్ పోస్ట్‌గ్రాడ్యుయేట్స్‌కు డిమాండ్ ఉన్న రంగాలు:** వినియోగ వస్తువులు, మానుఫ్యాక్చరింగ్

ఫ్రెషర్లకు అవకాశాలు...

దేశంలో అనలిటిక్స్, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్ రంగాల్లోనే 47 శాతం ఉద్యోగాల కల్పన జరుగుతుంది. ఈ నివేదిక ప్రకారం ఈ ఏడాది బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్, బీపీఓ, కెపీవో, ఐటీఈఎస్, ఇన్సూరెన్స్, రిటైల్ రంగాల్లోని నియామకాల్లో 10-15 శాతం వృద్ధి నమోదవుతుంది. కన్స్యూమర్ గూడ్స్, ఆయిల్, గ్యాస్, పవర్, స్టీల్, సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఐటీ రంగాల్లో రిక్రూట్‌మెంట్ 5 శాతం మేర పెరుగుతుంది. బీపీవో, కెపీవో, ఐటీఈఎస్, మాన్యుఫాక్చరింగ్ ఆటోమోటివ్ రంగాల్లో ఫ్రెషర్స్‌కు ఎక్కువగా అవకాశాలు లభిస్తున్నాయి. సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్, ఐటీ రంగంలో అనుభవం ఉన్న వారిని నియమించుకుంటున్నాయి. ఎంఎన్‌సీలు అనుభవం ఉన్న వారిని రిక్రూట్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నాయి.

- ఈ నివేదిక ప్రకారం ఇంజనీరింగ్ పూర్తి చేసిన 52 శాతం మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇంజనీరింగ్‌లో ఐటీ (64.47 శాతం), కంప్యూటర్ సైన్స్ (56.05 శాతం) అభ్యర్థులకు డిమాండ్ బాగా ఉంటోంది. తరవాతి స్థానాల్లో ఉన్న బ్రాంచ్‌లు - బయోటెక్నాలజీ (21 శాతం), ఎలక్ట్రానిక్స్ (18 శాతం). చివరి స్థానంలో సివిల్ ఇంజనీరింగ్ నిలిచింది.
- గతేడాదితో పోల్చితే ఎంబీఏ అభ్యర్థులకు అవకాశాలు 3 శాతం తగ్గిపోయాయి.
- బ్రాంచ్‌తో నిమిత్తం లేకుండా బీటెక్ తరవాత ఎంబీఏ చేయాలనే ధోరణి పెరుగుతోంది.
- గతంతో పోల్చితే ఎంసీఏ విద్యార్థులకు 13 శాతం మేర అవకాశాలు పెరిగాయి.
- గతంతో పోల్చితే ఫార్మా విద్యార్థులకు 6 శాతం మేర అవకాశాలు పెరిగాయి.

నివేదిక రూపకల్పన

ఇండియా స్కిల్ రిపోర్ట్ - 2018 రూపకల్పనలో ఎన్నో ప్రతిష్టాత్మక సంస్థలు పాలుపంచుకున్నాయి. అవి... అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్ (ఏఐయూ), యూఎన్‌డీపీ (యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్), ఏఐసీటీఈ, పీపుల్ స్ట్రాంగ్, వీబాక్స్, సీఐఐ, పియర్సన్.

నివేదికలోని ముఖ్యాంశాలు...

- వ్యవసాయం నుంచి వ్యవసాయేతర (నాన్ ఫార్మింగ్ సెక్టార్) కార్యకలాపాల్లో ముఖ్యంగా నిర్మాణ, వ్యాపార, రవాణా రంగంలో స్థిరపడుతున్న వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది.
- కేంద్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తోంది. ఇందుకోసం రోడ్లు, రైల్వేలు, గ్రామీణాభివృద్ధి, విద్యుత్, టెలికామ్, గృహ నిర్మాణం, ఆరోగ్య సంరక్షణ, విద్యారంగాలకు భారీ స్థాయిలో నిధులను కేటాయిస్తోంది. తద్వారా 70 లక్షల మందికి ఉపాధి దొరుకుతుంది. వీరిలో 70 శాతం మందికి సగటు కంటే ఎక్కువ వేతనాలు లభిస్తాయని అంచనా.
- కొత్తగా వచ్చిన ఆటోమేషన్ కారణంగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ (బీపీవో) రంగాలు అమితంగా ప్రభావితమవు తున్నాయి. అయినప్పటికీ దేశంలో అతిపెద్ద ఎంప్లాయర్‌గా ఈ రెండు రంగాలే నిలుస్తాయి. 2025 నాటికి ఈ రెండు రంగాలు దాదాపు 30 లక్షల మందిని రిక్రూట్ చేసుకుంటాయి. కాకపోతే యువత తదనుగుణంగా నైపుణ్యాలను పెంచుకోవాల్సి ఉంటుంది.
- స్వతంత్రంగా (ఫ్రీలాన్స్) పని చేయడం, ఎంటర్‌ప్రెన్యూర్‌గా స్థిరపడే ధోరణి పెరుగుతున్నట్లు ఈ నివేదిక పేర్కొంది. దీన్ని ప్రభుత్వం కూడా ప్రోత్సహిస్తుంది. 2014 - 17 మధ్య దాదాపు రెండున్నర కోట్ల మంది ఈ రెండు రంగాల్లో ఉద్యోగాలకు దక్కించుకున్నారు.
- ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్, రోబోటిక్స్, ఆటోమేషన్ వంటి నూతన ఆవిష్కరణల వల్ల ప్రస్తుతం మానవవనరులతో నిర్వహిస్తున్న విధుల్లో 50 శాతం ఆటోమేషన్‌కు గురయ్యే అవకాశం ఉంది. ప్రస్తుతం 5 శాతం ఉన్న ఆటోమేషన్, భవిష్యత్తులో కనీసం 30 శాతానికి చేరుకోవచ్చు, గరిష్టంగా 60 శాతానికి చేరుకునే అవకాశం ఉంది.



జాబ్ కార్నర్

అప్రెంటీస్‌లు

ఖాళీలు 150

భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బీఈఎల్)- ఘజియాబాద్ యూనిట్ కోసం ట్రేడ్ అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ట్రేడ్స్ వారీగా ఖాళీలు: ఫిట్టర్ 19, టర్నర్ 5, ఎలక్ట్రీషియన్ 6, ఎలక్ట్రానిక్ మెకానిక్ 32, మెషినిస్ట్ 5, డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్ 2, మెకానికల్ 6), రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ 3, ఎలక్ట్రోప్లేటర్ 4, వెల్డర్ 3, సీఓపీఏ 65
- అర్హత: 2015 నుంచి 2017 మధ్య సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ పూర్తిచేసి ఉండాలి.
- వయసు: ఫిబ్రవరి 28 నాటికి 25 ఏళ్లలోపు ఉండాలి.
- శిక్షణ వ్యవధి: ఏడాది
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 18, 2018.
- వెబ్‌సైట్: www.bel-india.com

ప్రాజెక్ట్ సైంటిస్టులు

ఖాళీలు 62

ఇంటిగ్రేటెడ్ కోస్టల్ అండ్ మెరైన్ ఏరియా మేనేజ్‌మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టరేట్ (ఐసీఎంఏఎం - పీడీ)- పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: ప్రాజెక్ట్ సైంటిస్ట్‌లు (గ్రేడ్ డీ 1, సీ 17, బీ 33), టెక్నికల్ అసిస్టెంట్ 3, ఫీల్డ్ అసిస్టెంట్ 8
- అర్హత: పోస్టును అనుసరించి 60 శాతం మార్కులతో పీజీ/ బీఈ/ బీటెక్/ డిప్లొమా/ పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు నిర్దేశించిన మేర అనుభవం ఉండాలి.
- వయసు: డీ గ్రేడ్ సైంటిస్టులకు 45, సీ గ్రేడ్‌కు 40, బీ గ్రేడ్‌కు 35 ఏళ్లు, అసిస్టెంట్ పోస్టులకు 28 ఏళ్లు మించకూడదు.
- కాంట్రాక్ట్ వ్యవధి: ఏడాది
- ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 14, 2018
- హార్డుకాపీ స్వీకరణకు చివరితేదీ: మార్చి 21, 2018
- వెబ్‌సైట్: www.icmam.gov.in/rect1.htm

యూపీఎస్సీ

ఖాళీలు 16

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: ట్రాన్స్‌లేటర్ 2, లీగల్ ఆఫీసర్ 5, పబ్లిక్ ప్రాసిక్యూటర్ 4, స్టోర్స్ ఆఫీసర్ 4, సీనియర్ లెక్చరర్ 1
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 29, 2018.
- వెబ్‌సైట్: www.upsc.gov.in

ఇంజనీర్లు

ఖాళీలు 13

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీడాక్) - పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: ప్రాజెక్ట్ ఆఫీసర్ 1, ప్రాజెక్ట్ ఇంజనీర్ 10, ప్రాజెక్ట్ అసోసియేట్స్ 2
- అర్హత: ఎంబీఏ (మార్కెటింగ్) / పీజీ (కంప్యూటర్ సైన్స్ / ఎలక్ట్రానిక్స్ / ఐటీ / కంప్యూటర్ అప్లికేషన్స్) / ఎంసీఏ/ బీఈ/ బీటెక్ ఉత్తీర్ణతతోపాటు ఏడాది నుంచి మూడేళ్ల అనుభవం ఉండాలి.
- వయసు: 37 ఏళ్లలోపు ఉండాలి
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 19, 2018.
- వెబ్‌సైట్: www.cdac.in

ప్రొఫెసర్లు

ఖాళీలు 12

గువహటిలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నైపర్)- ప్రొఫెసర్‌తోపాటు పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టులు: అసిస్టెంట్ ప్రొఫెసర్ 5, అసోసియేట్ ప్రొఫెసర్ 3, సిస్టమ్ ఇంజనీర్ 1, సెక్షన్ ఆఫీసర్ 1, అసిస్టెంట్స్ (అడ్మినిస్ట్రేషన్ / అకౌంట్స్) 2
- టీచింగ్ విభాగాలు: ఫార్మాస్యూటికల్ అనాలిసిస్, ఫార్మాస్యూటిక్స్, ఫార్మసీ ప్రాక్టీస్
- అర్హత: టీచింగ్ పోస్టులకు ఫార్మసీలో మాస్టర్స్ డిగ్రీతోపాటు పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి. నిర్దేశించిన మేరకు బోధన / పరిశోధన అనుభవం ఉండాలి.
- నాన్ టీచింగ్ పోస్టులకు బీఈ/ ఎంసీఏ/ పీజీ / డిగ్రీ పూర్తిచేసి ఉండాలి
- వయసు: 30 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: పోస్టును అనుసరించి ప్రెజెంటేషన్ / సెమినార్ / రిటెన్ టెస్ట్ / ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు చివరి తేదీ: ఏప్రిల్ 9, 2018.
- వెబ్‌సైట్: www.niperguwahati.ac.in

జెఆర్‌ఎఫ్‌లు

ఖాళీలు 12

డిఫెన్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ బయో ఎనర్జీ రీసెర్చ్ (డీఐబీఈఆర్)- జూనియర్ రీసెర్చ్ ఫెలో (జేఆర్ఎఫ్)ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలు: కెమిస్ట్రీ 1, బయోటెక్నాలజీ / బయో కెమిస్ట్రీ / మైక్రో బయాలజీ 3, బోటనీ / లైఫ్ సైన్స్ 2, ఫార్మకాలజీ 1, అగ్రికల్చరల్ సైన్స్ 5
- అర్హత: సంబంధిత విభాగంలో పీజీ / బీఈ / బీటెక్‌తోపాటు నెట్ / గేట్‌లో అర్హత సాధించి ఉండాలి.
- దరఖాస్తుకు చివరి తేదీ: మార్చి 31, 2018.
- వెబ్‌సైట్: www.drdo.gov.in

కౌన్సెలింగ్

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ


ప్ర: బీఎస్సీ (సీబీజడ్) చేస్తున్నాను. హెల్త్ కేర్ మేనేజ్‌మెంట్ స్పెషలైజేషన్‌తో ఎంబీఏ చేయాలనుంది. ఈ కోర్సునందిస్తున్న కళాశాలల వివరాలు తెలపండి

- కె. సురేంద్ర, కరీంనగర్

జ: హెల్త్‌కేర్, హాస్పిటల్ మేనేజ్‌మెంట్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ విభాగాల్లో ఎంబీఏ ప్రోగ్రామ్‌నకు ప్రస్తుతం మంచి ఆదరణ ఉంది. ఇందులో చేరాలంటే డిగ్రీలో కనీసం 50 శాతం మార్కులు రావాలి. సైన్స్, మెడిసిన్, ఫిజియోథెరపీ విద్యార్థులకు ఈ కోర్సు అనుకూలంగా ఉంటుంది.

హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్‌లో ఎంబీఏ ప్రోగ్రామ్‌ను అందిస్తున్న కళాశాలలు:

- అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్
- ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, న్యూఢిల్లీ
- అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, హైదరాబాద్
- క్రిస్టియన్ మెడికల్ కాలేజ్, వెల్లూర్
- క్లినికల్ రీసెర్చ్ ఎడ్యుకేషన్ అండ్ మేనేజ్‌మెంట్ అకాడమీ, బెంగళూరు
- ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, ఢిల్లీ
- ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, దేవీ అహల్యా యూనివర్సిటీ, ఇండోర్
- ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, జైపూర్
- ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ అండ్ హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, కోల్‌కతా
- కేఈఎం హెల్త్‌కేర్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, పుణె
- మణిపాల్ కాలేజ్ ఆఫ్ అలైడ్ హెల్త్ సైన్సెస్, మణిపాల్
- స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్
- సింబియాసిస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ సైన్సెస్, పుణె
- టీపాయ్ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్, మణిపాల్
- టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సైన్సెస్, ముంబై



ప్ర: బీబీఏ (ఫైనాన్స్) చివరి సంవత్సరం చదువుతున్నాను. దీని తరవాత ఉద్యోగంలో చేరాలా? లేదా ఎంబీఏ చేయడం మంచిదా? తెలపండి?

-పి. రాధాకృష్ణ, రాజమండ్రి

జ: మన దేశంలో విద్య, ఉద్యోగాలను వేర్వేరు ప్రక్రియలుగానే పరిగణిస్తారు. ముందు చదువు పూర్తిచేసుకొని ఆ తరవాతనే ఉద్యోగంలో చేరడానికి ప్రాధాన్యమిస్తారు. మొదట జాబ్‌లో చేరి కొంత అనుభవం గడించిన తరవాత ఎంబీఏ ప్రోగ్రామ్‌లో చేరడం ప్రయోజనకరం. దీని వల్ల విశ్లేషణాత్మకంగా కొత్త అంశాలను నేర్చుకొనే తత్వం అలవడుతుంది. ఉన్నత విద్యకు అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకొనే వెసులుబాటు దొరుకుతుంది. మనదేశంలో ఎంబీఏ చేయడానికి అనుభవం తప్పనిసరి కాదు కాబట్టి మీకు అనుకూలంగా ఉన్న నిర్ణయాన్ని తీసుకోండి.

- డాక్టర్ ఎం. భాస్కరరావు

ఎన్‌టిపిసి ఆధ్వర్యంలో బి-స్కూల్

- **ఐఐఎం అహ్మదాబాద్‌తో కలిసి ఏర్పాటు**
- **శక్తి ఉత్పాదక రంగంలో ప్రత్యేక కోర్సుల నిర్వహణ**



కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టిపిసి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ - అహ్మదాబాద్ (ఐఐఎం-ఎ)తో కలిసి ఢిల్లీ సమీపంలోని నోయిడాలో బి-స్కూల్‌ను ఏర్పాటు చేయనుంది. ఈమేరకు రెండు సంస్థల మధ్య ఒప్పందం కుదిరింది. మేనేజ్‌మెంట్ విద్యలో ఐఐఎంల స్థాయి బిజినెస్ స్కూల్స్ (బి-స్కూల్స్)కి అత్యంత ప్రాధాన్యం ఉంది.

- తాము ఏర్పాటు చేయబోయే స్కూల్‌లో శక్తి ఉత్పాదక రంగానికి సంబంధించిన మేనేజ్‌మెంట్ కోర్సులను నిర్వహిస్తామని, ప్రత్యేకించి శిలాజ, పునరుత్పాదక శక్తి వనరుల వినియోగానికి అధిక ప్రాధాన్యం ఇస్తామని ఎన్‌టిపిసి మానవ వనరుల విభాగం డైరెక్టర్ సప్తర్షి రాయ్ తెలిపారు. ప్రస్తుతం ఈ రంగంలో ప్రత్యేక కోర్సులు నిర్వహిస్తున్న మేనేజ్‌మెంట్ స్కూల్స్ లేవని, రానున్న కాలంలో ఆ లోటును తాము భర్తీ చేస్తామని చెప్పారు.
- వివిధ సంస్థల్లో పనిచేస్తున్న ఎగ్జిక్యూటివ్స్‌తోపాటు, తాజా పట్టభద్రుల కోసం ఈ కోర్సులను ఉద్దేశించారు. విద్యుత్ రంగానికి సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖలు, కార్పొరేట్ సంస్థల విధివిధానాల రూపకల్పనలో ఉపయోగపడేలా 330 గిగావాట్ల సామర్థ్యంతో పరిశోధన, సలహా కేంద్రాన్ని కూడా ఎన్‌టిపిసి బి-స్కూల్‌లో ఏర్పాటు చేస్తారు.
- భారత విద్యుత్ రంగం సోలార్, పవన విద్యుత్ వంటి వాటివైపు దృష్టి సారిస్తోంది. మరోవైపు ఎలక్ట్రిక్ వాహనాల వాడకం గురించి దేశంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఆయా రంగాల్లో సుశిక్షితులైన మానవ వనరులు అవసరమని భావించిన ఎన్‌టిపిసి, ఐఐఎం-అహ్మదాబాద్‌తో కలిసి బి-స్కూల్ ఏర్పాటుకు సంకల్పించింది.

3 లక్షలకు పైగా కొత్త ఉద్యోగాలు

ఇటీవల విడుదలైన వరల్డ్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్ఐ) నివేదిక ప్రకారం భారతదేశ పునరుత్పాదక శక్తి రంగంలో రానున్న ఐదేళ్ల కాలం (2017-2022)లో 3,30,000కు పైగా కొత్త ఉద్యోగాలు లభించనున్నాయి. 2022 నాటికి పునరుత్పాదక శక్తి రంగంలో భారత సామర్థ్య లక్ష్యం 175 గిగావాట్లు. పరిశోధన, ఉత్పాదక రంగాల్లో భారీ అవకాశాలు ఉన్నాయని, ఆ మేరకు తాము నీతి ఆయోగ్, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో కలిసి కార్యాచరణను రూపొందిస్తున్నట్లు ఎన్‌టిపిసి డిప్యూటీ డైరెక్టర్ (అకడమిక్స్) జి.సి.త్రిపాఠి తెలిపారు.

సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్

నోయిడా సమీపంలో 20 ఎకరాల్లో ఎన్‌టిపిసి బి-స్కూల్ భవనాన్ని నిర్మించనున్నారు. శక్తి ఉత్పాదక రంగంలో ఈ స్కూల్ 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా పని చేస్తూ పరిశోధన, విధి - విధానాల రూపకల్పన, ఉపాధి కల్పనకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వనుంది. రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల నిర్వహణకు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఎఐసిటిఇ) నుంచి ఎన్‌టిపిసి అనుమతి పొందింది. కోర్సుల నిర్వహణ, ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్, సంయుక్తంగా ప్రాజెక్టుల నిర్వహణకు సంబంధించి ఎన్‌టిపిసికి ఐఐఎం(ఎ) సహకరిస్తుంది. నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు, ఇతర అంశాలకు సంబంధించిన మేథోపర హక్కులపై రెండు సంస్థలు పరస్పరం సహకరించుకుంటాయి.

భారత ప్రభుత్వము
రోడ్డు రవాణా మరియు రాజమార్గాల మంత్రిత్వశాఖ
షెడ్యూలు - III

(రూలు II చూడగలరు)

అనధీకృత స్వాధీనత తొలగింపు కొరకు ప్రకటన

(జాతీయ రహదారులు (భూమి మరియు ట్రాఫిక్) చట్టం, 2002 నియంత్రణలోని సెక్షన్ 26 యొక్క ఉప-సెక్షన్ (2) క్రింద)

శ్రీ శర్వణ్ కుమార్‌సింగ్, రీజనల్ ఆఫీసర్, ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా & రహదారుల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వము నాచే స్వీకరించబడిన సమాచారం పై రహదారి భూమి కాలానుగుణ తనిఖీపై నాకు తెలియవచ్చింది ఏమనగా రాయచోటి మండలంలోని రాయచోటి, మాసాపేట గ్రామాలు మరియు రామాపురం మండలంలోని పాలన్నగారిపల్లి, చిట్లూర్, బి.సి.కాలనీ, రామాపురం, మేదరపల్లి గ్రామాలలోని కి.మీ. 110/250 నుండి కి.మీ. 135/003 (L/S) వరకు NH-18 (కొత్త NH-40) రోడ్డు భూమి తీసుకున్న దిగువ అనధీకృత స్వాధీనదారులు స్వాధీనం చేసుకున్నారు. అట్టి అనధీకృత స్వాధీనానికి దిగువ వ్యక్తులు కారకులైన వారు మరియు అట్టి, అనధీకృత స్వాధీనానికి వారు బాధ్యత వహించవలసి ఉంటుంది.

వార్తాపత్రికలో అక్రమణల వివరాలు ప్రచురణ తేదీన దిగువ వ్యక్తులు ప్రకటన స్వీకరించారని భావించబడినది. మీకు అందచేసినట్టి ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోగా అట్టి అనధీకృత స్వాధీనతను తొలగించవలసినదిగా కోరుతూ మీకు నోటీసు ఇవ్వడమైనది. మీకు అందచేసినట్టి ఈనోటీసు తేదినుండి మూడు రోజులలోగా ప్రాతినిధ్యాన్ని దిగువ వ్యక్తులు ది హైవే అడ్మినిస్ట్రేటర్ కమ్ రీజనల్ ఆఫీసర్, డోర్ నెం. 38-2-3/3, గొల్లె దులప్పనవీధి, పున్నామి తోట, విజయవాడ520010కి పంపవలెను.అట్టిప్రాతినిధ్యం 13.3.2018న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌వారి కార్యాలయం (ఆర్ & బి) ఎన్ హెచ్ డివిజన్, కడప, మరియాపురం, అక్కయపల్లి పోస్టు, వై.యస్.ఆర్. కడపజిల్లా-516003 వద్ద విచారించబడును. మరియు నోటీసు శ్రద్ధగా గమనించి ఈ నోటీసును పాటించడంలో విఫలమైనచో మీకు జరిమానా విధించబడును మరియు జాతీయ రహదారులు (భూమి మరియు ట్రాఫిక్) చట్టం, 2002 (13 ఆఫ్ 2003) నియంత్రణలోని సెక్షన్ 26 యొక్క సబ్-సెక్షన్ (6) క్రింద పైన తెలిపిన రహదారి నుండి వెంటనే ఖాళీ చేయించబడును.

క్ర సం	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామం పేరు	సర్వే నెం.	చైనేజ్	సైడ్	విస్తీర్ణం (చ.మీ. లలో)	భూమి యజమాని / ప్రయోజనం గల వ్యక్తి పేరు	కట్టడాలు/వనరం మొ. వాటి వివరాలు
1	2	3	4	5	6	7	8	9	10
1.	కడప	రాయచోటి	రాయచోటి	544	110+250	LHS	3	అంజనేయులు	ఆర్.సి.సి.
2	కడప	రాయచోటి	రాయచోటి	544	110+270	LHS	8	యం. రెడ్డెమ్మ	ఆర్.సి.సి.
3.	కడప	రాయచోటి	రాయచోటి	544	110+480	LHS	0	అమ్మ గుడి	ఆర్.సి.సి.
4.	కడప	రాయచోటి	రాయచోటి	544	110+670	LHS	0	శివ గుడి (నంది)	ఆర్.సి.సి.
5.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+082	LHS	0.75	భాగమ్మ	ఆర్.సి.సి.
6.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+086	LHS	0.9	ధర్మయ్య	ఆర్.సి.సి.
7.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+090	LHS	1.225	క్రిష్ణారెడ్డి	ఆర్.సి.సి.
8.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+093	LHS	1.2	దసరథ రామిరెడ్డి	ఆర్.సి.సి.
9.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+096	LHS	1.8	యం.సుధాకర్	ఆర్.సి.సి.
10.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+288	LHS	1.65	డి.జి.అబ్దుల్ ఖుద్దుస్	ఆర్.సి.సి.
11.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+295	LHS	2.7	యస్.ఖాదర్‌బాషా (కె.జి.ఎన్.హాస్పిటల్)	ఆర్.సి.సి.
12.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+300	LHS	5.8	యం.వసంతకుమారి & చంద్రిక 42/35-ఎ (ప్రియహోటల్)	ఆర్.సి.సి.
13.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+369	LHS	1.8	ఎస్.యం.హరున్‌బాష 44/137	ఆర్.సి.సి.
14.	కడప	రాయచోటి	రాయచోటి	754	111+404	LHS	4	రమణ	ఆర్.సి.సి.
15.	కడప	రాయచోటి	రాయచోటి	592	111+553	LHS	0.3	నిజాం 46/113/1	ఆర్.సి.సి.
16.	కడప	రాయచోటి	రాయచోటి	592	111+557	LHS	0.45	కె. నరసింహులు	ఆర్.సి.సి.
17.	కడప	రాయచోటి	రాయచోటి	592	111+572	LHS	1.4	ఆంధ్రాబ్యాంకు	ఆర్.సి.సి.
18.	కడప	రాయచోటి	రాయచోటి	592	111+578	LHS	1	మున్న కూల్ డ్రింక్స్	ఆర్.సి.సి.
19.	కడప	రాయచోటి	రాయచోటి	592	111+650	LHS	17.7	నేతాజి క్లబ్ (కాంప్లెక్స్)	ఆర్.సి.సి.
20.	కడప	రాయచోటి	రాయచోటి	700	111+800	LHS	0	స్మశానవాటిక (సమాధి)	ఆర్.సి.సి.
21	కడప	రాయచోటి	రాయచోటి	12	112+214	LHS	6	కాయం ఖాన్ ఇర్షాద్ దులాఖాన్ 64/10	ఆర్.సి.సి.
22.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+270	LHS	8	జమీర్‌ఖాన్ కె. స్వారుసాబ్ 64/72-1	ఆర్.సి.సి.
23.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+390	LHS	5.76	షేక్ సమ్మర్ (అబ్దుల్ ఖరీం)	ఆర్.సి.సి.
24.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+398	LHS	12.8	ముభారాక్ హార్డువేర్స్, మస్తాన్ బాషా, ఎస్. అబ్దుల్, యం.డి. రియాజ్ 64/111	ఆర్.సి.సి.
25.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+403	LHS	8.64	వి.గోవర్ధన్‌రెడ్డి 64/112	ఆర్.సి.సి.
26.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+407	LHS	10.53	ఎస్.రియాజ్ అలీ, 64/113	ఆర్.సి.సి.
27.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+411	LHS	14.84	షాజహాన్ 64/113-ఎ	ఆర్.సి.సి.
28.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+418	LHS	19.04	పరమేశ్వర 64/114 టు 118	ఆర్.సి.సి.
29.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+420	LHS	6.51	రఫీక్ 64/118-ఎ	ఆర్.సి.సి.
30.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+428	LHS	8.14	రాజా 64/131-బి	ఆర్.సి.సి.
31.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+436	LHS	14.44	ఎస్.అబ్దుల్ రజాక్ షేక్ ఉన్నిసా 64/121-సి	ఆర్.సి.సి.
32.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+445	LHS	10.2	కె.ఓబ్రముడ్ అలీ ఖాన్ 64/112,123	ఆర్.సి.సి.
33.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+450	LHS	22.32	అమీర్ భాషా 64/125-ఎ	ఆర్.సి.సి.
34.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+460	LHS	10.92	ఎస్.క్రిష్ణమూర్తి 64/125-హెచ్	ఆర్.సి.సి.
35.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+470	LHS	3.92	వెంకటసుబ్బారెడ్డి ఎస్.రెడ్డప్పరెడ్డి 64/127,128	ఆర్.సి.సి.
36.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+475	LHS	2.76	యస్.రజాక్ 64/128-1	ఆర్.సి.సి.
37.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+478	LHS	8.4	ఎస్.ఖదిరున్నీస 64/129	ఆర్.సి.సి.
38.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+480	LHS	8.5	ఎస్.మహమ్మద్ బాషా 64/130	ఆర్.సి.సి.
39.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+482	LHS	7.03	ఎస్.ముస్తాక్ 64/131	ఆర్.సి.సి.
40.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+488	LHS	6.4	ఎస్.కె.నిజాముద్దీన్ 64/132	ఆర్.సి.సి.
41.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+490	LHS	1.7	ఎస్.కె.నిజాముద్దీన్ 64/133	ఆర్.సి.సి.
42.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+495	LHS	1.7	ఇక్బాల్ 64/134	ఆర్.సి.సి.
43.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+515	LHS	6.8	హీరావల్లి ఎం.అమీర్‌ఖాన్ 64/135	ఆర్.సి.సి.
44.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+518	LHS	7.82	బాబీజాన్, ఎస్.హసన్ బాషా 64/136	ఆర్.సి.సి.
45.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+520	LHS	6.08	ఎస్.నజీర్‌వల్లి, మున్సిపల్ డ్రైనేజ్ 64/137	ఆర్.సి.సి.
46.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+524	LHS	2.88	ఎం.అమీర్‌ఖాన్ (కె.జి.యస్ ఇంజనీరింగ్) 64/141	ఆర్.సి.సి.
47.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+528	LHS	2.8	ఆర్.వెంకటనారాయణరెడ్డి 64/142	ఆర్.సి.సి.
48.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+532	LHS	4.2	అబ్దుల్ వహీద్‌ఖాన్ 64/143	ఆర్.సి.సి.
49.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+538	LHS	6.2	ఎస్.నిసర్ అహ్మద్ 64/145	ఆర్.సి.సి.
50.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+543	LHS	4	ఎస్.అబ్దుల్ కరీం 64/146	ఆర్.సి.సి.
51.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+548	LHS	5.55	ఎస్.షబ్బీర్ 64/147	ఆర్.సి.సి.
52.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+552	LHS	5.94	యస్.రషీద్ అహ్మద్ 64/148	ఆర్.సి.సి.
53.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+554	LHS	5.7	యస్.అమీర్‌ఖాన్, షౌఖత్‌అలీ 64/149	ఆర్.సి.సి.
54.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+557	LHS	5.4	యస్.అమీర్‌జాన్, షౌఖత్‌అలి 64/150	ఆర్.సి.సి.
55.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+665	LHS	8.5	ఎస్.మహబూబ్ బీ, షౌఖత్‌అలీ 64/162	ఆర్.సి.సి.
56.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+571	LHS	5.4	ఎస్.అమీర్‌జాన్, షౌఖత్ అలీ 64/163	ఆర్.సి.సి.
57.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+576	LHS	5.4	ఎస్. సయ్యద్ బాషా 64/164	ఆర్.సి.సి.
58.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+579	LHS	5.2	యస్. అమీర్‌జాన్, షౌఖత్ అలీ 64/165	ఆర్.సి.సి.
59.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+581	LHS	1.35	యస్. జకీరున్నిసా 64/166	ఆర్.సి.సి.
60.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+584	LHS	0.78	ఎస్. షాదిక్ బాష 64/164-ఎ	ఆర్.సి.సి.
61.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+587	LHS	0.9	కె.ఖాశీం	ఆర్.సి.సి.
62.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+589	LHS	1.89	కె. ఖాశీం	ఆర్.సి.సి.
63.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+594	LHS	1.215	ఎస్. అజంతుల్లా	ఆర్.సి.సి.
64.	కడప	రాయచోటి	మాసాపేట	26	112+840	LHS	7	శ్రీనివాస ఐటిఐ 1/94	ఆర్.సి.సి.
65.	కడప	రాయచోటి	మాసాపేట	26	112+050	LHS	1.24	ఎం. పాలకొండ్రాయుడు శ్రీనివాసులు 6/146	జి.ఐ.
66	కడప	రాయచోటి	మాసాపేట	114	113+270	LHS	2.4	రహమతుల్ల	ఆర్.సి.సి.
67	కడప	రాయచోటి	మాసాపేట	194	113+520	LHS	0	గంగమ్మ గుడి	ఆర్.సి.సి.
68.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+497	LHS	25.6	ముభారక్, చిన్నప్ప, పి.బాబు 6/49	ఆర్.సి.సి.
69.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+503	LHS	32	ఎ.ఖాదర్ బాషా 6/48	ఆర్.సి.సి.
70.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+520	LHS	14.3	పి.హనీఫ్‌బాషా 6/42	ఆర్.సి.సి.
71.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+520	LHS	20.46	జె.కమాల్‌బాషా 6/41	ఆర్.సి.సి.
72.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+557	LHS	290.29	అబ్దుల్, నజీర్ 5/140-141	ఆర్.సి.సి.
73.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+570	LHS	27.75	అబ్దుల్లా	మెటల్‌షీట్
74.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+575	LHS	48	సిద్ధూ హస్పేన్ 111	మెటల్‌షీట్
75.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+580	LHS	84	జి.కమలాల్‌సాహెబ్ 5/115-2, 5/115	మెటల్‌షీట్
76	కడప	రాయచోటి	మాసాపేట	194	113+585	LHS	65.88	ఖాదర్‌సాహెబ్ 5/116, 5/117	ఆర్.సి.సి.
77.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+600	LHS	269.67	సయ్యద్ ఇర్షాద్	ఆర్.సి.సి./ కాంప్లెక్స్
78.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+780	LHS	28	వి.నాగేశ్వరరావు	ఆర్.సి.సి.
79.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+783	LHS	28	వి.నాగేశ్వరరావు	ఆర్.సి.సి.
80.	కడప	రాయచోటి	మాసాపేట	194	113+787	LHS	23.75	వి.నాగేశ్వరరావు	ఆర్.సి.సి.
81.	కడప	రాయచోటి	రాయచోటి	700	111+790	RHS	28.8	అల్తాఫ్ కాంప్లెక్స్	ఆర్.సి.సి.
82.	కడప	రాయచోటి	రాయచోటి	700	111+249	RHS	3.2	సమాధి (ఖబరస్తాన్)	ఆర్.సి.సి.
83.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+258	RHS	3.68	రామచంద్ర నాయుడు	ఆర్.సి.సి.
84.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+264	RHS	9.75	జక్రియా భాషా (నవత ట్రాన్స్‌పోర్ట్) ఇలియాజ్ అలీ 12/29	ఆర్.సి.సి.
85.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+270	RHS	5.92	ఎస్.ఎ.సలీం (ఎస్.ఆర్.ఎం.టి. ట్రాన్స్‌పోర్ట్) 12/28	ఆర్.సి.సి.
86.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+275	RHS	5.925	ఎస్.వి.ఎస్.రహిమాన్ ఖాన్	ఆర్.సి.సి.
87.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+282	RHS	4.4	యం. ఇమదదుల్ల ఖాన్	ఆర్.సి.సి.
88.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+287	RHS	3.2	హాశీం (పోలీస్ టైర్స్)	ఆర్.సి.సి.
89.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+290	RHS	4.05	జమీర్ అహ్మద్	ఆర్.సి.సి.
90.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+294	RHS	4.75	గుర్రంసాహెబ్ (జి.ఎ.టైర్స్)	ఆర్.సి.సి.
91.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+370	RHS	3.4675	షబ్బీర్ అల్లా	ఆర్.సి.సి.
92.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+375	RHS	2.52	షబ్బీర్ వలి	ఆర్.సి.సి.
93.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+379	RHS	2.52	హాస్లాం	ఆర్.సి.సి.

(మిగతా 8వ పేజీలో)



సీఎం చంద్రబాబును సత్కరిస్తున్న ఆర్యవైశ్య నాయకులు

బడ్జెట్లో వైశ్యులకు నిధులపై హర్షం

» ఏప్రిల్ 22న ఆర్యవైశ్య మహాసభకు రావాలని సీఎంకు ఆహ్వానం

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని వైశ్యులకు బడ్జెట్‌లో రూ.30కోట్లు కేటాయించినందుకు రాజ్యసభ ఎంపీ టీజీ వెంకటేశ్ ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య సంఘాల ఆధ్వర్యంలో త్వరలో ముఖ్యమంత్రిని కలిసేందుకు తగిన సమయమివ్వాలని కోరారు. కాగా, బడ్జెట్‌లో వైశ్య కార్పొరేషన్‌కు నిధులు కేటాయించడంపై ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఏప్రిల్ 22న నిర్వహించనున్న ఆర్యవైశ్య మహాసభ వేడుకలకు సీఎంను వారు ఆహ్వానించారు.

1 నుంచి ప్రతి శాఖలో ఇ-ఆఫీస్!

» లేదంటే బిల్లుల చెల్లింపులు బంద్ : సీఎం

అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ప్రతి శాఖలోనూ ఇ-ఆఫీసు కచ్చితంగా అమలుచేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర మంత్రులు, శాఖాధిపతులు, కార్యదర్శులతో చంద్రబాబునాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇ-ఆఫీసు వినియోగంపై గట్టి ఆదేశాలు జారీ చేశారు. "మార్చి 29నుంచి సమగ్ర ఆర్థిక నిర్వహణ విధానం ప్రారంభిస్తాం. ఈ కొత్త విధానం ప్రకారం ప్రతి శాఖలో మేకర్, చెకర్, అప్రూవర్‌లను ఏర్పాటుచేసుకోవాలి. లేకుంటే ఏప్రిల్ నుంచి బిల్లుల చెల్లింపు నిలిచిపోతుంది. ప్రభుత్వంలో ఖర్చు, ఆదాయం వివరాలు కచ్చితంగా తెలుస్తాయి. ఈ విధానాన్ని ప్రవేశపెట్టడం పాలనలో సరికొత్త మైలురాయి. దీనిపై పేటెంట్ హక్కులు దరఖాస్తు చేయండి. వేరే ప్రభుత్వాలు అడిగితే ఇచ్చి కన్సల్టెంట్లుగా ఉండి కొంత ఆదాయాన్ని ఆర్జించే వీలుంది" అని ఆయన తెలిపారు. పాలనా వ్యవహారాల్లో సమాచార అంతరం లేకుండా తీసుకుంటున్న చర్యల వల్ల పని సామర్థ్యం పెరిగిందని అన్నారు. "భూదార్ విధానంలో నాలుగు కోట్ల వరకు ఆస్తులు నమోదవుతాయి. జగ్గయ్యపేట మండలంలో భూదార్ పైలట్ ప్రాజెక్టు ఈ నెలలో పూర్తవుతుంది.. భూదార్ సాంకేతికతను వేరే రాష్ట్రాలు అడిగితే ఆదాయపు ప్రాతిపదికపై అందించడానికి సిద్ధంగా ఉండండి" అని సూచించారు.

సాగు, పారిశ్రామిక, సేవా రంగాల్లో జాతీయస్థాయి కన్నా ముందున్నాం : సీఎం

అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల్లో గత నాలుగేళ్లలో రాష్ట్రం సాధించిన వృద్ధిరేటు... జాతీయస్థాయి వృద్ధిరేటు కన్నా ఎక్కువగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. శుక్రవారం రాష్ట్ర మంత్రులు, శాఖాధిపతులు, కార్యదర్శులతో చంద్రబాబు నాయుడు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో రాష్ట్రం సాధిస్తున్న అభివృద్ధిపథం గురించి ఆయన వివరించారు. "వ్యవసాయ రంగంలో 2014-15నుంచి నాలుగేళ్లలో వరుసగా 3.55, 7.78, 14.91, 17.76శాతం వృద్ధిరేటు సాధించాం. ఈ కాలంలో జాతీయ సగటు -0.2, 0.6, 6.3, 3శాతంగా ఉంది. పారిశ్రామిక రంగంలో నాలుగేళ్లలో వరుసగా 12.58, 9.61, 7.4, 8.49శాతం వృద్ధిరేటు సాధించాం. ఇది జాతీయ స్థాయిలో వరుసగా 7, 9.8, 6.8, 4.8శాతంగా ఉంది. సేవారంగంలో రాష్ట్రంలో 8.98, 10.78, 9.41, 9.11శాతంగా నాలుగేళ్ల వృద్ధిరేటు నమోదైంది. జాతీయ సగటు 9.8, 9.6, 7.5, 8.2 శాతంగా ఉంది. జీవీఏ వృద్ధిరేటు 2017-18లో రాష్ట్రంలో 11.39శాతం కాగా...జాతీయ సగటు 6.4శాతం మాత్రమే. జీడీపీ వృద్ధిరేటు గత నాలుగేళ్లలో రాష్ట్రంలో వరుసగా 9.2, 10.6, 11.07, 11.22గా ఉండగా, జాతీయ స్థాయిలో 7.4, 8.2, 7.1, 6.4శాతంగా ఉంది. రాష్ట్ర తలసరి ఆదాయం 2014-15లో రూ. 93,903 కాగా 2017-18నాటికి రూ. 1,42,054కు పెరిగింది. జాతీయ స్థాయిలో రూ.86,647నుంచి రూ.1,12,764కు పెరిగింది" అని ఆయన వివరించారు.

బ్యాంకు ఖాతాల్లో జీతాలు

» విద్యుత్తు కాంట్రాక్టు సిబ్బందికి నేరుగా చెల్లింపులు

» కార్మిక సంఘాలతో యాజమాన్యం చర్చలు

అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): విద్యుత్తు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది జీతభత్యాలు ఇకపై ఏజెన్సీల నుంచి కాకుండా నేరుగా చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించింది. శాశ్వత ఉద్యోగుల తరహాలోనే ప్రతినెలా 1వ తేదీన వీరి జీతభత్యాలను నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నారు. తమ దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరించాలంటూ విద్యుత్తు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది ఇటీవల సమ్మెకు దిగారు. దీనిపై ట్రాన్స్‌కో సీఎండీ విజయానంద్, జేఎండీ దినేశ్ పరుచూరి తదితరులు ఉద్యోగ సంఘాల నేతలతో శుక్రవారం సమావేశమయ్యారు. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ విధానంలో తీసుకున్న సిబ్బందిని పర్మినెంట్ చేయడాన్ని సుప్రీంకోర్టు గతంలో తప్పుపట్టినందున వీరిని పర్మినెంట్ చేయలేమని, ఇతర డిమాండ్లపై సానుకూలంగా వ్యవహరిస్తామని యాజమాన్యం పేర్కొంది. కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి రూ.10లక్షల బీమా చేయించాలని, ఇందుకు చెల్లించాల్సిన ప్రీమియం మొత్తాన్ని విద్యుత్తు సంస్థలు భరించాలని నిర్ణయించారు. వీరికి వైద్య ఖర్చుల కింద ఏటా చెల్లిస్తున్న రూ.50,000 మొత్తాన్ని రూ.లక్షకు పెంచేందుకు అంగీకారం కుదిరింది. శాశ్వత ఉద్యోగుల జీతభత్యాలు పెరిగినప్పుడు కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా వారి జీతభత్యాల దామాషాలో పెంచడానికి, సిబ్బందిలో ఎవరైనా ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5లక్షల పరిహారం చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించింది.

13 నుంచి 1500 క్యూసెక్కులు

» సాగర్ ఎడమ కాలువ నుంచి నీటి విడుదల

» సాగునీటి సంఘాలకు కేఆర్ఎంబీ చైర్మన్ హామీ

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ ఎడమ కాలువ నుంచి 1500 క్యూసెక్కుల చొప్పున నీటిని ఈనెల 13నుంచి విడుదల చేస్తామని రాష్ట్ర సాగునీటి సంఘాల నేతలలకు కృష్ణానదీ యాజమాన్య బోర్డు చైర్మన్ యోగేంద్రకుమార్ శర్మ హామీ ఇచ్చారు. ఈ మేరకు తెలంగాణ నీటి పారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లోని జలసౌధలో కేఆర్ఎంబీ చైర్మన్‌ను రాష్ట్ర ఎపెక్స్ కమిటీ సభ్యుడు ఆళ్ల వెంకట గోపాలకృష్ణారావు, ఎడమ కాలువ కమిటీ చైర్మన్ వై. పుల్లయ్య చౌదరి, డిస్ట్రిబ్యూటరీ సిస్టమ్ చైర్మన్ నాదెళ్ల చెన్నకేశవరావు కలిశారు. కృష్ణా జిల్లాలోని తిరువూరు, నూజివీడు, మైలవరం, గన్నవరం, నందిగామ, జగ్గయ్యపేట నియోజవర్గాల్లోని 3.60లక్షల ఎకరాలకు ఆరుతడి కోసం కృష్ణా జలాలను విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం ఎడమ కాలువ నుంచి 1,200 క్యూసెక్కుల విడుదల చేస్తున్నా ఈ ప్రవాహం దిగువకు వెళ్లడం లేదని వివరించారు. చివరి ఆయకట్టు దాకా నీరు వెళ్లాలంటే 1500 క్యూసెక్కులను విడుదల చేయాలని కోరగా చైర్మన్ అంగీకరించారు.

జల సంరక్షణలో ఆస్ట్రేలియా సలహాలు

జల సంరక్షణలో రాష్ట్రానికి ఆస్ట్రేలియా సలహాలు, సూచనలు ఇవ్వనుంది. తెలుగు రాష్ట్రాలు రెండింటిలోనూ నీటి పారుదల శాఖతో సంబంధం కలిగిన 15మంది చొప్పున ఉద్యోగులకు ఐస్ వార్మ్ ఇన్‌స్టిట్యూట్ ద్వారా ఫెలోషిప్‌లు అందించనుంది. ఆస్ట్రేలియా నిపుణుల బృందం శుక్రవారం విజయవాడలో జల వనరుల శాఖ కార్యదర్శి శశిభూషణ్‌కుమార్‌ను కలిసింది. ఈ ఏడాది కూడా రాష్ట్రంలోని 15మందికి జల సంరక్షణ, యాజమాన్య విధానాలను వివరిస్తామని తెలిపింది.

జగన్ కేసు విచారణ 16కు వాయిదా

హైదరాబాద్, మార్చి 9(ఆంధ్రజ్యోతి): అక్రమాస్తుల కేసులో వైసీపీ అధినేత జగన్ శుక్రవారం సీబీఐ ప్రత్యేక కోర్టు ముందు హాజరయ్యారు. ఇదే కేసులో ఇతర నిందితులు కూడా హాజరయ్యారు. తదుపరి విచారణ 16కు వాయిదా పడింది. ఈ కేసు నుంచి తన పేరును తొలగించాలంటూ ఆడిటర్ విజయ్‌సాయిరెడ్డి దాఖలు చేసుకున్న డిశ్చార్జ్ పిటిషన్లపై ఆయన తరఫు న్యాయవాది శ్రీరామ్ వాదనలు వినిపించారు.

(7వ పేజీ తరువాయి)

94	కడప	రాయచోటి	రాయచోటి	12	112+390	RHS	8.8	యాకుబ్ అలీఖాన్ 11/38-1	ఆర్.సి.సి.
95.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+400	RHS	7.22	ఖాదర్ భాషా 11/36-0	ఆర్.సి.సి.
96.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+403	RHS	3.6	ఎస్.ఖాదర్‌బాషా	ఆర్.సి.సి.
97.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+408	RHS	5	కె. నజీరుల్లాఖాన్ 11/34	ఆర్.సి.సి.
98.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+412	RHS	4.8	ఎస్.సజహాన్ 11/33	ఆర్.సి.సి.
99.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+418	RHS	5.4	కె.ఖాదర్‌ఖాన్ 11/32	ఆర్.సి.సి.
100.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+423	RHS	6.05	రౌఫ్‌ఖాన్ 11/31	ఆర్.సి.సి.
101.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+427	RHS	4	కె.రఫీక్‌ఖాన్ 11/29	ఆర్.సి.సి.
102.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+430	RHS	8.82	కె.గంగిరెడ్డి 11/28	ఆర్.సి.సి.
103.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+436	RHS	6.65	ఎస్.మహమ్మద్ 11/27	ఆర్.సి.సి.
104.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+443	RHS	4	కరీంభాషా	ఆర్.సి.సి.
105.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+548	RHS	8.1	నల్లా ఉద్దీన్	ఆర్.సి.సి.
106.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+552	RHS	9.6	నల్లా ఉద్దీన్	ఆర్.సి.సి.
107.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+556	RHS	9.6	నల్లా ఉద్దీన్	ఆర్.సి.సి.
108.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+560	RHS	7	నరసింహులు	ఆర్.సి.సి.
109.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+563	RHS	7	నరసింహులు	ఆర్.సి.సి.
110.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+567	RHS	7	నరసింహులు	ఆర్.సి.సి.
111.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+573	RHS	10.5	నరసింహులు	ఆర్.సి.సి.
112.	కడప	రాయచోటి	రాయచోటి	12	112+573	RHS	10	అల్లాభకాసు	ఆర్.సి.సి.
113.	కడప	రాయచోటి	మాసాపేట	26	113+050	RHS	14.62చ.మీ.	యం.పాలకొండ్రాయుడు 2/118-1	ఆర్.సి.సి.
114.	కడప	రాయచోటి	మాసాపేట	26	113+059	RHS	25.24 చ.మీ.	యం.శ్రీనివాసులు, చిన్నకొండయ్య 2/118	ఆర్.సి.సి.
115.	కడప	రాయచోటి	మాసాపేట	26	113+067	RHS	18.40 చ.మీ.	ఎస్.కె.పాలకొండ్రాయుడు 2/117	ఆర్.సి.సి.
116.	కడప	రాయచోటి	మాసాపేట	26	113+071	RHS	8.80 చ.మీ.	ఎస్.కె.పాలకొండ్రాయుడు 2/116	ఆర్.సి.సి.
117.	కడప	రాయచోటి	మాసాపేట	26	113+075	RHS	9.50 చ.మీ.	ఎస్. జయచంద్రరావు 2/116-ఎ	ఆర్.సి.సి.
118.	కడప	రాయచోటి	మాసాపేట	26	113+135	RHS	11.6	పాలగిరి ఖైరుణ్ బీ 2/79	ఆర్.సి.సి.
119.	కడప	రాయచోటి	మాసాపేట	26	113+152	RHS	3	డి.జయమ్మ 2/76	ఆర్.సి.సి.
120.	కడప	రాయచోటి	మాసాపేట	206	114+305	RHS	70	ఆంజనేయగుడి	ఆర్.సి.సి.
121.	కడప	రాయచోటి	మాసాపేట	206	114+350	LHS	24	దుర్గగుడి	ఆర్.సి.సి.
122.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+365	LHS	18	ఎస్. గఫూర్	శ్లాబ్
123.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+372	LHS	16.1	ఎస్.ఖాదర్‌బాషా	స్టీల్&శ్లాబ్ (11/91-1)
124.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+378	LHS	50.4	ఎస్.హుస్సేన్‌సాహెబ్	స్టీల్&శ్లాబ్
125.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+392	LHS	26.88	హమీర్‌బాషా	మెటల్‌షీట్
126	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+392	LHS	26.88	హమీర్‌బాషా	మెటల్‌షీట్ (11/91-ఎ)
127.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+398	LHS	15.04	ఎస్.బాషు	మెటల్‌షీట్ (11/91-ఎ)
128.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+402	LHS	17.39	రహంతుల్లా	మెటల్‌షీట్ (11/92-ఎ)
129	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+439	LHS	26.5	ఎస్.ముంతాజ్	శ్లాబ్
130.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+455	LHS	29.6	ఎస్.మహబూబ్‌బాషా	ప్రహరీగోడ (11/105)
131.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+470	LHS	49.64	ఎస్.బాషా	ప్రహరీగోడ మరియు బాత్రూం(11/108)
132.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+448	RHS	28.08	భాషు	పూరిల్లు
133.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+448	RHS	37.8	భాషు	స్టీల్ &కాంపౌండ్ (11/96)
134.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+430	RHS	39.16	ఆర్.ధర్మారెడ్డి	కాంపౌండ్ శ్లాబ్
135.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+372	RHS	54.6	ఎస్.బాదుల్లా	సిమెంట్ షీట్
136.	కడప	రామాపురం	పాలన్నగారి పల్లి	508	122+365	RHS	22.79	శ్రీనివాసులు ఐతు	మెటల్‌షీట్
137.	కడప	రామాపురం	చిట్లూర్	622	122+593	LHS	20.8	ఎస్.ఖలందర్	మెటల్‌షీట్
138.	కడప	రామాపురం	బి.సి. కాలని	31	127+018	LHS	68.93	ఆర్.నాగరాజు	జి.ఐ.
139.	కడప	రామాపురం	బి.సి. కాలని	31	127+024	LHS	23.4	చల్లా చంద్ర	షెడ్
140.	కడప	రామాపురం	బి.సి. కాలని	31	127+062	LHS	25.2	జి.సుబ్బరాయుడు	ఆర్.సి.సి.
141.	కడప	రామాపురం	బి.సి. కాలని	31	127+080	LHS	9.36	టి. రాజు	ఆర్.సి.సి.
142.	కడప	రామాపురం	బి.సి. కాలని	31	127+102	LHS	9.88	తురకరాజు	ఆర్.సి.సి.
143.	కడప	రామాపురం	బి.సి. కాలని	31	127+108	LHS	14.04	టి.నాగేంద్ర	ఆర్.సి.సి. జి.ఐ.
144.	కడప	రామాపురం	బి.సి. కాలని	31	127+114	LHS	3.71	జి.సుబ్బరాయుడు	
145.	కడప	రామాపురం	బి.సి. కాలని	31	127+128	LHS	6.545	జి.నాగేంద్ర	ఆర్.సి.సి.
146.	కడప	రామాపురం	బి.సి. కాలనీ	31	127+150	LHS	4.68	చిన్నసుబ్బరాయుడు	
147	కడప	రామాపురం	బి.సి. కాలనీ	31	127+155	LHS	7.5	టి.సుబ్బమ్మ	ప్రహరి
148.	కడప	రామాపురం	బి.సి. కాలనీ	31	127+168	LHS	8.82	టి. నాగేంద్ర	ఆర్.సి.సి.
149.	కడప	రామాపురం	బి.సి. కాలనీ	31	127+177	LHS	21.09	డి.శ్రీను	షెడ్
150.	కడప	రామాపురం	బి.సి. కాలనీ	31	127+202	LHS	10.5	టి. పెంచలయ్య	
151	కడప	రామాపురం	బి.సి. కాలనీ	31	127+212	LHS	60.68	టి.నాగేశ్వర్	జి.ఐ
152.	కడప	రామాపురం	బి.సి. కాలనీ	31	127+998	RHS	15.84	టి.నాగేంద్ర	జి.ఐ.షీట్
153.	కడప	రామాపురం	రామాపురం	328	128+635	LHS	21	ఈశ్వర్‌రెడ్డి	జి.ఐ.షీట్
154.	కడప	రామాపురం	రామాపురం	328	129+800	LHS	4.86	యం.చెన్నక్రిష్ణారెడ్డి	ఆర్.సి.సి.
155.	కడప	రామాపురం	రామాపురం	557	129+940	LHS	3.2	చంద్ర	ఆర్.సి.సి.
156.	కడప	రామాపురం	రామాపురం	557	129+453	LHS	9.1	చిన్నారెడ్డి	ఆర్.సి.సి.
157.	కడప	రామాపురం	రామాపురం	557	130+106	LHS	22.68	జయ&యం.యల్.యస్.రెడ్డి	ఆర్.సి.సి.(8-263)
158.	కడప	రామాపురం	రామాపురం	557	130+184	LHS	15.6	ఖాదర్‌బాషా	సిమెంట్‌షీట్ ఇల్లు
159.	కడప	రామాపురం	రామాపురం	557	129+660	RHS	22.05	యం.సుంకమ్మ	ఆర్.సి.సి.
160.	కడప	రామాపురం	రామాపురం	557	129+665	RHS	12.025	కె.జయమ్మ	ఆర్.సి.సి.
161.	కడప	రామాపురం	రామాపురం	557	129+668	RHS	8.64	ఆర్.హనుమాన్ తమ్మా	ఆర్.సి.సి.
162.	కడప	రామాపురం	రామాపురం	557	129+670	RHS	9.43	పి.హదీనమ్మ	ఆర్.సి.సి.
163.	కడప	రామాపురం	రామాపురం	557	129+673	RHS	11.04	పి.లక్ష్మిదేవి	ఆర్.సి.సి.
164.	కడప	రామాపురం	రామాపురం	557	129+676	RHS	12.41	చెన్నయ్య	ఆర్.సి.సి.
165.	కడప	రామాపురం	రామాపురం	557	129+680	RHS	9.61	ఈశ్వర్‌రెడ్డి	గుడి
166.	కడప	రామాపురం	రామాపురం	557	129+700	RHS	20.16	సుబ్బయ్య	ఆర్.సి.సి.
167.	కడప	రామాపురం	రామాపురం	557	129+706	RHS	10.53	యన్.వెంకటసుబ్బమ్మ	ఆర్.సి.సి.
168.	కడప	రామాపురం	రామాపురం	557	129+709	RHS	14.4	ఎన్.వెంకటసుబ్బమ్మ	ఆర్.సి.సి.
169.	కడప	రామాపురం	రామాపురం	557	129+710	RHS	27.625	యం.వెంకటరమణ	ఆర్.సి.సి.
170.	కడప	రామాపురం	రామాపురం	557	129+715	RHS	16.415	కె.సావిత్రమ్మ	మెటల్‌షీట్ (6/69)
171.	కడప	రామాపురం	రామాపురం	557	129+750	RHS	10.8	వి.వెంకటరమణ	ఆర్.సి.సి.
172.	కడప	రామాపురం	రామాపురం	557	129+807	RHS	15.4	యస్.సుబ్బరాయుడు	ఆర్.సి.సి.
173.	కడప	రామాపురం	రామాపురం	557	129+820	RHS	23.45	సి.ప్రతాప్	ఆర్.సి.సి.
174.	కడప	రామాపురం	రామాపురం	557	129+828	RHS	6.45	సి.నారాయణ	ఆర్.సి.సి.
175.	కడప	రామాపురం	రామాపురం	557	129+836	RHS	22.23	బాలక్రిష్ణ	ఆర్.సి.సి.
176.	కడప	రామాపురం	రామాపురం	557	129+842	RHS	7.82	కె.నారాయణ	ఆర్.సి.సి.
177.	కడప	రామాపురం	రామాపురం	557	129+855	RHS	6.4525	కె.రామలక్ష్మణ	ఆర్.సి.సి.
178.	కడప	రామాపురం	రామాపురం	557	129+860	RHS	21.62	సి.శ్రీను	(6/901)
179.	కడప	రామాపురం	రామాపురం	557	129+930	RHS	16.2	కె.వెంకటరమణ	(1/109)
180.	కడప	రామాపురం	రామాపురం	557	129+945	RHS	16.2	శ్రీనివాసులు	ఆర్.సి.సి.
181.	కడప	రామాపురం	రామాపురం	557	129+962	RHS	2.3	పి.గంగిశెట్టి	మెటల్‌షీట్
182.	కడప	రామాపురం	రామాపురం		131+970	LHS		శివాలయం గుడి	
183.	కడప	రామాపురం	రామాపురం	703	134+865	LHS		ఆంజనేయ గుడి	
184.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+916	LHS	3.4	జి.నరహరి	ఆర్.సి.సి.
185.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+925	LHS	38.64	హెచ్.సాంబశివ	ఆర్.సి.సి.
186.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+958	LHS	28.8	లక్ష్మిదేవి	ఆర్.సి.సి.
187.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+962	LHS	46.44	మోహాల	మెటల్‌షీట్ ఇల్లు
188.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+988	LHS	18.4	శుభాన్ యం.ఎ	ఆర్.సి.సి.
189.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+977	LHS	33	రెడ్డయ్య	ఆర్.సి.సి.
190	కడప	రామాపురం	మేదరపల్లి	703	135+030	LHS	11.55	డి.వెంకటసుబ్బయ్య	ఆర్.సి.సి.
191.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+927	RHS	38.86	వెంకటేష్	సిమెంట్‌షీట్ ఇల్లు
192.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+947	RHS	68.16	మాలీబాష	సిమెంట్‌షీట్ ఇల్లు
193.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+962	RHS	23.5	కాంతమ్మ	సిమెంట్‌షీట్ ఇల్లు
194.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+973	RHS	13.3	పి.ఇబ్రహీం	మెటల్‌షీట్ ఇల్లు
195.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+990	RHS	34.56	టి.వెంకటేష్	సిమెంట్‌షీట్ ఇల్లు
196.	కడప	రామాపురం	మేదరపల్లి	703	134+997	RHS	43.2	రాజేంద్ర	మెటల్‌షీట్
197	కడప	రామాపురం	మేదరపల్లి	703	135+003	RHS	23.8	సుబ్బయ్య	మెటల్‌షీట్ ఇల్లు
198.	కడప	రామాపురం	మేదరపల్లి	703	135+003	RHS	16.1	సుబ్బయ్య	మెటల్‌షీట్ ఇల్లు

సం/- S.K. సింగ్, ది హైవే అడ్మినిస్ట్రేటర్ కమ్ రీజనల్ ఆఫీసర్,
MORT&H విజయవాడ, ఆంధ్రప్రదేశ్



మత్స్యకారుల సంబరాలు

50 ఏళ్లు దాటిన మత్స్యకారులకు వృద్ధాప్య పెన్షన్, అన్ని బోట్లకు ఆయిల్ సబ్సిడీ ఇవ్వనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రకటించడంతో ఫిషింగ్ హార్బర్‌లో శుక్రవారం మత్స్యకారులు సంబరాలు జరుపుకున్నారు. సీఎం చంద్రబాబు ఫ్లెక్సీ ఏర్పాటుచేసి క్షీరాభిషేకం చేశారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ కేకు కట్ చేశారు.

- విశాఖపట్నం వన్‌టౌన్

159 ప్రైవేట్ డిగ్రీ కాలేజీలపై విచారణ

- **ఏప్రిల్ 11 నుంచి 19 వరకూ నిర్వహణ**
- **విచారణకు హాజరు కాకుంటే అనుమతులు రద్దు**

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా నిబంధనలకు విరుద్ధంగా కొన్నేళ్లుగా లీజు భవనాల్లోనే నడుస్తోన్న 159 ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలపై విచారణ చేపట్టాలని రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నిర్ణయించింది. రాష్ట్రంలోని 10 విశ్వవిద్యాలయాలకు అనుబంధంగా నడుస్తోన్న ఆయా డిగ్రీ కాలేజీలకు 2017 ఏప్రిల్‌లో మండలి జారీచేసిన షోకాజ్ నోటీసులకు స్పందన లేని నేపథ్యంలో వాటి నిగ్గు తేల్చాలని భావిస్తోంది. ఏప్రిల్ 11 నుంచి 19 వరకు విచారణ చేపట్టేందుకు షెడ్యూల్ ప్రకటించింది. కృష్ణా వర్సిటీ(7 కాలేజీలు), శ్రీకృష్ణదేవరాయ వర్సిటీ(13), ఆంధ్రా వర్సిటీ(22), యోగి వేమన వర్సిటీ(8), విక్రమసింహపురి వర్సిటీ(12), ఆచార్య నాగార్జున వర్సిటీ(52), శ్రీ వెంకటేశ్వర వర్సిటీ(9), ఆదికవి నన్నయ వర్సిటీ(6), డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్సిటీ(24), రాయలసీమ వర్సిటీ(6)లకు చెందిన కాలేజీలు ఇందులో ఉన్నాయి. విచారణ కమిటీ ముందు హాజరు కాకుంటే గతంలో ఇచ్చిన అనుమతులను ఉపసంహరించుకుంటామని ఉన్నత విద్యా మండలి స్పష్టం చేసింది. వాస్తవానికి ఆయా కాలేజీలు అనుమతి తీసుకున్న చోట నడవటం లేదు. దీర్ఘకాలంగా లీజు భవనాల్లోనే నెట్టుకొస్తున్నారు. నిబంధనలు పాటించకపోయినప్పటికీ సంబంధిత విశ్వవిద్యాలయాలు అఫిలియేషన్ ఇస్తున్నాయి. అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉంది. ప్రతి సంవత్సరం అనుమతులను రెన్యువల్ చేసుకోవాలన్న ఆదేశాలు కాలేజీల యాజమాన్యాలకు పట్టడంలేదు. ఉన్నత విద్యా మండలి జారీచేస్తున్న షోకాజ్ నోటీసులకూ స్పందించడం లేదు. రెన్యువల్‌కు దరఖాస్తు చేసుకోకుండా.. అద్దె భవనాల్లోనే నడుస్తోన్న ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ డిగ్రీ కాలేజీలు 461 ఉన్నట్లు గుర్తించిన ఉన్నత విద్యామండలి గతేడాది వాటికి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. వీటిని 159 కాలేజీలు బేఖాతర్ చేయడంతో విచారణకు రంగం సిద్ధమైంది.

జూలై 1న ఏపీ సెట్

- **ఈ నెల 18న నోటిఫికేషన్.. 22 నుంచి దరఖాస్తులు**



విశాఖపట్నం, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్(ఏపీ సెట్-18) జూలై ఒకటో తేదీన నిర్వహిస్తామని ఆంధ్రా విశ్వవిద్యాలయం ఉపకులపతి, ఏపీ సెట్ చైర్మన్ ఆచార్య జి.నాగేశ్వరరావు తెలిపారు. డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకులు, విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులకు దరఖాస్తు చేయాలంటే యూజీసీ నెట్/సీఎస్ఐఆర్ లేదా ఏపీసెట్‌లో అర్హత తప్పనిసరి అన్నారు. శుక్రవారం ఏయూ సెనేట్‌హాలులో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సెట్ నిర్వహణ షెడ్యూల్‌ను ఆయన విడుదల చేశారు. నోటిఫికేషన్ ఈ నెల 18న విడుదల చేస్తామని, ఈ నెల 26 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎటువంటి అపరాధ రుసుమూ లేకుండా మే రెండో తేదీ వరకూ దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. దరఖాస్తు రుసుం కింద ఓపెన్ కేటగిరీ అభ్యర్థులు రూ.1000, బీసీలు రూ.800, ఎస్సీ/ఎస్టీ/వికలాంగులు రూ.500 ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. దరఖాస్తు రుసుం ఆన్‌లైన్‌లో డెబిట్, క్రెడిట్ కార్డు, నెట్ బ్యాంకింగ్ విధానంలో చెల్లించవచ్చునన్నారు. విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, అనంతపురం, తిరుపతి కేంద్రాలలో పరీక్ష నిర్వహిస్తామన్నారు. పరీక్షకు సంబంధించి యూజీసీ, సీఎస్ఐఆర్ సిలబస్ అమలు చేస్తామన్నారు. సిలబస్, ప్రశ్నపత్రాల నమూనాలను ఏయూ, ఏపీసెట్ వెబ్‌సైట్‌లో పొందుపరిచామన్నారు. విలేకరుల సమావేశంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య వెలగపూడి ఉమామహేశ్వరరావు, ఏపీ సెట్ కన్వీనర్ ఆచార్య శ్రీనివాసరావు, సెట్ సభ్యులు కె.వెంకటసుబ్బయ్య, జీఎంజే రాజు పాల్గొన్నారు.

12 నుంచి ఒంటిపూట బడులు

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని అన్ని పాఠశాలలు ఈ నెల 12 నుంచి ఒంటిపూట వరకే జరుగుతాయి. 2017-18 సంవత్సరపు అకడమిక్ కేలండర్‌కు లోబడి, ముందస్తు ఎండల కారణంగా విద్యార్థులు ఇబ్బందికి గురికాకుండా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ పాఠశాలలు పనిచేస్తాయి. పాఠశాలలకు చివరి పనిదినం ఏప్రిల్ 23. ఆ మరుసటి రోజు నుంచి వేసవి సెలవులు ఉంటాయి. పాఠశాల విద్యాకమిషనర్ కె.సంధ్యారాణి ఈ మేరకు ఆర్‌జేడీలు, డీఈవోలకు ఆదేశాలు జారీచేశారు.

12న టెట్ ఫైనల్ 'కీ'

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్)కు సంబంధించి ఈ నెల 4న విడుదల చేసిన ప్రాథమిక 'కీ'పై అభ్యంతరాల గడువు శుక్రవారంతో ముగిసింది. మూడు పేపర్ల 'కీ'పై మొత్తం 19,314 అభ్యంతరాలు వచ్చాయి. పేపర్-1కు సంబంధించి 12,070, పేపర్-2పై 5018, పేపర్-3పై 2226 అభ్యంతరాలు అందాయి. ఆయా అభ్యంతరాలను నిపుణుల కమిటీ పరిశీలనకు పంపించి, సిఫారసు మేరకు 12వ తేదీన ఫైనల్ 'కీ' విడుదల చేస్తారు. ఈ నెల 16న టెట్ ఫలితాలు ప్రకటిస్తారు.

విద్యుత్ సంస్థల్లో భర్తీ ఫలితాలు వెల్లడి

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ (ఏపీజెన్కో)లో ప్రత్యక్ష నియామకాల ఫలితాలు వెల్లడయ్యాయి. గత నెల 11వ తేదీన జేఏవో, జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు రాత పరీక్షలు జరిగాయి. వీటి ఫలితాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ వివరాలు http://apgenco.egg.gov.in వెబ్‌సైట్‌లో చూడొచ్చని ఇంధన శాఖ మీడియా సలహాదారు చంద్రశేఖరరెడ్డి ప్రకటించారు.

పోలీసు శాఖలో నియామకాలకు అనుమతి

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): పోలీసు శాఖకు చెందిన ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలో విధులు నిర్వహించేందుకు 10మంది సైంటిఫిక్ ఆఫీసర్లు, 10మంది సెంటిఫిక్ అసిస్టెంట్లను నియమించుకునేందుకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు హోంశాఖ ముఖ్య కార్యదర్శి అనురాధ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వీరిని ఔట్‌సోర్సింగ్ పద్ధతిన నియమించుకోవాలని డీజీపీకి సూచించారు. సైంటిఫిక్ ఆఫీసర్లకు రూ.31,460, సైంటిఫిక్ అసిస్టెంట్లకు రూ.28,940 జీతం ఇస్తారు.

అసిస్టెంట్ స్టాటిస్టికల్స్ మార్కులు విడుదల

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్స్(ఏఎస్ఓ) మెయిన్స్ మార్కులు విడుదలయ్యాయి. గత ఏడాది అక్టోబరు 10న ఏపీపీఎస్సీ కంప్యూటర్ ఆధారితంగా ఈ పరీక్షను నిర్వహించింది. రాష్ట్రవ్యాప్తంగా మెయిన్స్‌కు 3,681 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరి మార్కుల జాబితాను www.psc.ap.gov.in వెబ్‌సైట్‌తోపాటు తమ కార్యాలయపు నోటీసు బోర్డులోనూ ప్రదర్శించినట్లు ఏపీపీఎస్సీ సెక్రెటరీ శాయి తెలిపారు. అభ్యర్థి హాల్‌టికెట్ నంబరు, మొత్తం మార్కులు, పుట్టిన తేదీ, జెండర్, కమ్యూనిటీ, క్రీమీలేయర్ వివరాలను ప్రదర్శించారు.

ఆంధ్రజ్యోతి 9
నవ్య
శనివారం • 10 మార్చి 2018



పదును పెరిగిన ఎండ ఇప్పుడే చురుక్కుమంటుంటే, ముందు ముందు ఈ ఎండా కాలంతో ఎలా వేగాలా? అనే గాభరా మొదలైంది కదూ! అయితే వేసవి వేడిని తట్టుకోగలిగే శక్తినిచ్చే ఈ సాంప్రదాయ పానీయాలను ట్రై చేయండి. వీటితో ఎండదెబ్బ నుంచి రక్షణ, తక్షణ శక్తీ...రెండూ మీ సొంతం!

చల్లదనం కోసం..

చిరుధాన్యాల పానీయాలు



అవిసెల పానీయం

విటమిన్లు, మినరల్స్‌తోపాటు అవిసెల్లో అదనంగా ఒమేగా3 ఫ్యాటీ ఆమ్లాలు కూడా ఉంటాయి. ఒంట్లో నుంచి విషాలను, మలినాలను వెళ్లగొట్టి, పేగుల పనితీరు మెరుగుపరిచే గుణం అవిసెలకు ఉంది.

కావలసిన పదార్థాలు:

అవిసెలు - 2 టేబుల్ స్పూన్లు
సోయా పాలు - 1 కప్పు
స్ట్రాబెర్రీ ముక్కలు - అర కప్పు
అరటి పండు ముక్కలు - అర కప్పు
తేనె - 2 టీస్పూన్లు

తయారీ :

- అవిసె గింజలు, తేనె, స్ట్రాబెర్రీ, అరటి ముక్కలు సోయా పాలు జ్యూసర్‌లో వేసి తిప్పాలి.
- జ్యూస్ చిక్కగా, అవిసె గింజలు మెత్తగా నలిగి పలుకులు లేకుండా ఉండేలా చూసుకోవాలి.
- తర్వాత ఫ్రిజ్‌లో చల్లబరిచి గ్లాసుల్లో సర్వ్ చేయాలి.



రాగి జావ

రాగులు ఒంట్లోని వేడిని తగ్గిస్తాయి. నోటి పుండ్లు, మలబద్ధకానికి రాగులు చక్కని విరుగుడు. పీచు, ఐరన్ పుష్కలంగా ఉండే రాగుల వల్ల బడలిక తగ్గి, తక్షణ శక్తి అందుతుంది.

కావలసిన పదార్థాలు:



రాగి పిండి - 3 టేబుల్ స్పూన్లు
బెల్లం పొడి - 3 టేబుల్ స్పూన్లు
నీళ్లు - 1 కప్పు
పాలు - 1 కప్పు
యాలకుల పొడి - చిటికెడు

తయారీ :

- రాగి పిండి, బెల్లం ఓ గిన్నెలో వేసి కప్పు నీళ్లు పోయాలి.
- తర్వాత ఉండలు లేకుండా కలుపుకోవాలి.
- గిన్నెను చిన్న మంట మీద వేడి చేయాలి.
- ఉడుకుతున్నంతసేపూ గరిటతో కలుపుతూ ఉండాలి. లేదంటే పిండి ఉండలు కడుతుంది.
- రెండు నిమిషాలపాటు ఉడికించి, చివర్లో యాలకుల పొడి కలపాలి.
- తర్వాత గ్లాసులో పోసి సర్వ్ చేయాలి.
- తీపి ఇష్టం లేని వాళ్లు ఉప్పు కలుపుకుని తాగొచ్చు.
- పాలకు బదులుగా మజ్జిగ కూడా కలుపుకుని తాగొచ్చు. కాకపోతే రాగి పిండిని నీళ్లలో కలిపి ఉడికించి, చల్లారిన తర్వాతే మజ్జిగ కలుపుకోవాలి.





జొన్న అంబలి

జొన్నల్లో డైటరీ ఫైబర్ ఎక్కువ. కొద్ది పరిమాణానికే పొట్ట నిండిపోయి ఆకలి తీరుతుంది. బరువు తగ్గాలనుకునేవాళ్లకు, మధుమేహులకు జొన్నలకు మించిన పోషకాహారం మరొకటి లేదు.

కావలసిన పదార్థాలు:

జొన్న పిండి - 1 కప్పు
పెరుగు - అర కప్పు
నీళ్లు - రెండు కప్పులు
ఉప్పు - తగినంత

తయారీ :

- జొన్న పిండిలో పెరుగు, నీళ్లు, ఉప్పు వేసి కలిపి రాత్రంతా నానబెట్టాలి.



- మరుసటి ఉదయానికి పిండి అడుగుకి, నీళ్లు పైకి వేరవుతాయి.
- ఈ నీళ్లను వేరు చేసి గిన్నెలో పోసి, పొయ్యి మీద సన్నని మంటతో మరిగించాలి.
- నీళ్లు మరిగిన తర్వాత వడకట్టిన పిండిని పోసి కలపాలి.
- ఉప్పు వేసి ఆపకుండా కలుపుతూ 10 నిమిషాలపాటు ఉడికించాలి.
- అంబలి మరీ చిక్కగా ఉంటే అర కప్పు నీళ్లు కలుపుకోవచ్చు.
- తగినంత చిక్కదనం వచ్చాక పొయ్యి మీద నుంచి దింపి గ్లాసులో సర్వ్ చేయాలి.

సజ్జ జావ

బియ్యంతో పోలిస్తే సజ్జల్లో ఐరన్ 8 రెట్లు ఎక్కువ. మాంసకృత్తులు, పీచు పదార్థం, పోషకాలూ ఎక్కువే! క్యాల్షియం, మెగ్నీషియం లాంటి విలువైన ఖనిజ లవణాలూ సజ్జల్లో ఉంటాయి.

కావలసిన పదార్థాలు:

సజ్జ పిండి - 2 టేబుల్ స్పూన్లు
గోధుమ పిండి - 1 టేబుల్ స్పూను
అల్లం తరుగు - పావు టీ స్పూను
బెల్లం తరుగు - పావు కప్పు
నెయ్యి - 2 టీ స్పూన్లు
వాము - అర టీ స్పూను
మిరియాల పొడి - 1 టీ స్పూను



తయారీ :

- సజ్జ పిండి, గోధుమ పిండి, 3 కప్పుల నీళ్లు ఓ గిన్నెలో పోసి మీడియం మంట మీద ఉడికించాలి.
- ఉడుకుతున్నంతసేపూ ఉండలు కట్టకుండా గరిటతో కలుపుతూ ఉండాలి.
- తర్వాత బెల్లం తరుగు, అల్లం తరుగు కూడా వేసి 5 - 8 నిమిషాలపాటు కలపాలి.
- వేరే గిన్నెలో నెయ్యి వేడి చేసి వాము, మిరియాల పొడి వేసి వేయించాలి. ఉడుకుతున్న సజ్జ మిశ్రమంలో పోయాలి.
- తర్వాత రుచిని బట్టి అవసరమనుకుంటే బెల్లం, అల్లం మరి కాస్త వేసుకోవచ్చు.
- మరీ చిక్కగా తయారైతే నీళ్లు కూడా కలుపుకోవచ్చు.
- తగినంత చిక్కగా తయారైన తర్వాత గ్లాసులో నింపి, గోరు వెచ్చగా సర్వ్ చేయాలి.



బార్లీ నీళ్లు

బలహీనతను పోగొట్టడం కోసం పూర్వం నుంచి వాడుకలో ఉన్న పానీయం... బార్లీ నీళ్లు. వేడిని కూడా తగ్గించే శక్తి బార్లీకి ఉంది.



కావలసిన పదార్థాలు:

బార్లీ గింజలు - 3/4 కప్పు
నిమ్మకాయలు - 2
నీళ్లు - 6 కప్పులు
తేనె - అర కప్పు



తయారీ:

- బార్లీ గింజలను శుభ్రంగా కడిగి గిన్నెలో నీళ్లు పోసి మరిగించాలి.
- మరగటం మొదలయ్యాక మంట తగ్గించి చిన్న మంట మీద ఉంచాలి.
- పది నిమిషాల తర్వాత వడగట్టి చల్లార్చాలి.
- తర్వాత తేనె, నిమ్మరసం కలిపి ఫ్రిజ్‌లో ఉంచాలి.
- గ్లాసులో పోసి చల్లగా అందించాలి.

గుడ్‌ఫుడ్

కొబ్బరినీళ్లతో ఆరోగ్యం

సహజంగానే కొబ్బరినీళ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇక వేసవిలో కొబ్బరి నీళ్లు ఇచ్చే సాంత్వన అంతా ఇంతా కాదు. నిత్యం కొబ్బరి నీళ్లు తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. అవేమిటంటే...

- చూడటానికి మామూలు నీళ్లలాగే కనిపించే కొబ్బరినీళ్లల్లో ప్రొటీన్లు, కొవ్వు, పిండిపదార్థాలు, డయటరీ ఫైబర్‌లతో పాటు కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి మినరల్స్ ఉన్నాయి.
- విటమిన్-సి, బి6, ఇ, కె, థియామిన్, రిబోఫ్లేవిన్, ఫోలేట్ వంటివి ఉన్నాయి.
- కొబ్బరినీళ్లు ఎలక్ట్రోలైట్స్‌గా పనిచేస్తాయి. శరీరంలోని నీటి పరిమాణాన్ని సమతుల్యం చేస్తాయి.
- గాస్ట్రోఎంటరైటిస్, వాంతులు, నీళ్లవిరోచనాలను తగ్గిస్తాయి.
- కొబ్బరి నీళ్లల్లో యాంటి ఇన్ఫెక్షన్ గుణాలుండడం వల్ల రకరకాల ఇన్ఫెక్షన్లపై బాగా పనిచేస్తాయి.
- లేత కొబ్బరిబోండాంలోని నీళ్లు కలరా నిరోధంలో బాగా పనిచేస్తాయి.
- రెండు గ్లాసుల కొబ్బరినీళ్లల్లో నాలుగు టీస్పూన్ల నిమ్మరసం వేసి తాగితే ఎంతో మంచిది. ఈ డ్రింకు తాగడం వల్ల శరీరంలోని ఎలక్ట్రొలైట్స్ సమతుల్యమవుతాయి.
- ఎక్కువ కొలెస్ట్రాల్ శరీరంలో పేరుకుని పోకుండా నిరోధిస్తాయి.
- శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ని తగ్గిస్తాయి.
- కొబ్బరినీళ్లు గుండె ఆరోగ్యానికి కూడా ఎంతో మంచిది.
- మూత్రనాళ ఇన్ఫెక్షన్లను తగ్గిస్తాయి.
- రక్తపోటును నిరోధిస్తుంది.
- కొబ్బరినీళ్లల్లో యాంటాక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి కాలేయంలోని టాక్సిన్లను అరికడతాయి.



- పోస్ట్ మెనోపాజల్ సింప్టమ్స్‌ను తగ్గించడంలో కొబ్బరి నీళ్లు బాగా పనిచేస్తాయి.
- గాయాల తీవ్రతను తగ్గిస్తాయి.
- బ్లడ్ షుగర్‌ను బ్యాలెన్స్ చేయడమేగాక రక్తప్రసరణ చక్కగా జరిగేలా చేస్తాయి.
- కిడ్నీలో రాళ్లను కరిగించే లక్షణాలు ఈ నీళ్లలో ఉన్నాయి.
- కొబ్బరి నీళ్లు కొవ్వును కరిగించడమేగాక బరువును తగ్గిస్తాయి.

కిచెన్ వేర్

గార్లిక్ చాపర్

వెల్లుల్లిని వలిచి తరగాలంటే చిరాకుగా అనిపిస్తుంది. పొట్టు తీయడానికే సగం ఓపిక పోతుంది. ఆ తరువాత వాటిని తరగాలంటే విసుగ్గానే ఉంటుంది మరి. ఆ ఇబ్బంది లేకుండా ఉండాలంటే గార్లిక్ చాపర్ వాడాలి. గార్లిక్ చాపర్ లోపల ఒక ప్లాస్టిక్ బాల్ ఉంటుంది. అందులో వెల్లుల్లిని ఉంచాలి. చాపర్‌ను నేల మీద ఉంచి వేగంగా ముందుకి, వెనక్కి తిప్పాలి. దానికి చక్రాలు ఉంటాయి కాబట్టి అలా తిప్పడం కాస్త సరదాగా కూడా ఉంటుంది. వెల్లుల్లి పొట్టు ఊడిపోవడంతో పాటు, తరగడం కూడా పూర్తవుతుంది.

ధర: 583 రూపాయలు



ఆహారం-ఆరోగ్యం

మధుమేహం ఉంటే.. అన్నం తినకూడదా?

చాలాకాలం నుంచి నేను అన్నం తినడం మానేశా. అన్నం బదులు రెండు రొట్టెలు తింటున్నా. బరువు తగ్గాను కానీ, షుగర్ నియంత్రణలో తేడా మాత్రం కనిపించ లేదు. మధుమేహం (డయాబెటిస్) ఉన్నవారు అసలు అన్నం తినవచ్చా, లేదా? కొంతమంది మామూలు అన్నం వద్దు... బ్రౌన్ రైస్ తినవచ్చు అంటున్నారు. ఏది మంచిది? రైస్ తినడం వల్ల అసలు నష్టాలు ఏంటి?

మీ మొదటి ప్రశ్న: మీరు రైస్ బదులుగా రెండు రొట్టెలు తినడం వల్ల బరువు తగ్గడానికి కారణం ఆహారం మితం అవ్వడమే! అంతే మితంగా రైస్ తీసుకున్నా, బరువు తగ్గుతారు. ఇక్కడ ఇంకో విషయం గమనించాల్సింది ఏమిటంటే షుగర్ కంట్రోల్‌లో లేనప్పుడు కూడా కొంత వెయిట్ లాస్ వస్తుంది.

మీరు బరువు తగ్గినా, షుగర్ తగ్గకపోవడానికి కారణం ఆహారం ఒకటికాగా... తీసుకుంటున్న మందులు రెండోది. రోజువారీ ఒత్తిడి, ఇతర అనారోగ్యాలు మూడోది. ఈ మూడే ప్రధాన కారణాలు. వీటి బారి నుంచి బయటపడాలంటే, వీటి మధ్య సమతుల్యత పాటించాలి. మీరు తీసుకునే ఆహారం, ముఖ్యంగా మీకు ఇష్టమైనదై ఉండాలి. అందులో పీచు పదార్థం సమృద్ధిగా ఉండాలి. అంటే ప్రతిసారీ ఆహారం తీసుకుంటున్నప్పుడు కాయగూరలు, తొక్క తియ్యని గింజలు ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. అప్పుడు మీకు షుగర్ కంట్రోల్‌లోకి వస్తుంది. ఆరోగ్యంగా ఉంటారు.

మీ రెండో ప్రశ్న: డయాబెటిస్ ఉన్నవారు నిరభ్యంతరంగా రైస్ తినవచ్చు. మనం భోజనం చేసేటప్పుడు కేవలం అన్నం మాత్రమే తినం. దానితో పాటు పప్పు, కూర, పెరుగు, పచ్చడి, రసం మొదలైనవి తింటాం. ఇన్ని రకాలు తినడానికి ఎక్కువ అన్నం అవసరం. దాంతో, ఎక్కువ భోజనం చేస్తారు. అందువల్ల షుగర్ పెరుగుతుంది. భోజనంలో నియంత్రణ పాటిస్తే, అన్ని రకాలూ తినవచ్చు. తిన్నా కూడా, షుగర్‌ను అదుపు చేయవచ్చు. ఏతావతా, మీరు మీ ఆరోగ్యానికి తగినంతే, మితంగా తినాలి.

మీ మూడో ప్రశ్న: బ్రౌన్ రైస్ (దంపుడు బియ్యం) తినవచ్చు. వైట్ రైస్ కూడా తినవచ్చు. బ్రౌన్ రైస్‌లో పీచు పదార్థం, బి విటమిన్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి చాలా మంచిది. అయితే దంపుడు బియ్యం అరగడానికి ఎక్కువ



సమయం పడుతుంది. బ్రౌన్ రైస్ తినలేనివారు సమపాళ్ళలో బ్రౌన్ రైస్, వైట్ రైస్ కలిపి వండిన అన్నం తీసుకోవచ్చు. ఇది రుచిగానూ, ఎక్కువ తృప్తిగానూ ఉంటుంది.

మీ నాలుగో ప్రశ్న: అసలు రైస్ వల్ల వచ్చే నష్టాలు ఏమిటి? రైస్ వల్ల అన్నీ లాభాలే. నష్టాలు ఏమీ రావు. రైస్‌లో బి విటమిన్లు ఉంటాయి. సేరిటోనిన్, మెలటోనిన్ హార్మోన్లను రైస్ ఉత్తేజితం చేస్తుంది. దీని వల్ల తెలియని ఉత్సాహంతో ఉండడం, శరీరం రిపేర్ అవడం జరుగుతాయి. రైస్‌లో ఉండే టైరొసిన్ అనే అమినో యాసిడ్ వెళ్ళి అడ్రినలిన్ అనే స్ట్రెస్ హార్మోన్‌పై పనిచేసి, చురుకుదనం తెప్పిస్తుంది. మిత్యోనైన్ అమినో యాసిడ్ కాలేయ ఆరోగ్యానికి ఉపయోగపడుతుంది. అల్సర్లు ఉన్నవారికి రైస్ ఉపశమనం కలిగిస్తుంది. ఎటువంటి జబ్బు చేసినా సరే రైస్‌తో తయారు చేసిన జావ, లేదంటే రైస్ గంజి ఇస్తే శక్తిని పుంజుకొని, తిరిగి ఆరోగ్యవంతులవుతారు. అన్నం తగినంత తీసుకోవాలి... అదే ఆరోగ్యానికి మంచిది. ఉన్న మాట చెప్పాలంటే, మనం మానాల్సింది అన్నం కాదు! అతిగా తినడం, అతిగా స్వీట్స్ తినడం, కొవ్వు పదార్థాలు ఎక్కువున్న ఆహారం తీసుకోవడం, వ్యాయామం చెయ్యకపోవడం!



డాక్టర్ బి.జానకి
న్యూట్రిషనిస్ట్
drjanakibadugu@gmail.com

శ్రీకృష్ణదేవరాయల ఆస్థానంలో అష్టదిగ్గజాలు - వారి రచనలు

అల్లసాని పెద్దన	మను చరిత్ర, హరికథా సారము
నంది తిమ్మన	పారిజాతాపహరణం
ధూర్జటి	శ్రీకాళహస్తీశ్వర మాహాత్మ్యం, కాళహస్తీశ్వర శతకం
మాదయగారి మల్లన	రాజశేఖర చరితము
పింగళి సూరన	రాఘవ పాండవీయం, ప్రభావతి ప్రద్యుమ్నం, కళాపూర్ణోదయం
అయ్యలరాజు రామభద్రుడు	సకల నీతిసార సంగ్రహం
తెనాలి రామకృష్ణుడు (వికటకవి)	పాండురంగ మాహాత్మ్యం, ఘటికాచల మాహాత్మ్యం
రామరాజ భూషణుడు	వసుచరిత్ర

ఇది విన్నారా?

'చుక్‌చీ' సముద్రం



'చుక్‌చీ' సముద్రం ఆర్కిటిక్ మహాసముద్రంలోని ఓ భాగం. రాంజెల్ ద్వీపకల్పం, సైబీరియా, అలస్కా, బెఫోర్ట్ సముద్రాలు దీనికి సరిహద్దులుగా ఉన్నాయి. ఈ సముద్రం లోతు 253 అడుగులు. విస్తీర్ణం 5.82 లక్షల చదరపు కి.మీ. రకరకాల సీల్స్, నీటిగుర్రాలు ఈ సముద్రంలో ఉన్నాయి. రకరకాల పక్షులు ఇక్కడకు వలస వస్తాయి.

నేను...మీ పెంగ్విన్



చిన్న కాళ్లతో చకచకా పరుగెడుతుంది... కానీ, జంతువు కాదు. రెక్కలుంటాయి కానీ ఎగరలేని పక్షులు. సముద్ర తీరంలో గుంపులు గుంపులుగా కనిపిస్తాయి. అవే.. పెంగ్విన్లు. కొన్ని అరుదైన ప్రాంతాల్లో మాత్రమే కనిపించే పెంగ్విన్లలో ప్రత్యేకతలెన్నో ఉన్నాయి.

1. పెంగ్విన్లు అన్నీ ఒకేలా కనిపించినా వాటిలోనూ రకాలున్నాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో 17 రకాల పెంగ్విన్లు ఉన్నట్లు గుర్తించారు.
2. ఇవి ఎంతటి చల్లటి వాతావరణాన్నైనా తట్టుకుంటాయి. ఎందుకంటే ఇవి అత్యంత సాంద్రత కలిగిన ఈకలు ఉంటాయి. ఒక చదరపు అంగుళంలో సుమారు 100 ఈకలుంటాయి.
3. పెంగ్విన్లు పాదాల ద్వారా వేడిని కోల్పోతుంటాయి. ఈ నష్టాన్ని భరించుకోవడానికి వీటిలో రక్తనాళాల వ్యవస్థ ఎక్కువ అభివృద్ధి చెంది ఉంటుంది.
4. దక్షిణాఫ్రికా, చిలీ, పెరు, గలపగాస్ ఐలాండ్స్, న్యూజీలాండ్, ఆస్ట్రేలియాలతో పాటు కొన్ని సబ్-అంటార్కిటిక్ ఐలాండ్స్‌లో పెంగ్విన్లు చూడొచ్చు. గలపగాస్‌లోని పెంగ్విన్లు అత్యంత అరుదైన రకానికి చెందినవి.
5. ఎంపరర్ పెంగ్విన్ 4 అడుగుల ఎత్తు ఉంటుంది. పెంగ్విన్లలో ఇదే అత్యంత ఎత్తైనది. బ్లూ పెంగ్విన్(ఫెయిరీ పెంగ్విన్) ఒక అడుగు ఉంటుంది. ఇది అతి చిన్న పెంగ్విన్.



6. పెంగ్విన్‌లు సముద్రంలో 250 మీటర్ల లోతులో ఈదగలవు. అయితే ఇవి ఎక్కువ 10 మీటర్ల లోతులో ఉంటాయి. ఇప్పటి వరకు అత్యంత లోతులోకి వెళ్లిన రికార్డు 535 మీటర్లుగా ఉంది.
7. పక్షుల్లో ఎగరడానికి వీలుగా ఎముకలు బోలుగా ఉంటాయి. కానీ పెంగ్విన్లలో ఎముకలు ఎక్కువ సాంద్రత కలిగి ఉంటాయి. దీనివల్లే అవి సులభంగా ఈదగలుగుతాయి.
8. పెంగ్విన్లు గంటకు 22 మైళ్ల వేగంతో ఈదగలవు. జెంటూ అనే పెంగ్విన్లు ఈ వేగంతో ఈదుతాయి. పెంగ్విన్లు ఎక్కువగా చేపలను ఆహారంగా తీసుకుంటాయి.
9. పెంగ్విన్ల కంటికి సమీపంలో సుప్ర ఆర్బిటల్ గ్రంథి ఉంటుంది. ఇది రక్తంలో ఉప్పు శాతం పెరగకుండా ఫిల్టర్ చేస్తూ ఉంటుంది. తుమ్మడం వంటి ప్రక్రియల ద్వారా ఉప్పు బయటకు వెళ్లేలా చేస్తుంది.
10. పెంగ్విన్లు ఈకలను వదిలేసి కొత్త ఈకలను తయారు చేసుకుంటాయి. ఈ పద్ధతిని కాటస్ట్రోఫిక్ మౌల్టింగ్ అంటారు. ఈ సమయంలో పెంగ్విన్లు నీటిలోకి వెళ్లవు.
11. సాధారణంగా స్త్రీ పక్షి గూటిలో ఉంటే మగ పక్షి ఆహారం కోసం బయటకు వెళ్లడం చూస్తుంటాం. కానీ పెంగ్విన్లలో ఇందుకు భిన్నంగా జరుగుతుంది. మగ పెంగ్విన్లు గుడ్లను పొదుగుతాయి. స్త్రీ పెంగ్విన్లు ఆహారం కోసం బయటకు వెళతాయి.
12. పెంగ్విన్ల చూపు చాలా షార్ప్‌గా ఉంటుంది. నీటిలోపల చీకటిగా ఉన్నా, నీరు మురికిగా ఉన్నా అవి చేపలను చూడగలవు.



కిడ్ సైంటిస్ట్!

కప్పులో... కొక్కొరొకో...

కావలసిన వస్తువులు: ప్లాస్టిక్ కప్, నూలు లేదా కాటన్ దారం, పేపర్ క్లిప్పు, మేకు, కత్తెర, నీరు, పేపర్ టవల్

ప్రయోగం చేసే విధానం

- ముందుగా దారాన్ని 20 అంగుళాల పొడవుండేలా కత్తిరించాలి.
- ఒక వైపు దారం కొనను పేపర్ క్లిప్పు మధ్యలో కట్టండి.
- మేకుతో కప్పు అడుగు భాగం మధ్యలో చిన్న రంధ్రం చేయాలి. దారం రెండో కొనను లోపలికి దూర్చాలి.
- పేపర్ టవల్ ముక్కను తీసుకొని సగానికి మడిచి నీటితో తడపండి.
- ఇప్పుడు కప్పును ఒక చేత్తో గట్టిగా పట్టుకోండి. మరో చేత్తో పేపర్ టవల్ ముక్కను దారం చుట్టూ చుట్టి గట్టిగా పట్టుకోవాలి. దారాన్ని జర్క్‌లు ఇస్తూ కిందకు గుంజాలి. ఇలా చేస్తుంటే కోడి కూతను పోలిన శబ్దం వింటారు.

చెప్పగలరా?



సగంలో ఉన్నా కానీ నగంలో లేను
మునిలో ఉన్నా కానీ గనిలో లేను
భద్రంలో ఉన్నా కానీ వింజంలో లేను
మరి నేనెవర్నో చెప్పగలరా?


చల్ చల్ గుర్రం... చలాకీగుర్రం!



పేపర్ కళ

కాగితాన్ని గుర్రంగా మార్చాలని ఉందా? అయితే ఈ స్టెప్స్ ఫాలో

స్టెప్ 1: చతురస్రాకారపు కాగితాన్ని నిలువుగా ఒకసారి, ఆ తర్వాత మధ్యలోకి మడిచి, వాటిని అన్‌ఫోల్డ్ చేయండి
స్టెప్ 2: ఆ మడతలు తీసేశాక, మళ్లీ త్రిభుజాకారంలోకి మడవండి.
స్టెప్ 3: డైమండ్ ఆకారంలోకి వచ్చేలా మడవండి
స్టెప్ 4: చిత్రంలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి
స్టెప్ 5: స్టెప్ 4ను మళ్లీ రిపీట్ చేయండి
స్టెప్ 6: కాగితం పై భాగాన్ని మడవండి.
స్టెప్ 7: స్టెప్ 4,5,6 మడతలను తీసేయండి
స్టెప్ 8: చిత్రంలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి
స్టెప్ 9: చివరల్లో మిగిలిన రెండు కొనలను, చిత్రంలో చూపించిన విధంగా ఫోల్డ్ చేయండి
స్టెప్ 10: అప్పుడిది 'బేర్డ్ బేస్' ఆకారంలోకి వస్తుంది.
స్టెప్ 11: మధ్యలోకి కత్తిరించి, బొమ్మలో చూపించిన విధంగా మడవండి
స్టెప్ 12: కుడి, ఎడమ వైపులను విడివిడిగా మధ్యలోకి మడవండి
స్టెప్ 13: ఆ తర్వాత కాగితాన్ని వేరే వైపునకు తిప్పి, 11,12 స్టెప్స్‌ను రిపీట్ చేయండి
స్టెప్ 14: బొమ్మలో చూపించిన విధంగా సూదిగా ఉన్న రెండు కొనల్లో ఒకదాన్ని మధ్యలోకి మడవండి
స్టెప్ 15: గుర్రం కాళ్ల ఆకారం వచ్చేలా మడిస్తే చాలు. గుర్రం రెడీ!



పందెం

నీతి కథ

కాంచనపుర రాజు మహా ధర్మాత్ముడు. రాజులాగే ప్రజలు కూడా చాలా ధర్మాత్ములు. రాజుకు సంతానం లేదు. అందుకు ఆయనతో పాటు ప్రజలు కూడా చాలా బాధపడేవారు. అనేకమంది ధర్మాత్ముల మధ్య ఒక దుర్మార్గుడు లాభం పొందుతాడు. అలాంటి దుర్మార్గుడైన ఒక వర్తకుడు రాజధానిలో ఉండేవాడు. ఆ వర్తకుడు ఒకనాడు తన పొరుగున ఉన్న ఒక పేదవాడితో " నాకొక మాంత్రికుడు తెలుసు. ఆయన నీ మనసులో ఉన్నది చెప్పగలడు. పదివరహాలిచ్చావంటే నిన్ను ఆయన దగ్గరికి తీసుకుపోతాను" అన్నాడు.

"దీనికి మాంత్రికుడు కావాలా? నీ మనసులో ఏమనుకుంటున్నావో నేనే చెప్పగలను," అన్నాడు పేదవాడు.

"పందెం కడతావా?" అన్నాడు వర్తకుడు.

"నేను నీ మనసులో ఉన్నది చెప్పలేకపోతే నాకున్నదంతా నీకిస్తాను. చెప్పగలిగితే నీకున్నదంతా నాకిస్తావా?" అన్నాడు పేదవాడు. సరేనన్నాడు వర్తకుడు.



మనకు మధ్యవర్తి కావాలి. రాజుగారి దగ్గరికి పోదాం పద," అన్నాడు పేదవాడు.


ఇద్దరూ రాజుగారి దగ్గరికి వెళ్లి, తమ పందెం మాట చెప్పారు.


"రాజుగారికి సంతానం కలగాలని అనుకుంటున్నావు. అవునా?" అన్నాడు పేదవాడు. నిజమేనని ఒప్పుకుని వర్తకుడు తనకున్నదంతా పేదవాడికి ఇచ్చేశాడు.

- (శ్రీమతి) పి.ఎ శామ్సన్

దారి కనుక్కోండి







6 తేడాలేవిటో

చదవండి

హలో..హలో..!



'హలో యూనివర్స్'.. 2017లో విడుదలైన ఈ పుస్తకం పిల్లలను విపరీతంగా ఆకట్టుకుంది. ఎరిన్ ఎంట్రాడా కెల్లీ అనే రచయిత రాసిన ఈ పుస్తకం మళ్లీ వార్తల్లోకి ఎక్కింది. ఎందుకో తెలుసా! అమెరికాలో ఎంతో ప్రసిద్ధి చెందిన 'జాన్ న్యూబెర్రీ మెడల్' అనే సాహిత్య పురస్కారం ఈ పుస్తకానికి దక్కింది. కేవలం బాలల సాహిత్యంలో గుర్తింపు పొందిన అత్యుత్తమ పుస్తకాలను ఈ పురస్కారానికి ఎంపిక చేస్తారు. 2018 సంవత్సరానికి గానూ 'హలో యూనివర్స్' అందుకొంది. అసలు అంతగా క్లిక్ కావడానికి ఆ పుస్తకంలో కథ ఏంటంటే... 11 ఏళ్ల విర్జిల్ బిడియస్తుడు. కుటుంబసభ్యులే కాదు... స్నేహితులూ అతణ్ని ఎగతాళి చేస్తూ ఉంటారు. అన్నట్లు విర్జిల్‌కి ఓ అమ్మాయంటే చాలా ఇష్టం. పేరు వెలాన్షియా. కానీ ఆమెకు విర్జిల్ అంటే అసలు ఎవరో తెలీదు. ఆమెతో ఎలాగైనా మాట్లాడాలి... కానీ ఎలా? అందుకే సలహా కోసం కవోరి తనకా అనే మాంత్రికుణ్ణి సంప్రదిస్తాడు. అయితే వెలాన్షియాకు ఓ సమస్య ఉంది. ఓ పగటి కల ఆమెను వెంటాడుతూ ఉంటుంది. ఆమె కూడా తనకా దగ్గరకే వెళుతుంది. విర్జిల్, వెలాన్షియాలిద్దరికీ ఒకే రోజు అపాయింట్‌మెంట్ ఇస్తాడు తనకా. అతని దగ్గరకే బయలుదేరిన రోజు విర్జిల్ అడవిలో తప్పిపోతాడు. సరిగ్గా ఆ సమయానికి వెలాన్షియా చెప్పిన సమయానికి తనకా దగ్గరికి చేరుకొంటుంది. విర్జిల్ ఇంకా రాకపోయేసరికి కవోరి అతని కోసం అడవికి బయలుదేరతాడు. అతని బలవంతం మీద వెలాన్షియా కూడా వెళుతుంది. వారితో పాటు కవోరి శిష్యుడు కూడా ఉంటాడు. ఆ తర్వాత ఏమైంది? అదే ఈ పుస్తక ఇతివృత్తం.

తెలుసా?



పాములు విషపూరితం అని తెలుసు. కానీ చేపల్లోనూ కొన్ని విషపూరితమైనవి ఉన్నాయి. అందులో అత్యంత విషపూరితమైన చేప 'స్టోన్‌ఫిష్'. ఇది పదమూడు వెన్నెముకలు కలిగి ఉంటుంది. ఒక్కో వెన్నెముక ఒక జత విషగ్రంథులను కలిగి ఉంటుంది. వెన్నెముకపై ఏ కొద్ది ఒత్తిడి పడినా విషం బయటకు విడుదల అవుతుంది. ఈ విషం మానవులపై తీవ్రప్రభావం చూపుతుంది. హార్ట్ ఫెయిల్యూర్, షాక్, ఇన్‌ఫెక్షన్లు రావడం జరుగుతుంది. స్టోన్‌ఫిష్ వల్ల గాయాలయితే కొన్ని నెలల వరకు అవి మానవు.


ఐరెన్ బార్‌పై వెంకటరమణ ఫీట్లు


అరవైఏళ్ల వయస్సులో పూర్తిస్థాయి ఫిట్‌నెస్


ఆరుపదుల వయస్సులో అరుదైన ఫీట్

మిస్టర్ ఫిట్

ఆరు పదుల కుర్రాడు

'బంచిక్ బంచిక్ చెయ్యి బాగా... ఒంటికి యోగా మంచిదేగా'... అంటే ఇరవైల్లో ఉన్న ఎంత మంది కుర్రాళ్లు సర్రున ఒళ్లు వంచగలరు! కానీ... ఈ వెల్డర్..! అరవయ్యేళ్లు మీదపడినా ఇరవై ఏళ్ల యువకుడిలా ఫీట్లు చేయగలరు. అదీ సాదా సీదావి కాదు... జిమ్నాస్టిక్స్‌ను తలపించే విన్యాసాలు. ఒంటి చేత్తో బార్‌పై బ్యాలెన్స్ చేయగలరు... బారికేడ్ల పైనుంచి చెంగున దూకనూగలరు. నమ్మకం కుదరడంలేదా? అయితే రండి... ఈ 'ఆరు పదుల కుర్రాడు' మాసాబత్తుల వెంకటరమణను పరిచయం చేసుకుందాం...

శరీరాన్ని ఎటు పడితే అటు చువ్వలా వంచుతూ చేసే జిమ్నాస్టిక్స్ అంటే నాకెందుకో చిన్నప్పటి నుంచీ ఎంతో ఆసక్తి ఉండేది. అప్పుడప్పుడూ అలా సరదాగా వచ్చినట్లు ఫీట్లు చేస్తుండేవాడిని. మేడ పైకి ఎక్కి, కిందనున్న ఇసుక దిబ్బలపైకి దూకేవాడిని. ఇరవయ్యేళ్ల కిందట అనుకుంటా... ఓ పని మీద బెంగళూరు వెళ్లాను. అప్పుడక్కడి విట్ మ్యూజియంలో సైక్లింగ్ పోటీలు జరుగుతున్నాయి. 80 కిలోలకు పైనున్న సైక్లిస్టులు పోటీపడుతున్నారు. అవి చూస్తుంటే... ఆ మాత్రం సైకిల్ నేనూ తొక్కగలననిపించింది. పోటీల్లో పాల్గొనేందుకు అవకాశమివ్వాలని నిర్వాహకులను అడిగాను. 60 కిలోల బరువుతో పీలగా ఉన్న నన్ను ఎగాదిగా చూశారు. మళ్లీ అభ్యర్థించాను. వారు మెత్తబడ్డారు. అవకాశమిచ్చారు. ఆ పోటీల్లో అందర్నీ వెనక్కు నెట్టి నేనే ఫస్ట్ వచ్చాను. అక్కడున్నవారంతా ఆశ్చర్యపోయారు. వెంటనే ఆటోగ్రాఫ్‌లంటూ చుట్టుముట్టారు. అప్పుడు నా ఆనందానికి హద్దులు లేవు. ఈ గెలుపుతో నాలో కొత్త ఉత్సాహం వచ్చింది. అప్పటి నుంచి రకరకాలుగా జిమ్నాస్టిక్ ఫీట్లు చేయడం మొదలుపెట్టి... దాన్నే అలవాటుగా మార్చుకున్నాను. ఇప్పుడు నా వయసు 61 ఏళ్లు. అయినా ఎలాంటి ఇబ్బందీ లేకుండా విన్యాసాలు చేయగలుగుతున్నానంటే అది నాటి సైకిల్ పోటీలు నాలో నింపిన ఉత్సాహమే!

వృత్తి వెల్డింగ్... హాబీ జిమ్నాస్టిక్స్...

శ్రీకాకుళం అటవీ శాఖ అధికారి కార్యాలయం నుంచి రైతుబజార్‌కు వెళ్లే దారిలో మాది ఓ చిన్న వెల్డింగ్ షాపు. ఇదే నా వృత్తి. ఇటీవలే షష్ఠిపూర్తి చేసుకున్నాను. కానీ... 38 ఏళ్లుగా నాకు నేనుగా రకరకాల విన్యాసాలు సాధన చేస్తున్నాను. ఒక విధంగా నాది విలక్షణమైన శరీరం. జిమ్నాస్టిక్స్ చేయాలంటే శరీరం, కండరాలు వయసులో ఉన్నవారికే సహకరిస్తాయంటారు. అయితే నేను ఈ వయసులోనూ ఎలాంటి ఫీట్లయినా అలవోకగా చేసేయగలను. ఐరన్ బార్లపై ఒంటి చేత్తో బ్యాలెన్స్ చేస్తూ బాడీని గాల్లో లేపగలను. అదే బార్‌పై అటూ ఇటూ ఎగురుతూ... వేలాడుతూ... వర్కవుట్స్ వ్యాయామాలు చేయగలను. స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియం, ఆర్ట్స్ కళాశాల మైదానాల్లో నేనో నిత్య సాధకుడిని. వృత్తిరీత్యా విజయనగరం, విశాఖపట్నం తదితర ప్రాంతాలకు వెళ్లినప్పుడు అక్కడి మైదానాల్లో ప్రదర్శనలు కూడా చేస్తుంటాను. అవి చూసి చుట్టూ ఉన్నవాళ్లు... ముఖ్యంగా కుర్రాళ్లు చప్పట్లు కొడుతుంటే నాలో ఉత్సాహం రెట్టింపవుతుంది. ఆ అభినందనలే నాకు ప్రోత్సాహకాలు. ఈ విన్యాసాలన్నీ ఎక్కువగా కళ్లు మూసుకొనే చేస్తుంటాను. ఇవి ఎవరి వద్దా నేర్చుకోలేదు. బహుశా పుట్టుకతో వచ్చిన శరీర తత్వమే నాకు సహకరిస్తుందనుకుంటున్నా.

> **నా జీవనశైలి చాలా భిన్నంగా ఉంటుంది. మాంసాహారం ముట్టను. ప్రతి ఆదివారం మధ్యాహ్నం నుంచి సోమవారం మధ్యాహ్నం వరకు 24 గంటల పాటు మంచి నీళ్లు కూడా తాగకుండా ఉపవాసం ఉంటాను. చిన్నప్పుడు ఒక పుస్తకంలో చదివాను... 'మాంసాహారం తినకుండా, వారానికో రోజు లంఖణం చేస్తే ఫిట్‌గా ఉండవచ్చు'ని! అది చదివినప్పటి నుంచీ తు.చ. తప్పకుండా అనుసరిస్తున్నాను. బహుశా అదే నా ఫిట్‌నెస్‌కు కారణమనుకుంటా!**

అవకాశాలు వచ్చినా వెళ్లలేదు...

1974లో ఓ వెల్డింగ్ దుకాణంలో సహాయకుడిగా చేరి... కొన్నేళ్ల తరువాత సొంత దుకాణం పెట్టుకున్నాను. ఆ సమయంలో నాలోని ప్రతిభ చూసి కొందరు క్రీడాకారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు ఎన్నోసార్లు ఈవెంట్లలో పాల్గొనమని ఆహ్వానించారు. కోచ్ పర్యవేక్షణలో సాధన చేస్తే... క్రీడాకారుడిగా మంచి భవిష్యత్తు ఉంటుందని నచ్చజెప్పారు. కానీ... అప్పుడు నా భవిష్యత్తు కంటే నా కుటుంబమే ముఖ్యమనిపించింది. భార్య, ఇద్దరు పిల్లలను పోషించడం, చదివించడం, వారికి అందుబాటులో ఉండటం... ఇవే నాడు నా లక్ష్యాలు. అందుకే వచ్చిన అవకాశాలు వదులుకున్నాను. ఈ చిన్న దుకాణాన్ని నడుపుకొంటూనే నా కుమార్తెను ఎమ్మెస్సీ, కుమారుడిని ఎంబీఏ చదివించగలిగాను. ఆ సంతృప్తి చాలు నాకు!

సామాజిక మాధ్యమాల్లో ఫాలోయింగ్...

నేను చేసిన ఫీట్ల వీడియోలు యూట్యూబ్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేస్తుంటాను. యూట్యూబ్‌లో అయితే దాదాపు వంద వీడియోలున్నాయి. వాటన్నింటికీ నెటిజనుల నుంచి అద్భుతమైన స్పందన వస్తోంది. వేలాది మంది ఫాలోయింగ్ ఉంది. అవి చూసిన వారందరూ నన్ను అభినందిస్తూ కామెంట్స్ పోస్టు చేస్తుంటే... నాకెంతో ఆనందం కలుగుతుంది.

సిక్స్ ప్యాక్ కోసం కసరత్తు...

ఈ మధ్య తిరుపతిలోని కపిలతీర్థం వెళ్లినప్పుడు... నా శరీరాకృతి చూసిన కొందరు 'సిక్స్ ప్యాక్‌కు అనువుగా ఉంది... ప్రయత్నించండి' అని సూచించారు. అప్పటి నుంచీ సిక్స్ ప్యాక్ కోసం ప్రయత్నాలు మొదలుపెట్టాను. త్వరలోనే సాధిస్తాను.

తల్లిదండ్రులే దైవం...

నాకు భగవంతుడి కంటే ఈ సృష్టికి మూలమైన పంచభూతాలపైనే విశ్వాసం. తల్లిదండ్రులే నా దైవాలు. రోజూ వారిని పూజిస్తా. వృత్తిని దైవంగా భావిస్తా. చిన్నప్పటి నుంచి సరదాగా చేసిన ఫీట్లే నన్ను నేటికీ ఫిట్‌గా ఉంచాయి. యువత కూడా ఇదే బాటలో నడవాలి. కెరీర్ ఎంత ముఖ్యమో ఫిట్‌నెస్ కూడా అంతే ముఖ్యమని మరిచిపోవద్దు. శారీరకంగానే కాదు... మానసికంగానూ నాకు అరవై ఏళ్లు నిండాయని అనుకోను. మానసిక ఒత్తిడులను పక్కనపెట్టి యువకుడిలా ఉండటానికి ప్రయత్నిస్తా.

● **మండల చంద్రశేఖర్‌బాబు,** శ్రీకాకుళం సిటీ



మిసెస్ ఇండియా

పర్యావరణ ప్రేమ

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత. కానీ ఎవరికి వారు ఆ బాధ్యతను పక్కనున్నవారి మీదకు తోసేస్తూ ఉంటారు. కానీ హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన కల్పనా ఠాకూర్ పర్యావరణ పరిరక్షణనే తన అభిరుచిగా చేసుకున్నారు. వాడి పారేసిన వస్తువులతో భూ కాలుష్యం జరగకుండా వాటిని రీసైకిల్ చేస్తూ ఉపయోగకరమైన వస్తువులను తయారు చేస్తున్నారు. మిసెస్ ఇండియా 2017 కిరీటాన్ని గెలుచుకున్న ఈ హోటలియర్ గురించి ఆసక్తికరమైన విశేషాలు!

హిమాచల్‌ప్రదేశ్‌లోని లహోల్ లోయలో, చిన్న గ్రామంలో పుట్టిన కల్పనకు చిన్నప్పటినుంచే పనికిరాని వస్తువులను రీసైకిల్ చేసే అలవాటు. ఈ అలవాటు ఎందుకొచ్చిందంటే...'హిమాచల్‌ప్రదేశ్ ఎంతో అందమైన రాష్ట్రం. చక్కని ప్రకృతి, సుందర దృశ్యాలతో ఎంతో అందంగా ఉండే ఈ ప్రాంతాన్ని జాగ్రత్తగా కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ! కానీ పర్యాటకులు, పర్యావరణం పరిరక్షణ గురించి అవగాహన లేనివాళ్ల వల్ల రాష్ట్రంలో చెత్త పేరుకుపోతోంది. ఎక్కడా చూసినా పనికిరాని నీళ్ల బాటిళ్లు, ప్లాస్టిక్ కప్పులే! ఇది ఇలాగే కొనసాగితే పర్యావరణ కాలుష్యం పెరిగి అందమైన మా రాష్ట్రం కూడా ఉనికి కోల్పోయే ప్రమాదం ఉంటుంది. అందుకే నా చేతనైనంతలో చెత్తను రీసైకిల్ చేస్తూ ఉంటాను' అంటూ చెప్పుకొచ్చారు కల్పన.

మార్కెట్లు, పర్యాటక ప్రదేశాల్లో వాడి పారేసిన ప్లాస్టిక్ గ్లాసులు, కప్పులతో ఆకర్షణీయమైన బొమ్మలు తయారు చేస్తూ ఆ ప్రాంతంలో వ్యర్థాలపై పోరాటం చేసే 'వేస్ట్ వారియర్'గా కూడా పేరు తెచ్చుకున్నారు. టెట్రా ప్యాక్‌లతో బొమ్మలు తయారు చేయటం యూట్యూబ్‌లో చూసి నేర్చుకున్న కల్పనకు ఫిట్‌నెస్ మీద కూడా మంచి ఆసక్తి ఉంది. పెళ్లయినా వ్యాయామానికి విరామం ఇవ్వలేదు. ఓ పక్క హోటల్ అధిపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరో పక్క వస్తువుల రీసైక్లింగ్, ఫిట్‌నెస్‌లకు సమయం కేటాయిస్తూ ఉంటుంది. ఫిట్‌నెస్‌ను తన దైనందిన కార్యక్రమంలో భాగం చేసుకున్న కల్పన 43 ఏళ్ల వయసులోనూ చక్కని లావణ్యంతో, ఆరోగ్యంగా ఉంటుంది. గత ఏడాది ఆగస్టులో, చెన్నైలో జరిగిన మిసెస్ ఇండియా పోటీల్లో పాల్గొంటే మొదటి స్థానం ఆమెకే దక్కింది.



స్వచ్ఛ భారత్ సాక్షిగా!

తాను చేసే పని వల్ల స్వచ్ఛభారత్, క్లీన్ ఇండియా ఉద్యమాల పట్ల ప్రజల్లో ఆసక్తి పెరుగుతుందని కల్పన నమ్మకం. అందుకే తను రీసైకిల్ చేయటంతో ఆగిపోకుండా ఆ వస్తువులను రెడ్ క్రాస్ ఎగ్జిబిషన్‌లో ప్రదర్శనకు పెట్టి అమ్ముతూ ఉంటుంది. అమ్మకాల ద్వారా వచ్చిన డబ్బు గురించి వివరిస్తూ...'నేను అలా పోగయిన డబ్బును స్వచ్ఛంద సంస్థలకు, సేవలకు విరాళంగా ఇచ్చేస్తూ ఉంటాను. అంతేకాదు ఆ వస్తువులను ఎలా తయారుచేయొచ్చో హోటల్‌కు విచ్చేసే పర్యాటకులకు క్లాసులు పెట్టి మరీ వివరిస్తాను.' అంటున్న కల్పన... ఇంట్లో ఉండే పనికిరాని వస్తువులతో ఉపయోగపడే వస్తువులను తయారు చేయటం ఎలాగో నేర్పిస్తారు. వాడిన వంట నూనెతో దీపాలు వెలిగించుకోవటం, వాడేసిన పేపర్ న్యాప్కిన్స్, గుడ్లు నిల్వ చేసే అట్టపెట్టెలతో ఆభరణాలు, పళ్ల బుట్టలు తయారు చేసి చూపిస్తారు. ఖాళీ నీళ్ల డబ్బాలతో పూల కుండీలు, పెన్ స్టాండ్‌లు కూడా తయారు చేస్తారు. ఇంతలా పర్యావరణ పరిరక్షణ కోసం తాపత్రయపడతారు కాబట్టే హిమాచల్ ప్రదేశ్ విచ్చేసే పర్యాటకులు కల్పన నుంచి స్ఫూర్తి పొంది, తమ వంతుగా పర్యావరణ పరిరక్షణ చేపడతామని ప్రతిజ్ఞ చేస్తూ ఉండటం చెప్పుకోదగిన విశేషం.

ఎగ్జామ్ టైమ్

పరీక్ష రాయడం ఈజీ!

పరీక్షలంటే జస్ట్ మీరు ఎంతవరకూ చదివారో టెస్ట్ చేసేది మాత్రమే! కొంతమంది బాగా చదువుతారు. మార్కులూ అలాగే వస్తాయి. మరికొంత మంది కష్టపడతారు. కానీ ఫలితాలు అంతంత మాత్రమే! మరి ఎలా చదవాలి? ఏ రేంజ్‌లో సిలబస్‌ను అవగతం చేసుకోవాలి? ఇవన్నీ చెప్పడానికి చాలా సింపుల్! చేయడమే కష్టం. కొంత కాలం ఆ కష్టమేదో పడితే మంచి రిజల్ట్ మీదే! అలాగని ఒత్తిడిని పెంచుకోకండి. ఈ కింది టిప్స్ మీ కోసమే!

టైమ్‌టేబుల్ తప్పనిసరి

మీకు సబ్జెక్ట్ ఎంత ఈజీగా ఉన్నా, ఒకవేళ కష్టమైనది అయినా సరే ప్లానింగ్ లేకపోతే దెబ్బతింటారు. అందుకే ఏ సబ్జెక్ట్ అయినా సరే ఎప్పుడు చదవాలో, ఎంత సమయం సరిపోతుందో అవగాహన ఉండాలి. ముఖ్యంగా మధ్యలో బ్రేక్ ఉండాలి. లేదంటే ఒత్తిడికి గురవుతారు. మీకు ఎంత ఇష్టమైన సబ్జెక్ట్ అయినా సరే ఏకధాటిగా చదవడం కరెక్ట్ కాదు.

ఆ భయం వద్దు!

తల్లితండ్రులు, స్కూల్లో టీచర్లు మార్కుల కోసం వెంటాడతారు. వేధిస్తారు. కానీ అవేమీ తలకెక్కించుకోవద్దు. మీరు ఎంతవరకూ చదవగలరో, అంతే చదవండి. అదీ పర్ఫెక్ట్‌గా ఉండేట్టు చూసుకోండి. అలాగని సబ్జెక్ట్ కష్టంగా ఉందని చదవడం మానేయకండి. మీకే ఎందుకు కష్టంగా ఉంటుందో తెలుసుకోండి. కనీసం చదవడానికి ప్రయత్నించండి.

బట్టీ పట్టొద్దు!

ఏ క్వశ్చన్‌కి ఆన్సర్‌నైనా బట్టీపట్టి రాసేయడం చాలా ఈజీ. కానీ సబ్జెక్ట్ అర్థం కాదు. మీకు ఎక్కువ మార్కులు వచ్చినా ఉపయోగం ఉండదు. మార్కులు కాదు, మనలో ఉన్న విషయమే ముఖ్యం. అందుకే అర్థం చేసుకుంటూ చదవండి! అలాగని బట్టీపడితే మీరు పరీక్ష సమయానికి మర్చిపోవడం ఖాయం. అందుకే చదివేటప్పుడే ముఖ్యమైన పాయింట్లు నోట్స్ రాసుకోండి.

ఎక్కడ చదవాలి?

ఇంట్లో ఒక పక్క టీవీ, మరో పక్క ఊరించే స్మార్ట్‌ఫోన్... ఇవన్నీ మిమ్మల్ని డిస్టర్బ్ చేస్తాయి. అందుకే మాటలకు దూరంగా ప్రశాంతంగా ఉండే వాతావరణాన్ని ఎంచుకోవాలి. అప్పుడే చదివింది తలకెక్కుతుంది.

మిమ్మల్ని మీరు నమ్మండి!

ఎంత చదివినా సరే మిమ్మల్ని మీరు నమ్మండి. మీ సామర్థ్యంపై అపోహలు వద్దు. ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయండి. మీ మీద మీకు నమ్మకం లేకపోతే సులువైన ప్రశ్న వచ్చినా రాయలేని పరిస్థితి ఏర్పడుతుంది. భయాల్ని తొలగించుకోండి.


ఎప్పుడు చదవాలి?

పరీక్షల ముందు ఓ పడీ పడీ చదివేస్తే ఉపయోగం ఉండదు. ఎంత తెలివైనా వారైనా ఒక్కోసారి పప్పులో కాలేయాల్సిందే. అందుకే ముందు నుంచీ చదవండి. పరీక్షల సమయంలో మాత్రం ఏకధాటిగా చదవద్దు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, రాత్రి 7 గంటల నుంచి 11 గంటల వరకూ మాత్రమే మెదడు చురుగ్గా ఉంటుందని అధ్యయనాల్లో తేలింది.



నిద్ర ముఖ్యమే!

పరీక్షలు రాగానే నిద్ర మానుకొని చదివితే ఉపయోగం ఉండదు. కనీసం ఆరుగంటల నిద్ర కచ్చితంగా ఉండాలి. హాయిగా తినండి. నిద్రపోండి. లేదంటే పరీక్ష హాల్లో కునికిపాట్లు తప్పవు. చదువుతున్నంత సేపూ మంచి ఆహారం తీసుకుంటూ ఉండండి. అప్పుడే మెదడు ఉత్సాహంగా ఉంటుంది.



అందంగా రాయండి!

'ఎంత బాగా రాశాడు...' అని ఎగ్జామినర్ అనుకుంటే చాలు మీకు మార్కులు పంట పండినట్టే! కొంత మంది బాగా చదువుతారు. కానీ ప్రెజెంటేషన్‌లో లోపం ఉండటం వల్ల తక్కువ మార్కులు తెచ్చుకుంటారు. అందుకే అందంగా రాయండి. ఆల్ ది బెస్ట్!

కొత్తగా ఆలోచించండి!

చాప్టర్ల ప్రకారం చదివితే ఒక్కోసారి మర్చిపోతారు. కొత్తగా ఆలోచించండి. మీరు చదివిన వాటిని ఫ్లాష్‌కార్డ్స్, న్యూమోనిక్స్ ద్వారా పదే పదే గుర్తు చేసుకోండి. అలాగే రైమ్స్, పాటల్లా కూడా రాగాలు కట్టి పాడుకోండి. అప్పుడు ఇంకా గుర్తుంటాయి.

కాఫీ కొట్టొద్దు!

పరీక్షకు వెళ్లే ముందు కాఫీ తాగండి. ఆరోగ్యానికి మంచిది. ఎందుకంటే అందులో ఉండే కెఫిన్ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుంది. కానీ పరీక్షల్లో కాపీ మాత్రం కొట్టద్దు. అది మీ ఫ్యూచర్‌కు మంచిది కాదు. ఎందుకంటే దొరకనంత సేపూ ఓకే. దొరికితే మాత్రం అవమానంగా ఉంటుంది. ప్రతిసారీ ఎదుటివారిపై ఆధారపడటం మంచిది కాదు.

స్మార్ట్‌హోమ్

పాత ఇంటిని కొత్తగా...

పాత ఇంటిని అందంగా, ఆధునాతనంగా కనిపించేట్టు చేయడం పెద్ద కష్టమైన పనేం కాదు. దీనికి కొన్ని టిప్స్ ఉన్నాయి. వాటిని పాటిస్తే సరి. అవేమిటంటే...

- చూడగానే ఆకట్టుకునేలా ఇంటి ఫ్రంట్ డోర్‌ను పెయింట్ చేయాలి.
- ఫ్రంట్ డోర్‌కు ఎరుపు రంగు వేస్తే బావుంటుంది. ఈ రంగులో 'వెల్‌కమ్' అనే ఆహ్వానం దాగుంది. ఎరుపు రంగు కాకుండా పసుపు లేదా కాషాయం కూడా వేయొచ్చు. వీటిని ప్రారంభంలో ఉన్న తులుపులపై వేస్తే చూడడానికి ఎంతో ఆహ్లాదంగా అనిపిస్తుంది.
- గోడకు వేసే రంగులు లేత, న్యూట్రల్ రంగులైతే బాగుంటాయి. న్యూట్రల్ వాల్ కలర్స్ ఉన్నప్పుడు గోడల అలంకరణకు కూడా అవకాశం బాగా ఉంటుంది.
- రెండు చిన్న గదులు పక్కపక్కనే ఉంటే వాటిని కూడా న్యూట్రల్ కలర్స్‌తో పెయింట్ చేయాలి. ఇలా పెయింట్ చేయడం వల్ల గదులు పెద్దవిగా కనిపిస్తాయి.
- లివింగ్ రూములో ఫర్నీచర్ పెట్టేటప్పుడు దగ్గరగా ఉండేలా చూసుకోవాలి. ఫర్నీచర్ను అలంకరించే తీరు బ్యాలెన్స్‌గా ఉండాలి.
- ఫర్నీచర్‌ను గోడకు ఆనించి పెట్టకుండా కొద్దిగా ముందుకు పెడితే లివింగ్ రూము విశాలంగా కనిపిస్తుంది.
- గదిలో సూర్యకాంతి పడుతుంటే కిటికీలకు లేతరంగు కర్టెన్లు వేస్తే అవి వెలిసిపోవు. అలాగే తేలికపాటి ఫ్యాబ్రిక్స్ అంటే కాటన్, లినెన్, సిల్కు. బెండ్స్ వేస్తే అవి చక్కగా నిలుస్తాయి.

మీకు మీరే డాక్టర్

యవ్వన పుష్టికి నేలగుమ్మడి

- నేల గుమ్మడి చూర్ణాన్ని, దాని రసంలో 7 రోజుల పాటు ఉంచి, ఆ తర్వాత ఎండించాలి. ఈ చూర్ణాన్ని రోజూ రెండు స్పూన్ల చొప్పున, నెయ్యితో గానీ, తేనెతో గానీ సేవిస్తే, లైంగిక శక్తి వృద్ధి చెందుతుంది.
- చూర్ణాన్ని రెండు స్పూన్ల మోతాదులో చక్కెర కలిపిన అరకప్పు పాలతో తీసుకుంటే, పసిపిల్ల తల్లులకు పాల ఉత్పత్తి పెరుగుతుంది.
- పచ్చి దుంప రసంలో చక్కెర కలిపి తాగితే అల్సర్ బాధలు తగ్గుతాయి.
- దుంప ముక్కలను నీటిలో ఉడికించి, స్నానం చేస్తూ ఉంటే, ఒంటి నొప్పులు తగ్గుతాయి.
- పటిక పంచదార కలిపిన పాలలో 10 గ్రాముల మోతాదులో నేల గుమ్మడి చూర్ణాన్ని కలిపి సేవిస్తూ ఉంటే, శీఘ్రస్ఖలన సమస్య పోతుంది. మూత్రంలో మంట రావడం కూడా తగ్గిపోతుంది. శరీరానికి చలువ చేస్తుంది. క్రమం తప్పకుండా వాడుతుంటే, శుష్కించిన దేహం, బలంగా తయారవుతుంది. దేహ పుష్టి, వీర్యవృద్ధితో పాటు రక్తశుద్ధి కూడా కలుగుతుంది. అంతిమంగా ఇది ఆయువృద్ధికి బాట వేస్తుంది.



- 200 మి.లీ. ఆవు పాలలో 800 మి.లీ. నీటిలో 50 గ్రాముల నేలగుమ్మడి చూర్ణం కలపాలి. ఆ తరవాత పాలు మాత్రమే మిగిలేదాకా మరిగించాలి. అందులో తగినంత పటిక పంచదార కలిపి రోజూ తాగుతూ ఉంటే, స్త్రీల రుతుచక్రం క్రమబద్ధమవుతుంది. ఈ సేవనం వల్ల శరీర ఉష్ణోగ్రత్త తగ్గడంతో శరీర సౌందర్యం కూడా ఇనుమడిస్తుంది.

త్రీ సుడోకు - 127

4				2	6			
7				9	4		8	
1							4	
8						1		4
		1		4		7		
2		3						8
	8							3
	7		5	8				6
			9	6				5

ఎలా పూరించాలి?

ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

సుడోకు- 126 సమాధానం

4	3	8	1	2	6	9	5	7
7	2	5	3	9	4	6	8	1
1	6	9	8	5	7	3	4	2
8	9	7	6	3	5	1	2	4
6	5	1	2	4	8	7	3	9
2	4	3	7	1	9	5	6	8
5	8	6	4	7	1	2	9	3
9	7	2	5	8	3	4	1	6
3	1	4	9	6	2	8	7	5


చిరంజీవి

చైనాలో సైరా!

మొన్నామధ్య చిరంజీవి డ్రాగన్ కంట్రీ చైనా వెళ్లారు... 'సైరా నరసింహారెడ్డి'లో గ్రాఫిక్స్ వర్క్ కోసం! త్వరలో మళ్లీ వెళ్లనున్నారు... 'సైరా' షూటింగ్ కోసం! సినిమా విడుదల తర్వాత మరోసారి వెళతారట... అక్కడ 'సైరా'ను ప్రమోట్ చేయడానికి! సురేందర్‌రెడ్డి దర్శకత్వంలో కొణిదెల ప్రొడక్షన్స్ పతాకంపై చిరు సతీమణి సురేఖ, రామ్‌చరణ్ నిర్మిస్తున్న ఈ సినిమాను చైనాలో విడుదల చేయాలనుకుంటున్నారట! భారతీయ చిత్రాలకు చైనా మార్కెట్ బంగారు బాతులా కనబడుతోందిప్పుడు! ఆమిర్‌ఖాన్ చిత్రాలు డ్రాగన్ దేశంలో వందల కోట్లు వసూలు చేస్తున్నాయి. ఇటీవల చైనాలో విడుదలైన సల్మాన్‌ఖాన్ 'భజరంగీ భాయిజాన్' వంద కోట్లు రాబట్టింది. చారిత్రక నేపథ్యం, యుద్ధ సన్నివేశాలతో రూపొందుతోన్న 'సైరా'కు చైనాలో మంచి ఆదరణ లభిస్తుందని ఆశిస్తున్నారు.

దర్శకుడు బయటికి పొమ్మంటే...


తాప్సీ

టైటిల్ చదవగానే... తాప్సీని దర్శకుడు ఎక్కడికి పొమ్మన్నాడు? ఎందుకు పొమ్మన్నాడు? ఇంతకీ ఎవరా దర్శకుడు? అనేగా మీ అనుమానం. ఆ దర్శకుడి పేరు అనురాగ్ కశ్యప్. వేలు చూపి బయటకు పొమ్మన్నది తాప్సీని. ఎందుకు అలా అన్నారన్నది మాత్రం ఈ ఢిల్లీ డాల్‌కే తెలియాలి. ఎందుకంటే అంతకు మించి ఏ వివరాలనూ ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో ఇవ్వలేదు కాబట్టి. కాకపోతే ఫొటో చూస్తే సరదా సన్నివేశమేదో చోటుచేసుకున్నదని మాత్రం అర్థం చేసుకోవచ్చు. వివరాల్లో కెళ్తే తాప్సీ ప్రస్తుతం నటిస్తోన్న చిత్రం 'మన్‌మర్జియాన్'. బాలీవుడ్‌లో తెరకెక్కుతోన్న రొమాంటిక్ చిత్రమిది. పంజాబ్ నేపథ్యంలో సాగుతుంది. ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు కోడలు కనికా ధిల్లాన్ కథను సమకూర్చారు. ప్రస్తుతం షూటింగ్ జరుగుతోంది. అభిషేక్ బచ్చన్, వికీ కౌశల్ ఇతర పాత్రధారులు. ఫాంటమ్ ఫిల్మ్స్, ఆనంద్ ఎల్.రాయ్ కలర్ ఎల్లో ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తోన్న చిత్రమిది. అమిత్ త్రివేది సంగీతాన్ని అందిస్తున్నారు.

కాలేజ్ లెక్చరర్... క్లాస్ గురూ!


వెంకటేశ్

'గురు'లో వెంకటేశ్ క్యారెక్టర్ కొంచెం మాస్! సో... సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో మాసీ స్టైలిష్ బాక్సర్‌గా కనిపించారు. త్వరలో తేజ దర్శకత్వంలో చిత్రీకరణ ప్రారంభించనున్న చిత్రంలో కాలేజ్ లెక్చరర్ పాత్రలో కనిపించనున్నారు. అందుకని క్లాసీ కొత్త లుక్‌లోకి వచ్చేశారు. కళ్లజోడు... పుస్తకాలు... బ్యాగు... కొత్త హెయిర్ స్టైల్‌తో సందడి చేయనున్నారు. చిత్రీకరణ ప్రారంభం కావడానికి ముందే ఆయన లుక్ నెట్టింట్లో లీక్ అయ్యింది. సినిమాలో వెంకటేశ్ ఈ లుక్‌లోనే కనిపిస్తారని సమాచారం. సురేశ్ ప్రొడక్షన్స్, ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థలు నిర్మించనున్న ఈ చిత్రానికి 'ఆట నాదే వేట నాదే' టైటిల్ పరిశీలనలో ఉంది. ఇందులో వెంకీ సరసన శ్రియ కథానాయికగా నటించనున్నారు. నారా రోహిత్ కీలక పాత్రలో, అతనికి జోడీగా ఈషా రెబ్బ నటించనున్నారట!

తొలి ప్రేమకథ!


అఖిల్

ప్రతి సినిమా కథలోనూ ప్రేమ ఉంటుంది! అయితే... కొన్ని కథల్లో ప్రేమను వినోదమో! పోరాటాలో! మరొకటో! డామినేట్ చేస్తాయి. అఖిల్ హీరోగా చేసిన రెండు సినిమాల్లోనూ ప్రేమ ఉంది. అయితే... ప్రేమ కంటే ఆయా సినిమాల్లో యాక్షన్ గురించే ఎక్కువగా మాట్లాడుకున్నారు ప్రేక్షకులు. ముచ్చటగా మూడో సినిమాలో మాత్రం కేవలం ప్రేమ మాత్రమే హైలైట్ అయ్యేలా చూసుకుంటున్నారని సమాచారం. 'హలో' తర్వాత అఖిల్ నుంచి కొత్త సినిమా ప్రకటన రాలేదు. కానీ, ఆయన మాత్రం దర్శకుడితో కథా చర్చల్లో కూర్చుంటున్నారు. 'తొలిప్రేమ'తో దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న వెంకీ అట్లూరితో అఖిల్ సినిమా చేయనున్నారు. 'తొలిప్రేమ'ను నిర్మించిన బీవీఎస్ఎన్ ప్రసాద్ శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై ఈ సినిమాను నిర్మించనున్నారు. త్వరలో సినిమాకు సంబంధించి మరిన్ని వివరాలు వెల్లడి కానున్నాయి. నిజానికి, 'హలో' తర్వాత చాలామంది దర్శకులతో అఖిల్ సినిమా చేస్తారని వార్తలు వచ్చాయి. కొరటాల శివ, రామ్‌గోపాల్ వర్మ, వంశీ పైడిపల్లి తదితరుల పేర్లు వినిపించాయి. కానీ, చివరకు వెంకీ అట్లూరితో కుదిరింది. అఖిల్ చేయబోయే తొలి ప్రేమకథ ఇదే అవ్వచ్చు. ఈ ప్రేమకథలో సందర్భానుసారం యాక్షన్ కూడా ఉంటుందట!

బంద్ వల్ల ఏం సాధించారో అర్థం కావడం లేదు

-ఆర్.నారాయణమూర్తి


రామకృష్ణ, ఆర్. నారాయణమూర్తి

'చిత్రపరిశ్రమలో బంద్ అనేది బ్రహ్మాస్త్రంలాంటిది. అలాంటి బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించి తెలుగు ఫిల్మ్ చాంబర్ ఏం సాధించిందో అర్థం కావడం లేదు. కొండను తవ్వి కనీసం ఎలుకను కూడా పట్టలేదు' అంటూ తీవ్రంగా విమర్శించారు నటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్.నారాయణమూర్తి. డిజిటల్ వర్చ్యువల్ ఫీజు తగ్గించాలంటూ సౌతిండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ అంతా ఒక తాటి మీదకు వచ్చి ఈ నెల రెండు నుంచి థియేటర్లు బంద్ చేసిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో డిజిటల్ సర్వీసు ప్రొవైడర్స్ ప్రతినిధులతో ఫిల్మ్ చాంబర్ సుదీర్ఘ చర్చలు జరిపి ఒక అవగాహనకు వచ్చి ఈ శుక్రవారం నుంచి థియేటర్లను తిరిగి తెరిచారు. ఈ సందర్భంగా తెలంగాణ ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ గౌడ్ శుక్రవారం ఫిల్మ్ చాంబర్‌లో ప్రెస్‌మీట్ ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆర్.నారాయణమూర్తి పై విధంగా స్పందించారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ 'తమిళ, మలయాళ, కన్నడ చిత్రపరిశ్రమల్లో ఇంకా థియేటర్ల బంద్ కొనసాగుతుంటే మన తెలుగు ఫిల్మ్ చాంబర్ అప్పుడే థియేటర్ల బంద్‌ను ఎందుకు ఆపాల్సి వచ్చింది? పదేళ్ల తర్వాత ఫ్రీగా ఇస్తామంటూ డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ ఇచ్చిన హామీలు అమలు కాకముందే హఠాత్తుగా ఎందుకు బంద్ విరమించారు. ఈ బంద్ వల్ల సాధించింది ఏమిటి? సురేశ్‌బాబు, జెమిని కిరణ్, అల్లు అరవింద్ వంటి పెద్దలు బంద్ వరకూ వెళ్లకుండా ముందే మాట్లాడి సెటిల్ చేస్తే సరిపోయేది కదా! గతంలో రామానాయుడుగారు, దాసరి నారాయణరావుగారు వంటి పెద్దలు పదిమంది నిర్మాతల మంచి కోరేవారే తప్ప ఎప్పుడూ తామే బతకాలని ఆలోచించలేదు. గతంలో కూడా లీజులు, డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ మీద మేం ఎన్నో పోరాటాలు, నిరాహార దీక్షలు చేశాం కానీ ఐక్యత లేకపోవడం వల్ల విజయం సాధించలేకపోయాం. ఇకనైనా తెలుగు రాష్ట్రాల సినిమాటోగ్రఫీ మంత్రులు ఈ విషయంలో జోక్యం చేసుకొని చిన్న చిత్రాల నిర్మాతలకు న్యాయం చేయాలని కోరుకొంటున్నాం. రెండు వేలు, రెండు వేల ఐదు వందలకు డిజిటల్ సర్వీసులు ప్రొవైడ్ చేస్తామంటూ కొత్త కంపెనీలు ముందుకు వస్తున్నా వారిని ఎందుకు రానివ్వడం లేదు. కొత్త వారికి అవకాశం ఇస్తే కచ్చితంగా క్యూబ్, యుఎఫ్ఓ వాళ్లు దిగి రాక తప్పదు' అన్నారు. తెలంగాణ ఫిల్మ్ చాంబర్ అధ్యక్షుడు ప్రతాని రామకృష్ణ మాట్లాడుతూ 'ఐదేళ్లుగా డిజిటల్ వ్యవస్థ మీద పోరాడుతున్నాం. పెద్దల సపోర్ట్ లేక మేం సక్సెస్ కాలేకపోతున్నాం. ఫ్రీగా ఇచ్చే దాకా థియేటర్ల బంద్ కొనసాగిస్తామని చెప్పి ఇలా రెండు వేల రూపాయలు తగ్గించగానే బంద్ ఆపేశారు. మేం కోరేది ఇది కాదు. మొత్తం ఫ్రీగా ఇవ్వాలి లేకపోతే మీరు పక్కకు తప్పుకుంటే మేమే వేరే కంపెనీలతో ముందుకెళ్తాం. ఇలా ఇద్దరు ముగ్గురి ప్రయోజనాల కోసం బంద్ విరమించుకోవడం కరెక్ట్ కాదు. దీనిపై మరోసారి ఆలోచించాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.

కళాకారుల్ని ప్రోత్సహించేందుకే...

- టి.సుబ్బరామిరెడ్డి


త్రివిక్రమ్, సుబ్బరామిరెడ్డి, బ్రహ్మానందం, అలీ, శ్రీనివాస్‌గౌడ్

తెలంగాణా రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోనూ కాకతీయ కళా వైభోత్సవం పేరుతో కార్యక్రమాల్ని నిర్వహించేందుకు కళాబంధు టి.సుబ్బరామిరెడ్డి సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా సినీ పరిశ్రమకు చెందిన కళాకారుల్ని కాకతీయ కళా పరిషత్తు ఆధ్వర్యంలో కాకతీయ పురస్కారాలతో సన్మానించనున్నారు. ఈ నెల 11న మహబూబ్‌నగర్‌లో జరగనున్న కార్యక్రమంలో బ్రహ్మానందంను 'హాస్య నటబ్రహ్మ' బిరుదుతో సత్కరించనున్నారు. దీనికి సంబంధించి శుక్రవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో టి.సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ "కళలో ఈశ్వర శక్తి, దైవత్వం ఉందని నమ్మే వ్యక్తిని నేను. కళకు భాష, ప్రాంతీయ బేదాలుండవు. అందుకే సినీ కళాకారులతోపాటు స్థానిక కళాకారుల్ని సన్మానించబోతున్నా. ఆనాటి కళా సంపదను ప్రతిబింబించే స్థానిక కళాకారుల్ని ప్రోత్సహిస్తూ, కళా ఉత్సవాల్ని నిర్వహిస్తాం. అదే వేదికపై 1100 చిత్రాల్లో నటించిన బ్రహ్మానందాన్ని 'హాస్య నటబ్రహ్మ' బిరుదు ప్రదానం చెయ్యబోతున్నా. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల నేతలు హాజరవుతారు. మున్ముందు నిర్వహించే వేడుకల్లో జయప్రద, రాజశేఖర్, జీవిత, బాబూమోహన్, పరుచూరి గోపాలకృష్ణ, అలీ, కేథరిన్, కవిత, హంసా నందిని, శ్రద్ధాదాస్ తదితరులతోపాటు మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సంగీత నృత్య కళాకారులు గోరటి వెంకన్న, జంగిరెడ్డి చిక్కా హరీశ్, పద్మాలయ ఆచార్య, వంగీశ్వర నీరజ వంటి ప్రముఖులను కాకతీయ అవార్డుతో సత్కరిస్తాం" అని తెలిపారు. "కళలు ఎక్కడుంటే అక్కడ సుబ్బరామిరెడ్డి ఉంటారు. నటుడిగా ఎన్నో అవార్డులు అందుకున్నా. కానీ కాకతీయ పురస్కారం అందుకోనుండటం కాకతీయులనాటి కళను గుర్తు చేసుకుంటూ తీసుకుంటున్న అవార్డుగా భావిస్తున్నా. అది నా పూర్వజన్మసుకృతం అనుకుంటున్నా" అని బ్రహ్మానందం అన్నారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ విజయ్‌కుమార్; త్రివిక్రమ్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



హోమ్ లోన్ లోగుట్టు

ఫీజులు, చార్జీల పేరుతో తెలియకుండానే బాదుతారు

ఇల్లు కట్టి చూడు, పెళ్లి చేసి చూడు అన్నారు పెద్దలు. రెండూ జీవితంలో జాగ్రత్తగా ప్లాన్ చేసుకోవలసిన విషయాలు. ముందూ వెనకా చూడకుండా ఏ మాత్రం తొందరపడినా, జీవితాంతం బాధపడాలి. హోమ్ లోన్‌తో ఇల్లు లేదా ఫ్లాట్ కొంటుంటే మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే బ్యాంకులు అసలు కంటే కొసరు ముద్దు అన్నట్టు, హోమ్ లోన్లపై వడ్డీతోపాటు, దాదాపు 10 అప్రకటిత చార్జీలు వసూలు చేస్తుంటాయి. అవేంటో చూద్దాం...



ప్రాసెసింగ్ ఫీజు

గృహ రుణం ఇవ్వడానికి అంగీకరించిన బ్యాంక్ లేదా హోమ్ ఫైనాన్స్ కంపెనీ (హెచ్ఎఫ్‌సి) ఆ రుణ అప్లికేషన్ ప్రాసెస్ చేసినందుకు కొంత మొత్తాన్ని ప్రాసెసింగ్ ఫీజు పేరుతో వసూలు చేస్తాయి. సాధారణంగా రుణ మొత్తం లో ఇది అర శాతం నుంచి ఒక శాతం వరకు ఉంటుంది. రుణం తీసుకునే వారి ఆదాయం, వ్యక్తిత పరపతి చరిత్రను బట్టి ఇది మారుతుంటుంది. పండగలు, ప్రత్యేక ఆఫర్ల సమయాల్లో బ్యాంకులు, హెచ్ఎఫ్‌సిలు ఈ ఫీజు లేకుండానే గృహ రుణాలు ఇస్తుంటాయి.

లీగల్ ఫీజు

గృహ రుణం కోసం దరఖాస్తు చేసేటప్పుడు సేల్ డీడ్ వంటి డాక్యుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ఈ పత్రాలన్నీ చట్టబద్దంగా ఉన్నాయా? లేదా? అనే విషయాన్ని బ్యాంకులు, హెచ్ఎఫ్‌సిలు న్యాయ నిపుణులతో పరిశీలింపజేసుకుంటాయి. ఇందుకు అయ్యే ఫీజుల్ని లీగల్ ఫీజు పేరుతో గృహ రుణం తీసుకునే వారిపైనే మోపుతాయి.

టెక్నికల్ వాల్యుయేషన్‌చార్జీలు

గృహ రుణంతో కొనే ఆస్తులని అన్ని కోణాల నుంచీ క్షుణ్ణంగా పరిశీలించిగానీ బ్యాంకులు రుణాలు మంజూరు చేయవు. ఇందుకోసం ఆ ఆస్తుల్ని స్వయంగా పరిశీలించేందుకు ఎవరైనా ఉద్యోగిని లేదా ఆర్కిటెక్ట్‌ను లేదా ఇంజినీర్‌ని పంపిస్తారు. వారు ఆ ఆస్తి వాస్తవ విలువతో పాటు చట్టబద్ధంగా అడ్డంకులు ఏమైనా ఉన్నాయా? లేదా? అనే విషయాల్ని పరిశీలిస్తారు. కొనాలనుకుంటున్న భవనాన్ని ఎంత కాలం క్రితం నిర్మించారు? నిర్మాణ నాణ్యత వంటి విషయాల ఆధారంగా, వాటి విలువను మదింపు చేస్తారు. లోన్ మంజూరు చేయడానికి ముందే బ్యాంకులు, హెచ్ఎఫ్‌సిలు ఈ మొత్తాన్ని ముందస్తు ఫీజు పేరుతో వసూలు చేస్తాయి.

డాక్యుమెంటేషన్ ఫీజు

ఇంటి రుణం ఇచ్చే కంపెనీలు లోన్ అగ్రిమెంట్, ఇసిఎస్ మాండేట్ వంటి పత్రాలను నిర్వహించాల్సి ఉంటుంది. ఇందుకోసం ప్రాసెసింగ్ ఫీజులో భాగంగా లేదా ప్రత్యేకంగా డాక్యుమెంటేషన్ ఫీజు పేరుతో కొంత ఫీజు వసూలు చేస్తుంటాయి. సాధారణంగా ఇది రూ.500 నుంచి రూ.2,000 మధ్య ఉంటుంది.

ఫ్రాంకింగ్ ఫీజు

స్టాంప్ డ్యూటీ చెల్లించినట్టు ధ్రువీకరించే ప్రక్రియనే ఫ్రాంకింగ్ అంటారు. కొనుగోలు ఒప్పందం లేదా లోన్ పర్చేజ్ తర్వాత అధీకృత బ్యాంక్ లేదా ఫ్రాంకింగ్ ఏజెన్సీ 'మీరు స్టాంప్ డ్యూటీ చెల్లించారు' అని ధ్రువీకరిస్తూ మీ డాక్యుమెంట్లపై స్టాంప్ వేస్తుంది. రాష్ట్రాన్ని బట్టి ఈ చార్జీలు రుణ మొత్తంలో 0.1 శాతం నుంచి 0.2 శాతం మధ్య ఉంటాయి.

నోటరీ ఫీజు

ఒకవేళ మీరు ప్రవాస భారతీయు లై (ఎన్ఆర్ఐ) ఉండి ఎవరైనా పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా గృహ రుణం తీసుకుని ఇల్లు కొంటుంటే మీ ఇద్దరి కెవైసి వివరాలు కావాలి. ఈ వివరాలను మీరున్న దేశంలోని భారత రాయబారం కార్యాలయం లేదా విదేశాల్లో అందుబాటులో ఉన్న స్థానిక నోటరీ ద్వారా నోటరైజ్ చేయించాలి. ఇందుకు అయ్యే ఫీజులు ఇంటి రుణం తీసుకునే వ్యక్తులే భరించాలి.

చెక్/ఇసిఎస్ డిజానర్ చార్జీలు

గృహ రుణ ఇఎంఐల చెల్లింపులో ఎప్పుడైనా విఫలమైతే బ్యాంకులు, హెచ్ఎఫ్‌సిలు అందుకు కూడా కొంత చార్జి వసూలు చేస్తాయి. సాధారణంగా ఇది ఇన్‌స్టాల్‌మెంట్‌కు రూ.250 వరకు ఉంటుంది. దీని వల్ల అదనపు భారంతోపాటు, చెల్లింపుల్లో విఫలమైనందుకు ఆయా వ్యక్తుల పరపతి రేటింగూ దెబ్బతింటుంది.

లోన్ ప్రీ పేమెంట్ ఫీజు

రుణాలపై వచ్చే వడ్డీనే బ్యాంకులకు ప్రధాన ఆదాయం. గృహ రుణం తీసుకున్న ఎవరైనా ఆర్థిక పరిస్థితులు అనుకూలించి ఆ రుణాన్ని ముందే చెల్లించేస్తే బ్యాంకులు ఆ మేరకు వడ్డీ ఆదాయం కోల్పోతాయి. పరోక్షంగా ఈ ఆదాయాన్ని మీ నుంచే రాబట్టుకునేందుకు ప్రీ పేమెంట్ చార్జీల పేరుతో కొంత మొత్తం వసూలు చేస్తాయి. అయితే ఫ్లోటింగ్ వడ్డీ రేటు వర్తించే గృహ రుణాలపై ఇలా చార్జీ వసూలు చేయడాన్ని ఆర్‌బిఐ నిషేధించింది. ప్రత్యేక స్కీమ్‌ల కింద లేదా ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లపై ఇచ్చే ఇంటి రుణంపై మాత్రం బ్యాంకులు, హెచ్ఎఫ్‌సిలు లోన్ ప్రీ పేమెంట్ చార్జీలు వసూలు చేయవచ్చు. ఈ చార్జీ ఎంత? అనే విషయం ఆయా బ్యాంకులను బట్టి, మనం తీసుకున్న లోన్ రకాన్ని బట్టి ఉంటుంది.

డాక్యుమెంట్ రిట్రీవల్ చార్జీలు

రుణం ఇచ్చేటప్పుడు మన నుంచి తీసుకున్న ముఖ్యమైన అసలు (ఒరిజినల్) పత్రాలను బ్యాంకులు తమ సెంట్రల్ డిపాజిటరీ కేంద్రంలో భద్ర పరుస్తాయి. రుణ చెల్లింపు పూర్తయినప్పుడు లేదా ముందుగానే చెల్లించినప్పుడు బ్యాంకులు ఈ పత్రాలను తిరిగి రుణగ్రహీతకు ఇచ్చి వేయాలి. ఇందుకోసం సెంట్రల్ రిపాజిటరీ నుంచి ఆ పత్రాలను తెప్పించి మరీ ఇవ్వాలి. ఇందుకు అయ్యే ఖర్చులను డాక్యుమెంట్ రిట్రీవల్ చార్జీల పేరుతో వసూలు చేస్తాయి.


స్టేట్‌మెంట్ ఆఫ్ అకౌంట్ చార్జీలు

ఇంటి రుణం ఇచ్చిన బ్యాంకులు ఒక సంవత్సర కాల అకౌంట్ స్టేట్‌మెంట్‌ను ఉచితంగా ఇస్తాయి. అంతకు మించి కావాలంటే మాత్రం ప్రతి స్టేట్‌మెంట్‌కు రూ.500 వరకు చెల్లించాల్సి ఉంటుంది.

బాలెన్స్ బదిలీ/ గృహ రుణాల రీసేల్

మీ గృహ రుణంలో మిగిలిన మొత్తాన్ని మరో బ్యాంక్‌కు బదిలీ చేయాలన్నా లేదా ఒక స్కీమ్ నుంచి మరో స్కీమ్‌కు మార్చాలన్నా బ్యాంకులు బదిలీ చార్జీలు వసూలు చేస్తాయి. ఫ్లోటింగ్ రేటు నుంచి ఫిక్స్‌డ్ రేటుకు లేదా ఫిక్స్‌డ్ రేటు నుంచి ఫ్లోటింగ్‌కు మారాలన్నా ఈ చార్జీలు తప్పవు.

ఇంటి రుణం కోసం అప్లయ్ చేసేటప్పుడే ఈ ఫీజులు, చార్జీల గురించి పూర్తిగా తెలుసుకోవాలి. లేకపోతే ఈ అదనపు చెల్లింపులతో ఆర్థికంగా మరింత భారం పడే ప్రమాదం ఉంది. ఈ విషయాలు ముందుగానే తెలుసుకోవడంతో పాటు గృహ రుణం చెల్లింపులకు బీమా పాలసీ తీసుకోవాలి. ఏదైనా జరగరానిది జరిగి రుణం తీసుకున్న వారు దూరమైతే, కుటుంబ సభ్యులు రోడ్డున పడకుండా, బీమా కంపెనీ చెల్లింపుల బాధ్యత తీసుకుంటుంది. అన్నిటి కంటే ముఖ్యంగా కనీసం మూడు ఇఎంఐలకు సరిపడా చెల్లింపులను ఎపుడూ సిద్ధంగా ఉంచుకోవాలి. అలా చేయడం వలన ఆర్థిక కష్టాల్లోనూ రుణ ఇఎంఐల చెల్లింపులపై కొంత వరకు ధీమాగా ఉండొచ్చు.



ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పిఎంఎవై), రియల్ ఎస్టేట్ రెగ్యులేషన్ యాక్ట్ (రెరా) అమలు రియల్టీ రంగానికి నూతన ఉత్తేజాన్ని ఇచ్చాయి. ప్రభుత్వం అందుబాటు ధరల్లో లభించే గృహాలకు పెద్దపీట వేయడం ఇళ్ల కొనుగోలుదారుల పనిని సులభతరం చేసింది. ఈ పరిణామం మదుపుదారులు స్థిరాస్తుల రంగంలో ధైర్యంగా పెట్టుబడులు పెట్టేందుకు దోహదపడనుంది. నిజానికి, ప్రాపర్టీ కొనుగోలుకు ఇంతకంటే మంచి తరుణం లేదనే చెప్పాలి. ఎందుకంటే.. గృహ రుణ వడ్డీ రేట్లు 12 ఏళ్ల కనిష్ఠానికి తగ్గాయి. ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీలతో ఇళ్లు ముందెన్నడూ లేనంత అందుబాటులోకి వచ్చాయి. పిఎంఎవై ద్వారా గృహ రుణాల వడ్డీపై ప్రభుత్వం 3-5 శాతం సబ్సిడీ ఇస్తోంది. అలాగే ఈ విభాగంలో గృహ నిర్మాణాలకు మౌలిక హోదా కల్పించింది. ఈ రెండు చర్యల్లో మొదటిది రుణాల లభ్యత, కొనుగోలు శక్తిని పెంచనుండగా.. రెండోది చౌక గృహాల సరఫరాలోని అంతరాలను పూడ్చేందుకు దోహదపడనున్నాయి.

'అందుబాటు' ఇళ్లు..

కొనుగోళ్లకు ఇదే అదను



బలహీనవర్గాలతోపాటు దిగువ, మధ్యతరగతి కస్టమర్లకు గృహ రుణాలందించే విషయంలో నేషనల్ హౌజింగ్ బ్యాంక్ (ఎన్‌హెచ్‌బి) రీఫైనాన్సింగ్‌కు ప్రధాన వనరుగా ఉంది. ఎన్‌హెచ్‌బి నుంచి చౌకగా ఫండింగ్ సేకరించే హౌజింగ్ ఫైనాన్స్ కంపెనీలు(హెచ్ఎఫ్ఎ) తక్కువ వడ్డీ రేటుకే గృహ రుణాలిస్తాయి. దేశ జనాభాలో మెజారిటీ విభాగమైన ఈ మూడు కేటగిరీలకు రుణ లభ్యత పెంచడంలో ఎన్‌హెచ్‌బి కూడా తనవంతు పాత్ర పోషిస్తోంది. హౌజింగ్ డెవలపర్లపైనా రుణ భారం తగ్గితే ప్రాజెక్టు వ్యయం కాస్త తగ్గి మరింత అందుబాటు ధరల్లో గృహాలు కొనుగోలుదారులకు లభించే అవకాశం ఉంటుంది. సమాచార సహకారం, ఆధార్ ఆధారిత ఇ-కెవైసి ప్రక్రియ గృహ రుణ మంజూరు వ్యయంతోపాటు సమయం కూడా గణనీయంగా తగ్గింది. వీటన్నింటిని బట్టి చూస్తే దేశంలో అందుబాటు గృహాల విభాగానికి మంచి రోజులు వచ్చాయనిపిస్తోంది. దేశంలో జనాభా ఏటేటా పెరుగుతున్న నేపథ్యంలో 2022నాటికి 10 కోట్ల 'అందుబాటు' గృహాలు అవసరమవుతాయని పలు నివేదికలు అంచనా వేస్తున్నాయి.

సరఫరా, గిరాకీ సూత్రానికి విరుద్ధంగా దేశంలో పెరుగుతున్న గృహ డిమాండ్‌కు తగ్గట్టుగా విక్రయాలు నమోదు కావడం లేదు. దేశీయ రియల్ ఎస్టేట్ మార్కెట్లో ధరలు సామాన్య, మధ్యతరగతి ప్రజానీకానికి అందనంత ఎత్తులో ఉండటం, స్థిరాస్తి లావాదేవీల్లో పారదర్శకత లోపించడం, నిర్మాణ కాలవ్యవధిపై అస్పష్టత, ఆలస్యంతోపాటు అసంతృప్తికరమైన సేవలు లాంటి అంశాల కారణంగా చాలామంది ఇళ్లు కొనుగోలు చేసేందుకు ముందుకు రావడం లేదు. ఈ నేపథ్యంలో అందుబాటు ధరల్లో ఉండే గృహాల నిర్మాణం, చౌక గృహ రుణాలు, డిమాండ్, సప్లై మధ్య అంతరాన్ని పూడ్చడం ప్రభుత్వానికి కీలకంగా మారాయి.

- రవీంద్ర సుదాల్కర్, రిలయన్స్ హోమ్ ఫైనాన్స్ ఇడి, సిఇఒ

అద్దె ఇల్లుకైనా ఆన్‌లైనే శరణం



టెక్ తరం యువత ప్రాపర్టీ కొనుగోలుతోపాటు అద్దె ఇల్లు కోసమూ ఆన్‌లైన్‌లో వెతికేందుకే ఇష్టపడుతున్నారని ఓ సర్వే వెల్లడించింది. 7,063 మంది అద్దెకుండే వారి శాంపిల్ సైజ్‌తో ప్రాపర్టీ పోర్టల్ నో బ్రోకర్ డాట్ కామ్ చేపట్టిన అధ్యయనంలోని పలు ఆసక్తికర అంశాలు..

- సర్వేలో పాల్గొన్నవారిలో 83 శాతం మంది అద్దె ఇల్లు వెతికేందుకు ఆన్‌లైన్ మార్గాన్ని ఎంచుకునేందుకు ఇష్టపడుతున్నారు.
- మరో 31 శాతం మంది తెలిసిన వారిని, స్నేహితులను సంప్రదించేందుకు మొగ్గు చూపుతున్నారు.
- ఆన్‌లైన్‌లో వెతికేవారిలో 44 శాతం పర్సనల్ కంప్యూటర్ ఉపయోగించగా.. 38 శాతం మొబైల్ యాప్ ద్వారా సెర్చ్ చేస్తున్నారు.
- సర్వేలో పాల్గొన్న వారిలో 59 శాతం మంది అద్దె కూడా ఆన్‌లైన్‌లోనే చెల్లించేందుకు ఇష్టపడుతున్నారు.
- ఈ తరహా సేవలందించే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్స్‌పై 63 శాతం మంది సంతోషం, సంతృప్తి వ్యక్తం చేశారు.
- ఆన్‌లైన్‌లో శోధించడం మొదలు పెట్టిన నెలరోజుల్లోనే తమ మనసుకు నచ్చిన ఇల్లు లభించిందని 53 శాతం మంది తెలిపారు.
- ఇంటి గురించి పూర్తి సమాచారం లేకపోవడం లేదా తప్పుడు సమాచారం ఇవ్వడం, ఫేక్ ఫొటోలు అప్‌లోడ్ చేయడం వంటి సమస్యలు ఆన్‌లైన్ పోర్టళ్లలోని వివరాల విశ్వసనీయతకు గండికొడుతోందని 52 శాతం మంది అభిప్రాయపడ్డారు.
- అద్దె ఇల్లు కోసం ఆన్‌లైన్‌లో వెతికేవారిలో తుది నిర్ణయానికొచ్చే ముందు కనీసం 6 ప్రాపర్టీల ఓనర్లనైనా సంప్రదిస్తున్నారు.
- ఆన్‌లైన్‌లో వెతికిపట్టుకున్న ఇల్లును అద్దెకు తీసుకునేముందు ఓసారి ప్రత్యక్షంగా వెళ్లి చూసొచ్చాకే నిర్ణయం తీసుకుంటామని 80 శాతం మంది పేర్కొన్నారు.
- అద్దెకుండే వారిలో మూడింట ఒకవంతు మంది సొంత ఇల్లు కొనుగోలు చేయాలనుకుంటున్నారు. అందుబాటు ధరల్లో ఉండే గృహాలే వారి చాయిస్. 47 శాతం మంది రూ.40 లక్షల లోపు ఇల్లు అయితే చాలంటున్నారు.

చలో ఫామ్ హౌజ్

ఎగువ మధ్యతరగతిలో పెరుగుతున్న మోజు.. హైదరాబాద్ చుట్టూ వేల సంఖ్యలో..

అన్ని హంగులతో కూడిన మంచి ఇల్లు, ఖరీదైన కారు, బ్యాంకులో బోలెడు బ్యాలెన్స్, పేరొందిన క్లబ్‌లో సభ్యత్వం.... జీవితం హ్యాపీగా సాగడానికి ఇంకేం కావాలి? ఇవే మాత్రం సరిపోవని అంటున్నారు తెలుగు రాష్ట్రాల్లోని హై నెట్‌వర్త్ ఇండివిడ్యువల్స్. కాస్త మంచి ఉద్యోగం, దండిగా రాబడి వచ్చే వ్యాపకం లేదా వ్యాపారం ఉన్న వారంతా అత్యాధునిక హంగులతో ఫామ్ హౌజ్ సమకూర్చుకోవడంపై దృష్టి పెడుతున్నారు. ఇటీవల హైదరాబాద్ చుట్టుపక్కల ఫామ్‌హౌజ్‌లకు గిరాకీ బాగా పెరిగింది. వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన సంపన్నులకు వాళ్ల ఊళ్లలో ఎకరాల్లో భూములున్నా వారు స్థిర నివాసం ఉంటున్న నగరాలకు సమీపంలో చిన్న ఫామ్ హౌజ్ ఉంటే వారంతపు సెలవుల్లో లేదా పండగ సెలవుల్లో బంధుమిత్రులతో కలిసి వెళ్లి అక్కడ రిలాక్స్ కావడం ఇప్పుడు కామన్‌గా మారింది. విజయవాడ, గుంటూరు వంటి నగరాల్లో స్థిరనివాసం ఉంటున్న సంపన్నుల్లో అత్యధిక శాతం మంది సమీపంలోని గ్రామాలకు చెందిన వారే. వారికి ఊళ్లలో వ్యవసాయ క్షేత్రాలు, సొంత ఇళ్లు ఉండటం వల్ల సెలవులు రాగానే అక్కడికి వెళ్లిపోతుంటారు. హైదరాబాద్‌లో దేశంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చి స్థిర నివాసం ఉంటున్న వారున్నారు. అధికాదాయ వర్గాల సంఖ్య పెరుగుతోంది. వారి అభిరుచిలోనూ మార్పు కనిపిస్తోంది. అలాంటి వారంతా నగరం చుట్టుపక్కల 25 నుంచి 30 కిలోమీటర్ల దూరంలో ఫామ్‌హౌజ్‌లను సమకూర్చుకుంటున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వాసులు మాత్రమే కాదు ఉత్తరాది నుంచి వచ్చిన హైదరాబాద్‌లో స్థిరపడిన వారు, ఉత్తరాదిలోనే ఉంటూ హైదరాబాద్‌కు తరచూ వ్యాపార, వృత్తి వ్యవహారాల వచ్చేవారు కూడా ఇందులో ఉన్నారు. కొన్నేళ్ల క్రితం వరకు వారంతం సెలవుల్లో రిసార్ట్‌లకు లేదా విహారయాత్రలకు వెళ్లేవారు. మరికొందరు సమీపంలో ఉన్న సొంతూళ్లకు వెళ్లేవారు. ఇప్పుడా పరిస్థితి మారింది. ఎకరా లేదా రెండెకరాల స్థలంలో చిన్న ఇల్లు, చుట్టూ రకరకాల మొక్కలతో చిన్న తోట సోషల్ స్టేటస్‌కు కొత్త గీటురాయిగా మారింది.

తెలుగు రాష్ట్రాలకు చెందిన వివిధ రంగాల ప్రముఖులు, సినిమా స్టార్లు, రాజకీయ నాయకులు, బిల్డర్లు, వ్యాపారులు చాలా మందికి నగర శివార్లలో ప్రైవేట్ ఎస్టేట్లు, ఫామ్ హౌజ్‌లు ఉన్నాయి. ఇప్పుడు కొత్తతరం ఎంటర్‌ప్రెన్యూర్లు, పెద్ద స్థాయి ఉద్యోగులు, ఎన్ఆర్ఐలు నగరానికి దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ఎకరం నుంచి పది ఎకరాల వైశాల్యంలో తమ తాహతుకు, అభిరుచికి తగ్గట్లుగా ఫామ్‌హౌజ్‌లు ఏర్పాటు చేసుకుంటున్నారు. చుట్టు కాంపౌండ్‌వాల్, రకరకాల పళ్ల, కూరగాయల మొక్కలు, స్విమ్మింగ్‌పూల్, చిన్న డూప్లెక్స్, ఒక వాచ్‌మెన్ క్వార్టర్.. ఇవి చాలా ఫామ్ హౌజ్‌ల్లోని కామన్ ఫీచర్స్. భారీ ఎత్తున స్థలాలున్న వారు వరి, మొక్కజొన్న సాగుచేస్తున్నారు. కొందరు పూల తోటలు పెంచుతున్నారు. మరికొందరు పాలీహౌజ్‌లు, గ్రీన్‌హౌజ్‌లతో రకరకాల కూరగాయలను పండిస్తున్నారు.

సొంతంగా శ్రమించాల్సిన పనే లేదు.

చాలా మంది ఫామ్‌హౌజ్‌లు కొంటున్నవారిలో అర్బన్ ప్రాంతాల్లో పుట్టి పెరిగినవారు ఉంటున్నారు. వ్యవసాయంతో సంబంధం లేని కుటుంబాల నుంచి వచ్చినవారు ఉంటున్నారు. అలాంటి వారికోసం రియల్ ఎస్టేట్ ఏజెంట్లు, చిన్నస్థాయి రియల్టీ డెవలపర్లు ఫామ్‌హౌజ్‌ను డెవలప్ చేసే కాంట్రాక్టు తీసుకుంటున్నారు. మరికొందరు రెడీమేడ్ ఫామ్‌హౌజ్‌లను తయారు చేసి అమ్మకానికి పెడుతున్నారు. కొన్ని రియల్ ఎస్టేట్ సంస్థలు శివారు ప్రాంతాల్లో రెండువేలు, మూడువేల గజాల స్థలాల్లో చిన్న సైజు ఫామ్‌హౌజ్, చుట్టూ చిన్న తోటను అద్భుతంగా డెవలప్‌చేసి విక్రయిస్తున్నాయి. ఫామ్‌హౌజ్‌లు కూడా గేటెడ్ కమ్యూనిటీల్లా డెవలప్ అవుతున్నాయి. చాలా మంది సొంత అభిరుచికి అనుగుణంగా ఫామ్‌హౌజ్ డెవలప్ చేసుకోవడానికీ, ఆర్గానిక్ పద్ధతిలో తమకు ఇష్టమైన పండ్లు, కూరగాయలను సాగుచేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

పన్ను రాయితీలు అదనపు అట్రాక్షన్...

ఇటీవల బ్యాంకులలో డబ్బులు దాచుకోవడం కూడ ఇబ్బందిగా మారడంలో చాలా మంది ఫాంహౌజ్‌ల చుట్టు చక్కర్లు కొడుతున్నారు. వ్యవసాయ రాబడులకు పన్ను మినహాయింపు ఉండడంతో వీటికి మరింత ఆకర్షణ ఏర్పడింది. ఇటీవల కాలంలో ఫాంహౌజ్‌ల సంఖ్య భారీగానే పెరిగింది. శివార్లలోని శంకర్‌పల్లి, శంషాబాద్, మొయినాబాద్, చేవెళ్ల, వికారాబాద్, సంగారెడ్డి, మేడ్చల్, సరూర్‌నగర్, హయత్‌నగర్, ఘట్‌కేసర్, శామీర్‌పేట మండలాలలో ఈ ఫామ్‌హౌజ్‌లు అధికంగా కొంటున్నారు . ఈ మండలాల్లోనే ఫామ్‌హౌజ్‌ల రియల్ వ్యాపారం బాగా సాగుతుంది. నగర శివారు ప్రాంతంలో ఫాంహౌజ్‌లేని సెలబ్రిటీ, రాజకీయ నాయకుడు, వ్యాపారి లేడంటే అతిశయోక్తి కాదు. ఒకప్పుడు బాగా పేరొందిన వారికి మాత్రమే ఫామ్‌హౌజ్ ఉండేది. కాని నేడు అర ఎకరంలో కూడా ఫామ్‌హౌజ్ ఏర్పాటు చేసుకుంటున్న వారు ఉన్నారు.



కోసం

సెన్సెక్స్	నిఫ్టీ	బంగారం	వెండి	రూపాయి డాలర్	ముడి చమురు
33307.14 ▼44.43	10226.85 ▼15.80	30545 ▼90	38385	65.17 ▲25	64.58 ▲

ముంబై 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)



క్రికెటర్ విరాట్ కోహ్లిని ఉబెర్ ఇండియా ప్రచారకర్తగా నియమించుకుంది. ఉబెర్ భారత్‌లో బ్రాండ్ అంబాసిడర్‌ను నియమించుకోవటం ఇదే తొలిసారి అని ఉబెర్ ఇండియా ప్రెసిడెంట్ అమిత్ జైన్ తెలిపారు. విరాట్ ప్రచారం ఉబెర్‌కు మరింత ప్రాచుర్యం కల్పిస్తుందని ఈ సందర్భంగా జైన్ అన్నారు.

కొత్త ఇంజన్‌తో ఫోక్స్‌వ్యాగన్ పోలో

ధర రూ.5.41 లక్షలు

న్యూఢిల్లీ : జర్మనీకి చెందిన ఆటోమొబైల్ దిగ్గజం ఫోక్స్‌వ్యాగన్ కొత్త ఇంజన్‌తో పోలో కారును భారత మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. ఈ కారుకు మరింత శక్తిని అందించే 1.2 లీటర్ ఎంపిఐ పెట్రోల్ ఇంజన్‌ను అమర్చారు. ఈ కారు లీటర్ పెట్రోల్‌కు 18.78 కిలో మీటర్ల మైలేజ్ ఇస్తుంది. ఇప్పటివరకు 1.0 లీటర్ ఎంపిఐ ఇంజన్‌తో పోలో కార్లు మార్కెట్లో ఉన్నాయి. ఇప్పుడు దాని స్థానంలో కొత్త ఇంజన్‌తో కారును ప్రవేశపెట్టినట్లు ఫోక్స్‌వ్యాగన్ ప్రకటించింది. ఢిల్లీలో దీని ఎక్స్ షోరూమ్ ధర 5,41,800 రూపాయలు. ఈ కొత్త ఇంజన్ 56 కిలోవాట్ల పవర్‌ను, 95 న్యూటన్‌మీటర్ టార్క్‌ను అందిస్తుందని కంపెనీ తెలిపింది. ఈ కొత్త కారుతో తమ బ్రాండ్‌కు కొత్త గుర్తింపు తెచ్చామని, భారత కొనుగోలుదార్లకు మరింత మెరుగైన ఫీచర్లతో కొత్త కారును అందించామని ఫోక్స్‌వ్యాగన్ ప్యాసింజర్ కార్స్ ఇండియా డైరెక్టర్ స్టెఫెన్ నాప్ అన్నారు. ప్రస్తుతం భారత మార్కెట్లో ఫోక్స్‌వ్యాగన్... పోలో, వెంటో, జెట్టా, పసాత్, టిగ్వాన్ మోడళ్లను విక్రయిస్తోంది.



డాక్టర్ రెడ్డీస్ బొల్లారం ప్లాంట్‌పై ఎఫ్‌డిఎ 5 అభ్యంతరాలు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హైదరాబాద్ సమీపంలోని మెదక్ జిల్లా, బొల్లారం యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రెడియెంట్స్ (ఎపిఐ) ప్లాంట్‌పై అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి (యుఎస్ ఎఫ్‌డిఎ) ఐదు అభ్యంతరాలను లేవనెత్తిందని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ వెల్లడించింది. శుక్రవారం నాడు ఈ ప్లాంట్‌లో ఎఫ్‌డిఎ తనిఖీలు పూర్తి చేసి ఫామ్ 483 కింద ఈ ఐదు అభ్యంతరాలను వ్యక్తం చేసిందని తెలిపింది. ఎఫ్‌డిఎ లేవనెత్తిన అభ్యంతరాలన్నీ ప్రొసీజర్స్, ప్రాసెస్ నిర్వహణకు సంబంధించినవని తెలిపింది. వీటిపై నిర్దిష్ట సమయంలో ఎఫ్‌డిఎకు సమగ్రమైన నివేదికను అందించనున్నట్లు పేర్కొంది. బొల్లారం ప్లాంట్‌పై ఎఫ్‌డిఎ అభ్యంతరాలు తెలిపినట్టు కంపెనీ వెల్లడించటంతో స్టాక్ మార్కెట్లో డాక్టర్ రెడ్డీస్ షేరు ఇంట్రాడేలో 2.6 శాతం మేర పడిపోయింది. అనంతరం కోలుకుని చివరలో 0.70 శాతం నష్టంతో 2,130.45 రూపాయల వద్ద స్థిరపడింది.

రూ.3,000 కోట్ల సమీకరణకు ఎయిర్‌టెల్ సన్నాహాలు

న్యూఢిల్లీ : నాన్ కన్వర్టబుల్ డిబెంచర్ల ద్వారా 3,000 కోట్ల రూపాయలు సమీకరించేందుకు భారతి ఎయిర్‌టెల్ ప్రణాళికలు రచిస్తోంది. స్పెక్ట్రమ్ అవసరాలు తీర్చటం, రుణాల రీఫైనాన్సింగ్ కు ఈ మొత్తాలను వెచ్చించాలని భావిస్తోంది. ఈ నెల 13న జరిగే డైరెక్టర్ల సమావేశంలో నిధుల సమీకరణపై నిర్ణయం తీసుకోనున్నట్లు ఎయిర్‌టెల్ తెలిపింది. మార్కెట్ పరిస్థితులు, ఇతరత్రా అంశాలను పరిశీలించి పిదప అన్‌సెక్యూర్డ్, రేటెడ్, రిడీమబుల్, నాన్ కన్వర్టబుల్ (ఎన్‌సిడి) రూపంలో ఈ మొత్తాలను సమీకరించాలని చూస్తున్నట్లు భారతి ఎయిర్‌టెల్ వెల్లడించింది.

ఆర్‌కామ్ టెలికాం ఆస్తుల విక్రయానికి సిసిఐ ఆమోదం

న్యూఢిల్లీ : అప్పుల్లో కూరుకుపోయిన రిలయన్స్ కమ్యూనికేషన్స్ (ఆర్‌కామ్)కు ఊరట లభించింది. టవర్లు, ఆప్టిక్ ఫైబర్ కేబుల్, స్పెక్ట్రమ్ సహా ఇతర ఇన్‌ఫ్రా ఆస్తులను రిలయన్స్ జియోకు విక్రయించాలన్న ప్రతిపాదనకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) ఆమోదం తెలిపింది. గత ఏడాది డిసెంబరులో సోదరుడు ముకేశ్ అంబానీ సారథ్యంలోని రిలయన్స్ జియోకు ఈ ఆస్తులను విక్రయించేందుకు అనిల్ అంబానీ నేతృత్వంలోని ఆర్‌కామ్ ఒప్పందం కుదుర్చుకుంది. అయితే ఎంత మొత్తానికి ఈ ఆస్తులను విక్రయించనున్నదీ మాత్రం వెల్లడించలేదు. మార్కెట్ వర్గాల అంచనా ప్రకారం డీల్ సైజు 18,000 కోట్ల రూపాయల వరకు ఉండొచ్చని అంచనా.

ఈ ఏడాది రేట్ల పోటే

ఆర్‌బిఐ వైఖరిపై కేర్ రేటింగ్స్ అంచనా


ముంబై : పెరిగిపోయిన విత్తలోటు, అధిక స్థాయిల్లో కదలాడుతున్న చమురు ధరల కారణంగా ద్రవ్యోల్బణం పెరిగే ముప్పు పొంచి ఉన్నందు వల్ల వచ్చే విధాన సమీక్షలో ఆర్‌బిఐ రెపో రేటును 0.25 శాతం మేరకు పెంచే ఆస్కారం ఉన్నదని కేర్ రేటింగ్స్ అంచనా వేసింది. అయితే వడ్డీ రేట్ల నిర్ణయం కోసం ఆర్‌బిఐ ట్రాక్ చేసే వినియోగదారుల ధరల ద్రవ్యోల్బణం ఆర్‌బిఐ నిర్ణయించిన 6 శాతం పరిధిని దాటకపోవచ్చునని, అలా అని కనిష్ఠ పరిధి 4 శాతం కన్నా దిగువకు అవకాశాలు కూడా లేవని కేర్ తాజా నివేదికలో తెలిపింది.

విత్తలోటు పెరిగిపోవడం డిమాండు క్షీణించడానికి దారి తీసే అంశమని పేర్కొంది. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరలు పెంచడం, హెచ్‌ఆర్‌ఏ పెంపు, అధిక ఆయిల్ ధరలు సరఫరాలకు పొంచి ఉన్న ముప్పు గా తెలిపింది. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుంటే 2018 లో ఆర్‌బిఐ రెపో రేట్లు పెంచే ఆస్కారాన్ని కొట్టిపడేయలేమని పేర్కొంది. వరుసగా రెండేళ్ల పాటు వడ్డీ రేట్ల విషయంలో మెతకవైఖరి అవలంబించిన ఆర్‌బిఐ గత ఏడాది వైఖరిని న్యూట్రల్‌కు మార్చింది. వచ్చే ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో ద్రవ్యోల్బణం 5.1 శాతం నుంచి 5.6 శాతం మధ్య ఉండవచ్చని, ఆ తర్వాత తగ్గుముఖం పడుతుందని ఆర్‌బిఐ అంచనా వేస్తోంది. రుతుపవనాల తర్వాత మాత్రమే ద్రవ్యోల్బణం పై స్పష్టత వస్తుందన్నది కేర్ రేటింగ్స్ అభిప్రాయం.

సెన్సెక్స్‌కు ట్రంప్ సుంకాల దెబ్బ

ఆఖరి గంటలో పోటెత్తిన అమ్మకాలు

భారత్, చైనా సహా వివిధ దేశాల నుంచి దిగుమతయ్యే ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిగుమతి సుంకం పెంచడం భారత స్టాక్ మార్కెట్‌ను డిస్టర్బ్ చేసింది. రోజంతా లాభాల్లో కొనసాగిన ఇండెక్సులు ఈ వార్తతో ట్రేడింగ్ ముగింపులో డీలా పడ్డాయి. బిఎస్ఇ సూచీ సెన్సెక్స్ 44.43 పాయింట్ల నష్టంతో 33307 వద్ద, ఎన్ఎస్ఇ నిఫ్టీ 15.80 పాయింట్ల నష్టంతో 10226 వద్ద ముగిశాయి. దీంతో సెన్సెక్స్ వరుసగా రెండో వారం నష్టాల్లో ముగిసినట్లైంది. గత వారంతో పోల్చితే సెన్సెక్స్ ఈ వారం 739.80 పాయింట్లు (2.217 శాతం) నష్టంతో క్లోజైంది. మెటల్, బ్యాంకింగ్, ఐటి, ఫార్మా, హెల్త్‌కేర్, పవర్, ఆయిల్ అండ్ గ్యాస్, రియల్టీ, ఆటో కంపెనీల షేర్లలో అమ్మకాలు హోరెత్తాయి. టెక్, ఐటి, క్యాపిటల్ గూడ్స్ కంపెనీల షేర్లు మాత్రమే కొంత పాజిటివ్ లాభాలతో ముగిశాయి. 'గురువారం మార్కెట్ లాభాలతోనే ప్రారంభమైంది. అయితే ఎలాంటి సానుకూల అంశాలు లేకపోవడంతో ఇన్వెస్టర్లు అమ్మకాలకు దిగారు. ట్రంప్ దిగుమతి సుంకం పెంపుతో మెటల్ కంపెనీల షేర్లలో అమ్మకాలు హోరెత్తాయి. రూపాయి మారకం రేటు బలహీనపడటంతో ఒక్క ఐటి కంపెనీల షేర్లు మాత్రమే లాభాలతో ముగిశాయి' అని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ రీసెర్చ్ హెడ్ వినోద్ నాయర్ చెప్పారు. ఫిబ్రవరి రిటైల్ ద్రవ్యోల్బణం, పారిశ్రామిక ఉత్పత్తి సూచి (ఐఐపి) వివరాల కోసం మార్కెట్ ఆతృతంగా ఎదురు చూస్తోంది.



భారీ నష్టాల్లో మెటల్ కంపెనీల షేర్లు

ట్రంప్ నిర్ణయంతో మెటల్ కంపెనీల షేర్లలో అమ్మకాలు హోరెత్తాయి. దీంతో బిఎస్ఇలో సెయిల్ 6.40 శాతం, జిందాల్ స్టీల్ 5.24 శాతం, టాటా స్టీల్ 4.66 శాతం, నాల్కో 2.19 శాతం, ఎన్ఎండిసి 1.85 శాతం, వేదాంత 1.59 శాతం, హిందాల్కో 1.26 శాతం నష్టపోయాయి.

నిరాశ పరిచిన హెచ్‌జి ఇన్‌ఫ్రా షేరు

శుక్రవారం లిస్టయిన హెచ్‌జి ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్ కంపెనీ షేరు ఇన్వెస్టర్లను నిరాశపరిచాయి. ఒక్కో షేరును రూ.270 వద్ద జారీ చేయగా అదే ధర వద్ద లిస్టయింది. రోజంతా రూ.265-275 మధ్య ట్రేడైన ఈ షేరు చివరికి ఐదు పైసల స్వల్ప లాభంతో రూ.270.05 వద్ద క్లోజైంది.

కోలుకోని బ్యాంకింగ్ షేర్లు

పిఎన్‌బి కుంభకోణంతో బ్యాంకింగ్ షేర్లలో ప్రారంభమైన అమ్మకాల ఒత్తిడి శుక్రవారం కొనసాగింది. దీంతో బిఎస్ఇలో యాక్సిస్ బ్యాంక్ 2.85 శాతం, బ్యాంక్ ఆఫ్ బరోడా 2.12 శాతం, ఐసిఐసిఐ బ్యాంక్ 1.43 శాతం, ఎస్ బ్యాంక్ 1.41 శాతం, ఎస్‌బిఐ 1.40 శాతం, పిఎన్‌బి 1.24 శాతం నష్ట పోయాయి.



ముఠాలు కట్టొద్దు

సిమెంట్, ఉక్కు కంపెనీలకు గడ్కరీ హెచ్చరిక

న్యూఢిల్లీ : కంపెనీలు ప్రత్యేకించి సిమెంట్, ఉక్కు కంపెనీలు ముఠాలు కట్టే ప్రయత్నం చేయవద్దని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తీవ్రంగా హెచ్చరించారు. అలాంటి ముఠాలు కట్టి ధరలు పెంచినట్టయితే తీవ్ర చర్యలకు సిద్ధం కావలసి ఉంటుందన్నారు. మౌలిక వసతుల రంగంలో కార్యకలాపాలు పెరిగిన నేపథ్యంలో ప్రాజెక్టుల నాణ్యతతో రాజీ పడకుండానే వ్యయనియంత్రణకు సహాయకారిగా ఉండే కొత్త టెక్నాలజీపై దృష్టి సారించాల్సి ఉంటుందని ఆయన అన్నారు. వివిధ రంగాల్లో కార్యకలాపాలు సాగిస్తున్న కంపెనీలు ధరలు పెంచేందుకు ముఠాలు కట్టి కృత్రిమ కొరత సృష్టిస్తున్నాయని చెబుతూ ఇటీవల సిమెంట్ ధరలు పెరిగిన విషయం గడ్కరీ ప్రస్తావించారు. ఆయా కంపెనీలు చెల్లించే రాయల్టీ గాని, కార్మికుల వేతనాలు గాని పెరగకపోయినా ధరలు పెరిగిపోయాయని ఆయన అన్నారు.

కంపెనీలు లాభాలు ఆర్జించడం ప్రభుత్వానికి అభ్యంతరకరం కాదని, కాని లాభార్జన హేతుబద్ధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. అవకాశాన్ని దోపిడీగా మలుచుకుంటే మాత్రం ప్రభుత్వం దానిపై తీవ్రంగా ఆలోచించి పరిస్థితి అదుపులోకి తెచ్చేందుకు చర్యలు తీసుకుంటుందని గడ్కరీ చెప్పారు.

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 4.14(3.96)597500
ADITYA SPIN. 8(8)1000
AGRO TECH FO 623.55(625)1282
AISHWARYA TE 5.75(5.51)20091
ALPHAGEO (I) 760(773.95)1753
ALU FLUORIDE 108.65(108.85)4537
AMAR RAJA BA 793.5(794.45)22615
ANDHRA BANK 38.5(39.5)350339
ANDHRA CEMEN 10.13(10.25)19441
ANDHRA PETRO 57.65(54.95)142039
ANJANI PORTL 177.05(181.35)186
ASTRA MICRO 85.05(85.85)37679
AUROB.PHARMA 592.45(588.95)121332
AVANTEL LTD 524(529.55)2824
AVANTI FEEDS 2357.7(2329.55)9561
B.N.RATHI SE 39.05(39.5)548
BALAJI AMINE 576(597.5)11499
BAMBINO AGRO 234(242.7)512
BARTRONICSIN 11.8(12.03)18513
BHAGIRA.CHEM 289(284.75)550
BHAGYA INL 47.15(48.9)48123
BHARATFIN 1032.3(1033.5)20474
BNR UDYOG 30.5(28.7)271
CAMBRIDGE 73.15(74.6)4826
CCHHL 13.43(13.45)24284
CCL PRODUCTS 289.15(293.9)4169
CELESTIAL 15(14.85)8333
CIL SECURITS 25.65(26.55)1824
COROM INTER 510.2(521.95)8677
CUBEX TUBING 23.75(24.95)2084
CYBERMATE 2.83(2.84)23064
CYIENT 621.9(620.9)4229
DANLAW TECH. 73(69.85)2497
DECAN CEMENT 541(540.35)178
DHAN ROTO SP 50(50.4)1934
DIAMONPOWER 11.95(12.27)47006
DIVI'S LAB. 996.45(1001.2)16058
DQ ENT 12.81(13.05)1622584
DR.REDDY'S 2130.45(2145.5)32295
EMPEE SUGARS 3.72(3.91)9332
EVEREST ORG. 143(140.15)3
FACOR ALLOYS 2.75(2.77)61604
FIRSTOBJ 15.55(15.85)2100
GATI LTD. 100.95(100.95)64242
GAYATRI PROJ 201.35(206.55)11165
GENNEX LAB 3.89(3.86)215902
GMR INFRASTR 17.1(17.35)1998064
GODAVARI DRU 34(34.35)25
GOLDST INFRA 197.05(197.5)11794
GOLDSTONE EN 13.65(13.47)26012
GRANULES (I) 107.2(108.15)105378
GVK POWERINF 14.65(14)1301375
HBL P SYS 49.6(51.15)82799
HERITGFOOD 694.2(686.05)541
HIND.FLUROCA 10.01(10.5)3399
HINDUSTN BIO .7(.7)1500
I.C.S.A. IND 3.1(3.1)4512
IKF TECHNO .62(.63)42877
INCAP LTD. 80(81.3)1979
IPAPPM 289.65(289.45)4414
IVRCL LTD 3.9(4.1)186797
KAKATIYA CEM 268.65(263.3)1437
KALLAM SPG. 31.5(31.25)93261
KAVERI SEED 479.9(474.55)31004
KCP LTD 117.25(116.85)6286
KERNEX MICRO 38.2(38.35)1360
KNR CONST 295(296.45)8815
KREBS BIOCHM 209.2(199.65)3170
LANCO INFRA 1.06(1.1)1017870
LOKESH MACH 58.65(61)15669
LOTUS CHOC 50.35(51.45)5585
MADHUCON PRJ 23.95(24.95)25522
MOLD-TEK TEC 55.5(54.85)5205
MOSCHIP SEMI 28.55(29.35)72043
MSR INDIA 49.4(49.75)79568
N C L IND. 219.05(207.1)58915
NACLIND 38.8(38.3)9493
NATCO PHARM 721.05(717.15)22466
NCC 117.95(120.1)347786
NEHA INTER. 6.59(6.88)18743
NETTLINX LTD 80.4(73.3)61501
NEULAND LAB. 715(698.25)1465
NIHAR INFO 12.25(12.6)13
NILE LTD. 726.95(734)7145
NTL 3.56(3.73)932
OIL COUNTRY 37.7(38.7)7024
PADMALAYA TE 3.8(3.99)14344
PALRED 73.75(71.65)1516
PANYAM CEMEN 44.05(42.6)11726
PENNAR STEEL 55.25(54)115778
PFL INFOTECH 8.81(8.4)1645
PHYTOCHEM I. 60.9(61.8)3411
PITTI LAMIN. 86.7(88.1)13080
POKARNA LTD 198.2(198.9)3116
PRAJAY ENGS. 13.05(12.62)41986
PREMIER EXPL 361(365.1)1853
PRISM CEMENT 115.9(119.65)65114
RAIN 388.5(381.9)393128
RAJ PACKAGIN 35.1(35)4262
RAJVIR IND 43.55(48)201
REG.CERAMIC 5.93(5.65)5
RESTILE CER. 6.6(6.57)5632
SAGAR CEM. 921.8(921.25)315
SAMKRG PIST. 290.8(284.25)3709
SAMPRE NUTRI 53.4(55)3516
SANGHI IND. 110.85(112.3)67362
SATVAH.ISPAT 19.95(20.75)33747
SAVEN TECHNO 27(26)46473
SMPL 1.29(1.35)29700
SMS PHARMACE 76.25(77.8)7433
SREE RAYALA 152.1(155.45)1727
STEEL EXCH 24.4(25.65)19086
SUJANA INDUS .81(.85)3301
SURANATP 4.9(5)1775
SURYACHAKRA .9(.9)57245
SURYAMBA SP 74.9(71.9)31
SURYAVA SPIN 6.06(6.35)37
SURYLAK.COTT 73(73.5)3596
SUVEN LIFE S 176.85(174.45)61150
TAJ GVK HOTL 151.7(153.4)6444
TANLA 33.45(33.95)37720
TRANSCORP IN 32(31.85)9209
TRANSGENE BI 2.35(2.47)7592
TRANSPORT CO 261.95(270.9)3142
USHER AGRO 5.31(5.57)2737
VICEROY HOTE 14(14.25)24517
VIJAY TEXTIL 45.3(47.65)6312
VIMTA LABS 194.35(198.35)3067
VIRAT CRANE 56.05(55.75)7078
VIRINCHI 105.65(108.25)32220
VISAKA IND. 639(657.95)12672
VISTA PHARMA 42.65(44.1)35709
VIVIMED LABS 71.9(70.5)126803
VST INDUS. 2989.2(2926.4)160
WATERBASE 273.95(275)135338
XLENERGY 2.49(2.53)1001
YBRANTDIGI 4.99(5.08)188484
ZEN TECH 132.45(121)164585
ZENOTECH 37.7(38.75)54473

ఎన్ఎస్ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా

AARTIDRUGS 558.85(558.6)15094
AARTIIND 1168(1165.9)19272
ABAN 156.7(156.6)661761
ABB 1437.7(1425.75)157434
ABFRL 144.1(147.7)444968
ABGSHIP 9.45(9.05)224786
ACC 1531.85(1544.95)289181
ADANIENT 156.1(168.95)17088755
ADANIPORTS 377.9(387.95)5352078
ADANIPOWER 25.45(26.1)15513863
ADANITRANS 182.75(177.5)1162366
AEGISCHEM 243.1(244.2)177872
AHLUCONT 368.6(366.3)6064
AIAENG 1446.3(1425.8)8921
AJANTPHARM 1321.65(1352.8)112163
AKZOINDIA 1756.1(1771.15)2718
ALBK 45.45(46.5)7020500
ALLCARGO 159.65(161.25)211354
ALOKTEXT 2.9(2.95)3746819
AMARAJABAT 793.7(794.05)492436
AMBUJACEM 235.4(236.25)1257500
AMTEKAUTO 24.85(23.7)178071
ANANTRAJ 50.45(50.9)653095
ANDHRABANK 38.55(39.4)4141137
APARINDS 761.3(770.85)2084
APLLTD 532.55(544.45)31020
APOLLOHOSP 1149.05(1162.7)294431
APOLLOTYRE 260(260)2986138
ARVIND 388.95(396.95)986070
ASHIANA 158.15(162.25)95548
ASHOKA 226.2(228.15)594632
ASHOKLEY 147(144.15)30193142
ASIANPAINT 1129.1(1127.6)1158526
ASTRAL 865.25(845.75)36086
ASTRAZEN 984.1(980.95)4950
ATUL 2639(2615.1)9664
AUROPHARMA 592.45(589.2)2685763
AVANTIFEED 2362.05(2328.5)70968
AXISBANK 505.35(520.55)4955525
BAJAJ-AUTO 2935.4(2923.9)205178
BAJAJCORP 472.55(465.8)20987
BAJAJELEC 565.8(564.75)359559
BAJAJFINSV 4966.25(4864.6)140074
BAJAJHIND 10.75(10.85)2287797
BAJAJHLDNG 2728.8(2727.75)3598
BALKRISIND 1038.45(1022.75)170800
BALLARPUR 13.25(12.8)1509156
BALMLAWRIE 224(223.45)84280
BALRAMCHIN 85.1(89.95)9159051
BANKBARODA 131.55(134.35)10445844
BANKINDIA 97.65(99.65)7189203
BASF 2060.5(2052.65)24003
BATAINDIA 707.75(715.25)577608
BBTC 1346.65(1352.15)132463
BEML 1110.55(1137.3)2250879
BERGEPAINT 247.2(246.45)194762
BFUTILITIE 402.1(410.75)320985
BGRENERGY 107.3(109)39061
BHARATFIN 1034(1037.5)224421
BHARATFORG 747.8(748.45)604663
BHARTIARTL 402.15(401.3)4590422
BHEL 86.15(86.1)9925102
BHUSANSTL 44.15(47.15)6092766
BIOCON 595.15(600.2)2643286
BIRLACORPN 804.7(810.65)23286
BLISSGVS 184.35(180.3)96214
BLUEDART 4229.1(4264.1)23524
BLUESTARCO 797.6(781.85)82608
BOMDYEING 242.8(240.25)4633394
BOSCHLTD 18203.55(18094.8)7157
BPCL 439.4(442.2)3712782
BRFL 49.3(51.85)161142
BRIGADE 272.2(270.05)28287
BRITANNIA 4841.8(4848.4)188502
CADILAHC 384.2(388.9)451894
CANBK 235.45(251.15)10847515
CAPF 643.95(639.1)853655
CARERATING 1350.5(1327.2)11340
CASTEXTECH 4.6(4.4)1332187
CASTROLIND 204.4(202.75)1980084
CCL 290.1(293.95)117122
CEATLTD 1546.5(1544.3)447723
CENTRALBK 75.25(67.6)14051600
CENTURYPLY 325.9(323.45)117509
CENTURYTEX 1134.3(1171.3)500864
CERA 3145.45(3199.45)17024
CESC 981.8(984.25)320007
CHAMBLFERT 153.15(152.25)694389
CHENNPETRO 341.85(344.35)277350
CHOLAFIN 1402.45(1425.4)214542
CIPLA 571.05(578)1149194
CLNINDIA 543.5(544.4)13307
COALINDIA 304.05(305.5)2136347
COLPAL 1037.65(1037.05)372138
CONCOR 1248.7(1250.6)321044
COROMANDEL 510.3(523.4)118959
CORPBANK 29.6(30.75)426146
COX&KINGS 253.05(255.3)58297
CRISIL 1961.8(1936.4)11444
CUB 179.95(180)897827
CUMMINSIND 776.75(783.4)85237
CYIENT 622.2(620.4)55377
DABUR 327.25(325.05)1796651
DALMIABHA 2740.55(2725.2)160304
DBCORP 332.95(322.1)21937
DBREALTY 52.2(51.9)411068
DCBBANK 160.5(161.85)1234293
DCMSHRIRAM 488.95(526.65)278310
DEEPAKFERT 311.85(316.45)130934
DELTACORP 314.9(312.45)1942351
DEN 93.15(94.85)270664
DENABANK 18.75(18.85)956963
DHANUKA 583(600.5)21298
DHFL 496.25(494.45)4104359
DISHTV 66.3(68.15)3002088
DIVISLAB 998.7(1002.7)371889
DLF 211.35(218.4)5137684
DREDGECORP 654.15(661.9)217503
DRREDDY 2129.9(2143.4)470814
DYNAMATECH 1734(1690)5755
ECLERX 1384.6(1357.2)10661
EDELWEISS 260.15(260.25)1014769
EICHERMOT 27963.85(27711.85)28679
EIDPARRY 300.15(300.45)181837
EIHOTEL 173.95(171.95)142157
ELECTCAST 28.75(28.3)307995
ELGIEQUIP 285.1(286.4)9195
EMAMILTD 1084.5(1090.5)33272
ENGINERSIN 162.5(162.45)939030
EROSMEDIA 174.95(179.15)451632
ESCORTS 851.45(855.35)501428
ESSDEE 53.7(54.15)12416
ESSELPACK 252.5(254.3)49425
EVEREADY 376.7(372.05)35574
EXIDEIND 210(209.15)1789966
FCONSUMER 52.9(53.7)2719942
FDC 282.45(285.75)108181
FEDERALBNK 94(93.05)14174536
FINCABLES 699.95(713.2)168458
FINPIPE 632.45(635)16190
FLFL 393.25(395.15)28881
FORTIS 145.4(148.15)12833958
FSL 48.65(49.85)5790366
GAIL 436.9(436.45)2011796
GATI 101.1(101.15)347489
GDL 204.3(199.5)58908
GEPIL 845(819.4)12173
GESHIP 351.9(356.45)25870
GET&D 387.45(386.9)64897
GILLETTE 6571.45(6643.8)3089
GLAXO 2272.8(2286.25)7381
GLENMARK 533.15(552.95)1032077
GLOBOFFS 26.35(26.7)35203
GMDCLTD 125.95(130.3)248741
GMRINFRA 17.1(17.35)25653611
GODFRYPHLP 804.65(808.7)45464
GODREJCP 1072.85(1067.1)248743
GODREJIND 547(550.45)233343
GODREJPROP 741.9(751.6)39536
GPPL 143.3(141.2)127145
GRANULES 107.2(108.5)1448268
GREAVESCOT 119.8(119.65)249307
GREENPLY 327.15(327.35)33647
GRINDWELL 510.5(515.5)30979
GRUH 548.9(538)215828
GSFC 119.85(122)1170426
GSKCONS 6626.75(6590)7295
GSPL 200.15(200)638105
GUJFLUORO 781.4(778.1)29005
GUJGASLTD 855.7(872.6)19755
GULFOILLUB 963.9(942.45)6326
GVKPIL 14.65(14)4070428
HATHWAY 34.7(34)379612
HAVELLS 503.25(502.55)525582
HCC 31.1(31.4)4771122
HCL-INSYS 53.55(55.45)1832191
HCLTECH 943(950.65)732364
HDFC 1818.6(1798.75)3000976
HDFCBANK 1851.05(1852.85)1027027
HDIL 42.2(42.25)6998900
HEIDELBERG 148.75(150.75)273056
HEROMOTOCO 3586.35(3586.7)272293
HEXAWARE 362.6(358.35)920093
HFCL 26.25(26.9)4173266
HIMATSEIDE 334.25(329.4)36125
HINDALCO 220.2(222.7)13433660
HINDCOPPER 63.65(64.55)1195667
HINDPETRO 357.05(360.55)2385578
HINDUNILVR 1300.75(1293.15)852176
HINDZINC 313.3(313.85)3300536
HMT 30.3(31)1445
HMVL 230.55(228.1)14611
HONAUT 15861.45(15946.05)573
HOTELEELA 17.5(17.6)359261
HSIL 409.05(415.15)23436
HTMEDIA 85.95(87.9)291854
IBREALEST 200.7(199.05)5552157
IBULHSGFIN 1199.2(1206.35)1180577
ICICIBANK 292.7(296.95)12489587
ICRA 3758.45(3759.55)2307
IDBI 70.7(74.8)45432902
IDEA 78.85(79.65)7295139
IDFC 49.05(48.75)6917381
IFBIND 1332.65(1330.2)11875
IFCI 21.2(21.05)18932191
IGARASHI 803.7(806.35)41542
IIFL 809.6(794.1)826883
IL&FSTRANS 67.6(67.2)116792
INDHOTEL 128.6(129.45)1407221
INDIACEM 145.15(147.55)2423623
INDIANB 278.45(281.2)2201364
INDOCO 240.8(253.35)32783
INDUSINDBK 1697.55(1694.15)1281268
INEOSSTYRO 879(889.45)3089
INFRATEL 333.15(331.2)5488752
INFY 1163.4(1156.65)2110482
INGERRAND 710.85(711.45)7231
INOXLEISUR 267.35(257.55)360791
INOXWIND 120.4(121.3)75710
INTELLECT 177.35(177.9)329668
IOB 18.15(18.1)702203
IOC 385.5(382.1)5655780
IPAPPM 289(289.7)20606
IPCALAB 679.8(667.3)383744
IRB 214.7(215.5)684383
ITC 259.25(258.85)6110339
J&KBANK 61.05(61.6)483486
JAGRAN 164.6(158.85)184930
JAICORPLTD 128.7(133.5)1668152
JBCHEPHARM 300.6(306.95)16564
JBFIND 138.75(141.2)47533
JCHAC 2364(2358.5)6010
JETAIRWAYS 688.35(693.65)3399667
JINDALPOLY 331.6(337.15)27307
JINDALSTEL 222.25(234.7)16358023
JISLJALEQS 104.05(105.25)9541825
JKCEMENT 1004.35(1013.65)31414
JKIL 284.45(285.7)91237
JKLAKSHMI 419.05(414.1)77550
JKTYRE 153.4(153.95)880261
JMFINANCIL 129.1(133.45)613894
JPASSOCIAT 13.95(14.6)58639925
JPINFRATEC 9.95(10.45)4730384
JPPOWER 5.15(5.2)2273457
JSWENERGY 78.8(79.5)1083422
JSWHL 1641.6(1626.2)24245
JUBILANT 795.6(800.05)789621
JUBLFOOD 2060.3(2010.45)1376180
JUSTDIAL 421.95(436.9)1764723
JYOTHYLAB 352.6(347.15)20142
KALPATPOWR 465.7(463.15)111973
KANSAINER 484.7(489.05)115205
KEC 401.65(410.65)463736
KESORAMIND 115.3(116.9)242136
KIRLOSENG 360.25(362.1)6993
KITEX 246.7(244.8)52201
KOLTEPATIL 320.65(324.45)130474
KOTAKBANK 1082.45(1082.3)1644991
KPIT 210.15(210.3)1629574
KRBL 440.5(466.7)1012041
KSCL 480.15(473.8)688478
KSK 9(8.6)4655457
KTKBANK 115.55(117.7)3055027
KWALITY 86.5(85.55)2460678
L&TFH 160(158.6)5830204
LAKSHVILAS 99.5(101.1)596972
LAOPALA 639.2(634.7)11070
LAXMIMACH 6428.85(6477.65)4160
LICHSGFIN 483.3(484.1)2270801
LITL 1.05(1.1)3197163
LT 1290.5(1283.8)2508919
LUPIN 764.5(771.15)813679
M&M 728.5(726.65)2191343
M&MFIN 419.95(419.05)1785116
MAGMA 150.85(152.9)45032
MAHINDCIE 229.45(223.55)122837
MAHLIFE 435.5(443.95)15914
MANAPPURAM 102.5(104.6)2257009
MANPASAND 374.3(378.95)64701
MARICO 308.6(303.3)856594
MARKSANS 35.95(35.8)1606325
MARUTI 8660.6(8729.35)323450
MAYURUNIQ 519.4(517)43202
MCDOWELL-N 2978.25(3001.7)550352
MCLEODRUSS 154.3(153.85)184756
MERCK 1500.15(1494.8)9723
MHRIL 296.3(294.15)67143
MINDACORP 175.05(177.1)130152
MINDTREE 813.85(817.2)1201294
MMTC 45.85(46.2)678369
MOIL 203.45(205.3)266065
MONSANTO 2559.7(2597.5)7088
MOTHERSUMI 317.15(316.25)2524956
MOTILALOFS 1124.15(1113.35)369508
MPHASIS 825.1(833.2)183187
MRF 70781.65(70204.4)5005
MRPL 115.65(117.25)520993
MTNL 20.3(20.75)946379
MUTHOOTFIN 370.65(381.3)608392
NATCOPHARM 719.4(715.55)370543
NATIONALUM 62.5(63.95)5000848
NAUKRI 1269.9(1204.45)34196
NAVKARCORP 156.85(157.6)112388
NCC 118.1(120.3)4022449
NETWORK18 49.8(51.3)744130
NHPC 26.85(26.7)5791671
NIITTECH 879.25(879.05)415572
NITINFIRE 5.2(5.4)141326
NLCINDIA 97.3(97)94554
NMDC 121.9(124.05)2082157
NTPC 164.4(165.3)3737738
OBEROIRLTY 524.8(497.6)1001890
OFSS 3892.1(3871.45)7506
OIL 320.85(326.55)601955
OMAXE 226.4(226.65)523033
ONGC 179.9(180.15)2053847
ORIENTBANK 91.25(94.25)6383035
ORIENTCEM 148.45(150.5)586978
ORISSAMINE 1655.45(1658.1)2733
PAGEIND 21504.55(20632.2)29256
PARSVNATH 16.6(17.45)547103
PCJEWELLER 337.4(335.4)3071689
PEL 2362.6(2331.5)343028
PERSISTENT 820.35(833.8)80582
PETRONET 230.7(235.4)2457714
PFC 93.1(91.9)7680222
PFIZER 2196.9(2197.35)9544
PFS 26.9(27.05)1216894
PGHH 9402.7(9291.3)3662
PHOENIXLTD 699.05(701.2)226279
PIDILITIND 878.7(872.25)238316
PIIND 861.55(856)89745
PNB 95.6(96.65)30239013
POLARIS 472.05(472.25)11557
POWERGRID 192.9(195.4)5561479
PRAJIND 78.2(80.75)663746
PRESTIGE 304.85(299.4)258582
PRISMCEM 115.75(120)313609
PTC 90.2(91.4)2163833
PUNJLLOYD 17.7(18)1001227
PURVA 143.6(144.15)359603
PVR 1320.95(1305.1)191661
RADICO 321.4(319.7)1355183
RAIN 389.45(382.6)3495210
RAJESHEXPO 805.15(813.9)85368
RALLIS 229.45(225.85)116582
RAMCOCEM 725.9(729.4)257237
RAMCOSYS 421.45(425.65)17755
RATNAMANI 896.3(916.65)2704
RAYMOND 901.75(906.55)458369
RCF 75.4(76.45)1958962
RCOM 22.7(25.1)106099484
RECLTD 128.15(125.7)5970140
REDINGTON 136.65(138.25)267234
RELAXO 611.3(615.35)4754
RELCAPITAL 410.9(420.75)4616276
RELIANCE 913.1(911.45)4863577
RELINFRA 416.8(427)2825255
RENUKA 15.55(15.55)12232597
REPCOHOME 547.6(549.35)177837
RIIL 421.65(431.75)383704
RKFORGE 751.2(730.85)38320
RNAVAL 33.85(35.05)4066091
ROLTA 62.55(61.1)2043966
RPOWER 38.25(39.95)5826910
RTNPOWER 5.75(5.45)12838062
RUCHISOYA 17.05(17.3)753664
SADBHAV 381.45(383)227805
SADBHIN 129.75(130.8)120346
SAIL 69.5(74.3)30055967
SANOFI 5089.05(5100.45)3574
SBIN 253.25(256.8)21536191
SCHAEFFLER 5330.55(5294.7)19894
SCHNEIDER 109.35(111.6)349581
SCI 63.5(64.15)730942
SHARDACROP 385.2(384.25)5839
SHILPAMED 445.85(407.05)184582
SHK 275.15(272.1)43224
SHOPERSTOP 533.15(534.25)92642
SHREECEM 16000.75(16098.7)25369
SHRIRAMCIT 1973.55(1965.45)6828
SIEMENS 1085.8(1102.1)286031
SIMPLEXINF 564.8(561.65)4549
SINTEX 18.4(18.35)2866525
SITINET 15.75(16.3)769031
SJVN 34.85(32.8)1672573
SKFINDIA 1743.35(1719.25)1883
SMLISUZU 782.65(793.9)8998
SNOWMAN 47.9(49)316886
SOBHA 552.25(548.8)140037
SOMANYCERA 651.6(660)9231
SONATSOFTW 319.55(317.25)426273
SOUTHBANK 24.95(25.15)13891602
SPARC 405(409.75)229591
SREINFRA 77.85(78.8)1060683
SRF 1853.35(1849.3)172275
SRTRANSFIN 1338.7(1326.25)593989
STAR 661.15(659.45)224277
STCINDIA 140.2(142.95)39992
SUNDARMFIN 1663.2(1668.15)9769
SUNDRMFAST 574.05(568.1)277902
SUNPHARMA 506.8(514.6)4996423
SUNTV 879.3(898.4)1641001
SUPREMEIND 1196.7(1195)14699
SUVEN 176.45(174.4)228572
SUZLON 11(11.5)25719036
SWANENERGY 187.9(192.95)249006
SYMPHONY 1794.55(1798.75)12834
SYNDIBANK 54.35(55.75)3436237
SYNGENE 578.4(577.05)56742
TAKE 164.8(161.65)105102
TATACHEM 686.9(695.05)558095
TATACOFFEE 122.4(123.85)383982
TATACOMM 620(616.7)518290
TATAELXSI 1002.35(1001.95)246935
TATAGLOBAL 268.35(273.4)1614381
TATAMOTORS 341.5(345.15)5519224
TATAMTRDVR 192.75(194.9)1058447
TATAPOWER 80(79.9)5486959
TATASPONGE 988.8(1011.15)97046
TATASTEEL 606.75(635.9)18096367
TBZ 96.5(96.85)175074
TCS 3034.1(3003.95)936218
TECHM 619.2(607.2)2095483
TECHNO 359.8(352.3)46418
TEXRAIL 87.8(88.8)1651546
THERMAX 1156.9(1165)5603
THOMASCOOK 259.75(258.1)353798
TIDEWATER 6251.45(6249.15)843
TIMKEN 755.6(760.85)12492
TITAN 819.1(817.7)1061685
TNPL 353.1(350.15)54760
TORNTPHARM 1329.8(1317.8)372963
TORNTPOWER 252.25(254.9)703784
TREEHOUSE 10.2(9.85)107233
TRIDENT 67.05(66.75)337897
TRITURBINE 113.9(114.15)25501
TTKPRESTIG 6664.35(6663.05)3134
TTML 5.75(5.75)587639
TV18BRDCST 62.8(61.15)12438579
TVSMOTOR 646.15(646.5)731117
TVSSRICHAK 3495(3580.1)5614
TVTODAY 450.55(449.8)33825
UBL 1016.8(1025.3)192726
UCOBANK 23.95(24.45)392567
UFLEX 342.65(349.75)76383
ULTRACEMCO 4079.85(4119.9)135949
UNICHEMLAB 333.95(329.9)50248
UNIONBANK 93.45(96.25)4805217
UNITECH 6.3(6.45)23033123
UPL 712.15(710.8)1168118
VAIBHAVGBL 690.15(675.85)28725
VAKRANGEE 195.75(186.55)7467024
VEDL 304.15(308.4)13854157
VIDEOIND 13.35(12.75)552768
VIJAYABANK 53.35(51.6)1080754
VINATIORGA 784.3(787.5)8391
VIPIND 327(340.85)286434
VOLTAS 629.4(630.95)1181583
VRLLOG 402.7(406.2)125458
VSTIND 2968.7(2945.05)755
VTL 1316(1325.75)17600
WABAG 500.1(478)656353
WABCOINDIA 7715.05(7725.6)1276
WELCORP 165.8(165.7)221134
WELSPUNIND 61.05(60.6)943931
WHIRLPOOL 1532.2(1509.85)83094
WIPRO 285.05(285.2)1005546
WOCKPHARMA 749.05(762.7)1236013
WONDERLA 361.15(360.45)23597
ZEEL 568.5(563.5)1112161
ZEELEARN 37.85(37.75)234825
ZENSARTECH 889.7(898.75)5936
ZYDUSWELL 1255.25(1223.4)17183

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	ప్రొద్దుటూరు	చెన్నై
24 క్యారెట్లు	31,360	31,370	31,340	31,350	30,500
క్రితం ముగింపు	31,640	31,550	31,560	31,400	30,710
22 క్యారెట్లు	29,040	29,100	28,830	28,980	29,050
క్రితం ముగింపు	29,300	29,250	29,030	29,180	29,250
వెండి (కిలో)	39,400	39,800	39,300	39,500	41,500
క్రితం ముగింపు	39,900	40,200	39,600	40,000	41,800

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్

హైదరాబాద్	68.00	విజయవాడ	68.00
కరీంనగర్	69.00	గుంటూరు	68.00
వరంగల్	68.00	ఒంగోలు	70.00
మహబూబ్‌నగర్	68.00	చిత్తూరు	67.00
కర్నూలు	68.00	నెల్లూరు	67.00
విశాఖపట్నం	72.00	అనంతపురం	71.00
గోదావరి	68.00		

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 3.90 నెక్ (100 గుడ్లు)

హైదరాబాద్	330.00	చిత్తూరు	378.00
వరంగల్	332.00	చెన్నై	385.00
విజయవాడ	320.00	నమక్కల్	370.00
గోదావరి	320.00	బెంగళూరు	375.00
విశాఖపట్నం	330.00	ముంబై	370.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో..)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	59.22	68.67
పౌండ్	81.74	94.80
యూరో	72.89	84.54
ఆస్ట్రేలియా డాలర్	46.09	53.33
బ్రహెయిన్ దినార్	160.39	183.80
కువైట్ దినార్	179.27	223.24
ఒమని రియాల్	157.07	179.69
సౌదీ రియాల్	15.75	18.66
సింగపూర్ డాలర్	44.92	53.20
యుఎఇ దిరమ్	16.12	18.84

వోల్వో కార్ల ధరల్లో 5 శాతం వరకు పెంపు!

న్యూఢిల్లీ : వోల్వో కార్స్ ఇండియా తన కార్ల ధరలను 5 శాతం వరకు పెంచేందుకు రెడీ అవుతోంది. బడ్జెట్‌లో దిగుమతి సుంకాన్ని పెంచిన నేపథ్యంలో ఈ మేరకు కార్ల ధరలను సవరించనున్నట్టు కంపెనీ పేర్కొంది. కొత్తగా దేశంలోకి తెచ్చే కార్లపై దిగుమతి సుంకం పడుతుందని, ఈ మేరకు కార్ల ధరలు పెరుగుతాయని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ చార్లెస్ ఫ్రంప్ తెలిపారు. దిగుమతి సుంకం పెంపు కారణంగా స్వల్పకాలంలో ఆటోమొబైల్ పరిశ్రమపై ప్రభావం ఉంటుందని చార్లెస్ అన్నారు.

పన్నుకు పన్ను

17 దేశాలతో ట్రంప్ వాణిజ్య యుద్ధం



- ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై భారీగా సుంకాలు
- జాతీయ భద్రత పేరుతో బాదుడు
- మీరు తగ్గిస్తే మేమూ తగ్గిస్తామని బేరాలు

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పని చేశారు. కన్నుకు కన్ను.. పన్నుకు పన్ను అంటూ భారత్, చైనాతో సహా 17 దేశాలపై కొత్త వాణిజ్య యుద్ధానికి తెరతీశారు. దిగుమతి అయ్యే ఉక్కుపై 25 శాతం, అల్యూమినియంపై 10 శాతం సుంకం విధించారు. ప్రతీకార చర్యలు తప్పవన్న చైనా, ఇయు, మిత్ర దేశాల హెచ్చరికలను ఏమాత్రం పట్టించుకోలేదు. అమెరికా ఆర్థిక, జాతీయ భద్రత కోసమే ఈ చర్య తీసుకున్నట్టు తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. మరో 15 రోజుల్లో ఈ నిర్ణయం అమలులోకి రానుంది. పొరుగునే ఉన్న కెనడా, మెక్సికో దేశాలకు మాత్రం, ఈ సుంకాల పెంపు నుంచి కొద్దిగా మినహాయింపు ఇచ్చారు. అది కూడా ఉత్తర అమెరికా స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (నాఫ్టా)పై చర్చలు ఒక కొలిక్కి వచ్చే వరకు మాత్రమే. అయినా ట్రంప్ సర్కార్ నిర్ణయంపై కెనడా అసంతృప్తి వ్యక్తం చేసింది. జపాన్ కూడా ట్రంప్ ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించింది. దీనివల్ల రెండు దేశాల ఆర్థిక సంబంధాలు దెబ్బతింటాయని హెచ్చరించింది.

మిత్రులకూ మినహాయింపు లేదు

అమెరికాతో వ్యూహాత్మక భాగస్వామ్య బంధం ఉన్న భారత్, ఇయు, జపాన్, బ్రిటన్ దేశాలకూ ఈ సుంకాల పెంపు నుంచి మినహాయింపు లేదని ట్రంప్ స్పష్టం చేశారు. మా ఉత్పత్తులపై మీరు దిగుమతి సుంకాలు తగ్గిస్తే, మేమూ అదే స్థాయిలో తగ్గిస్తామని బేరం పెట్టారు. అమెరికా ఉక్కు, అల్యూమినియం కంపెనీలు, కార్మికుల ప్రయోజనాలు కాపాడడమే తన లక్ష్యమని మరీ ప్రకటించారు. అమెరికా వాణిజ్య విధానాలను అలుసుగా తీసుకుని చైనాతో పాటు కొన్ని మిత్రదేశాలు, తమ ఉత్పత్తులను చౌకగా అమెరికాలో కుమ్మరిస్తూ స్థానిక పరిశ్రమలను నాశనం చేస్తున్నాయని విమర్శించారు. కొన్ని అమెరికా కంపెనీలైతే తమ యూనిట్లను సమీప దేశాలకు తరలించి, అక్కడి ఉత్పత్తిని అమెరికాకు తరలిస్తున్నాయని ఆరోపించారు. ఇలాంటి చర్యల వల్ల అమెరికా ఆర్థికంగా భారీగా నష్టపోతున్నట్టు చెప్పారు. ఇక ఇలాంటి ఆగడాలు చెల్లవన్నారు.

నోటిఫికేషన్ వచ్చే వరకు వేచి చూస్తాం : భారత్

అమెరికా తాజా నిర్ణయం భారత్‌పైనా ప్రభావం చూపనుంది. హార్లీ డేవిడ్‌సన్ వంటి బైకులపై భారత్ భారీగా దిగుమతి సుంకాలు విధించడానికి నిరసనగా ట్రంప్ సర్కార్ భారత్‌ను కూడా ఈ జాబితాలో చేర్చింది. అయినా ఈ నోటిఫికేషన్ జారీ అయ్యే వరకు వేచి చూడాలని భావిస్తున్నట్టు కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి రీటా టియోటియా చెప్పారు. మన దేశం నుంచి ఉక్కు, అల్యూమినియం కొద్ది స్థాయిలోనే అమెరికాకు ఎగుమతవుతున్నాయి. అయినా ట్రంప్ సర్కార్ నిర్ణయం ప్రభావం మన దేశంపైనా బాగానే ఉంటుందని భావిస్తున్నారు. ముఖ్యంగా ఈ నిర్ణయం మన ఇంజినీరింగ్ ఎగుమతులను దెబ్బ తీసే ప్రమాదం ఉందని ఇంజినీరింగ్ ఉత్పత్తుల ఎగుమతి ప్రోత్సాహక మండలి (ఇఇపిసి) చైర్మన్ రవి సెహగల్ ఆందోళన వ్యక్తం చేశారు.

చైనానే ప్రధాన లక్ష్యం!

ట్రంప్ సుంకాల పెంపు లక్ష్యం ప్రధానంగా చైనానే అని భావిస్తున్నారు. 'అమెరికాకు దిగుమతయ్యే చైనా కార్లపై మనం 2.5 శాతం దిగుమతి సుంకం విధిస్తుంటే, చైనా మాత్రం మన కార్ల దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తోంది' అని ట్రంప్ అనడం ఈ అనుమానాలను మరింత బలపరుస్తోంది. గత ఏడాది అమెరికా-చైనా వాణిజ్యంలో చైనాకు 50,000 కోట్ల డాలర్ల (సుమారు రూ.32.5 లక్షల కోట్లు) మిగులుతేలింది. దీంతో ఎలాగైనా చైనాను దారికి తెచ్చేందుకే ట్రంప్ సర్కార్ ఈ అస్త్రం ప్రయోగించిందని భావిస్తున్నారు. మేధో సంపత్తి హక్కుల ఉల్లంఘనలను కూడా కలిపితే ఈ నష్టం మరింత భారీగా ఉంటుందని ట్రంప్ ఈ ఉత్తర్వులు జారీ చేసేటప్పుడు చెప్పడం విశేషం.

మమ్మల్ని మినహాయించాలి : ఇయు

ట్రంప్ నిర్ణయాన్ని యూరోపియన్ యూనియన్ (ఇయు) కూడా తప్పుపట్టింది. అమెరికా మిత్ర దేశాలతో కూడిన ఇయు, అమెరికా ఆర్థిక, జాతీయ భద్రతకు ఎలా ముప్పు అవుతుందని ఇయు ట్రేడ్ కమిషనర్ సెసీలియా మాల్మ్‌స్ట్రోయం ప్రశ్నించారు. కెనడా, మెక్సికో దేశాల్లా తమను ఈ సుంకాల పెంపు నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే కొన్ని అమెరికా ఉత్పత్తులపై భారీగా దిగుమతి సుంకం పెంచాలని ఇయు భావిస్తోంది. ముఖ్యంగా ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా ఎన్నికవ్వాలంటే కీలకంగా భావించే రాష్ట్రాల ఓటర్లను ప్రభావితం చేసేలా ఈ పెంపు ఉంటుందని భావిస్తున్నారు. ఇయు దేశాల నుంచి ఏటా 55 లక్షల టన్నుల ఉక్కు అమెరికాకు ఎగుమతి అవుతోంది. అమెరికా తాజా నిర్ణయంతో ఈ దేశాల్లోని ఉక్కు ఫ్యాక్టరీల్లో పని చేసే వేల మంది ఉద్యోగులు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం అవుతోంది.

ఇది తీవ్రమైన దాడి : చైనా

ఊహించినట్టే ట్రంప్ సర్కార్ చర్యను చైనా తీవ్రంగా తప్పుపట్టింది. ఇది అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్రమైన దాడి అని ఆ దేశ వాణిజ్య మంత్రిత్వ శాఖ పేర్కొంది. 'చైనా ఈ చర్యను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది' అని ఒక ప్రకటనలో పేర్కొంది. నిజానికి అమెరికాకు దిగుమతయ్యే ఉక్కులో చైనా వాటా 2.7 శాతం మాత్రమే. అయినా ట్రంప్ సర్కార్ చైనాను లక్ష్యంగా చేసుకోవడం విశేషం. దిగుమతి సుంకం పెంచితే మేము అమెరికా ఉత్పత్తులపై దిగుమతి సుంకాలు పెంచుతామని చైనా ఇప్పటికే హెచ్చరించింది. ట్రంప్ చర్యలకు ప్రతి చర్యగా అమెరికా నుంచి దిగుమతి అయ్యే సోయా, గొడ్డు మాంసం, విమానాల దిగుమతులపై చైనా భారీగా సుంకాలు పెంచే అవకాశం ఉందని భావిస్తున్నారు.

మోసాలతో పిఎన్‌బికి రూ.2,808 కోట్ల నష్టం

- పిఎస్‌బిలకు మొత్తం రూ.19,533 కోట్ల గండి

న్యూఢిల్లీ: రూ.13వేల కోట్ల నీరవ్ మోదీ స్కామ్ కంటే ఏడాది ముందు మోసాల కారణంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి) రూ.2,808 కోట్లు నష్టపోయింది. 2016-17 ఆర్థిక సంవత్సరానికి ప్రభుత్వ రంగ బ్యాంకులు రిపోర్ట్ చేసిన మోసాలపై కేంద్రం పార్లమెంట్‌కు అందించిన వివరాలు..

- 2016-17లో 158 మోసాలు వెలుగుచూసినట్టు పిఎన్‌బి ప్రకటించింది. వాటి ఫలితంగా బ్యాంక్ రూ.2,808 కోట్లు నష్టపోయింది. 18 కేసుల్లో సిబ్బంది పాత్ర కూడా ఉన్నట్టు పిఎన్‌బి తెలిపింది.
- దేశంలో అతిపెద్ద పిఎస్‌బి అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 544 మోసాలను రిపోర్ట్ చేసింది. ఫలితంగా రూ.2,422 కోట్లు నష్టపోయినట్లు ప్రకటించింది. 83 మోసాల్లో బ్యాంక్ ఉద్యోగుల పాత్ర కూడా ఉంది.
- మొత్తం పిఎస్‌బిలకు మోసాల కారణంగా రూ. 19,533 కోట్ల నష్టం ఏర్పడింది. 2015-16లో ప్రభుత్వ బ్యాంకులకు మొత్తం 2,789 కేసుల్లో రూ.16,910 కోట్ల నష్టం వాటిల్లింది.

107 కంపెనీలు, 7 ఎల్‌ఎల్‌పిలపై దర్యాప్తు

పిఎన్‌బి స్కామ్‌కు సంబంధించి నీరవ్ మోదీ, ఆయన మేనమామ మెహుల్ చోక్సీలకు చెందిన 107 కంపెనీలు, 7 లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్(ఎల్‌ఎల్‌పి)లపై సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆఫీస్ (ఎస్ఎఫ్ఐఒ) దర్యాప్తు చేస్తోందని ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ లోక్‌సభకు తెలిపారు.

బ్యాంక్ స్కామ్‌ల్లో రూ.7,109 కోట్ల ఆస్తుల జప్తు

బ్యాంకు కుంభకోణాలపై దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఇడి).. గడిచిన రెండు నెలల్లో 234 సోదాలు నిర్వహించడంతోపాటు రూ.7,109 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేసిందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌కు తెలిపింది. గతనెలతో ముగిసిన మూడేళ్లకాలంలో మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద ఇడి మొత్తం 605 కేసులు నమోదు చేసిందని, రూ.27,982 కోట్ల ఆస్తులను అటాచ్ చేసింది.

రూ.8.41 లక్షల కోట్లకు మొండిబకాయిలు

గత ఏడాది డిసెంబర్ చివరినాటికి దేశీయ బ్యాంకింగ్ రంగంలో మొండిబకాయిలు రూ.8,40,958 కోట్లకు పెరిగాయని, అందులో కార్పొరేట్ రుణాలే అధికమని కేంద్రం తెలిపింది. అన్నిటికంటే అత్యధికంగా ఎస్‌బిఐలో మొండిబకాయిలు రూ.2,01,560 కోట్లకు పెరిగాయి. పిఎన్‌బిలో రూ.55,200 కోట్లుగా నమోదయ్యాయి.

ఎయిర్‌కోస్టాతో ఆర్డర్ రద్దు కాలేదు..

ఎంబ్రాయర్ ఆసియా పసిఫిక్ వైస్ ప్రెసిడెంట్ సీసర్ పెరైరా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): ఎయిర్‌కోస్టాకు విమానాల సరఫరా ఆర్డర్ ఇంకా రద్దు కాలేదని బ్రెజిల్‌కు చెందిన ఎయిర్‌క్రాఫ్ట్‌ల తయారీ సంస్థ ఎంబ్రాయర్ తెలిపింది. తాత్కాలికంగా సర్వీసులు నిలిపివేసిన ఎయిర్‌కోస్టా.. మళ్లీ పునరుద్ధరించవచ్చని ఆశాభావం వ్యక్తం చేసింది. హైదరాబాద్‌లో జరుగుతున్న ఏవియేషన్ షోలో భాగంగా శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంబ్రాయర్ కమర్షియల్ ఏవియేషన్ ఏషియా పసిఫిక్ వైస్ ప్రెసిడెంట్ సీసర్ పెరైరా మాట్లాడుతూ.. "ఎయిర్‌కోస్టాకు విమానాల సరఫరా కాంట్రాక్టు రద్దు కాలేదు. ఇప్పటికీ మా ఆర్డర్ బుక్‌లో ఉంది. ఒక వేళ సంస్థ మళ్లీ సర్వీసులు ప్రారంభించవచ్చు. కాబట్టి సంస్థ ఆర్డర్‌ను రద్దు చేసేందుకు నిర్దిష్ట సమయం లేదు" అని అన్నారు. విమానాల సరఫరాకు సంబంధించి ఇప్పటికీ ఎయిర్‌కోస్టాతో టచ్‌లో ఉన్నామన్నారు. సంక్షోభం నుంచి గట్టెక్కేందుకు సంస్థ తన వంతు ప్రయత్నం చేస్తోందన్నారు. విజయవాడ కేంద్రం గా విమానయాన సేవలు ప్రారంభించిన ఎయిర్‌కోస్టా.. ఆర్థిక సంక్షోభంలోకి కూరుకుపోయిన నేపథ్యంలో జూలై 2016లో సర్వీసులను నిలిపి వేసింది. దాంతో డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డిజిసిఎ) సంస్థ లైసెన్సును సస్పెండ్ చేసింది. ఒకవేళ ఎయిర్‌కోస్టా లైసెన్సను రద్దు చేసిన పక్షంలో సంస్థకు సరఫరా చేయాల్సిన విమానాలను ఇతర మార్కెట్లకు మళ్లించే విషయంపై ఆలోచిస్తామని పెరైరా తెలిపారు. ప్రాంతీయ మార్గాల్లో సేవలందించే ఎయిర్‌కోస్టా.. 294 కోట్ల డాలర్ల విలువ చేసే 50 జెట్ విమానాల కొనుగోలుకు జనవరి 2014లో ఎంబ్రాయర్‌తో ఒప్పం దం కుదుర్చుకుంది.

ఆర్‌సిఎస్‌తో భారీ అవకాశాలు

ప్రాంతీయ మార్గాల్లో విమానయాన సేవలను పెంచే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం గత ఏడాది ప్రారంభించిన రీజినల్ కనెక్టివిటీ స్కీమ్ (ఆర్‌సిఎస్)తో భారత్‌లో విమాన ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని సీసర్ పెరైరా అన్నారు. దాంతో తమలాంటి ఎయిర్‌క్రాఫ్ట్ తయారీ సంస్థలకూ బోలెడు అవకాశాలు పంచనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 88 సీట్ల సామర్థ్యంతో సంస్థ తయారు చేస్తున్న 'ఇ 175' మోడల్ విమానం ఉడాన్ మార్గాల్లో నడిపేందుకు సరిగ్గా సరిపోతుందని, ఈ విమానాల విక్రయం కోసం ఇప్పటికే పలు ఇండియన్ ఎయిర్‌లైన్ ఆపరేటర్లతో సంప్రదింపులు జరుపుతున్నట్లు పెరైరా చెప్పారు. 150 సీట్ల వరకు సామర్థ్యం కలిగిన విమానాల విభాగంలో ఎంబ్రాయర్‌కు 29 శాతం వాటా ఉంది. గడిచిన ఐదారేళ్లలో భారత మార్కెట్‌కు 140 విమానాలను సరఫరా చేసింది.

బిజినెస్ జెట్స్‌కు మౌలికమే అడ్డంకి

దేశంలో బిజినెస్ జెట్స్ మార్కెట్ వృద్ధికి మౌలిక వసతుల లేమి ప్రధాన అడ్డంకిగా మారిందని ఎంబ్రాయర్ ఎగ్జిక్యూటివ్ జెట్స్ విభాగ వైస్ ప్రెసిడెంట్ క్లాడియో కమీలియర్ అన్నారు. ప్రస్తుతం భారత్‌లో ఎంబ్రాయర్‌కు చెందిన 17 బిజినెస్ జెట్స్ ఉన్నాయి. వీటితోపాటు కేంద్ర ప్రభుత్వం ప్రముఖుల కోసం ఎంబ్రాయర్‌కు చెందిన ఐదు లెగసీ 600 ఎయిర్‌క్రాఫ్ట్‌లను వినియోగిస్తోంది.

హైదరాబాద్‌లో ఎఫ్‌ఎస్‌టిసి కేంద్రం

హైదరాబాద్‌లోని జిఎంఆర్ అంతర్జాతీయ విమానాశ్రయం ప్రాంగణంలో తాము ఒక పైలట్ల శిక్షణ కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్టు ఎఫ్‌ఎస్‌టిసి (ఫ్లైట్ సిమ్యులేషన్ టెక్నిక్ సెంటర్) చైర్మన్ కెప్టెన్ బస్రం తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటు కోసం జనవరిలో జిఎంఆర్‌తో అంగీకారం కుదుర్చుకున్నామని, ఆగస్టులో శిక్షణ కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు ఆయన చెప్పారు. తొలి దశలో క్యూ-400 విమానాల సిమ్యులేటర్‌ను ఏర్పాటు చేస్తున్నామని, తదుపరి దశలో ఎటిఆర్-320, ఎటిఆర్-600 సిమ్యులేటర్ కూడా ఏర్పాటు చేస్తామని ఆయన తెలిపారు. డిమాండును బట్టి బోయింగ్-737 మ్యాక్స్ విమాన సిమ్యులేటర్ కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్టు ఆయన చెప్పారు. రానున్న కాలంలో భారత విమానయాన సంస్థలు వెయ్యి వరకు విమానాలు సమకూర్చుకుంటున్నందు వల్ల పది వేల మంది పైలట్లకు డిమాండు ఉంటుందని, తమ వంటి సంస్థలకు అదో పెద్ద అవకాశమని బస్రం అన్నారు. హైదరాబాద్ కేంద్రంలో 8 సిమ్యులేటర్లు ఏర్పాటు చేసే స్థలం ఉంటుందని తెలిపారు. సీ ప్లేన్స్, విమాన పైలట్ల శిక్షణకు 6 నుంచి 9 నెలల కాలపరిమితి పడుతుందని, ఫీజు 30 లక్షల రూపాయల వరకు ఉంటుందని బస్రం చెప్పారు.



క్లబ్ 1 ఎయిర్ చేతికి మరో ఫాల్కన్

- ఈ ఏడాదిలో మరో నాలుగు విమానాల కొనుగోలు
- సిఇఒ రాజన్ మెహ్రా

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్) : బిజినెస్ ఏవియేషన్ రంగంలో కార్యకలాపాలు సాగిస్తున్న క్లబ్ 1 ఎయిర్ మరో ఫాల్కన్ 2000 విమానం సమకూర్చుకుంటోంది. వింగ్స్ ఇండియా 2018 సందర్భంగా తాము ఫ్రాన్స్‌కు చెందిన దసో ఏవియేషన్‌తో ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకున్నామని కంపెనీ సిఇఒ రాజన్ మెహ్రా తెలిపారు. ఈ విమానం కొనుగోలుతో తమ వద్ద విమానాల సంఖ్య 10కి పెరుగుతుందని, వాటిలో నాలుగు ఫాల్కన్‌లని ఆయన అన్నారు. తాము అన్ని విమానాలను సొంతంగానే కొనుగోలు చేసి నడుపుతున్నామని ఆయన చెప్పారు. బ్రిటన్‌లో భారతీయ సంతతి వ్యాపారవేత్తలు అధిక సంఖ్యలో ఉన్నారని, వారి నుంచి ఢిల్లీ-లండన్ మధ్య నాన్ స్టాప్ చార్టర్డ్ విమానాలకు మంచి డిమాండు ఉన్నదని మెహ్రా తెలిపారు. న్యూఢిల్లీ ప్రధాన కార్యాలయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమ సంస్థ ముంబై కేంద్రంగా చార్టర్డ్ విమాన సర్వీసులు నడుపుతున్నదని, త్వరలోనే దక్షిణాది రాష్ట్రాల్లో కూడా ఒక కార్యాలయం ఏర్పాటు చేసే అంశం పరిశీలనలో ఉన్నదని ఆయన చెప్పారు. మధ్యశ్రేణి వ్యాపారవేత్తల్లో కూడా చార్టర్డ్ విమానాల పట్ల మోజు పెరగడం ప్రోత్సాహకమైన అంశమని ఆయన అన్నారు.



ప్రభుత్వ మద్దతు భేష్...

బిజినెస్ ఏవియేషన్ పట్ల ప్రభుత్వ ధోరణిలో ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి మార్పు వచ్చిందని మెహ్రా తెలిపారు. గతంలో బిజినెస్ ఏవియేషన్ అంటే సంపన్నుల వ్యవహారంగానే భావించి పట్టించుకునేవి కాదని, కాని ఎన్‌డిఎ ప్రభుత్వం తమ ఇబ్బందులు విని వాటిని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నదని ఆయన చెప్పారు. అయినా మౌలిక వసతుల కొరత, భారీ పన్నులు తమ కార్యకలాపాలకు ఇబ్బందికరంగా ఉన్నాయని ఆయన అన్నారు.

మంత్రిగా లేకున్నా పోరాడతా

- మరిన్ని నిధుల కోసం కృషి: సుజనా
- 15వ ఆర్థిక సంఘం చైర్మన్‌తో భేటీ

న్యూఢిల్లీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి):కేంద్రమంత్రి పదవిలో తాను లేకున్నా రాష్ట్రానికి రావలసిన ప్రయోజనాల కోసం, రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన హామీల సాధన కోసం కృషి కొనసాగిస్తానని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ ఎంపీ సుజనాచౌదరి స్పష్టం చేశారు. శుక్రవారం తనను కలిసిన విలేకరులతో ఆయన మాట్లాడారు. గతంలో మాదిరిగానే వివిధ కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి ఇచ్చిన హామీలపై చర్చిస్తానని, ప్రాజెక్టుల పురోగతిని తెలుసుకుని మరిన్ని నిధులు రాబట్టేందుకు, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తానన్నారు. కాగా.. సుజనా శుక్రవారం 15వ ఆర్థిక సంఘం చైర్మన్ ఎన్‌కే సింగ్‌తో సమావేశమయ్యారు. ప్రత్యేక హోదా, ఇతర ఆర్థిక అంశాలపై చర్చించినట్లు తెలిసింది.

జైట్లీకి అనారోగ్యం.. సుజనా పరామర్శ

స్వల్ప అనారోగ్యం కారణంగా కేంద్రమంత్రి అరుణ్ జైట్లీ శుక్రవారం మొత్తం ఇంటికే పరిమితమయ్యారు. రోజంతా ఇంట్లోనే ఉండి విశ్రాంతి తీసుకున్నారు. ఆయన అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకుని సుజనాచౌదరి, బీజేపీ ఎంపీ హరిబాబు మధ్యాహ్నం ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సమయంలో తాజా రాజకీయ పరిస్థితుల గురించి ఆయనతో మాట్లాడినట్లు సమాచారం.

ఇక పార్లమెంటులో మాట్లాడతా: అశోక్

రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ఎంపీగా లోక్‌సభలో తన గళాన్ని వినిపిస్తానని కేంద్ర మాజీ మంత్రి, టీడీపీ ఎంపీ అశోక్ గజపతిరాజు విలేకరులకు తెలిపారు. మంత్రిగా ఉండి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడకూడదు కాబట్టి మాట్లాడలేదని..ఇకపై ఒక్కో అంశంపై జీరో అవర్‌లో మాట్లాడతానని స్పష్టం చేశారు. అయితే లెక్కల గురించి పెద్దగా ప్రస్తావించకుండా..రాజకీయంగా మాట్లాడతానని చెప్పారు. 'లెక్కలు మాట్లాడుతూ.. సున్నా తీసేయండి...ఒకటి..రెండు కలపండి.. వంటివి మాట్లాడితే అందరూ పడుకుంటారు. కాబట్టి రాజకీయంగా గట్టిగా మాట్లాడుతా' అని తనదైన శైలిలో వ్యాఖ్యానించారు.



మీ త్యాగం అజరామరం

'మీ త్యాగం అజరామరం.. మీ చరిత ఆచరణీయం'.. అంటూ కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిన అశోక్ గజపతిరాజుకు మద్దతుగా విజయనగరంలో అభిమానులు భారీ ఫ్లెక్సీలను, కటౌట్లను ఏర్పాటు చేశారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం పదవులను తృణప్రాయంగా విడిచిపెట్టారంటూ అశోక్‌గజపతిరాజు, సుజానా చౌదరి బ్యానర్లతో తెలుగు యువత, టీఎన్‌ఎఫ్ కార్యకర్తలు నగరంలో ర్యాలీ నిర్వహించారు. జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి, ఎమ్మెల్యే మీసాల గీత, పార్టీ జిల్లా కార్యదర్శి ఐవీపీ రాజు తదితరులు పాల్గొన్నారు. ఫేస్‌బుక్, వాట్సాప్ గ్రూపులు, ఇన్‌స్టాగ్రామ్‌ల ద్వారా అశోక్‌కు మద్దతు తెలుపుతూ ఫొటోలు, వీడియోలు హల్‌చల్ చేస్తున్నాయి.

- ఆంధ్రజ్యోతి, విజయనగరం





పార్లమెంటు ప్రధాన ద్వారం వద్ద ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేస్తున్న టీడీపీ, వైసీపీ ఎంపీలు

ఐదోరోజూ అదే హోరు

- ఉభయసభలనూ స్తంభింపజేసిన టీడీపీ
- లోక్‌సభ పోడియంను చుట్టుముట్టిన ఎంపీలు
- తొలిసారి వెల్‌లోకి వచ్చిన అశోక్

న్యూఢిల్లీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి):ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ప్రకటించే వరకు వెనక్కి తగ్గేది లేదని తెలుగుదేశం ఎంపీలు తేల్చిచెప్పారు. పార్లమెంటులో తమ నిరసనలను వరుసగా ఐదోరోజు కూడా కొనసాగించి.. ఉభయసభలను స్తంభింపజేశారు. శుక్రవారం ఉదయం లోక్‌సభ సమావేశం కాగానే.. కొందరు మాజీ సభ్యుల మృతికి సభ్యులంతా మౌనం పాటించారు. స్పీకర్ సుమిత్రా మహాజన్ ఓం శాంతి అంటూ ముగిస్తూ కూర్చోబోతుండగా టీడీపీ ఎంపీలు నినాదాలిచ్చుకుంటూ వెల్‌లోకి రావడం చూసి శాంతి తరువాత హంగామా మొదలు (శాంత్ కే బాద్ హంగామా) అంటూ వ్యాఖ్యానించారు. తోట నరసింహం, రామ్మోహన్‌నాయుడు, గల్లా జయదేవ్, రవీంద్రబాబు, జేసీ దివాకర్‌రెడ్డి, కొనకళ్ల నారాయణ, ఎన్.శివప్రసాద్, మురళీమోహన్, మాల్యాద్రి శ్రీరాం, నిమ్మల కిష్టప్ప.. స్పీకర్ పోడియంను చుట్టుముట్టారు. కేంద్ర మంత్రి పదవికి గురువారం రాజీనామా చేసిన అశోక్ గజపతిరాజు కూడా వెల్‌లోకి రావడం విశేషం. 'ఏపీని ఆదుకోవాలి.. ప్రత్యేక హోదా ఇవ్వాలి.. రైల్వేజోన్ వెంటనే ప్రకటించాలి..కడప స్టీల్ ప్లాంటు హామీ ఏమైంది..పారిశ్రామిక ప్రోత్సాహకాలేవీ' అంటూ నినాదాలిచ్చారు. వారితోపాటు రిజర్వేషన్ల నిర్ణయాధికారం రాష్ట్రాలకే ఉండేలా రాజ్యాంగ సవరణ చేయాలంటూ టీఆర్ఎస్ ఎంపీలు కూడా వెల్‌లోకి వచ్చారు. కావేరీ నీటి నిర్వహణ బోర్డు ఏర్పాటుపై అన్నాడీఎంకే ఎంపీలు, నీరవ్ మోదీ అంశంపై తృణమూల్ కాంగ్రెస్, కొందరు కాంగ్రెస్ ఎంపీలు పోడియం వద్ద ఆందోళన చేపట్టారు. దీంతో స్పీకర్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. తర్వాత కూడా పరిస్థితిలో మార్పులేదు. శని, ఆదివారాలు సెలవులు కావడం, నియోజకవర్గాల్లో పెళ్లిళ్లు ఎక్కువగా ఉండడంతో ముందుగానే వారు వెళ్లారని ఆయా పార్టీల వర్గాలు తెలిపాయి. 12 గంటల తర్వాత వెల్‌లోకి వచ్చింది పాతిక మంది లోపే అయినా వారు పెద్ద ఎత్తున నినాదాలిచ్చి గందరగోళం సృష్టించారు. దాంతో స్పీకర్ సభను సోమవారానికి వాయిదా వేశారు.

ప్రత్యేక ఆకర్షణగా అశోక్‌గజపతిరాజు..

ఇన్నాళ్లూ కేంద్ర మంత్రిగా సభకు వచ్చిన అశోక్.. సాధారణ ఎంపీగా అడుగుపెట్టి.. తెలుగుదేశం కండువా కప్పుకుని నిరసన వ్యక్తం చేసేందుకు వెల్‌లోకి రావడం శుక్రవారం అందరినీ ఆకర్షించింది. ఎక్కువ మంది బీజేపీ మంత్రులు ఆయన్ను పలుకరిస్తూ నమస్కారం చేశారు. పార్టీ ఎంపీలు ఆందోళన చేస్తున్నంత సేపూ ఆయన పోడియం వద్దే ఉన్నారు. కోయదొర వేషధారణలో శివప్రసాద్, వివిధ మతాల పవిత్ర మత గ్రంథాలు, శ్రీవేంకటేశ్వరుడి ప్రతిమతో మాగంటి బాబు హాజరయ్యారు. కేంద్రమంత్రులు, బీజేపీ ఎంపీలు పలువురు మాగంటిని ప్రత్యేకంగా దగ్గరకు పిలిచి.. గ్రంథాలకు నమస్కారం పెట్టి, శ్రీ వేంకటేశ్వరుడి ఆశీస్సులు తీసుకున్నారు. తిరుమలేశుడి ప్రసాదం కావాలని కోరారు. సోమవారం అందరికీ ఇస్తానని ఆయన హామీ కూడా ఇచ్చారు. ముఖ్యంగా ఆరోగ్య శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్.. మాగంటి బాబును పిలిచి ఎందుకు దేవుడి ప్రతిమ తెచ్చారో అడిగి.. రెండు సార్లు దణ్ణం పెట్టుకుని ఆయన మాకూ దేవుడే అని వ్యాఖ్యానించారు. చాలా సేపు వారి మధ్య సంవాదం కూడా జరిగింది.

రాజ్యసభలోనూ నిరసన గళం..

పెద్దల సభలోనూ టీడీపీ నిరసన గళం వినిపించింది. ఎంపీలు సీఎం రమేశ్, తోట సీతారామలక్ష్మి, టీజీ వెంకటేశ్ చైర్మన్ పోడియం వైపు దూసుకెళ్లారు. ప్లకార్డులను ప్రదర్శిస్తూ విభజన హామీలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ దశలో సభ వాయిదా పడింది. ఆ తర్వాత కూడా పరిస్థితిలో మార్పు రాకపోవడంతో సభను సోమ వారానికి వాయిదా వేశారు.

న్యాయం కోసం



కుర్రో కుర్రు..పుర్రో పుర్రు!

- మోదీ..మూడిందా ఏంది?
- కోయదొరగా శివప్రసాద్ నిరసన

న్యూఢిల్లీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు సాయం చేయాలంటూ టీడీపీ ఎంపీ శివప్రసాద్ కోయదొరగా పార్లమెంటుకు వచ్చారు. గాంధీ విగ్రహం దగ్గర 'కుర్రో కుర్రు.. పుర్రో పుర్రు' అంటూ నిరసన తెలిపారు.

"కుర్రో కుర్రు..కొండదేవర కుర్రో కుర్రు..
చెప్పినమాట వింటే హుర్రో హుర్రు..
చెప్పినమాట వినకపోతే పుర్రో పుర్రు..
ఇందిరాగాంధీతో చెప్పినా..ఎన్టీఆర్‌తో పెట్టుకోవద్దని..చెప్పిన మాట వినలే..ఏమైంది? ఏమైందో మీకు బాగా తెలుసు...!!

సోనియాగాంధీతో చెప్పినా..తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీయవద్దని..చెప్పిన మాట వినలేదు. విభజన చేసింది. ఇప్పుడు ఆమె, ఆమె పార్టీ ఎన్ని బాధలు పడుతుందో మీకు బాగా తెలుసు. ఇప్పుడు మోదీ గారికి చెబుతున్నా..ఏం మోదీ గారూ..మీకు సఖ్యతగా ఉండడం ఇష్టం లేదా..మూడిందా ఏంది? తెలుగువాడి నాడి మీకు తెలియలేదా ఏంది? పుర్రో పుర్రు అంటే ఇంగ్లీష్‌లో 'ఔట్' అని అర్థం. అది కావాలని కోరుకుంటున్నారా మోదీ?..వద్దు." అంటూ కోయదొర యాసలో వ్యాఖ్యానించారు.

జైరాం రమేశ్..నువ్వు ఔట్..!

టీడీపీ ఎంపీల దగ్గరకు కాంగ్రెస్ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి జైరాం రమేశ్ వచ్చారు. ఎంపీ శివప్రసాద్ ఆయన చేయి పట్టుకొని జాతకం చెప్పారు. "అందరికీ చెప్పినా..వినలేదు. నువ్వే కదా అది రాసింది (విభజన చట్టం)... నువ్వూ.. పుర్రో పుర్రు..అంటే ఔట్" అని అన్నారు. దాంతో నవ్వుకుంటూ ఆయన అక్కడి నుంచి వెళ్లిపోయారు.

అశోక్, సుజనా రాజీనామాలు ఆమోదం

- విమానయాన శాఖ ప్రధాని వద్దే

న్యూఢిల్లీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రి పదవులకు టీడీపీ ఎంపీలు అశోక్ గజపతిరాజు, సుజనాచౌదరి చేసిన రాజీనామాలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆమోదించారు. ప్రధాని మోదీ సలహా మేరకు.. రాజ్యాంగంలోని 75(2) అధికరణ ప్రకారం ఆ రాజీనామాలను ఆమోదించారని రాష్ట్రపతి భవన్ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొంది. పౌరవిమానయాన శాఖ బాధ్యతలను ఇక ప్రధాన మంత్రే చూసుకుంటారని వెల్లడించింది. సుజనా చౌదరి శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. ఆ శాఖకు కేబినెట్ మంత్రి ఉన్న నేపథ్యంలో ఆ బాధ్యతలను మరొకరికి కేటాయించలేదు.

హమ్మయ్య.. ఇక పూర్తి స్వేచ్ఛ..

శుక్రవారం ఉభయ సభలు వాయిదా పడిన తర్వాత అశోక్, సుజనా పార్లమెంటులోని టీడీపీ కార్యాలయానికి వచ్చారు. అక్కడే ఉన్న విలేకరులు.. రాజీనామాలను రాష్ట్రపతి ఆమోదించారని చెప్పారు. 'అవునా.. ఇక పూర్తి స్వేచ్ఛ' అంటూ ఇద్దరూ కరచాలనం చేసుకొని పరస్పరం 'కంగ్రాట్స్' చెప్పుకొన్నారు. 'వీకెండ్ లో(శని, ఆదివారాల్లో) ఇంట్లో విశ్రాంతి తీసుకుంటా..కుక్కపిల్లతో ఆడుకుంటా..' అని విలేకరులతో అశోక్ సరదాగా వ్యాఖ్యానించారు. మంత్రిగా ఉన్నన్ని రోజులు చాలా బిజీగా గడిపానన్నారు.



మంత్రి పదవులకు తాము చేసిన రాజీనామాలు ఆమోదం పొందిన తర్వాత అశోక్ గజపతి, సుజనా కరచాలనం



వెంకటపాలెంలో రిలే దీక్ష చేస్తున్న రైతులు

అన్యాయాన్ని సరిచేయాలంటూ రైతుల దీక్ష

తుళ్లూరు, మార్చి 9: ఏపీ ప్రజలకు జరిగిన అన్యాయాన్ని సరిచేయాలంటూ రాజధాని రైతులు శుక్రవారం వెంకటపాలెంలో రిలే దీక్ష చేపట్టారు. రాజధాని నిర్మాణానికి కేంద్రం పూర్తిగా సహకరిస్తుందని ప్రధాని మోదీ హామీ ఇచ్చారని రైతులు తెలిపారు. అరకొరగా ప్రత్యేక ప్యాకేజీ ఇచ్చి, హోదాను మరచిపోయారని వాపోయారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని, ఏపీకి న్యాయం చేయాలని నినాదాలు చేశారు.

కేంద్రం వివక్షపై 13న ర్యాలీలు: అశోక్‌బాబు



కడప కలెక్టరేట్, మార్చి 9: కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంపై చూపుతున్న చిన్నచూపును నిరసిస్తూ 13న అన్ని జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు నిర్వహిస్తామని రాష్ట్ర ఎన్జీవో సంఘం అధ్యక్షుడు అశోక్‌బాబు, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహించే ఈ ర్యాలీలో సమైక్యాంధ్ర ఉద్యమంలో చేతులు కలిపిన అన్ని సంఘాలు, ప్రజలు పాల్గొనాలని శుక్రవారమిక్కడ పిలుపునిచ్చారు. విభజన సమయంలో 10వ పీఆర్సీ బకాయిలు కూడా ఇవ్వాలని ఎన్జీవో సంఘం డిమాండ్ చేసిందని అశోక్‌బాబు చెప్పారు. అయితే కేంద్రం నుంచి ఆర్థిక సాయం వస్తేనే ఇస్తామని సీఎం చెప్పడం సరైందికాదన్నారు. ఉద్యోగులకు న్యాయం చేయడంలో రాష్ట్రంలో రాజకీయ వ్యవస్థ విఫలమైందన్నారు.

హైకోర్టు ఎక్కడనేది ఏపీ ఇష్టం: కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌లో హైకోర్టు ప్రధాన బెంచి ఎక్కడ ఏర్పాటు చేయాలన్న అంశంపై ఉమ్మడి హైకోర్టుతో సంప్రదించి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని కేంద్ర న్యాయశాఖ సహాయ మంత్రి పీపీ చౌదరి స్పష్టం చేశారు. రాయలసీమలో హైకోర్టు ఏర్పాటు చేయాలన్న విజ్ఞప్తి కేంద్రం దృష్టికి వచ్చిందని రాజ్యసభలో ఎంపీ కేవీపీకి తెలిపారు.

బీజేపీ, టీడీపీ గుర్తింపు రద్దుచేయండి

- ఎన్నికల కమిషన్‌కు కాంగ్రెస్ ఫిర్యాదు


న్యూఢిల్లీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా బీజేపీ, తెలుగుదేశం పార్టీ.. ప్రజలను మోసం చేస్తున్నాయని కేంద్ర ఎన్నికల సంఘాని(ఈసీ)కి ఆంధ్ర కాంగ్రెస్ నేతలు ఫిర్యాదు చేశారు. పీసీసీ అధ్యక్షుడు రఘువీరారెడ్డి నేతృత్వంలో వారు శుక్రవారమిక్కడ ఎన్నికల కమిషనర్లను కలిశారు. బీజేపీ ఐదు హామీలు, టీడీపీ 20 హామీలు ఇచ్చిందని.. అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు గడుస్తున్నా వాటిని నెరవేర్చలేదని ఆరోపిస్తూ ఓ వినతిపత్రం సమర్పించారు. కాబట్టి ప్రజాప్రాతినిధ్య చట్టం ప్రకారం ఆ రెండు పార్టీలపై తగిన చర్యలు తీసుకోవాలని అందులో కోరారు.

కేంద్రం తీరును బట్టే రాజకీయ నిర్ణయం: ఆది

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): విభజన చట్ట ప్రకారం ఏపీకి సంబంధించిన 19అంశాలపై కేంద్రం స్పందించే తీరును బట్టి రాజకీయ నిర్ణయం ఉంటుందని మార్కెటింగ్ మంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం సచివాలయంలో ఆయన మాట్లాడుతూ విభజన హామీలు, హోదా, ప్యాకేజీకి సంబంధించి 19అంశాలను ఆన్‌లైన్‌లో పెట్టామన్నారు. కేంద్రంలో మంత్రులు ఉన్నప్పుడే సాధించలేని నిధులు, వారి రాజీనామాతో ఎలా సాధిస్తారని ప్రశ్నించగా.. చంద్రబాబుకు చాలా అనుభవం ఉందని, నిధులివ్వకపోతే ఎన్డీయేలో కొనసాగే విషయంలో ఏం చేయాలో ఆలోచిస్తామని చెప్పారు.

వారెవ్వా.. వైసీపీ!

- మోదీయే హోదా ఇస్తారట!
- ఆయనపై అపార నమ్మకం
- ఆయన సర్కారుపై మాత్రం అవిశ్వాసం
- కాంగ్రెస్‌కు చిత్తశుద్ధిలేదని వెల్లడి
- జాతీయ చానల్ చర్చలో విజయ సాయి ఉద్ఘాటన



అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): కేంద్రంలో ఉన్నది 'నరేంద్ర మోదీ' సర్కార్! ఆయనే ప్రధాని! పేరుకు ఎన్డీయే ప్రభుత్వమే అయినా... మోదీయే సర్వాధికారి! కేంద్ర ప్రభుత్వంపై అవిశ్వాసం పెట్టడమంటే... ప్రధాని మోదీపైనా అవిశ్వాసం ప్రకటించడమే! కానీ... చిత్రంగా విపక్ష వైసీపీ మాత్రం మోదీని, కేంద్ర ప్రభుత్వాన్నీ వేర్వేరుగా చూస్తున్నట్లుంది. తమకు మోదీపై విశ్వాసం ఉందంటూనే... కేంద్రంపై అవిశ్వాసం పెడతామని అంటోంది. వైసీపీ ఎంపీ ఇటీవల 'ఇండియా టుడే' చానల్‌లో సీనియర్ పాత్రికేయుడు రాజ్‌దీప్ సర్దేశ్ నిర్వహించిన చర్చలో పాల్గొన్నారు. 'చర్చకు సమయం ముగుస్తోంది. చివరగా మీరేం చెప్పాలనుకుంటున్నారు' అని ప్రశ్నించగా... **"మా పార్టీ విధానం చాలా స్పష్టంగా ఉంది. నవ్యాంధ్రకు ప్రత్యేక హోదా ఎవరు ఇస్తే వారికే మద్దతు ప్రకటిస్తాం. వారితోనే వెళతాం. మా పార్టీ అధ్యక్షుడు జగన్ చాలా స్పష్టంగా చెప్పారు"** అని విజయ సాయిరెడ్డి తెలిపారు. అయితే... తాము అధికారంలోకి రాగానే, ఏపీకి హోదా ఇస్తామంటున్నారు కదా, వారికే మీరు మద్దతిస్తారా అని రాజ్‌దీప్ ప్రశ్నించగా... **"లేదు... లేదు. కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు. ఎందుకంటే.. చిత్తశుద్ధి ఉంటే, విభజన చట్టంలోనే హోదాను చేర్చేవారు. అందువల్ల, కాంగ్రెస్‌ను ఇప్పటికీ నమ్మలేం. ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మాత్రమే హోదా ఇవ్వగలదు. మా డిమాండ్‌కు ప్రధాని మోదీ అంగీకరిస్తారనే నమ్మకం ఉంది"** అని సాయిరెడ్డి తెలిపారు. అయితే... టీడీపీ వెళ్లిపోతే, మీరు బీజేపీతో జత కడతారా అని ప్రశ్నించగా... "హోదా ఇచ్చే పార్టీతో వెళ్లడం మా విధానం. ఇదే మా పార్టీ అధ్యక్షుడు స్పష్టంగా చెప్పారు" అని పునరుద్ఘాటించారు. హోదా ఇవ్వం... ఇవ్వలేం అని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ అంత స్పష్టంగా చెప్పేసినా... మోదీపై తమకు నమ్మకముందని, ఆయన హోదా ఇస్తారని తేల్చేశారు. మోదీపై అంత విశ్వాసమున్నప్పుడు... ఆయన సర్కారుపై ఈ నెల 21వ తేదీన అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెడతామంటూ ప్రకటించడమేమిటంటూ ఇతర పార్టీలు విస్తుపోతున్నాయి. ప్రజల్లోనూ ఇవే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేంద్రంపై జగన్ పోరాటం ఉత్తుత్తిదేనని, ఇందుకు విజయసాయిరెడ్డి ప్రకటనే నిదర్శనమని టీడీపీ వర్గాలు పేర్కొంటున్నాయి. "కేంద్రం బడ్జెట్‌లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని... ఎన్డీయే భాగస్వామిగా ఉన్న మేమే గళమెత్తాం. ఆ రోజు నుంచే కేంద్రంపై మా పోరాటం మొదలుపెట్టాం. ఇతర పార్టీలు, ప్రజా సంఘాలు కూడా ఇదే అభిప్రాయం వ్యక్తం చేశాయి. కానీ... వైసీపీ ఒక్కటే కేంద్ర బడ్జెట్ బాగుందని ప్రశంసించింది" అని టీడీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. నిజానికి... ఎన్డీయే కూటమిలో లేని వైసీపీయే దీనిపై గట్టిగా పోరాడాల్సి ఉన్నా ఆ పని చేయలేదని చెబుతున్నారు. "వైసీపీ ఆందోళన పార్లమెంటు బయటికే పరిమితమైంది. సభలో ప్రధాని ఉన్నారంటే... ష్ గప్‌చుప్! ఢిల్లీలో ధర్నా చేసినా... హోదా ఇవ్వని కేంద్రాన్ని కాకుండా, చంద్రబాబునే విమర్శించారు. చివరికి ఇప్పుడు మోదీపైనే తమకు నమ్మకముందని చెబుతున్నారు" అని టీడీపీ నేత ఒకరు విమర్శించారు. విజయసాయి రెడ్డి కేంద్రంతో సఖ్యత కొనసాగించేందుకు ప్రయత్నించడం, తరచూ ప్రధాని మోదీని కలిసేందుకు ఉవ్విళ్లూరడం అందరికీ తెలిసిందేనన్నారు. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల సమయంలోనే వైసీపీ వైఖరి బయటపడిందని తెలిపారు. "రాష్ట్రానికి న్యాయం జరగకపోతే రాజీనామాలు చేస్తామని గత ఏడాదే జగన్ ప్రకటించారు. ఆపై ఆ మాట మారిచారు. ఆ అంశాన్ని ప్రస్తావించినప్పుడు .. రాజకీయాల్లో చాతుర్యం, సంయమనం ఉండాలని సూత్రీకరించారు. తాము సభలో ఉంటేనే కేంద్రంపై ఒత్తిడి చేయగలమని ఆ పార్టీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి కూడా చెప్పారు. కానీ... నాటి నుంచి నేటిదాకా మమ్మల్ని విమర్శించడం తప్ప కేంద్రంపై ఒత్తిడి తెచ్చిందేమీ లేదు. చివరికి... ఇప్పుడు మోదీపైనే విశ్వాసం ఉందని చెప్పడం చిత్రంగా ఉంది" అని టీడీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. "తెలుగు చానళ్ల ముందు చంద్రబాబును విమర్శించడం... జాతీయ మీడియా కనిపించగానే నరేంద్ర మోదీని వీలైనంతగా కొనియాడటం విజయసాయి రెడ్డికి కొత్తేమీ కాదు" అని రాజకీయ విశ్లేషకులూ పేర్కొంటున్నారు.

ఐఐటీ తేవడానికి నాలుగైదేళ్లు పట్టింది

- విద్యాసంస్థలు 3-4 ఏళ్లలో పూర్తికావు
- కేంద్రంపై దుష్ప్రచారం: పురందేశ్వరి

అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్‌కు నిధులివ్వబోమని కేంద్రం ఎప్పుడైనా చెప్పిందా అని బీజేపీ మహిళా మోర్చా జాతీయ ఇన్‌చార్జి దగ్గుబాటి పురందేశ్వరి రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మూడు నాలుగేళ్లలోనే కేంద్ర విద్యాసంస్థలు పూర్తికావని.. తాను కేంద్ర మానవ వనరుల మంత్రిగా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఐఐటీని తీసుకురావడానికి నాలుగైదేళ్లు పట్టిందని, కానీ ఏపీకి ఒకేసారి 11 విద్యాసంస్థలు వచ్చాయని చెప్పారు. శుక్రవారం విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో వేస్తున్న సీసీ రోడ్లకు, మరుగుదొడ్లకు, పక్కా ఇళ్లకు నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయని ప్రశ్నించారు. విభజన చట్టంలో అమలుచేయని అంశాలు ఇంకా ఏమున్నాయో చెబితే వాటిని తాము కేంద్రం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కేంద్రంపై దుష్ప్రచారం జరుగుతోందని, దాని గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని చెప్పారు. 'ప్రత్యేక హోదా ఉన్న రాష్ట్రాలకు కేంద్ర ప్రాయోజిత పథకాల్లో కేంద్ర రాష్ట్రాల వాటా 90:10 శాతంగా అమలవుతోంది. లేని రాష్ట్రాలకు 60:40శాతం వర్తిస్తుంది. తద్వారా ఏర్పడే 30శాతం వ్యత్యాసం నిధులను ఏపీకి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని జైట్లీ చెప్పారు. ఈఏపీల ద్వారా వచ్చే నిధులను హడ్కో, నాబార్డు ద్వారా ఇవ్వాలని ఏపీ కోరింది. ఎఫ్‌ఆర్‌బీఎం పరిమితులకు ఇబ్బంది లేకుండా ఈఏపీల ద్వారానే తీసుకోవాలని కేంద్రం సూచించింది. 11 రాష్ట్రాలకు మార్చి 2017 నుంచే ప్రత్యేక హోదా ఆగిపోయింది. రాజధాని అమరావతికి ఇప్పటికే రూ.2500 కోట్లు విడుదల చేశారు. ఐదేళ్ల రెవెన్యూ లోటు రూ.22 వేల కోట్లు ఇచ్చే విషయంలో కేంద్రం వెనుకాడడం లేదు. అయితే 2014-15కి సంబంధించి లోటు ఎంత అనేది మాత్రమే సందిగ్ధంలో ఉంది' అని చెప్పారు.

ఆ వ్యాఖ్యలు సత్యదూరం: అనురాధ

విజయవాడ, మార్చి 9: రాష్ట్ర అభివృద్ధికి బీజేపీ అన్ని రకాలుగా కట్టుబడి ఉందన్న ఆ పార్టీ నాయకురాలు పురందేశ్వరి వ్యాఖ్యలు వాస్తవ దూరమని టీడీపీ అధికార ప్రతినిధి పంచుమర్తి అనురాధ అన్నారు. ఆమె శుక్రవారమిక్కడ విలేకరులతో మాట్లాడారు. రంగారెడ్డి ఐఐటీకి బడ్జెట్‌లో కేంద్రం రూ.1300 కోట్లు కేటాయించిందని, ఆంధ్రప్రదేశ్‌లో ఐఐటీకి రూ.90 కోట్లు మాత్రమే కేటాయించిందని చెప్పారు.



ముందస్తు.. చాన్సే లేదు

అవన్నీ వదంతులే
కొట్టిపారేసిన టీడీపీ వర్గాలు

అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తాజా రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు రాబోతున్నాయన్న వదంతులు రాజకీయ వర్గాల్లో షికారు చేస్తున్నాయి. కానీ వీటిని టీడీపీ వర్గాలు కొట్టిపారేశాయి. కేంద్ర మంత్రివర్గం నుంచి తెలుగుదేశం మంత్రులు రాజీనామా చేసి బయటకు వచ్చిన విషయం తెలిసిందే. గత కొన్ని రోజులుగా టీడీపీ ఎంపీలు రాష్ట్రానికి జరిగిన అన్యాయంపై పార్లమెంటు ఉభయసభల్లో ఆందోళన చేస్తూ కార్యకలాపాలను అడ్డుకుంటున్నారు. మిత్రపక్షంగా ఉండి కూడా స్నేహ బంధాన్ని పక్కనపెట్టి కేంద్రంపై టీడీపీ పోరాటం చేయడాన్ని ప్రజలు హర్షిస్తున్నారని, ఈ సానుకూల వాతావరణంలో ముందస్తు ఎన్నికలకు వెళ్లడానికి ఆ పార్టీ రంగం సిద్ధం చేసుకుంటోందని ప్రచారం జరిగింది. ఇవన్నీ వట్టి వదంతులేనని.. ముందుగా ఎన్నికలకు వెళ్లాల్సిన అవసరం లేదని టీడీపీ వర్గాలు అంటున్నాయి. 'ప్రజల్లో సానుకూలత మాకు కొత్తగా వచ్చిందేమీ కాదు. చాలా కాలం నుంచీ రాష్ట్రంలో ఆ వాతావరణం ఉంది. ఇక ముందు కూడా కొనసాగుతుంది. రాష్ట్రం పట్ల టీడీపీ చిత్తశుద్ధిని, ముఖ్యమంత్రి దృఢ వైఖరిని ప్రజలు హర్షిస్తున్నారు. కానీ దీనికన్నా అభివృద్ధిలో మేం చేసిన కృషిని చూపించే ఎన్నికలకు వెళ్లాలనుకుంటున్నాం. నిర్దేశిత సమయంలోనే ఎన్నికలు ఉంటాయి. ముందస్తు ఆలోచన మాకు ఏ కోశానా లేదు' అని ఆ పార్టీకి చెందిన ఉన్నత స్థాయి వర్గాలు తేల్చి చెప్పాయి. 'మాకు కొత్తగా సానుకూల వాతావరణం వస్తే మేం హడావుడి పడాలి. మేం రాజకీయంగా సౌకర్యంగా ఉన్నాం. ప్రజలు మాతో ఉన్నారు. ముందస్తు చర్చే పార్టీలో లేదు' అని ఒక సీనియర్ మంత్రి చెప్పారు.

ఇది మన కష్టార్జితం


"మనది నూతన రాష్ట్రం. చిన్నపిల్లలాంటిది. ఎంతో జాగ్రత్తగా చూసుకోవాలి. రాష్ట్రంలో 90శాతం మంది అధికారులు బాగా పనిచేస్తున్నారు. నాలుగేళ్లగా తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నా.. కష్టార్జితంతో అభివృద్ధి సాధిస్తున్నాం. ఈ నాలుగేళ్లలో తలసరి ఆదాయంలో రూ.50 వేల పెరుగుదల వచ్చింది. వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో జాతీయ సగటుకంటే ఎక్కువ వృద్ధి రేటు ఉంది. ఇప్పుడొస్తున్న ఫలితాలు మన కష్టార్జితం. సంపద సృష్టి, సంపద పంపిణీ సక్రమంగా జరిగితే ఫలితాలు బాగుంటాయన్న దానికి ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ. పైనుంచి తగిన ఊతం లేకపోయినా నాయకత్వం సమర్థంగా ఉన్నప్పుడు ఫలితాలు బాగానే వస్తాయి. సమన్వయంతో పనిచేయడంలో టీమ్ ఏపీ విజయవంతం అవుతోంది."

ప్రజలకు చెప్పండి...

టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు శుక్రవారం తమ పార్టీకి చెందిన 13 వేల మంది నేతలతో రెండుగంటలపాటు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. "రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకునే మనం కేంద్రం నుంచి వైదొలగాం. ఈ విషయాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లండి" అని కోరారు. టీడీపీ కన్ను పొడవాలని ప్రయత్నించి కాంగ్రెస్ తన రెండు కళ్లూ పొడుచుకొందని... న్యాయం చేస్తుందని బీజేపీతో పొత్తు పెట్టుకొంటే ఆ పార్టీ కూడా నిరాశ మిగిల్చిందని వ్యాఖ్యానించారు. పార్టీ నిర్ణయంపై స్పందన ఎలా ఉందని ప్రశ్నించగా... ప్రజలు స్వాగతిస్తున్నారని, పార్టీకి మంచిపేరు వచ్చిందని గ్రామస్థాయి నాయకులు చెప్పారు. ఎన్డీయే నుంచి కూడా బయటకు రావాలని కొన్ని పార్టీలు డిమాండ్ చేస్తున్నాయని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పినప్పుడు... "మన వ్యూహాలు మనకు ఉంటాయి. ఆవేశం అవసరం లేదు. దశలవారీగా నిర్ణయాలు తీసుకొంటాం. మంత్రివర్గం నుంచి బయటకు రావడంపై స్పందన చూద్దాం. ప్రజల మనోభావాలను గుర్తించి ఏమైనా చేస్తారేమో గమనిద్దాం. చేస్తే మంచిదే. చేయకపోతే ఏం చేయాలో అప్పుడు చూద్దాం" అని బదులిచ్చారు. హోదా విషయంలో టీడీపీపై జరుగుతున్న వ్యతిరేక ప్రచారాన్ని గట్టిగా ఎదుర్కోవాలని మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు అభిప్రాయపడ్డారు. మరో వైపు... రాష్ట్ర బడ్జెట్‌కు మంచి ప్రశంసలు వచ్చాయని, ఇందులోని ముఖ్యాంశాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సీఎం ఆదేశించారు.

విజ్ఞతగల నేతగా...

"ఒక జాతీయ చానల్ ఇంటర్వ్యూలో సీనియర్ జర్నలిస్టు నన్ను ఎంతగానో ఇబ్బంది పెట్టేందుకు ప్రశ్నలు వేసినా... అన్నింటికీ జవాబు చెప్పాను. అదే జర్నలిస్టు గతంలో చేసిన ఇంటర్వ్యూల్లో బడా నేతలు సమాధానం చెప్పలేక మధ్యలోనే లేచి వెళ్లిపోయారు. విజ్ఞతగల నాయకుడిగా 2 తెలుగు రాష్ట్రాల మధ్య కలహాలు లేకుండా వ్యవహరించాను."



ఇవ్వాల్సింది ఇవ్వకుండా..

ఏమిటీ ఎదురు దాడి?

కేంద్రం తీరుపై చంద్రబాబు ఫైర్

- యూసీలు పంపిస్తూనే ఉన్నాం
- పట్టించుకోనందునే ప్రజాగ్రహం
- వారి మనోభావాల మేరకే మన నిర్ణయం
- వైసీపీవి నాటకాలని తెలుస్తూనే ఉంది
- మంత్రి పదవులు మనకు తృణప్రాయం
- పార్టీ నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లండి
- టీడీపీ శ్రేణులకు చంద్రబాబు ఆదేశం

అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): "రాజధానికి డబ్బులిచ్చాం... ఏం చేశారని అడుగుతున్నారు. వాళ్లిచ్చింది 2500 కోట్లు! కానీ... రైతులు 40వేల కోట్ల విలువైన 33వేల ఎకరాలు ఇచ్చారు. వారి త్యాగ నిరతికి కేంద్రం కనీస గౌరవం ఇవ్వలేదు. రాజధానికి నిధుల కేటాయింపులో మొండిచేయి చూపించారు. రాష్ట్రానికి సాయం చేయాల్సింది పోయి ఎదురుదాడికి దిగుతున్నారు" అని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. కేంద్రం తీరును పూర్తిగా పరిశీలించాకే కేబినెట్ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. ఆయన శుక్రవారం ఎంపీలతో టెలీకాన్ఫరెన్స్... మంత్రులు, శాఖాధిపతులతో వేర్వేరుగా వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పార్టీలో గ్రామస్థాయి అధ్యక్షుల నుంచి మంత్రుల వరకు ఒకేసారి 13వేల మందితో విడిగా మరో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. విభజన సమస్యలు, వాటిని ఎదుర్కొంటున్న తీరు, కేంద్ర నుంచి తగిన సహాయం అందకపోవడం, కేంద్ర కేబినెట్ నుంచి వైదొలగాలన్న నిర్ణయానికి కారణాలు... వంటి అంశాలను సవివరంగా ప్రస్తావించారు. "కేంద్ర నిధులకు సంబంధించిన వినియోగ ధ్రువపత్రాలు (యూసీ) ఇవ్వకుంటే తర్వాత నష్టం జరుగుతుందని అధికారులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నాం. యూసీలన్నీ పంపించాం. అయినప్పటికీ... వెనుకబడిన జిల్లాలకు ఇచ్చిన రూ.350 కోట్లను కేంద్రం వెనక్కి తీసుకుంది. యూసీలు పంపలేదని సాకులు చెబుతోంది" అని చంద్రబాబు ఆక్రోశించారు. గతంలో హుద్‌హుద్ తుఫాను సమయంలో ప్రధానమంత్రి వెయ్యికోట్లు ఇస్తామని చెప్పి రూ.650కోట్లే ఇచ్చారన్నారు. తాను ఎవరితోనూ విభేదించ దలుచుకోలేదని, అలాగని రాష్ట్రం కోసం రాజీపడేదీ లేదని స్పష్టం చేశారు.

హోదా... హక్కు

ప్రత్యేక హోదా డిమాండ్‌ను కొందరు సెంటిమెంటుగా అభివర్ణిస్తున్నారని... నిజానికి అది రాష్ట్ర ప్రజల హక్కని చంద్రబాబు తెలిపారు. హోదా ఇవ్వడం కేంద్రం ఆలస్యం చేసిన కొద్దీ ప్రజల్లో ఆగ్రహం పెల్లుబుకుతుందని, ప్రజల మనోభావాలను కేంద్రం గుర్తించకపోవడమే అసలు సమస్యని పేర్కొన్నారు. 'హోదాకు సమానమైన ప్రత్యేక ప్యాకేజీ ఇస్తానంటే అంగీకరించాను. ఈఏపీల ద్వారా ఇస్తామని చెప్పి ఇప్పటివరకు ఏమీ ఇవ్వలేదు. మొన్నటి బడ్జెట్‌లో మన రాష్ట్రం పేరే ఎక్కడా ప్రస్తావించలేదు. రాజకీయ లబ్ధి కోసమో లేదా ఎవరి స్వార్థం కోసమో కేంద్ర మంత్రివర్గం నుంచి బయటికి రాలేదు. ఐదు కోట్ల మంది ప్రజల మనోగతాన్ని... వారి ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకొని ఈ నిర్ణయం తీసుకున్నాం. ప్రధాని ఫోన్ చేసినప్పుడు కూడా ఇదే విషయం చెప్పాను. తనను కలిశాక నిర్ణయం తీసుకొంటే బాగుండేదని ఆయన అన్నారు. మన నిర్ణయం గురించి చెబుదామని రాత్రి 7.30 నుంచి 10.30 దాకా ప్రయత్నించినా ఆయన ఫోన్లో అందుబాటులోకి రాలేదు" అని వివరించారు. జైట్లీ ప్రకటన చూశాకే తుది నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. "దేశ రక్షణకు ఇచ్చే నిధులు కూడా అడుగుతారా అన్న పద్ధతిలో ఆయన మాట్లాడారు. నాలుగు బడ్జెట్ల వరకూ ఎదురు చూసినా మనకు చేస్తామన్నవేవీ జరగడం లేదు. ఇవన్నీ ప్రధానికి చెప్పాం. హామీలు నెరవేర్చడానికి మనం పదవుల్లోనే ఉండాల్సిన అవసరం లేదు. ఇంకా ఎన్డీయేలోనే ఉన్నామని, ఇప్పటికైనా చేయవచ్చని ప్రధానికి చెప్పాను" అని వివరించారు. ప్రస్తుతం సొంతంగా కష్టపడి పని చేసి ఫలితాలు సాధిస్తున్నామని తెలిపారు. అందుకు కేంద్రం తోడ్పాటు కూడా కోరుతున్నామన్నారు. "కేంద్రాన్ని గొంతెమ్మ కోరికలేవీ కోరడం లేదు. ఇచ్చిన వాగ్దానాలే అమలు చేయాలని కోరుతున్నాం. చట్టంలో ఉన్నవి... పార్లమెంటు చెప్పినవే చేయాలంటున్నాం' అని వివరించారు. ఆరు మంత్రి పదవులు ఇస్తామని వాజపేయి ఆఫర్ ఇచ్చినప్పుడే తీసుకోలేదని, ఇప్పుడు కూడా రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరడం లేదని గుర్తించగానే తృణప్రాయంగా పదవులు వదిలివేశామన్నారు. ప్రధానిని... కేంద్రాన్ని గౌరవిస్తామని, కానీ రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే విషయంలో వెనక్కు తగ్గేది లేదని ఆయన వ్యాఖ్యానించారు.

ఎంపీలూ... శభాష్

పార్లమెంటులో టీడీపీ ఎంపీలు సమర్థంగా పోరాడుతున్నారని, రాష్ట్ర సమస్యకు జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని చంద్రబాబు ప్రశంసించారు. కేంద్ర మంత్రివర్గం నుంచి టీడీపీ వైదొలగడాన్ని అనేక పార్టీలు సమర్థించాయని ఎంపీలు తెలిపారు. శివసేన, తృణమూల్ సభ్యులు తమను అభినందించారన్నారు. ఎంపీలు సంయమనం కోల్పోరాదని, హుందాగా వ్యవహరించాలని సీఎం సూచించారు. "పార్లమెంటుకు సెలవులు వచ్చిన ఈ రెండు రోజులు మీ నియోజకవర్గాలకు వెళ్లండి. టీడీపీ ఎందుకు ఇంత పెద్ద నిర్ణయం తీసుకుందో ప్రజలకు వివరించండి. సకాలంలో సరైన నిర్ణయం తీసుకోవడమే రాజకీయాల్లో కీలకం! ఆలస్యమైనా... తొందరపడినా నష్టం జరుగుతుంది" అని తెలిపారు. ఇంత సంక్షోభంలో కూడా మంచి బడ్జెట్‌ను రాష్ట్రానికి ఇచ్చారని ఎంపీలు ప్రశంసించారు. రైతులు, పేదలు, మహిళలు, యువతకు ఈ బడ్జెట్ పెద్దపీట వేసిందని చెప్పారు. వైశ్యులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించినందుకు ఎంపీ టీజీ వెంకటేశ్ ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రానికి కేంద్రం ఏం న్యాయం చేసింది... అనే పుస్తకాలను ఎంపీలకు పంపిణీ చేసినట్లు సీఎం రమేశ్ చెప్పారు.

రాజీనామాలు చేస్తే కేంద్రానికే హాయి!

- పార్లమెంటులో అడిగేదెవరు?
- అవిశ్వాసం నిలబడదు
- జగన్ నుంచి మనం నేర్చుకోవడమా?

"పదకొండు కేసుల్లో తొలి నిందితునిగా ఉన్న వ్యక్తి వద్ద నుంచి నేను రాజకీయాలు నేర్చుకోవాలా? పదకొండు కేసుల పార్టీని టీడీపీ అనుసరించాలా?' అంటూ జగన్‌పై చంద్రబాబు మండిపడ్డారు. అవిశ్వాసం, ఎంపీల రాజీనామాలపై వైసీపీ ప్రకటనలను ఆయన తేలిగ్గా కొట్టివేశారు. "వైసీపీది కేసుల బాధ. పైకి పోరాటం చేస్తున్నట్లు నటిస్తూ లోలోపల కలుస్తున్నారు. అందరికీ వారి నటన స్పష్టంగా కనిపిస్తోంది. రాజ్యసభలో మన ఎంపీలు పోరాటం చేస్తుంటే వాళ్ల ఎంపీ విజయ సాయిరెడ్డి కదలకుండా సీట్లో కూర్చుంటున్నారు. వాళ్ల నటనకు మనం స్పందించేది ఏమిటి? అవిశ్వాసం పెడితే ఏమవుతుంది? కేంద్ర ప్రభుత్వం పడిపోతుందా? ఎంపీలు రాజీనామా చేస్తే పార్లమెంటులో నోరు తెరిచి అడిగే నాథుడూ ఉండడు. కేంద్ర ప్రభుత్వం హాయిగా ఊపిరి పీల్చుకొంటుంది. మనకు రావాల్సిన వాటి గురించి అడగాలంటే అక్కడ మనం ఉండాలి. ఆ అవకాశం ఎందుకు పోగొట్టుకోవాలి?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

సంక్షోభంలోనూ సంయమనం

- చంద్రబాబుకు ఇతర పార్టీ ఎంపీల ప్రశంసలు

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): 'ఇంత సంక్షోభంలో కూడా సీఎం చంద్రబాబు ఎంతో సంయమనంతో మాట్లాడారు' అంటూ ఇతర పార్టీల ఎంపీలు ప్రశంసించారని ఎంపీ అవంతి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం ఢిల్లీలోని ఎంపీలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ఎంపీలు అక్కడి విశేషాలను ఆయనకు వివరించారు. 'రాష్ట్రానికి కేంద్రం ఏం న్యాయం చేసింది?' అన్న పుస్తకాలను ఢిల్లీలో ఎంపీలకు, జాతీయ మీడియాకు పంపిణీ చేశామని ఎంపీ సీఎం రమేష్ తెలిపారు. 'మీ ముఖ్యమంత్రి మంచి నిర్ణయం తీసుకున్నారు, మా సహకారం తప్పకుండా ఉంటుంద'ని శివసేన ఎంపీలు మద్దతిచ్చినట్టుగా తోట నరసింహం పేర్కొన్నారు. టీఎంసీ ఎంపీ సుదీప్ బందోపాధ్యాయ కూడా అభినందించారని తెలిపారు. జాతీయ మీడియాలో వచ్చిన కథనాలను కుటుంబరావు చదివి వినిపించారు.

ఎక్కడైనా తొక్కొచ్చు...

బీ అలర్ట్!



- కేంద్ర నిధుల విషయంలో ఆందోళన
- చట్టంలో పెట్టిన లోటే ఇవ్వలేదు
- ఉపాధిహామీ నిధుల్లేవ్
- పోలవరం నిధులపై అనుమానం
- ఏది ఆగినా ప్రజల ముందుకే

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): పునర్విభజన చట్టంలో పేర్కొని.. హక్కుగా రావాల్సిన ఆర్థిక లోటు నిధులే ఇవ్వలేదు. లెక్కల్లో తకరారు చేసి ఇంతే అని చేతులు దులిపేసుకున్నారు. అలాంటిది, కాస్త విచక్షణ ప్రకారం వచ్చే ఇతర నిధుల విషయంలో ఇవ్వాల్సినవి ఇస్తారా అనే ఆందోళన రాష్ట్ర ప్రభుత్వ వర్గాల్లో వ్యక్తమవుతోంది. కేంద్రం నుంచి పలువిధాలుగా వచ్చే నిధులను ఎక్కడైనా తొక్కిపెట్టేయవచ్చని... దీనిపై అత్యంత అప్రమత్తంగా ఉండాలని భావిస్తున్నారు. ఏదో ఒక రూపంలో నిధుల లభ్యత లేకుండా చేసే ప్రమాదం ఉందని అంటున్నారు. పూర్తిగా కేంద్ర నిధులతో నడవాల్సిన పోలవరం ప్రాజెక్టు నుంచి రాష్ట్రంలో భారీగా పనులు జరిగేందుకు ఉపకరిస్తున్న ఉపాధిహామీ నిధుల వరకూ ఎక్కడైనా కొర్రీ పెట్టే అవకాశాలున్నాయి. ఇలాంటి పరిస్థితి ఎదురైతే ఏం చేయాలన్న దానిపైనా మథనం జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అప్రమత్తంగా ఉండాలని, కేంద్రానికి ఇవ్వాల్సిన యూసీలు, ఇతర పత్రాలను సమయం ప్రకారం సమర్పించాలని అధికార యంత్రాంగానికి సూచనలు వెళ్లాయి. కేంద్రంలో ఏపీకి చెందిన అధికారులు చాలామంది కీలక స్థానాల్లోనే ఉన్నా.. రాజకీయ నిర్ణయాలను కాదని ఏ సాయం చేయడానికీ వీలుండదని భావిస్తున్నారు. ఒకవేళ కేంద్రం పక్షపాతంగా వ్యవహరిస్తే, అలాంటి చర్యలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు పెట్టేయడమే సరైన మార్గమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అది కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధుల కోతను ఆపేందుకు తోడ్పడే అవకాశాలున్నాయి. కేంద్రంతో గత కొన్ని రోజులుగా జరుగుతున్న చర్చలతో సహా, రాష్ట్రానికి రావాల్సిన లెక్కలు, వాటిపై కేంద్రం చెప్తున్న అభ్యంతరాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందే పెట్టేశారు. ఇప్పుడు కూడా కేంద్రంవల్ల రాష్ట్రానికి.. అంటే ప్రజలకు కలిగే ఏ ఇబ్బందినైనా వారి ముందే పెట్టాలని నిర్ణయించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలు ఖర్చు చేసింది. ఈ డబ్బులు రాష్ట్ర ప్రభుత్వానికి తిరిగివ్వాలి. అదే సమయంలో నిర్మాణం కోసం, ముఖ్యంగా కొత్త భూసేకరణ చట్టం ప్రకారం పునరావాస కల్పనకు నిధులు ఇవ్వాలి. వీటన్నింటినీ ఎప్పటిలా ఇస్తారా? కాగితాలు అడుగుతూ కాలం గడిపేస్తారా? అన్నది వేచి చూడాలి. రాజధాని అమరావతి నిర్మాణానికి భారీ ఆర్థికసాయం చేస్తామని చెప్పిన మేరకు మాట నిలుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం అంటోంది. కానీ తాము ఇప్పటికే రూ.2,500కోట్లు ఇచ్చామని, ఇక ఇవ్వాలల్సింది వెయ్యికోట్లు మాత్రమేనని కేంద్రం చెబుతోంది. ఇంతటితోనే సరిపెడతారా? అసలు ఇదైనా ఇస్తారా? లేదంటే..యూసీలంటూ కొర్రీలు వేసి అసలేమీ ఇవ్వరా? అనే సందేహం నెలకొంది.

ఆగిన ఉపాధిహామీ నిధులు

వాస్తవానికి ఉపాధిహామీ పథకంలో ఇప్పటికే నిధుల విడుదల ఆలస్యమవుతోంది. 2 నెలల నుంచి ఉపాధి కూలీల వేతనాలకు రావాల్సిన నిధులు కేంద్రం నుంచి విడుదల కావడం లేదు. ఇప్పుడు రాష్ట్రమే ఆ నిధులను సర్దుబాటు చేసింది. వాస్తవానికి దేశంలోనే ఉపాధిహామీ పనుల విషయంలో ఏపీ అగ్రస్థానంలో ఉంది. ఏటా సుమారు ఐదారు వేల కోట్ల రూపాయలు రాష్ట్రానికి వచ్చేలా పనులు చేపట్టింది. ఈ నిధుల విషయంలో కొర్రీలు పెడితే ఇబ్బందులొచ్చే అవకాశాలున్నాయి.

ఉన్నవాటికీ అంతంతే...!

విభజన చట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల విషయంలోనూ ఆలస్యం జరిగే ఆస్కారం ఉంటుందని ప్రభుత్వ వర్గాలు ఆందోళన చెందుతున్నాయి. ఐఐటీ, ఐఐఐటీ, ఐఐఎం తదితర విద్యాసంస్థల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం భూమిని కేటాయించాలి. వాటికి అవసరమైన విద్యుత్, నీరు తదితర సౌకర్యాలు కల్పించాలి. భవనాల నిర్మాణం నుంచి మిగతా పనులన్నీ కేంద్రం చేయాలి. వీటికి సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్) చేయాల్సిన బాధ్యతా కేంద్రానిదే. పలు విద్యాసంస్థలకు ఇంకా ఈ డీపీఆరే కేంద్రం చేయలేదు. ఈ విద్యాసంస్థలకు సగటున రూ.100కోట్లు కూడా ఇవ్వలేదు. ఇలాంటి విద్యాసంస్థలకే సుమారు రూ.2,800కోట్లు రావాల్సి ఉందని అంచనా. ఉదాహరణకు కర్నూలులో ఏర్పాటుకావాల్సిన ట్రిపుల్ ఐటీకి సంబంధించి భవనాల నిర్మాణం, మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆ సీట్లను తమిళనాడులోని కంచిలో ఉన్న ట్రిపుల్ ఐటీలో పెట్టి నింపుతున్నారు. అదే సమయంలో అనంతపురం జిల్లాలో ఏర్పాటుకావాల్సిన కేంద్రీయ విశ్వవిద్యాలయం, విశాఖపట్నంలో ఏర్పాటు చేస్తానన్న గిరిజన వర్సిటీలకు చట్టమే చేయలేదు.

కేంద్ర ప్రాయోజిత పథకాల సంగతి?

దేశవ్యాప్తంగా కేంద్రప్రభుత్వ నిధులతో అమలు చేస్తున్న 29 పథకాలకు నిధుల కేటాయింపు తగ్గించే ఆస్కారముంది. ఈ 29 పథకాల్లో ఇప్పటికే కొన్ని పథకాల్లో రాష్ట్రానికి తక్కువ నిధులొస్తున్నాయి. పీఎంజీఎస్‌వై లాంటి కొన్ని పథకాల్లో మాత్రం తగినన్ని నిధులు వచ్చాయి. రాజకీయ కారణాలతో వీటికీ కోత పెట్టే అవకాశముందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి. సాధారణంగా మావోయిస్టులను కట్టడి చేసేందుకు అవసరమైన నిధులను కేంద్రం రాజకీయాలకు అతీతంగా విడుదల చేస్తుంటుంది. అలాంటివి తప్ప మిగతా నిధుల విషయంలో కొర్రీలు పడే వీలుందని ఆందోళన వ్యక్తమవుతుంది. గ్రేహౌండ్స్ శిక్షణ కేంద్రం ఏర్పాటు కూడా ఆలస్యమవుతుందంటున్నారు.

కేంద్రం దెబ్బకు మొదటి సర్దుబాటు

- ఉపాధి హామీ బకాయిలు చెల్లించిన రాష్ట్రం
- స్వయంగా సీఎం మాట్లాడినా స్పందించని కేంద్రం

అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి): కేంద్రం దెబ్బకు రాష్ట్ర ప్రభుత్వం మొదటి సర్దుబాటు చేసింది. కేంద్ర ప్రభుత్వం నుంచి టీడీపీ మంత్రులు వైదొలిగిన తర్వాత సంబంధాలు అంత సామరస్యంగా ఉండే అవకాశం లేదని గుర్తించిన ప్రభుత్వం సొంత నిధుల నుంచే తాత్కాలికంగా సర్దుబాటుకు వెళ్లింది. ఉపాధిహామీ పథకం కింద కూలీల వేతనాలకు సంబంధించిన నిధులు కేంద్రం నుంచి రాకపోవడంతో రూ.242.89 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుంచి విడుదల చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీచేశారు. వాస్తవానికి ఉపాధిహామీ పథకానికి నిధులు కేంద్రం నుంచి విడుదలవుతాయి. కానీ 2 నెలలుగా కూలీల వేతనాలకు సంబంధించిన నిధులు కేంద్రం నుంచి రావడం లేదు. వీటిని విడుదల చేయించడానికి ఆశాఖ మంత్రి లోకేశ్ అనేక ప్రయత్నాలు చేశారు. చివరకు ముఖ్యమంత్రితో కూడా సంబంధిత కేంద్ర మంత్రికి ఫోన్ చేయించి మాట్లాడించారు. వెంటనే నిధులు విడుదల చేయిస్తామని ఆ శాఖ మంత్రి హామీ ఇచ్చారు. అయినా ఫలితం లేదు. వేతనాలు అందక కూలీలు ఇబ్బందులు పడుతున్నారని మంత్రి లోకేశ్... సీఎం దృష్టికి తీసుకెళ్లడంతో రాష్ట్ర నిధులను ఇవ్వాలని ఆదేశించారు. సోమవారం నుంచి ఇవి బ్యాంకులకు అందుతాయి. వారంలోగా పూర్తిగా క్లియర్ అవుతాయని అంటున్నారు.

మొదటి నుంచీ ఆంక్షలే!

బాబుతో జాగ్రత్తగా ఉండాలని.. అప్పట్లోనే అధికారులకు ప్రధాని హెచ్చరిక?

- కడుపులో దాచుకొన్న రాష్ట్ర ప్రభుత్వం
- పదే పదే ఢిల్లీ రావొద్దని మోదీ సూచన
- రాష్ట్రం కోసం తప్పదేమోనన్న సీఎం



అమరావతి, మార్చి 9(ఆంధ్రజ్యోతి):ఎన్నికల ముందే పొత్తు పెట్టుకొని కేంద్ర ప్రభుత్వంలో భాగస్వామిగా చేరినా మొదటి ఏడాది నుంచే రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలో ఆంక్షల గోడలను ఎదుర్కొంది. ఉదారంగా సాయం అందుతుందని ఆశిస్తే దానికి భిన్నంగా అతికష్టం మీద చాలా పరిమితంగా నిధులు విడుదల కావడం రాష్ట్ర ప్రభుత్వాన్ని హతాశులను చేసింది. మొదటి ఏడాది ఇక్కడ నిధుల లభ్యత లేక కేంద్రం నుంచి రాక విలవిల్లాడిపోయిన పరిస్థితిని ప్రభుత్వ వర్గాలు గుర్తు చేసుకుంటున్నాయి. ప్రధాని మోదీ నిర్దిష్టంగా ఢిల్లీలోని అధికార వర్గాలకు ఇచ్చిన ఆదేశాలే దీనికి కారణమని తర్వాత తెలిసిందని ఉన్నతస్థాయి ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. 'ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రం నుంచి నిధులు రాబట్టడంలో నిపుణుడని, ఆయన విషయంలో జాగ్రత్తగా ఉండాలని అక్కడి అధికారులకు ప్రధాని స్వయంగా చెప్పారు. కరువు వచ్చిందని కరువు నిధులు, వరదలు వచ్చాయని ప్రకృతి వైపరీత్య నిధులు రెండూ ఒకేసారి తీసుకువెళ్లగల సమర్థుడని, ఆయన నుంచి వచ్చే వినతుల విషయంలో ఆచితూచి నిర్ణయం తీసుకోవాలని ప్రధాని వారితో అన్నారు. దీంతో అధికారులు, మంత్రులు మరీ జాగ్రత్తపడి వ్యవహరించడం మొదలుపెట్టారు. ఈ పరిస్థితి ఏమిటో మొదట్లో మాకు అర్థం కాలేదు. తర్వాత కొందరు అధికారులు ప్రధాని చేసిన వ్యాఖ్యలను ఆంతరంగిక సంభాషణల్లో చెప్పారు' అని ఆ వర్గాలు తెలిపాయి. ఈ విషయం తెలిసినా దానిని ముఖ్యమంత్రి కడుపులో దాచుకొని మౌనంగా ఉండిపోయారు. 'ఈ విషయాలు ముఖ్యమంత్రికి బాగా దగ్గరగా ఉండే కొద్ది మందికి తప్ప ఎవరికీ తెలియనివ్వలేదు' అని ఒక సీనియర్ మంత్రి వెల్లడించారు.

ఆ ప్రచారంలో నిజం లేదు

వాజపేయి ప్రధానిగా ఉన్న సమయంలో ఆంధ్రప్రదేశ్ సీఎంగా ఉన్న చంద్రబాబు చాలా నిధులు రాష్ట్రానికి తీసుకువెళ్లారని ఒక ప్రచారం జరిగిందని, మోదీ సహా బీజేపీ సీఎంలు కూడా దీనిని నమ్మేవారని ఆ మంత్రి చెప్పారు. నిజానికి పనికి ఆహారం పథకం కింద బియ్యం ఇవ్వడం తప్ప రాష్ట్రానికి అదనంగా కేంద్రం ఇచ్చిన నిధులేవీ లేవని, అయినా ఆ తరహా ప్రచారం అప్పట్లో అలా జరిగిపోయిందని ఆయన వివరించారు. పన్నెండేళ్ల తర్వాత కూడా ఇంకా ఆ ప్రచారమే మోదీ మనసులో ఉండిపోయి అప్పట్లో అలా ముందు జాగ్రత్త ఆదేశాలు ఇచ్చి ఉంటారని ఆయన అభిప్రాయపడ్డారు. మోదీ తాను ప్రధాని అయిన మొదటి నెలలోనే చంద్రబాబుకు సూచనప్రాయంగా తన మనోగతం ఏమిటో చెప్పేశారు. ఆయన ప్రధాని అయిన తర్వాత కొద్ది రోజులకు చంద్రబాబు ఢిల్లీ వెళ్లి ఆయనను కలిశారు. కొత్త రాష్ట్రం కావడం వల్ల విభజనకు సంబంధించిన అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, వీటి పరిష్కారానికి తాను ఢిల్లీకి ఎక్కువసార్లు రావాల్సిన పరిస్థితి కనిపిస్తోందని ఈ సందర్భంగా చంద్రబాబు ఆయనతో చెప్పారు. 'అలాంటి పని పెట్టుకోవద్దు నాయుడూ జీ. నేను చూడండి. మూడుసార్లు గుజరాత్‌కు ముఖ్యమంత్రి అయినా ఏనాడూ ఢిల్లీ వచ్చేవాడిని కాను. మా అధికారులను పంపి వారితోనే సమస్యలు పరిష్కారం అయ్యేలా చూసుకొనేవాడిని. ముఖ్యమంత్రులు పదేపదే ఢిల్లీకి రావడం అంత మంచి సంప్రదాయం కాదు' అని ఆయన చంద్రబాబుతో అన్నారు. ప్రధాని మనోగతం ఏమిటో బాబుకు అర్థమైంది. తాను ఎక్కువసార్లు ఢిల్లీ రావడాన్ని ఆయన హర్షించడం లేదని గుర్తించారు.

అదే మనసులో పెట్టుకున్నారా?

అదే సమయంలో మోదీ మనసులో తనపై ఏవైనా వ్యతిరేక భావాలు ఉంటే తొలగించే ప్రయత్నం కూడా చంద్రబాబు చేశారు. '2002 గుజరాత్ అల్లర్ల సమయంలో నేను మీ రాజీనామాను కోరాను. అది ఆనాటి పరిస్థితి. నాపై ఆ రోజుల్లో ఒత్తిడి అధికంగా ఉంది. దానిని మనసులో పెట్టుకోవద్దు. అవి మర్చిపోయే నేను మీతో పొత్తుకు ముందుకు వచ్చాను. గతంలో నేను కొంతకాలం జాతీయ రాజకీయాల్లో క్రియాశీలంగా ఉన్న మాట నిజం. ఇప్పుడు నాకు అంత ఆసక్తి లేదు. కొత్తగా ఏర్పడిన రాష్ట్రాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత నాపై ఉంది. ప్రజలు ఎంతో నమ్మకంతో నన్ను గెలిపించారు. ఇప్పుడు రాష్ట్రం తప్ప నా మనసులో మరేమీ లేదు. మీకు ఈ విషయంలో స్పష్టత ఉంటే మంచిదని ముందే చెబుతున్నాను' అని ఆయన పేర్కొన్నారు. తనకు ఇంతగా చెప్పాల్సిన అవసరం లేదని, తాను పాత విషయాలేవీ గుర్తు పెట్టుకోలేదని మోదీ ఆయనతో అన్నారు.

లక్ష కోట్ల రూపాయల్లో ఏపీకి ఇచ్చింది 2,545 కోట్లే

న్యూఢిల్లీ, మార్చి 9(ఆంధ్రజ్యోతి):కేంద్రం చెబుతున్న లెక్కలకు, చేతలకు పొంతన లేదన్న విషయం మరోసారి రుజువైంది. జాతీయ రహదారుల అభివృద్ధి ప్రాజెక్టు నాలుగో దశ కింద వివిధ రాష్ట్రాల్లో రూ.లక్ష కోట్ల విలువైన ప్రాజెక్టులకు నిధులు కేటాయించగా...ఆ నిధుల్లో ఆంధ్రప్రదేశ్‌కు దక్కింది కేవలం రూ.2,545.48 కోట్లు మాత్రమే. ఈ మేరకు లోక్‌సభలో ఎంపీ తమ్రధ్వాజ్ సాహూ అడిగిన ఓ ప్రశ్నకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అందులో ఏపీ రహదారులకు రూ.1,645.48 కోట్లు కేటాయించగా రూ. 1,498.79 కోట్లు ఖర్చు చేసింది. మిగతా రూ.900 కోట్లు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చేపట్టే కార్యక్రమాల్లో భాగంగా విజయవాడ-రాంచీ రోడ్డు నిర్మాణానికి కేటాయించారు. ఇలా కేటాయించిన మొత్తంలో రూ.2,126.55 కోట్లను ఖర్చు చేశారు.

ప్రత్యేక హోదా ఉనికిలో లేదు

- జీఎస్టీ రాయితీలూ ఇవ్వడం లేదు.. లోక్‌సభలో కేంద్రం పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ప్రత్యేక హోదా ప్రస్తుతం ఉనికిలో లేదని, 14వ ఆర్థిక సంఘం సిఫారసులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన తర్వాత ఆ ప్రస్తావనే లేదని కేంద్రం పునరుద్ఘాటించింది. లోక్‌సభలో టీడీపీ ఎంపీ మురళీమోహన్ అడిగిన ప్రశ్నకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పొన్‌రాధాకృష్ణన్ శుక్రవారం లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. సాధారణ రాష్ట్రాలకు, హోదా కలిగిన రాష్ట్రాలకు మధ్య ఎటువంటి తేడాను ఆర్థిక సంఘం సూచించలేదని పేర్కొన్నారు. సెంట్రల్ జీఎస్టీ, సమీకృత జీఎస్టీ, రాష్ట్ర జీఎస్టీల రీయింబర్స్ రాయితీలు కూడా ఇవ్వడంలేదని ఆర్థిక శాఖ మరో సహాయ మంత్రి శివప్రతాప్ శుక్లా అదే సభలో చెప్పారు. బీజేపీ ఎంపీ అనురాగ్ సింగ్ ఠాకూర్ అడిగిన ఓ ప్రశ్నకు లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. ప్రత్యేక హోదా కలిగిన రాష్ట్రాలకు కూడా ఎటువంటి రాయితీలూ ఇవ్వడం లేదన్నారు. అయితే కేంద్ర ఎక్సైజ్ గత నిబంధనల ప్రకారం హోదా కలిగిన రాష్ట్రాల్లోని అర్హులైన పారిశ్రామిక యూనిట్లకు ఐజీఎస్టీ, సీజీఎస్టీ తిరిగి చెల్లించాలని మాత్రమే కేంద్రం నిర్ణయం తీసుకుందన్నారు.

స్వచ్ఛ భారత్‌కు మనోవర్తి డబ్బు!

▸▸ 45 లక్షలిచ్చిన కశ్మీరు మహిళ



జమ్ము, మార్చి 9: భర్త నుంచి విడిపోయాక వచ్చిన మనోవర్తిని స్వచ్ఛభారత్ మిషన్‌కు విరాళంగా ఇచ్చి ఓ మహిళ తన ఉదారతను చాటుకున్నారు. జమ్మూకు చెందిన డాక్టర్ మేఘా మహాజన్‌కు భర్త నుంచి విడిపోయాకు రూ.45 లక్షల మనోవర్తి లభించింది. ఆ మొత్తాన్ని ఆమె స్వచ్ఛ భారత్ కోశ్‌కు విరాళంగా ఇచ్చారు. 2011 నుంచి ఆమె కోర్టులో మనోవర్తి కోసం న్యాయ పోరాటం చేశారు. 'నేను ప్రధాని మోదీకి వీరాభిమానిని. ఆయన స్వచ్ఛ భారత్ కోసం అద్భుతమైన పని చేస్తున్నారు. ఇంతకన్నా గొప్ప పని మరేదీ లేదు' అని మేఘా మహాజన్ చెప్పారు.

డయ్యూ.. పూర్తిగా సౌరవిద్యుత్ మయం

▸▸ దేశంలోనే మొట్టమొదటి యూటీగా రికార్డు

సూరత్, మార్చి 9: పూర్తిస్థాయిలో సౌరవిద్యుత్‌ను వినియోగించిన మొట్టమొదటి కేంద్రపాలిత ప్రాంతం (యూటీ)గా డయ్యూ రికార్డు సృష్టించింది. ఇక్కడ సౌర విద్యుత్ ప్లాంట్లను నెలకొల్పడంతో విద్యుత్ కోతలు, చార్జీలు తగ్గిపోయాయి. 50 ఎకరాల్లో సౌరవిద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేశారు. దీనిద్వారా రోజుకు 13 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని డయ్యూ విద్యుత్ శాఖ ఈఈ మిలింద్ తెలిపారు.

వేలంలో గాంధీ అరుదైన చిత్రానికి 27లక్షలు

వాషింగ్టన్, మార్చి 9: అమెరికాలో మహాత్మాగాంధీ అరుదైన చిత్రం రికార్డు ధరకు అమ్ముడుపోయింది. మహాత్ముడు మదన్ మోహన్ మాలవియాతో కలిసి నడుస్తున్న ఆ ఫొటోను.. బోస్టన్‌కు చెందిన ఆర్ఆర్ సంస్థ వేలానికి పెట్టింది. 1931లో లండన్‌లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం అనంతరం ఈ ఫొటోను తీసినట్లు ఆర్ఆర్ సంస్థ వెల్లడించింది. ఫొటోపై ఎంకే గాంధీ అని ఫౌంటేన్ పెన్‌తో చేసిన సంతకం ఉంది. వేలంలో ఈ ఫొటోకు రూ.27లక్షల ధర పలికింది.

సరిహద్దు సైనికులకు పూర్తిస్థాయి పింఛను

న్యూఢిల్లీ, మార్చి 9 : భారత్-చైనా సరిహద్దుల్లో కాపలా కాస్తూ అమరులైన, గాయపడిన సైనికులను ప్రత్యేక పెన్షన్ పథకం పరిధిలోకి తెస్తూ భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్‌తో సరిహద్దును పంచుకునే ఎల్ఓసీ, అంతర్జాతీయ సరిహద్దు (ఐబీ) వద్ద కాపలా కాస్తున్న భద్రతా సిబ్బందికి ఇంతకుముందు 'ఉదార కుటుంబ పెన్షన్' పథకాన్ని అమలు చేశారు. ఈ పథకం ద్వారా సైనికులు వందశాతం పెన్షన్ పొందుతారు. ఇంతకుముందు 'సాధారణ కుటుంబ పెన్షన్' పథకం ప్రకారం 30 శాతం మాత్రమే ఇచ్చేవారని అధికారులు తెలిపారు.

యూపీలో మోదీ విగ్రహం ముక్కు ధ్వంసం

▸▸ మధ్య ప్రదేశ్‌లో నేతాజీ విగ్రహానికి ఎర్ర రంగు



అలహాబాద్, మార్చి 9: యూపీలోని ఓ శివాలయం ముందు స్థాపించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విగ్రహాన్ని గుర్తుతెలియని వ్యక్తులు పాక్షికంగా ధ్వంసం చేశారు. ఇటీవల పలు రాష్ట్రాల్లో లెనిన్, పెరియార్, ఎస్పీ ముఖర్జీ, అంబేద్కర్, మహాత్మా గాంధీల విగ్రహాలను ధ్వంసం చేసిన ఉదంతాల నేపథ్యంలో.. ఈ ఘటన కలకలం రేపింది. 2014 ఎన్నికలకు ముందు కౌశాంబి జిల్లా భగ్వాన్‌పూర్ బహుగారా గ్రామంలోని శివాలయం వద్ద నరేంద్ర మోదీ విగ్రహాన్ని స్థాపించారు. గురువారం ఆ విగ్రహం ముక్కు భాగం దెబ్బతిన్నదని కొందరు గ్రామస్థులు గుర్తించారు. ఈ ఘటనకు బాధ్యులను గుర్తించాల్సి ఉందని పోలీసులు తెలిపారు. మరోవైపు మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో గుర్తుతెలియని వ్యక్తులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఎర్ర రంగు పూశారు.

బీజేపీ అసహనానికి విగ్రహాల కూల్చివేతే నిదర్శనం

▸▸ ఢిల్లీలో వామపక్షాల ర్యాలీలో సీపీఎం నేత ప్రకాశ్ కారత్



వామపక్షాల ర్యాలీలో మాట్లాడుతున్న సీపీఎం నేత ప్రకాశ్ కారత్

న్యూఢిల్లీ, మార్చి 9: లెనిన్, పెరియార్ విగ్రహాల కూల్చివేత బీజేపీ అసహనానికి నిదర్శనమని సీపీఎం జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి ప్రకాశ్ కరత్ దుయ్యబట్టారు. విగ్రహాల కూల్చివేతను నిరసిస్తూ శుక్రవారం ఏడు వామపక్ష పార్టీలు సీపీఐ, సీపీఎం, ఏఐఎఫ్‌బీ, ఆర్ఎస్‌పీ, సీపీఐ(ఎంఎల్), ఎస్‌యూసీఐ, సీజీపీఐ పార్లమెంట్ స్ట్రీట్‌లో భారీ ర్యాలీ నిర్వహించాయి.

ప్లస్‌టూ విద్యార్థికి కత్తిపోట్లు

▸▸ పరీక్షకు ముందు సహ విద్యార్థుల దుశ్చర్య

చెన్నై, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తరగతి గదిలో విద్యార్థుల మధ్య చోటుచేసుకున్న ఘర్షణ కత్తిపోట్లకు దారి తీసింది. పోలీసుల కథనం మేరకు... లంక శరణార్థి ఎన్.అర్జునన్ (17) శుక్రవారం ఉదయం ప్లస్‌టూ పరీక్ష రాసేందుకు వచ్చాడు. ఆ సమయంలో తోటి విద్యార్థులిద్దరితో ఘర్షణ జరిగింది. దీంతో వారు అతణ్ని కత్తులతో పొడిచి పరారయ్యారు. ఈ నెల 1న తిరునల్వేలి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో ఇదే తరహాలో 9వ తరగతి విద్యార్థిపై మరో విద్యార్థి కత్తితో దాడి చేశాడు.

అప్పుల్లో టీఆర్ఎస్, టీడీపీ

న్యూఢిల్లీ, మార్చి 9: తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న టీఆర్ఎస్, టీడీపీలు అప్పుల్లో ఉన్నాయి. అసోసియేషన్ ఆఫ్ డెమోక్రాటిక్ రిఫార్మ్స్ (ఏడీఆర్) నివేదిక ఈ విషయాన్ని వెల్లడించింది. టీఆర్ఎస్‌కు రూ. 15.97 కోట్లు.. టీడీపీకి రూ. 8.18 కోట్ల మేర అప్పులు ఉన్నట్లు పేర్కొంది. వైఎస్ఆర్‌సీపీకి రూ. 1.16 కోట్ల మేర ఆస్తులున్నాయని తెలిపింది. ప్రాంతీయ రాజకీయ పార్టీల్లో అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ అధిక నికర ఆస్తులను కూడబెట్టుకుందని వివరించింది. 2011-12లో సమాజ్‌వాదీకి రూ. 212.86 కోట్ల ఆస్తులుండగా.. 2015-16లో అవి రూ. 634.96 కోట్లకు పెరిగినట్లు ప్రకటించింది. రెండో స్థానంలో ఉన్న ఏఐడీఎంకేకి 2011-12లో రూ. 88.21 కోట్ల ఆస్తులుండగా.. 2015-16లో అవి 155 శాతం (రూ. 224.87 కోట్లు) మేర పెరిగినట్లు తెలిపింది.

పాకిస్థాన్.. స్పెషల్ టెర్రరిస్ట్ జోన్!

▸▸ ఉగ్రవాదానికి అది స్వర్గధామం

▸▸ యూఎన్‌హెచ్ఆర్‌సీలో భారత్ గళం

న్యూఢిల్లీ, మార్చి 9: ఇన్నాళ్లు పాకిస్థాన్‌ను 'టెర్రరిస్థాన్'గా సంబోధించిన భారత్.. ఇప్పుడు 'స్పెషల్ టెర్రరిస్టు జోన్ (ఎస్‌టీజే)'గా దుయ్యబట్టింది. పాకిస్థాన్‌లో ఇలాంటి జోన్‌లో ఎన్నో ఉన్నాయని, ఉగ్రవాదానికి అది స్వర్గధామంగా మారిందని ఐక్యరాజ్య సమితి వేదికగా మరోసారి గళమెత్తింది. "ఇన్నాళ్లు పాకిస్థాన్‌ను 'ప్రత్యేక ఆర్థిక మండలి(స్పెషల్ ఎకానమిక్ జోన్)'గా భావించేవాళ్లం. ఇప్పుడు 'ప్రత్యేక ఉగ్రవాద మండలి (స్పెషల్ టెర్రరిస్టు జోన్)'గా పిలువడమే సముచితం. ఆ దేశం ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోంది. ఇతర దేశాలకు ఎగుమతి చేస్తోంది..' అని గురువారం జెనీవాలో జరిగిన ఐక్యరాజ్య సమితి మానవహక్కుల మండలి (యూఎన్‌హెచ్ఆర్‌సీ)లో భారత ప్రతినిధి మినీ దేవీ కుమమ్ ఎండగట్టారు. జమ్ముకశ్మీర్‌లో మానవహక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయంటూ ఇటీవల పాకిస్థాన్ ఆరోపించడాన్ని ఆమె తప్పుబట్టారు. 'ఉగ్రవాదమే అతిపెద్ద మానవ హక్కుల ఉల్లంఘన. టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్థాన్ మా దేశాన్ని నిందించడం ఏమిటి? జమ్ముకశ్మీర్‌లో ప్రధాన సమస్య పాకిస్థాన్ ఉగ్రవాదమే..' అని మినీ దేవీ కుమమ్ నిలదీశారు. పాకిస్థాన్‌లోనే మానవహక్కుల ఉల్లంఘనలు జరుగుతున్నాయని, ఇందుకు బెలూచిస్థాన్, సింధ్ ప్రాంతాలే నిదర్శనమన్నారు. గత సెప్టెంబర్‌లో న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశంలో .. పాకిస్థాన్‌ను 'టెర్రరిస్థాన్'గా భారత్ పిలిచింది.

మళ్లీ మోదీని రానివ్వం

పార్లమెంట్‌ను మూసేయండి.. ఇంటికి పోతాం.. విద్వేషం, మత దురభిమానం పెరిగిపోయాయి.. ఇండియా టుడే సదస్సులో సోనియా

ముంబై, మార్చి 9: ప్రధాని నరేంద్ర మోదీ పాలనపై, బీజేపీ ఆలోచనాసరళిపై కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. "మన దేశం, సమాజం, స్వేచ్ఛ... అన్నీ నిరంతరం ప్రమాదంలో పడుతూనే ఉన్నాయి. చరిత్రను తిరగరాస్తున్నారు. నిజాలని అబద్ధాలుగా మారుస్తున్నారు. దేశంలో దురభిమానం, మత విద్వేషం, అసహనం పెరిగిపోయాయి.. దీనికి అడ్డుకట్ట పడాలి" అని ఆమె 'ఇండియా టుడే' ఛానెల్ నిర్వహించిన సదస్సులో కేంద్రాన్ని దునుమాడారు. పార్టీ అధ్యక్ష పదవిని వదులుకున్నాక తొలిసారిగా ఆమె అనేక రాజకీయ, వ్యక్తిగత అంశాలపై మనసు విప్పి మాట్లాడారు.



ప్రియాంక భవిత..

ప్రస్తుతం ప్రియాంక తన పిల్లలతో బిజీగా ఉంది. వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దే పనిలో ఉంది. రాజకీయంగా ఆమె పాత్ర రాయ్‌బరేలీ, అమేథీలకు మాత్రమే పరిమితం. భవిష్యత్తులో ఏమవుతుందో ఎవరు చెప్పగలరు? అని సోనియా పేర్కొన్నారు.

ప్రశ్నిస్తే తప్పు...

"కనిష్ఠ ప్రభుత్వం.. గరిష్ఠ పాలన అని మోదీ తరుచూ తమ గురించి చెప్పుకొంటారు. అరవయ్యేళ్ళ పాటు అన్నీ తప్పిదాలే అంటారు. అంటే 2014కు ముందు పెద్ద అగాధమేమైనా ఉందా? అభివృద్ధి అంతా 2014 తరువాతే జరిగిందా? ఇది దేశప్రజలను, వారి మేధస్సును అవమానించడం కాదా?" అని ప్రశ్నించారు. "రెచ్చగొట్టేట్లుగా ప్రస్తుత పాలకులు మాట్లాడుతున్నారు. ఇవి ఓ పథకం ప్రకారం వస్తున్న ప్రమాదకర ధోరణులు. దేశంలో ప్రశ్నిస్తే ఇపుడు తప్పు. సంరక్షక సమూహాలు చెలరేగుతున్నాయి. మత ఉద్రిక్తతలను రెచ్చగొడుతున్నారు. రాజ్యాంగాన్నే మార్చేస్తామని, అందుకే వచ్చామని బీజేపీ మంత్రులంటారు. స్వేచ్ఛగా ఆలోచించడానికి, పెళ్లి చేసుకోడానికి కూడా భయపడే పరిస్థితి.. ప్రైవేటు సైన్యాలు స్వైరవిహారం చేస్తున్నాయి" అని చెరిగిపారేశారు. "పార్లమెంటరీ మెజారిటీ అంటే తొక్కేయడమేనా? చర్చని, చట్టాలని కాలరాయడమేనా? సంప్రదాయంగా వస్తున్న విధానాలను అడ్డంగా కుమ్మేస్తున్నారు. దర్యాప్తు సంస్థల్ని ఉసిగొల్పి ప్రత్యర్థుల్ని టార్గెట్ చేస్తున్నారు" అని ధ్వజమెత్తారు.

గాంధీ కుటుంబ ఏతరులూ అధ్యక్షులు కావొచ్చు

భవిష్యత్తులో నెహ్రూ-గాంధీ కుటుంబానికి చెందని వ్యక్తి కూడా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడయ్యే అవకాశం ఉందని సోనియా అన్నారు. మీ కుటుంబానికి చెందని వ్యక్తికి కాంగ్రెస్ నాయకత్వం దక్కే అవకాశం ఉందా? అని ప్రశ్నించినప్పుడు.. 'ఎందుకు లేదు' అని ఆమె సమాధానమిచ్చారు. గాంధీ కుటుంబానికి చెందని వ్యక్తి నాయకుడిగా ఉంటే కాంగ్రెస్ మనుగడ సాధించగలదా? అని ప్రశ్నించినప్పుడు ఈ ప్రశ్నను కాంగ్రెస్ కార్యకర్తలకు వేయాలన్నారు. నాయకులను ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకునే సంప్రదాయం కాంగ్రెస్‌లో ఉందని చెప్పారు.

వాజ్‌పేయికీ- మోదీకి ఇదీ తేడా..

'ఎదుటివాళ్ళు చెప్పే మాట విందాం.. అన్న భావనే మోదీ ప్రభుత్వానికి లేదు. పార్లమెంట్‌లో విపక్షాల గొంతు నొక్కేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు' అన్నారామె. "నేనూ, వాజ్‌పేయి కూడా గతంలో విభేదించుకునేవాళ్ళమే. కానీ వాజ్‌పేయి పార్లమెంటరీ సంప్రదాయాలను పాటించేవారు. నేడది లేదు. మోదీ ప్రభుత్వం మంచి చెబితే వినదు" అని ఆమె వాజ్‌పేయి- మోదీ పాలనల వైరుధ్యాన్ని వివరించారు. "మా మాట వినే అవకాశం ఇవ్వనపుడు పార్లమెంటెందుకు? మూసేయండి... మేం ఇంటి కెళ్లిపోతాం" అని ఆగ్రహంగా అన్నారు. "ఒక వ్యక్తిగా మోదీ గురించి నాకేమీ తెలియదు. నేను సలహాలివ్వను. ఆయన దేశానికి ప్రధాని. సలహాలిచ్చేవారు ఆయన చుట్టూ చాలా మంది ఉంటారు" అని వ్యాఖ్యానించారు.

భారత్ వెలిగిపోతోంది.. అచ్ఛే దిన్

2019 ఎన్నికల్లో కాంగ్రెసే గెలుస్తుందని, మళ్లీ బీజేపీని అధికారంలోకి రానివ్వబోమని ఆమె చెప్పారు. కొన్ని పక్షాల నేతలకు విందు సమావేశం ఏర్పాటు చేయడంపై స్పందిస్తూ- 'మేం తరుచూ కలుస్తుంటాం. భావసారూప్యం గల పార్టీలతో కలిసి పనిచేసే అంశాన్ని చర్చిస్తాం' అన్నారామె. 2014 ఎన్నికల్లో బీజేపీ పోల్ మేనేజ్‌మెంట్‌తో తాము పోటీ పడలేకపోయామని ఒప్పుకొన్నారు. 'మేం రెండు పర్యాయాలు అధికారంలోకి వచ్చాం. సహజంగానే కొంత ప్రభుత్వ-వ్యతిరేకత ఉంటు ంది. అవినీతి అనేది ఒక ప్రచారాంశం మాత్రమే. దాన్ని భూతద్దంలో చూపారు. ఉదాహరణకు 2జీ స్పెక్ట్రమ్ లాంటి వాటిని..! ఆ ఓటమి నుంచి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని నిర్ణయించుకొన్నాం' అని పేర్కొన్నారు. అనేక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోవడంపై బదులిస్తూ- గెలుపోటములు సహజమన్నారు. "మోదీ ఆశలు చూపి అధికారంలోకొచ్చారు. అవన్నీ భ్రాంతిగా తేలింది. ఏడాదికి కోటి ఉద్యోగాలన్నారు.. ఏమైంది? 2004లో వాజ్‌పేయి..'భారత్ వెలిగిపోతోంది' అన్న నినాదం ఇచ్చారు.. ఇపుడు మోదీ 'అచ్ఛే దిన్' అంటున్నారు. దీనికీ నాటి నినాదానికి పట్టిన గతే పడుతుంది" అని జోస్యం చెప్పారు.



జోక్యం చేసుకోను..

రాహుల్‌గాంధీ నాయకత్వానికి తానేమీ దిశానిర్దేశం చేయడం లేదని, అసలు చొరవ కూడా తీసుకోనని సోనియా స్పష్టం చేశారు. "రాహుల్‌కి నిర్దిష్టమైన ఆలోచనలు ఉన్నాయి. ఏదో చెయ్యాలనుకుంటున్నాడు. యువతరానికి ప్రాధాన్యం ఇస్తూనే సీనియర్లను గౌరవించి, పార్టీకి వారు చేసిన సేవలను గుర్తుపెట్టుకొనే వైఖరి తనది. యువ నాయకత్వాన్నే కోరుకుంటున్నాడు. ఒకవేళ సలహాలు కోరితే ఇస్తాను." అని ఆమె వివరించారు. పార్టీ ఆదేశిస్తే 2019 ఎన్నికల్లో తాను రాయ్‌బరేలీ నుంచే పోటీచేస్తానని ఆమె ప్రకటించారు.



సినిమాలూ చూస్తున్నా..

అధ్యక్ష బాధ్యతల నుంచి తప్పుకొన్నాక నాకు కాస్త టైము చిక్కుతోంది. ఇతర పనుల మీద దృష్టి పెట్టగలుగుతున్నాను. సినిమాలు కూడా చూసే వీలు ఏర్పడింది. మా అత్తగారు ఇందిరాగాంధీకి, నా భర్త రాజీవ్‌కు మధ్య సాగిన ఉత్తరప్రత్యుత్తరాలను ఒక ఆర్డర్‌లో పెడుతున్నాను. వాటిని డిజిటైజ్ చేస్తాను. సెంటిమెంటల్‌గా అవి నాకు చాలా ముఖ్యం. నేను రీడర్‌నే తప్ప లీడర్‌ని కానని కొందరనేవారు. అది నిజమేనేమో! కానీ నా ప్రాథమ్యాలు నాకున్నాయి.. ఇక రాజీవ్‌తో నా పరిచయం సంగతి అందరికీ తెలిసిన విషయమే.. రాహుల్ రాజకీయాల్లోకి రావడం తొలినాళ్ళలో నాకు ఇష్టం లేని మాట నిజమే. ఆయనను చంపేస్తారన్న భయంతోనే రాజకీయాలు మనకొద్దు అన్నాను. కానీ తప్పనిసరి అయింది..



నా కంటే మన్మోహనే బెటరని ప్రధానిని చేశా

2004లో జరిగిన పరిణామాలను సోనియా జ్ఞప్తికి తెచ్చుకున్నారు. "నా పరిమితులు నాకు తెలుసు. ప్రధాని పదవికి నా కంటే మన్మోహన్‌సింగే బెటరని నేను భావించాను. ఆయన ఆర్థికవేత్త.. సమర్థుడన్న భావనతోనే ఆయనను ఎంపిక చేశాం. ప్రధానిగా నా కంటే మంచి నిర్ణయాలు తీసుకొంటారని భావించాం. మా అభిప్రాయం తప్పు కాదు. ఆయన నేతృత్వాన్ని మిత్రులందరూ సమ్మతించారు" అని సోనియా వివరించారు.

కొరియాలపై శాంతి కపోతం!

చర్చలకు ట్రంప్-కిమ్ అంగీకారం.. మే నెలలో శిఖరాగ్ర సమావేశం!

▸▸ ఒప్పందం కుదిరే వరకు ఆంక్షలే

▸▸ అమెరికా అధ్యక్షుడి స్పష్టీకరణ



వాషింగ్టన్, మార్చి 9: మానవాళికి శుభవార్త. ప్రపంచాన్ని ఏడాదికాలంగా అణుయుద్ధం ముంగిట నిలబెట్టిన అమెరికా-ఉత్తర కొరియాలు చర్చల దిశగా పయనిస్తున్నాయి. ఇరు దేశాల అధ్యక్షులు ముఖాముఖి చర్చలకు అంగీకారం తెలిపారు. మే నెలలో చర్చలు జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. వారం క్రితం దక్షిణ కొరియా జాతీయ భద్రత సలహాదారు చుంగ్ యూయాంగ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఉత్తర కొరియాను సందర్శించింది. ఉత్తర కొరియా దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్‌తో చర్చలు జరిపింది. ఈ సందర్భంగా కిమ్ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌తో శిఖరాగ్ర చర్చలకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ మేరకు కిమ్ అందించిన చర్చల ఆహ్వాన పత్రాన్ని చుంగ్ అమెరికాకు వచ్చి గురువారం అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌కు చేరవేశారు. చర్చల ఆహ్వానాన్ని మన్నిస్తూ వెంటనే శ్వేతసౌధం ఒక ప్రకటన జారీ చేసింది. కిమ్‌తో చర్చలకు ట్రంప్ సరేనన్నారని తెలిపింది. వేదిక, తేదీ నిర్ణయించాల్సి ఉందని చెప్పింది. ఉత్తర కొరియా, అమెరికా జాతీయ భద్రత సలహాదారుల సమావేశంలో శిఖరాగ్ర చర్చలకు సానుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. చర్చలు జరిగితే చరిత్రలో అమెరికా-ఉత్తర కొరియా దేశాధినేతల మధ్య జరిగే తొలి శిఖరాగ్ర చర్చలు ఇవే అవుతాయి. చర్చల విషయాన్ని ట్రంప్ తన ట్విట్టర్ ఖాతాలో ధ్రువీకరించారు. అణు నిరాయుధీకరణ ఒప్పందం కుదిరే వరకు ఉత్తర కొరియాపై ఆంక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. కిమ్ జోంగ్ ఉన్ దక్షిణ కొరియా ప్రతినిధి బృందంతో కొరియా ద్వీపకల్పంలో అణు నిరాయుధీకరణ గురించి చర్చించారని చెప్పారు. కిమ్-ట్రంప్‌ల మధ్య గత ఏడాది కాలంగా విద్వేష పూరిత వ్యాఖ్యానాలు కొనసాగాయి. గత నవంబరులో అణు పరీక్షలు, క్షిపణి పరీక్షల అనంతరం పూర్తి స్థాయి అణు శక్తి సంపన్న దేశంగా అవతరించానని ఉత్తర కొరియా ఘనంగా ప్రకటించుకుంది. ఆ తర్వాత అమెరికా ఉత్తర కొరియాపై ఆంక్షలను గట్టిగా అమలు చేయడంతో వాతావరణంలో మార్పు వచ్చింది. ట్రంప్‌కు కిమ్ తరఫున ఆహ్వాన పత్రాన్ని అందజేయడానికి వాషింగ్టన్‌కు వచ్చిన దక్షిణ కొరియా బృందం ఉత్తర కొరియా అధ్యక్షుడిని చర్చల మార్గం పట్టించిన ఘనత ట్రంప్‌దేనని కొనియాడింది. ఇది చరిత్రాత్మక ఘట్టమని దక్షిణ కొరియా కొనియాడింది.



నారీ శక్తి పురస్కారాలను అందుకున్న మహిళలతో ప్రధాని నరేంద్ర మోదీ ముచ్చటించారు. చిత్రంలో కేంద్ర మంత్రి మేనకా గాంధీ ఉన్నారు. సెక్స్ వర్కర్ల రక్షణ, ఎయిడ్స్ వ్యాప్తి నిరోధానికి చేస్తున్న ఉద్యమానికి గాను తెలంగాణకు చెందిన బండారి జయమ్మ (మొదటి వరుసలో ఎడమ నుంచి రెండో వ్యక్తి) ఈ పురస్కారాన్ని అందుకున్నారు

ముక్త్యాల రాణి కన్నుమూత

▸▸ చెన్నైలో వాసిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ మృతి

చెన్నై, జగ్గయ్యపేట రూరల్, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): ముక్త్యాల సంస్థానం చివరి రాణి, జగ్గయ్యపేట మాజీ శాసన సభ్యురాలు వాసిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ (97) కన్నుమూశారు. ఆమె కొంతకాలంగా చెన్నైలోని తన పెద్ద కుమార్తె, ప్రపంచ తెలుగు సమాఖ్య అధ్యక్షురాలు, కేసీపీ సిమెంట్స్ ఛైర్మన్ వెలగపూడి లక్ష్మణ ఇందిరాదత్ వద్ద ఉంటున్నారు. గురువారం రాత్రి 8.30 సమయంలో ఒక్కసారిగా తీవ్ర అస్వస్థతకు గురైన ఆమెను ఆస్పత్రికి తీసుకెళ్లేలోపే తుదిశ్వాస విడిచారు. ఆదివారం ఆమె స్వగ్రామం ముక్త్యాలలోని కృష్ణానది తీరాన అంత్యక్రియలు జరుపుతామని కుటుంబ సభ్యులు తెలిపారు. రాజ్యలక్ష్మమ్మ భర్త ముక్త్యాల రాజా వాసిరెడ్డి రామగోపాలకృష్ణ మహేశ్వరప్రసాద్ నాగార్జున సాగర్ డ్యాం నిర్మాణం కోసం రూ.53 లక్షలు విరాళమిచ్చారు. రాజ్యలక్ష్మమ్మ మృతికి ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రగాఢ సంతాపం తెలిపారు.



తల్లి రాజ్యలక్ష్మమ్మ పార్థివదేహానికి ఇందిరాదత్తు నివాళి, (ఇన్‌సెట్‌లో) వాసిరెడ్డి రాజ్యలక్ష్మమ్మ



త్రిపుర ముఖ్యమంత్రి విప్లవ్‌కుమార్‌దేవ్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో అభిమానులకు ప్రధాని మోదీ, అమిత్‌షా అభివాదం

త్రిపుర సీఎంగా విప్లవ్‌దేవ్ ప్రమాణం

▸▸ రాష్ట్ర అభివృద్ధికి పూర్తిగా సహకరిస్తాం : మోదీ

▸▸ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైన మాణిక్ సర్కార్

అగర్తల, మార్చి 9 : త్రిపుర ముఖ్యమంత్రిగా విప్లవ్‌కుమార్ దేవ్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్ర గవర్నర్ తథాగత్ రాయ్ ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. కుమార్‌తోపాటు ఉప ముఖ్యమంత్రిగా జిష్ణుదేవ్ బర్మన్, ఇతర మంత్రులుగా ఏడుగురు ప్రమాణం చేశారు. వీరిలో ఐదుగురు బీజేపీకి చెందిన వారు కాగా మిగతా ఇద్దరు ఐపీఎఫ్‌టీ పార్టీ మంత్రులు. అసోం రైఫిల్స్ గ్రౌండ్స్‌లో ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. త్రిపుర అభివృద్ధి పథంలో దేశం వెంట ఉంటుందన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తామని, సహకార సమాఖ్య స్ఫూర్తితో అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సుపరిపాలన, సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ (అందరి వెంట, అందరి అభివృద్ధి) కొత్త ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, సీనియర్ నాయకులు అడ్వాణీ, మురళీ మనోహర్ జోషి, కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్, గుజరాత్, మధ్యప్రదేశ్, అసోం, ఝార్ఖండ్‌ల సీఎంలు విజయ్ రూపాని, శివ్‌రాజ్‌సింగ్ చౌహాన్, సర్బానంద సోనోవాల్, రఘుబర్ దాస్, త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్ కూడా హాజరయ్యారు.

మాణిక్‌పై రామ్ మాధవ్ ప్రశంసల వర్షం



విప్లవ్ ప్రమాణస్వీకారోత్సవంలో మాణిక్ సర్కార్‌తో అమిత్‌షా, రాజ్‌నాథ్

న్యూఢిల్లీ, మార్చి 9: ఒకరు కరడు గట్టిన వామపక్ష నేత... మరొకరు పూర్తిస్థాయి మితవాద నాయకుడు. ఇద్దరివీ భిన్న ధ్రువాలు. అయితేనేం.. మంచి ఎక్కడున్నా ప్రశంసించే నైజమున్న ఆ మితవాది- ఆ లెఫ్ట్ నేతపై ప్రశంసలు గుప్పించారు. ఆ లెఫ్ట్ నాయకుడు త్రిపుర మాజీ సీఎం మాణిక్ సర్కార్ కాగా ఆ రైట్‌వింగ్ నేత , బీజేపీ ఈశాన్య రాష్ట్రాల ఇన్‌ఛార్జి రామ్ మాధవ్. త్రిపుర కొత్త సీఎంగా విప్లవ్ కుమార్ దేవ్ ప్రమాణస్వీకారానికి హాజరవ్వాల్సిందిగా.. మాణిక్ సర్కార్‌ను రామ్ మాధవ్ స్వయంగా సీపీఎం ఆఫీసుకు వెళ్లి మరీ ఆహ్వానించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. "మాణిక్ సర్కార్ నీతి నిజాయితీలున్న వ్యక్తి. రాజీనామా చేసిన మరుక్షణం ఆయన తన క్వార్టర్‌ను ఖాళీ చేసి పార్టీ ఆఫీసుకు వెళ్లిపోయారు. చాలా మంది నేతలు ఆయనను చూసి నేర్చుకోవాలి" అని రామ్ మాధవ్ ట్వీట్ చేశారు. అటు మాణిక్ సర్కార్ కూడా ప్రమాణస్వీకారానికి హాజరయ్యేందుకు అంగీకరించారు.

ఆంధ్రజ్యోతి

స్పోర్ట్స్

విజయవాడ • శనివారం 10 మార్చి 2018

రాత్రి 7 గంటల నుంచి డీస్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

దక్షిణాఫ్రికా x ఆస్ట్రేలియా
రెండో టెస్ట్
రెండో రోజు
మ.1.30 నుంచి

మరో గెలుపే లక్ష్యంగా



- బంగ్లాతో శ్రీలంక పోరు నేడు
- ముక్కోణపు టీ-20 సిరీస్

కొలంబో: ఆరంభ మ్యాచ్‌లో ఫేవరెట్ టీమిండియాపై అనూహ్య విజయంతో అద్భుత బోణీ కొట్టిన శ్రీలంక నిదాహస్ టీ-20 ట్రోఫీలో మరో విజయంపై కన్నేసింది. శనివారం జరిగే తమ రెండో మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌ను ఓడించి ఫైనల్‌కు దగ్గరవ్వాలని చూస్తోంది. మరోవైపు తమ తొలి మ్యాచ్‌లో రోహిత్‌సేన చేతిలో చిత్తుగా ఓడిన బంగ్లా ఈ పోరులో గెలిచి ఫైనల్ అవకాశాలు సజీవంగా ఉంచుకోవాలని చూస్తోంది. అయితే, ఇటీవలే స్వదేశంలో మూడు ఫార్మాట్లలో లంక చేతిలో ఓడిపోవడం ఆ జట్టును కలవరపెడుతోంది. దాంతో, ఈ పోరులో లంక ఫేవరెట్‌గా బరిలోకి దిగనుంది. మరీ ముఖ్యంగా భారత్‌పై ఆ జట్టు ఆటతీరు ఎంతగానో ఆకట్టుకుంది. రోహిత్‌సేన నిర్దేశించిన 175 పరుగుల సవాల్ విసిరే లక్ష్యాన్ని కుశాల్ పెరీర విధ్వంసంతో అలవోకగా ఛేదించడంతో ఆతిథ్య జట్టులో ఆత్మవిశ్వాసం రెట్టిపైంది. పెరీర ఈ మ్యాచ్‌లోనూ అదే ఫామ్‌ను కొనసాగించాలని చూస్తున్నాడు. ఓపెనర్లు కుశాల్ మెండిస్, గుణతిలక బంగ్లాపై మంచి ఆరంభం ఇవ్వాలని కృత నిశ్చయంతో ఉన్నారు. బౌలింగ్‌లో పేసర్ దుష్మంత చమీర ఆకట్టుకున్నాడు. అలాగే, లెగ్గీ జీవన్ మెండిస్ బంతులను భారత ప్లేయర్లు అర్థం చేసుకోలేకపోయారు. బంగ్లాపై వీరిద్దరూ కీలకం కానున్నారు. ఇక, భారత్ చేతిలో ఓటమితో బంగ్లాపై ఒత్తిడి పెరిగింది. స్టార్ ప్లేయర్, కెప్టెన్ షకీబల్ గైర్హాజరీ ఆ జట్టును దెబ్బ తీసింది. ఈ మ్యాచ్‌లో ఓడితే ఫైనల్ అవకాశాలు సన్నగిల్లుతాయి కనుక.. లంకేయులపై బంగ్లా మెరుగైన ప్రణాళికతో బరిలోకి దిగాల్సిన అవసరముంది.

నా భార్యకన్నా ధోనీ అంటేనే ఇష్టం




కొలంబో: మొహమ్మద్ బషీర్ అలియాస్ చాచా చికాగో.. ఓ పాకిస్థానీయుడు. ఇతను భారత జట్టు అభిమానే కాకుండా మాజీ కెప్టెన్ ధోనీ అంటే అమితంగా ఆరాధిస్తాడు. ఎంతగా అంటే అతడి భార్యకన్నా ధోనీ అంటేనే ఇష్టమని బాహాటంగా ప్రకటించేంతగా! ప్రస్తుతం బషీర్ ముక్కోణపు టోర్నీని తిలకించేందుకు శ్రీలంకలో ఉన్నాడు. 2011 ప్రపంచకప్‌లో భారత్, పాక్ మ్యాచ్‌ను వీక్షించేందుకు మొహాలీ వచ్చిన సందర్భంగా అతడికి ధోనీ అంటే అభిమానం ఏర్పడింది. 'సెమీస్ మ్యాచ్ కోసం నేను మొహాలీకి వచ్చేసరికి టిక్కెట్లన్నీ అమ్ముడయ్యాయి. దీంతో ఓ ప్లకార్డుపై 'నేను మ్యాచ్‌ను చూడాలనుకుంటున్నాను' అని రాశాను. రెండోరోజు ఓ వ్యక్తి వచ్చి టిక్కెట్లున్న కవర్‌ను ఇచ్చాడు. ఇది ధోనీ సాబ్ పంపింది అని చెప్పాడు. నిజానికి అప్పటికి నాకు ధోనీ గురించి తెలీదు. టిక్కెట్లను చూశాక ఎంతో ఆనందించాను. నిజం చెబుతున్నాను.. నాకు నా భార్యకన్నా ధోనీ అంటేనే ఎక్కువ ఇష్టం' అని చెప్పాడు. భారత్‌లో ప్రేమ ఎక్కువగా లభిస్తుంది కాబట్టే తాను కోహ్లీ సేనను ఇష్టపడతానని చెప్పాడు.



ముంబైలోని తన ఇంటి బాల్కనీలో నిల్చొని దిగిన ఫొటోను విరాట్ కోహ్లీ ట్విట్టర్‌లో పోస్ట్ చేశాడు. 'ఇంత అద్భుతమైన వీక్షణం ఎప్పుడైనా, ఎక్కడైనా ఉండాలని కోరుకోకుండా ఉండలేం కదా!' అని ట్వీట్ చేశాడు.

కోహ్లీ..గోరఖ్‌పూర్ ఓటరట!

గోరఖ్‌పూర్: భారత జట్టు కెప్టెన్ విరాట్ కోహ్లీ నివసించేది ఢిల్లీలో. అతడికి ఓటు దేశ రాజధానిలో ఉండాలి. కానీ యూపీలోని గోరఖ్‌పూర్‌లో కోహ్లీ ఓటరుగా నమోదయ్యాడు! అతడి పేరున ఓటర్ స్లిప్పు కూడా తయారైంది. అవును.. ఎన్నికల కమిషన్ చిత్రవిచిత్రాల్లో తాజాగా కోహ్లీ పేరు చేరింది. ఈనెల11న గోరఖ్‌పూర్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక జరగనుంది. ఆ సందర్భంగా ఎన్నికల కమిషన్ ఓటర్ స్లిప్పులు పంపిణీ చేసింది. ఆశ్చర్యకరంగా కోహ్లీ పేరిటా స్లిప్పు ఉండడం, అది సోషల్‌మీడియాలో వైరల్ కావడంతో కంగుతిన్న జిల్లా మేజిస్ట్రేట్, ముఖ్య ఎన్నికల అధికారి.. ఆ ఉదంతంపై విచారణకు ఆదేశించారు.



వెంగీ చెప్పింది అబద్ధం



చెన్నై: తమిళనాడు ఆటగాడు బద్రీనాథ్‌ను కాదని 2008లో విరాట్ కోహ్లీని టీమిండియాకు ఎంపిక చేసినందుకు తనను సెలెక్షన్ కమిటీ ఛైర్మన్ పదవి నుంచి తప్పించారని దిలీప్ వెంగ్‌సర్కార్ చేసిన ఆరోపణలను బీసీసీఐ మాజీ అధ్యక్షుడు శ్రీనివాసన్ ఖండించాడు. దురుద్దేశంతోనే అతను ఈ ఆరోపణలు చేస్తున్నాడని శ్రీని పేర్కొన్నాడు. 'వెంగీ మాటల్లో నిజం లేదు. 2008 లంక టూర్‌కు కోహ్లీతోపాటు బద్రీనాథ్ కూడా ఎంపికయ్యాడు. ఆ విషయం అతను మర్చిపోతున్నాడు. అతని పదవీకాలం విషయంలో నేను కల్పించుకున్నాననడంలో వాస్తవం లేదు. అయినా ఎప్పుడో జరిగిన విషయాన్ని ఇప్పుడు చెప్పడం దేనికి? నేను పదవిలో ఉండగా ప్రవేశపెట్టిన పలు పథకాలతో అతను లబ్ది పొందాడు. 1994లో మాజీ క్రికెటర్లకు పెన్షన్ లేనప్పుడు అతని బెనిఫిట్ మ్యాచ్‌కు ఇండియా సిమెంట్స్ రూ. లక్ష ఇచ్చింది. మేం అతణ్ణి జాతీయ హీరోగా చూశాం. అలాంటి వ్యక్తి ఈ విధంగా మాట్లాడడం బాగాలేద'ని శ్రీని చెప్పుకొచ్చాడు.



షమిపై ఎఫ్ఐఆర్

- కుటుంబ సభ్యులపైనా.. • పలు సెక్షన్ల కింద కేసు
- ఆడియో సంభాషణను బయటపెట్టిన హసీన్

కోల్‌కతా: టీమిండియా పేసర్ మహ్మద్ షమిపై కోల్‌కతా పోలీసులు శుక్రవారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. భర్త, అతడి కుటుంబ సభ్యులు తనను వేధిస్తున్నారని షమి భార్య హసీన్ జహ కోల్‌కతాలోని జాదవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసింది. దాంతో షమి, అతడి కుటుంబీకులు, మరో నలుగురిపై భారత శిక్షా స్మృతి (ఐపీసీ) 498-ఎ (మహిళపై భర్త, అతడి కుటుంబ సభ్యుల క్రూరత్వం) సహా పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. అలాగే సెక్షన్ 307 (హత్యాయత్నం), సెక్షన్ 323 (గాయపరచడం), సెక్షన్ 376 (రేప్), సెక్షన్ 506 (నేరపూరిత కుట్ర), సెక్షన్ 328, సెక్షన్ 34ల కింద వారిపై ఎఫ్ఐఆర్ దాఖలు చేశారు. షమి తనను మానసికంగా, శారీరకంగా వేధించడమేగాక పలువురు మహిళలతో వివాహేతర సంబంధాలు పెట్టుకొన్నాడని హసీన్ తన ఫిర్యాదులో పేర్కొంది. సంయుక్త కమిషనర్ (నేరాలు) ప్రవీణ్ త్రిపాఠిని కలిసి ఫిర్యాదు చేసిన హసీన్..అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. షమి తనపట్ల ఎంత క్రూరంగా ప్రవర్తించాడో ఆయనకు వివరించానంది. తనకు న్యాయం చేస్తానని ఆయన హామీ ఇచ్చారని తెలిపింది.

కూర్చొని మాట్లాడుకుందామన్నారు: షమి

షమి విలేకరులతో మాట్లాడుతూ..సమస్యల పరిష్కారానికి కూర్చొని మాట్లాడుకుందామని జహ కుటుంబ సభ్యులు చెప్పారన్నాడు. కానీ ఆమెను తప్పుదోవ పట్టిస్తున్నారని, వారెవరో తెలియడంలేదన్నాడు. 'డబ్బులకోసం నా ఫామ్‌ను పణంగా పెట్టానని ఆరోణలు వస్తున్నాయి. అలా చేయడంకంటే నేను ఆత్మహత్య చేసుకుంటాను' అని తాను ఫిక్సింగ్‌కు పాల్పడ్డానని వచ్చిన ఆరోపణలపై షమి స్పందిస్తూ వ్యాఖ్యానించాడు.

సంప్రదిస్తే సాయం చేస్తాం: మహిళా కమిషన్

షమి భార్య విషయంలో జోక్యం చేసుకోవాలనుకుంటున్నామని జాతీయ మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ రేఖా శర్మ అన్నారు. 'షమి భార్య మమ్మల్ని సంప్రదించలేదు. ఒకవేళ ఆమె మమ్మల్ని ఆశ్రయిస్తే తప్పకుండా సాయం చేస్తాం' అని చెప్పారు.



శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న షమి భార్య హసీన్ జహ

షమి.. ప్లీజ్ నిజాలు చెప్పు

భర్తపై సంచలన ఆరోపణలు చేసిన హసీన్..అతడిపై పోలీసులకు ఫిర్యాదు చేసిన అనంతరం షమితో తన ఫోన్ సంభాషణను బయటపెట్టి మరో సంచలనం సృష్టించింది. అందులో ఏముందంటే.. 'షమి..దయచేసి అబద్ధాలు చెప్పకు. నిజాలు బయటపెట్టు. నన్ను, ఐరాను, ఇరు కుటుంబాలను పట్టించుకోవడంలేదు. నీకు పాక్ బాలిక అలీషబానే ముఖ్యం. పోనీ ఆమె పేరుమీదన్నా నిజం చెప్పు. ఆ చాటింగ్‌లు నీవి కావా' 'నావి కాదు' అని ఓ మగ గొంతు (షమిది) వినిపించింది.

షమికి కాంట్రాక్టు ఇవ్వొద్దు



ఇక షమి భార్య ఆరోపణల నేపథ్యంలో..తన కాంట్రాక్టునుంచి ఆ పేసర్‌ను బీసీసీఐ పక్కనబెట్టింది. కానీ కాంట్రాక్టు జాబితానుంచి షమి పేరు పూర్తిగా తొలగించాలని బోర్డును కోరతానని జహ చెప్పింది. తన లాయర్లు ఇప్పటికే బోర్డును సంప్రదించి ఉంటారని కూడా తెలిపింది.



అంజుమ్ సిల్వర్ షూట్

- షూటింగ్ ప్రపంచకప్‌లో భారత్‌కు రజతం

న్యూఢిల్లీ: ప్రపంచకప్ షూటింగ్‌లో భారత్ పతకాల వేట కొనసాగుతున్నది. మహిళల 50మీ. రైఫిల్ త్రీ పొజిషన్ విభాగంలో భారత్‌కు చెందిన అంజుమ్ మోద్గిల్ రజత పతకం సాధించింది. ప్రపంచకప్‌ పోటీలలో అంజుమ్‌కు లభించిన తొలి పతకం ఇది. ఎదురుగాలులతో పోటీపడి అంజుమ్ 45 షాట్ల ఫైనల్లో 454.2 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. ప్రపంచ జూనియర్ మాజీ చాంపియన్, చైనాకు చెందిన రుజియావో పీ 455.4 పాయింట్లతో స్వర్ణం దక్కించుకుంది. మరో చైనా క్రీడాకారిణి టింగ్ సన్ 442.2 పాయింట్లతో కాంస్య పతకం గెలుచుకుంది. ఈ ప్రపంచకప్‌లో భారత్‌కు లభించిన తొలి రజత పతకమిది. ఇప్పటివరకు మూడు స్వర్ణాలు, ఒక రజతం, నాలుగు కాంస్య పతకాలు సాధించిన భారత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నది. చైనా రెండు స్వర్ణాలు, రెండు రజతాలు, ఒక కాంస్య పతకంతో రెండో స్థానంలో ఉంది. పురుషుల 25మీ. ర్యాపిడ్‌ఫైర్ పిస్టల్ విభాగంలో అనీష్ భన్వాలా, నీరజ్‌కుమార్‌లు పతక రౌండ్‌కు చేరుకోవడంలో విఫలమయ్యారు. అనీష్ 7, నీరజ్ 13వ స్థానంలో నిలిచారు.

పేరుంది కానీ.. వాటా లేదు!



బెంగళూరు: భారత క్రికెట్‌లో కొన్నాళ్లుగా చర్చనీయాంశమైన అంశం పరస్పర విరుద్ధ ప్రయోజనాల నిబంధన. దీనివల్ల అటు బీసీసీఐ అధికారులు, ఇటు మాజీ క్రికెటర్లు జోడు పదవులను, ఇతర ప్రయోజనాలను వదులుకోవాల్సి వస్తోంది. ఈ కారణంగానే గతంలో ఐపీఎల్‌లో ఢిల్లీ జట్టు కోచ్ బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు దిగ్గజ క్రికెటర్, భారత అండర్-19 కోచ్ రాహుల్ ద్రావిడ్. అయితే, మరోసారి వివాదంలో చిక్కుకోకుండా ఉండేందుకు విరుద్ధ ప్రయోజనాల విషయంలో స్పష్టత ఇవ్వాలని కోరుతూ బోర్డుకు లేఖ రాశాడు. బెంగళూరులో కొత్తగా నిర్మించిన పడుకోన్-ద్రావిడ్ సెంటర్ ఫర్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ సెంటర్ క్రికెట్ సహా ఆరు క్రీడల్లో పలు అకాడమీలను నిర్వహిస్తోంది. తన పేరిట ఉన్న ఈ సెంటర్‌తో అనుబంధం ఉన్నదని బోర్డుకు ద్రావిడ్ స్వచ్ఛందంగా వెల్లడించాడు. ఈ సెంటర్‌తో గానీ, దాని ఆధ్వర్యంలో నడిచే అకాడమీల్లో గానీ తనకు ఎలాంటి యాజమాన్య వాటా లేదని బోర్డుకు స్పష్టం చేశాడు. ఈ విషయాన్ని బోర్డు అధికారి ఒకరు ధ్రువీకరించారు. ఎక్సలెన్స్ సెంటర్‌కు తన పేరు ఉన్నందున తాను విరుద్ధ ప్రయోజాలు పొందుతున్నానని అనుకోకుండా ఉండేందుకు ద్రావిడ్ ఈ లేఖ రాసినట్టు తెలుస్తోంది.



మన అమ్మాయిలదే సిరీస్

సియోల్: తమకంటే మెరుగైన ర్యాంకింగ్ కలిగిన దక్షిణ కొరియాతో జరిగిన ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను భారత మహిళా హాకీ జట్టు మరో మ్యాచ్ మిగిలి ఉండగానే గెలుచుకున్నది. శుక్రవారం జరిగిన నాలుగో మ్యాచ్‌లో భారత్ 3-1 గోల్స్ తేడాతో కొరియాను ఓడించింది. తద్వారా 3-1 ఆధిక్యంతో సిరీస్‌ను దక్కించుకుంది. భారత జట్టులో గుర్జిత్‌కౌర్, దీపిక, పూనమ్ రాణి గోల్స్ సాధించారు. ఇరుజట్ల మధ్య చివరి మ్యాచ్ ఆదివారం జరగనున్నది.

భారత్ చేజేతులా..



- ఐర్లాండ్ చేతిలో చిత్తు
- అజ్లాన్ షా కప్ హాకీ

ఇపో (మలేసియా): భారత హాకీ జట్టు ఆటతీరు అనిశ్చితికి మారుపేరు. పటిష్ఠమైన జట్టుపై గెలిచి ఔరా అనిపించడం, బలహీన ప్రత్యర్థి చేతిలో ఓడి టైటిల్ రేస్‌నుంచి వైదొలగి విమర్శలపాలవడం సర్వసాధారణమైంది. అజ్లాన్‌షా కప్‌లోనూ ఇలాంటి ప్రదర్శనే సర్దార్ సేన కనబర్చి అపఖ్యాతి మూటగట్టుకుంది. గత మ్యాచ్‌లో మలేసియాపై ఘన విజయం సాధించిన భారత్..శుక్రవారం జరిగిన ఆఖరి లీగ్ పోరులో అనామక ప్రత్యర్థి ఐర్లండ్ చేతిలో చిత్తయింది. అదీ రెండుసార్లు (10వ నిమిషంలో 1-0, 26వ నిమిషంలో 2-1) ఆధిక్యంలో ఉండీ 2-3తో మ్యాచ్‌ను కోల్పోవడం భారత్ అస్థిర ఆటకు అద్దంపట్టింది. ఫలితంగా పతక రేస్‌నుంచి నిష్క్రమించింది. రమణ్‌దీప్ (10వ నిమిషం), అమిత్ (26) భారత్ తరఫున గోల్స్ చేశారు. ఇప్పుడిక భారత్ 5,6 స్థానాలకోసం తలపడనుంది. సర్దార్ సింగ్ సారథ్యంలో ఈ టోర్నీలో భారత్ తొలిసారి పతకం లేకుండా వెనుదిరుగుతోంది. అతడి కెప్టెన్సీలో 2008లో రజతం, 2015, 2016లో కాంస్య, రజతాలు గెలుచుకుంది.



ప్రముఖ సినీ దర్శకుడు రాజమౌళి బ్యాడ్మింటన్ స్టార్స్ పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్‌లను కలిశాడు. వచ్చేవారం జరగనున్న ఆల్ ఇంగ్లండ్ ఓపెన్‌లో అద్భుతంగా రాణించాలని ఆల్ ది బెస్ట్ చెప్పినట్టు రాజమౌళి తెలిపాడు.

అప్పట్లో 'డ్రగ్స్' వాడక తప్పలేదు!



ఇండియన్ వెల్స్: గతంలో తన అనారోగ్యానికి సంబంధించిన చికిత్సలో డ్రగ్స్ ఉపయోగించడాన్ని దిగ్గజ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్ సమర్థించుకుంది. 2015 ఫ్రెంచ్ ఓపెన్ సందర్భంగా ఆమె అస్వస్థతకు గురికావడంతో డ్రగ్స్ వినియోగించాల్సి వచ్చింది. అయితే క్రీడాకారులు అనారోగ్యం పాలైనప్పుడు ఆ చికిత్సలో డ్రగ్స్ ఉపయోగించాల్సి వస్తే అందుకు వరల్డ్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ అనుమతిస్తుంది. దానినే 'చికిత్సలో డ్రగ్స్ వాడేందుకు మినహాయింపు' (ట్యూ)గా పేర్కొంటారు. దాని ప్రకారమే తాను అప్పట్లో డ్రగ్స్ తీసుకున్నానని సెరెనా చెప్పింది. ఆ డ్రగ్స్ వాడితే తప్ప తాను ఆ టోర్నీలో పాల్గొనలేకపోయానని వివరించింది. ఆ ఏడాది తాను తీవ్ర అనారోగ్యానికి గురైన విషయాన్ని గుర్తుచేసింది. అంతేతప్ప తాను నిషిద్ధ ఉత్ప్రేరకాలు వాడి పట్టుబడలేదని తెలిపింది. ఇక ఇండియన్ వెల్స్ టోర్నీ తొలిరౌండ్‌లో సెరెనా 7-5, 6-3 స్కోరుతో జరీనా డయాస్ (కిర్గిస్థాన్)పైలో విజయం సాధించింది.

చెలరేగిన రబాడ

- ఆస్ట్రేలియా 243

పోర్ట్ ఎలిజబెత్: ఆస్ట్రేలియాతో జరుగుతున్న రెండో టెస్టులో దక్షిణాఫ్రికా పేసర్ రబాడ ఐదు వికెట్లతో చెలరేగాడు. దీంతో తొలి రోజే ఆసీస్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 71.3 ఓవర్లలో 243 పరుగులకు కుప్పకూలింది. వార్నర్ (63) అర్ధ సెంచరీ చేయగా బాన్‌క్రాఫ్ట్ (38), షైన్ (36) ఓ మాదిరిగా ఆడారు. ఎన్‌గిడి మూడు, ఫిలాండర్ రెండు వికెట్లు తీయడంతో ఆసీస్ కోలుకోలేకపోయింది. ఆ తర్వాత.. ఆట ముగిసే సమయానికి దక్షిణాఫ్రికా 12 ఓవర్లలో వికెట్ నష్టానికి 39 పరుగులు చేసింది. క్రీజులో ఎల్గర్ (11), రబాడ (17) ఉన్నారు.

బీసీసీఐ.. అంధ క్రికెటర్ల బాధ్యత తీసుకోవాలి



న్యూఢిల్లీ: భారత అంధ క్రికెటర్ల సంఘం (సీఏబీఐ) బాధ్యతలను బీసీసీఐ తన ఆధ్వర్యంలోకి తీసుకోవాలని మాజీ క్రికెటర్లు బిషన్ సింగ్ బేదీ, సయ్యద్ కిర్మాణీ విజ్ఞప్తి చేశారు. దానివల్ల దేశంలోని దృష్టి లోపం ఉన్న క్రికెటర్లకు ఎంతగానో ప్రోత్సాహం ఇచ్చినట్టు అవుతుందని శుక్రవారం జరిగిన బ్లైండ్ క్రికెట్ కాంక్లేవ్‌లో వీరు పేర్కొన్నారు. గతేడాది అంధుల వరల్డ్‌కప్ నెగ్గిన తెలుగు కుర్రాడు అజయ్‌కుమార్ రెడ్డి సారథ్యంలోని భారత జట్టు కూడా ఈ సమావేశానికి హాజరైంది. ఈ సందర్భంగా బేదీ మాట్లాడుతూ.. కారు ప్రమాదంలో ఒక కంటిని కోల్పోయినా.. ఒంటికన్నుతోనే కెరీర్ మొత్తం కొనసాగించిన దిగ్గజ క్రికెటర్ టైగర్ పటౌడీని స్ఫూర్తిగా తీసుకోవాలని అంధ క్రికెటర్లకు సూచించాడు. 'మీరంతా కోట్లాది మందికి స్ఫూర్తి. దృష్టి లేకపోయినా.. మీకు దూరదృష్టి (విజన్) ఉన్నదని చాటి చెప్పారు. సీఏబీఐని బోర్డు తన ఆధ్వర్యంలోకి తీసుకుని కావాల్సిన సాయం చేస్తుందని భావిస్తున్నాన'ని బేదీ అన్నాడు. ఈ కార్యక్రమంలో మాజీ క్రికెటర్లు మదన్‌లాల్, అజయ్ జడేజా పాల్గొన్నారు.



కాలేజీ ఎదుటే కడతేర్చాడు!

- డిగ్రీ విద్యార్థిని దారుణ హత్య
- చెన్నైలో ప్రేమోన్మాది దారుణం

చెన్నై, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): తన ప్రేమను నిరాకరించందన్న అక్కసుతో ఓ పేమోన్మాది.. డిగ్రీ చదువుతున్న విద్యార్థినిని దారుణంగా పొడిచి చంపేశాడు. స్థానికులు కోపోద్రిక్తులై అతడిని చితగ్గొట్టడంతో ఆసుపత్రిలో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నాడు. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక కేకే నగర్‌లోని మీనాక్షి కళాశాలలో బీకాం చదువుతున్న అశ్విని శుక్రవారం సాయంత్రం కళాశాల నుంచి బయటికి నడచి వస్తుండగా, వెనుక నుంచి వచ్చిన ఓ యువకుడు ఆమెతో వాగ్వాదానికి దిగాడు. అతడి మాటలను పట్టించుకోకుండా వెళ్లిపోతున్న ఆమెపై తన వెంట తెచ్చుకున్న కత్తితో దాడిచేశాడు. రక్తపుమడుగులో ఆమె కుప్పకూలిపోగా, పారిపోయేందుకు ప్రయత్నించాడు. వెంటనే స్థానికులు అతడిని పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఈ లోపు మరికొందరు ఆ యువతిని సమీప ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆమె మరణించినట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో మరింత రెచ్చిపోయిన స్థానికులు.. నిందితుడిని మళ్లీ చితకబాది పోలీసులకు అప్పగించారు. నిందితుడు మినరల్ వాటర్ క్యాన్లు వేసే అళగేశన్‌గా పోలీసులు గుర్తించారు. గతంలో అళగేశన్, అశ్విని ప్రేమించుకున్నారని, అతని ప్రవర్తన నచ్చకపోవడంతో ఆమె దూరమైందని పోలీసుల విచారణలో తేలింది. అంతేకాకుండా, గత నెలలో అళగేశన్ బలవంతంగా అశ్విని మెడలో తాళికట్టగా, ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు అతడిని అరెస్టు చేసి జైలుకు పంపగా, రెండు రోజుల క్రితమే బెయిల్‌పై బయటకు ఈ దురాగతానికి తెగబడ్డాడు.

పదో తరగతి విద్యార్థులకు ఉచిత ప్రయాణం

అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా 10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఏపీఎస్‌ఆర్టీసీ ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించనుంది. ఈనెల 15న పదో తరగతి పరీక్షలు ప్రారంభంకానున్న నేపథ్యంలో ఉచిత, రాయితీ బస్సు పాసులున్న విద్యార్థులు హాల్ టిక్కెట్ చూపించి తమ ఇంటి వద్ద నుంచి పరీక్ష కేంద్రం వరకు, తిరిగి ఇంటికి వచ్చే సమయంలో ఉచితంగా ప్రయాణించవచ్చని ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది. దూరం, పాసులో పేర్కొన్న గమ్యస్థానంతో సంబంధం లేకుండా పరీక్ష కేంద్రం వరకూ ఈ పాస్‌ను అనుమతిస్తారు.

ఇంకెక్కడి పచ్చదనం?



ఒకటీ రెండూ కాదు.. వేలాది మొక్కలు.. నీటి చుక్క లేక ఎలా ఎండిపోయాయో చూడండి. విజయనగరం జిల్లా గరుగుబిల్లి మండలం ఉల్లిభద్ర నర్సరీలో పోషణ లేక ఈ మొక్కలిలా తయారయ్యాయి. దీనిపై సామాజిక అటవీ శాఖ ఉద్యోగులను ప్రశ్నిస్తే.. నర్సరీకి ప్రత్యేకంగా నీటి సరఫరా లేకపోవడంతో ఈ సమస్య వచ్చిందన్నారు.

- గరుగుబిల్లి

జలాధివాసం నుంచి సంగమేశ్వరుడికి విముక్తి



171 రోజులపాటు కృష్ణా నదీ జలాల్లో ఉన్న సంగమేశ్వరుడు శుక్రవారం విముక్తి పొందాడు. శ్రీశైలం జలాశయానికి భారీగా వరద నీరు చేరడంతో సంగమేశ్వర ఆలయం సెప్టెంబరు 19న నీట మునిగింది. ఆతర్వాత నీరు దిగువకు విడుదల చేస్తుండటంతో.. జలాధివాసం నుంచి ఆలయం క్రమంగా బయటపడుతూ వచ్చింది. శుక్రవారం విగ్రహాలు పూర్తిగా బయటపడటంతో క్షేత్ర వేదపండితుడు ఆలయశుద్ధి చేసి పూజలు నిర్వహించారు.

- ఆత్మకూరు



ప్రమాద స్థలంలో నుజ్జునుజ్జయిన కారు, చెల్లా చెదురుగా మృతదేహాలు

పెళ్లైన గంటల్లోనే..

రోడ్డు ప్రమాదంలో పెళ్లి కుమారుడి సహా ఐదుగురి మృతి

- చెట్టును ఢీకొట్టిన పెళ్లి బృందం ఇన్నోవా
- మరో ఐదుగురికి గాయాలు, పెళ్లి కుమార్తె తోపాటు మరొకరి పరిస్థితి విషమం

ఆంధ్రజ్యోతి ప్రతినిధి - ఖమ్మం/కొణిజర్ల, మార్చి 9: కాళ్ల పారాణి ఆరలేదు.. మూడుముళ్ల ముచ్చట తీరలేదు.. తలపై ఉన్న జిలకర్ర బెల్లం చెదరలేదు. రాత్రి పెళ్లి సందడిలో బంధుమిత్రుల కోలాహలంలో ఆ కుటుంబంలో తెల్లవారేసరికి పెను విషాదం మిగిలింది. ఉదయానికే ఇంటికి వెళ్లాలన్న తొందరలో అతివేగంగా వెళ్తున్న కారు డ్రైవర్ కునుకుపాటుతో రోడ్డు పక్కకు దూసుకుపోయి చెట్టును ఢీకొంది. క్షణాల్లో జరిగిన ఈ ఘటనలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. పెళ్లికుమారుడు అచ్చి రామకృష్ణ ప్రసాద్ (33) సహా కొమాండురు శరత్ (38), శ్రీదేవి (34) శేషం పద్మ (38)వడ్లకొండ వేణు (34) అక్కడికక్కడే మృతిచెందారు. పెళ్లి కూతురు దుర్గతో పాటు పెళ్లి కుమారుడు బావ శేషం చలపతికి తీవ్ర తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం వారి పరిస్థితి విషమంగా ఉంది. కారులో ఉన్న ముగ్గురు పిల్లలు రామన్, మహతి, రిషిత్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. మృతులంతా వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేటవాసులు. వరంగల్ రూరల్ జిల్లా వర్ధన్నపేటకు చెందిన అచ్చి రామకృష్ణప్రసాద్ (33)కు రాజమహేంద్రవరానికి చెందిన బావన వెంకటరమణ, అమ్మాజీల చిన్నకుమార్తె దుర్గతో గురువారం రాత్రి 10.26ని.లకు తణుకులో కేశవస్వామి ఆలయంలో వివాహం జరిగింది. అనంతరం కారులో ఒంటిగంట ప్రాంతంలో బయల్దేరి వర్ధన్నపేటకు వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ఉదయాన్నే ఇంటి వద్దకు చేరుకోవాలన్న ఆతృతతో కారును వేగంగా నడపడంతో, ఖమ్మం జిల్లా కొణిజర్లలోని పల్లిపాడు వద్ద శుక్రవారం తెల్లవారుజామున 4.30ప్రాంతంలో కారు అదుపుతప్పి చెట్టును కొట్టింది. కారులో నూతన దంపతులు సహా పదిమంది ఉండగా ఐదుగురు మృతిచెందారు. మృతిచెందిన వారంతా ఒకే కుటుంబానికి చెందినవారు.

ఆ ముగ్గురు యమస్పీడ్!

- 2-3 గంటల్లోనే ఫైల్ క్లియర్
- నారాయణ, చినరాజప్ప, లోకేశ్ ట్రాక్ రికార్డు
- మెరుగ్గా మరో 8మంది పనితీరు
- మంత్రులు,శాఖాధిపతుల భేటీలో వివరాలు వెల్లడించిన చంద్రబాబు



అమరావతి, మార్చి 9 (ఆంధ్రజ్యోతి) : ఫైళ్ల పరిష్కారంలో మంత్రులు నారాయణ, చినరాజప్ప, లోకేశ్ టాప్‌లో ఉన్నారు. మంత్రివర్గంలో ఎనిమిది మంది మంత్రులు 24 గంటలలోపే తమ వద్దకు వచ్చిన ఫైళ్లను పరిష్కరించారు. మంత్రి నారాయణ, చినరాజప్ప సగటున ఒక ఫైల్‌ను రెండు గంటల్లో పరిష్కరించగా, లోకేశ్ మూడు గంటల్లో పరిష్కరించారు. మంత్రులు, శాఖాధిపతులతో శుక్రవారం సచివాలయంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ముఖ్యమంత్రి ఈ వివరాలను వెల్లడించారు. గత నెల రోజుల్లో మంత్రులు తమ వద్దకు వచ్చిన ఫైళ్లను, వాటిని పరిష్కరించిన సమయాన్ని వివరించారు. కాగా, ఈ - ఆఫీసును వేగవంతంగా అమలు చేసే విషయంలో ఎన్ఐసీ నుంచి సరైన సహకారం ఉండటం లేదని కొందరు ఉన్నతాధికారులు సీఎం దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్ఐసీ వ్యవహారం వల్ల ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తోందని, అలాంటి పరిస్థితి రాకుండా చూసుకోవాలని ఆదేశించారు.

యూసీలు వెనువెంటనే సమర్పించండి..

ప్రస్తుతం రాజకీయ పరిస్థితులు మారాయని చంద్రబాబు పేర్కొన్నారు. మారిన రాజకీయ పరిస్థితుల్లో యుటిలైజేషన్ సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు సమర్పించేలా ఉన్నతాధికారులు చూసుకోవాలని ఆదేశించారు. ఆరు నెలలు, ఏడాదిగా యూసీలు సమర్పించమని తాను వెంట పడుతూనే ఉన్నానన్నారు. పెండింగ్‌లో ఉన్న యూసీలను వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో మెటీరియల్ కాంపోనెంట్‌ను ఖర్చు చేయడంలో కొన్నిజిల్లాలు వెనుకబడి ఉన్నాయని సీఎం పేర్కొన్నారు. అన్ని జిల్లాలు మార్చి 31 నాటికి మెటీరియల్ కాంపోనెంట్‌ను సమగ్రంగా వినియోగించుకోవాలని కోరారు. వీటి వినియోగంలో విజయనగరం జిల్లా చివరి స్థానంలో ఉందని తెలిపారు. భూధార్ ప్రాజెక్టును కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామన్న ఆయన, ఈ నెలఖరుకు పూర్తి చేస్తామన్నారు.

మిగతా మంత్రుల్లో..

నక్కా ఆనందబాబు సగటున మూడు రోజుల తొమ్మిది గంటలు, యనమల నాలుగు రోజులు, కేఈ కృష్ణమూర్తి నాలుగు రోజుల పదిగంటలు, కామినేని ఒక రోజు 19 గంటలు, సోమిరెడ్డి 18 గంటలు, మాణిక్యాలరావు 10 గంటలు, సుజయ్‌కృష్ణ 9 గంటలు, కళా వెంకట్రావు రెండు రోజుల 17 గంటలు, పితాని రెండు రోజుల 11 గంటలు, అమర్‌నాథ్‌రెడ్డి ఒకరోజు 13 గంటలు, అఖిల ప్రియ నాలుగురోజుల 15 గంటలు, అయ్యన్నపాత్రుడు నాలుగు రోజుల 11 గంటలు, జవహర్ రెండు రోజుల 6 గంటల్లో ఒక ఫైలును పరిష్కరించారు. పరిటాల సునీత 11 రోజుల్లో, గంటా శ్రీనివాసరావు 11 రోజుల 22 గంటల్లో ఒక ఫైలును పరిష్కరించారు.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao on behalf of Aamoda Publications Pvt. Ltd., Printed and Published at Aamoda Press, Andhra Jyothi Buildings, Survey No: 70/1 & 2, Vedurupavuluru Village, Mustabad Gramapanchayathi, Gannavaram Mandal, Krishna District, PIN : 521 107
Editor : K. Srinivas, RNI No:3470/1960, Managing Director : Vemuri Radha Krishna, Founder : K.L.N. Prasad.